10-8Pg1exHMNWJQE:Layout 1 8/10/22 12:33 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 191, పేజీలు : 10+6 వెల : 6.50

తిరుమలలో అధికంగా పెరిగిన భక్తుల రద్దీ 3లో
మహారాష్ట్రలో కేబినెట్ విస్తరణ 5లో

పంద్రాగస్టు రోజున 3 కొత్త వైద్యపథకాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9: దేశ స్వాతంత్ర్యదినోత్సవం రోజు ఈనెల 15వ తేదీ మూడు ఆరోగ్యపథకాలను ప్రకటించనున్నారు. ప్రస్తుతం ఆమలులో ఉన్న పిఎం జన్‌ఆరోగ్యయోజన, ఆయుష్మాన్‌భారత్ డిజిటల్‌మిషన్, పిఎం ఆయుష్మాన్‌భారత్ హెల్త్ ఇన్‌ఫ్రా మిషన్‌ను ఒకేపథకం కిం దకేంద్ర సర్కారు అమలుచేయనున్నది. పిఎం సమగ్ర స్వస్త్య యోజన పేరుతో తీసుకురానున్నట్లు అదికార వర్గాల సమాచారం. అందరికీ నాణ్యమైరన వైద్యసేవలను అందుబాటుధరలకు అందించడం ఈపథకం లక్ష్యమని తెలుస్తోంది. ప్రధానమంత్రి ప్రకటన తర్వాతేఈ పథకం గురించి ≫2

సొంతకారులేని ప్రధాని!

ఉన్న స్థలాన్ని సైతం విరాళంగా ఇచ్చేసిన మోడీ

న్యూఢిల్లీ, ఆగస్టు 9: ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తనకు సొంతంగా కేవలం 2.23 కోట్ల విలువైన ఆస్తులు మాత్రమే ఉన్నాయని, ఎక్కువగా బ్యాంకు డిపాజిట్లు మాత్రమే ఉన్నట్లు ప్రకటించారు. ఎలాంటి స్థిరాస్థులు తనకు లేవని, తనకుగాను గాంధీనగర్‌లో ఉన్న స్థలాన్ని కూడా విరాళం ఇచ్చినట్లు ఆయన తన అఫిడవిట్‌లో వెల్లడించారు. అలాగే బాండ్లు, షేర్లు, మూచువల్‌ఫండ్స్‌ల్లో ఎలాంటి పెట్టుబడులు లేవు. సొంత వాహనం కూడా లేదు, కేవలం నాలుగు బంగారు ఉంగరాలు రూ.1.73 లక్షల విలువైనవి మాత్రమే ఉన్నట్లు తెలి పారు. మార్చి 31వ తేదీనాటికి తనవద్ద ఉన్న సొంత స్థిరచరాస్తుల వివరాలను వెల్లడించారు. చరాస్తులు 26.13 లక్షలరూపాయలుగా ఉన్నట్లు గత ఏడాది ప్రకటించారు. 2021 మార్చి 31వ తేదీనాటికి తనకు ఎలాంటి స్థిరాస్తులు లేవని 1.1 కోట్ల విలువైనవి కూడా లేవని ప్రకటించారు. ఈ ఏడాది మార్చి 31వ తేదీనాటికి 2,23,82,504 రూపాయల ఆస్తులున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌చేసింది. ముగ్గురితో కలిసి సంయుక్తంగా ఉన్న నివాస స్థలాన్ని 2002 అక్టోబరులో కొనుగోలుచేసామని, గుజరాత్ ముఖ్య మంత్రిగా ఉన్న కాలంలోనే ఈ స్థలం కొనుగోలుచేసినట్లు వివరించారు. ≫2

మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ

సబ్‌ప్లాన్, వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు చర్యలు

కర్నూలులో ఉర్దూ వర్సిటీ పనులు ముమ్మరం

గుంటూరు- విజయవాడ నడుమ హజ్ హౌస్: సీఎం జగన్

విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమంకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణను చేపట్టింది. అందుకు అవసరమైన అన్ని చర్యలు ప్రణాళికాయుతంగా అమలు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఏపీ సమాచార శాఖ ద్వారా లభించిన వివరాలను అనుసరించి మైనార్టీల ప్రయోజనం కోసం ఉపఆర్థిక ప్రణాళిక(సబ్‌ప్లాన్)ను ఏర్పాటు నిర్ణయం తీసుకున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం వెల్లడించారు. అందువలనమైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా సమకూరతాయన్నారు. రాష్ట్రంలోని మైనార్టీలందరి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉప ప్రణాళిక రూపకల్పనకు అనుగుణంగా అధికారులు చర్యలను వేగవంతంగా చేపట్టాలన్నారు. రాష్ట్రంలో వక్త్ భూములు, ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యూనల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతం చేసామన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం. వారి అభ్యున్నతికి చేపట్టిన పలు పథకాల అమలు, ఉప ప్రణాళిక ఏర్పాటు తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీచేసిన సందర్భంలో రాష్ట్రంలో ముస్లిము మైనార్టీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా వారికి ఆర్ధికంగాను, సామాజికంగా సమున్నత స్దానాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుందన్నారు. వారికి ఉపకరించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యపరంగా వారికి అనేక సేవలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహరించిందన్నారు. మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఈ మూడేళ్ళ కాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు. అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్దాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు. భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా చోట్ల హోంగార్డులను వాటి రక్షణ కోసం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా భూములను ఏ మేరకు వాడుకోగలమనే విషయంపై అధ్యయనం చేయాలన్నారు. నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ జగనన్న సమగ్ర భూసర్వేతో పాటు వక్ఫ్ భూముల సర్వే జరగాలన్నారు. గత మూడేళ్ళ కాలంలో 500 ఎకరాల వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు అధికార సమాచారం తెలుపుతుందన్నారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు. మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేకపోవడమన్నారు. మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు ఈ ఏడాది ప్రాధాన్యతంశంగా తీసుకుని మైనార్టీలకు కొత్త శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమామ్‌లు, మౌజములు, పాస్టర్లుకు సకాలంలో గౌరవ వేతానాల చెల్లింపులు జరగాలన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇమామ్., మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు సమాచారం అందిస్తున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలులో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపిన సమాచారంపై సీఎం జగన్మో ≫2

బీహార్ సిఎం నితీష్ రాజీనామా

- బిజెపికి విడాకులు
- ఆర్జేడితో కొత్తపొత్తు
- నేడు సిఎంగా మళ్లీ ప్రమాణం
- తేజస్వియాదవ్‌కు డిప్యూటీ సిఎం

పాట్నా,ఆగస్టు 9: బిజెపితో తెగతెంపులుచేసుకున్న బీహార్ సిఎం నితీష్‌కుమార్ రాజీనామా సమర్పించిన తర్వాత కొత్తకూటమితో చేతులుకలిపి మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణంచేయనున్నారు. వరుసగా ఎనిమిదోసారి ఆయన బీహార్‌ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపడుతున్నారు. మహా ఘటబంధన్ ఆవిర్భవించింది. ఆర్జెడి అధినేత తేజస్వియాదవ్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో ఆయన ఇక నిరాఘాటంగా బీహార్‌ముఖ్యమంత్రిగాకొన సాగేందుకు పథకరచన చేస్తున్నారు. బుధవారంసాయంత్రం నాలుగు గంటలకు బీహార్ ముఖ్య మంత్రిగా నితీష్‌కుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. డిప్యూటి సిఎంగా తేజస్వి యాదవ్ ప్రమాణం చేసేందుకు కూడా కసరత్తులు జరుగుతున్నాయి. బీహార్‌కొత్తప్రభుత్వ ఏర్పాటుకు మహాఘటబంధన్ ఏడుపార్టీలతో కలిసి పనిచేస్తోందని నితీష్ కుమార్ చెప్పారు. రెండుపర్యాయాలు మంగళవారం గవర్నర్ ఫఘుచౌహాన్‌ను కలిసిన నితీష్ మొదటిసారి రాజీనామా అందచేయగా రెండోసారి జెడియు, ఆర్‌జెడి నేతలతోకలిసి వెళ్లి తమకు 164 మంది సభ్యులమద్దతుందని ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరడంతో గవర్నర్ కూడా పరిశీలనచేసేందుకు నిర్ణయించారు. ఈలోపు మహా కూటమి అసెంబ్లీ పక్షనేతగా నితీష్‌కుమార్ ఎన్నికకావడంతో బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆయన ప్రమాణస్వీకారం చేయాలని నిర్ణయించారు. గడచిన ఆరేళ్లలో రెండోసారి బిజెపితో వేరపడినట్లు ఆయన చెప్పారు. నితీష్‌కుమార్ జెడియు ఎమ్మెల్యేలతోసమావేశం నిర్వహించినట్లుగానే ఆర్జెడి అదినేత తేజస్వి యాదవ్ తన పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. వారంతా కూడా నితీష్‌కు మద్దతివ్వాలనే నిర్ణయించారు. తేజస్వి డిప్యూటి సిఎంగా నితీష్‌తో కలిసి ప్రమాణంచేస్తారని పార్టీనేతలు తెలిపారు. 2015వరకూ నితీష్‌కుమార్ బిజెపిభాగస్వామిగా ప్రభుత్వంలో నడిచారు. ఆ తర్వాత కేంద్ర ఎన్నికలకు సంబంధించి బిజెపిలో నరేంద్రమోడీ ప్రధాని అభ్యర్థిగా ప్రచారానికి ఎంపిక కావడంతో ఆయనఎన్‌డిఎకు గుడ్‌బై చెప్పారు. తర్వాత ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీతోకలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. 2017లో నితీష్‌కుమార్ ఈమూడు పార్టీల కూటమినుంచి బైటికి వచ్చారు. తేజస్వియాదవ్ మంత్రిగా అవినీతికిపాల్పడ్డారని, అందువల్లనే అవినీతిని సహించక తాను కూటమి నుంచి ≫2

భారీగా తగ్గిన కరోనా కేసులు

24 గంటల్లో 12,751మందికి వైరస్, 42 మంది మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 9: భారత్‌లోకరోనా కేసులు గణనీయంగా తగ్గాయి. గడచిన ఐదురోజులుగా 20వేలకు చేరువగా ఉన్న కేసులు ఒక్కసారిగా 12,751కి తగ్గాయి. గడచిన 24 గంటల్లో భారీగా కేసులు తగ్గి 42 మంది మాత్రమే మరణించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. అలాగే క్రియాశీలకేసులు కూడా స్వల్పంగా తగ్గాయి. ఇపుడు దేశం మొత్తం క్రియాశీలకేసులు 1,31,807మాత్రమే ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. కొత్తకేసులకంటే రికవరీలు ఎక్కువగా ఉన్నాయి. ఒక్కరోజులోనే 16,412 మంది కోలుకున్నట్లు తెలుస్తోంది. ఇక మహారాష్ట్రలో 1005 మందికి సోకి నలుగురుచనిపోయారు. కేరళలో 907మందికిసోకి పది మంది చనిపోయారు. కర్ణాటకలో 1019 మందికిసోకి ముగ్గురుచనిపోగా తమిళనాడులో 972, ఉత్తరప్రదేశ్‌లో 732, పశ్చిమబెంగాల్‌లో 377, న్యూఢిల్లీలో 1372మందికిసోకి ఆరుగురుచనిపోయినట్లు తేలింది. ఒడిశాలో 652, రాజస్థాన్లఓ 552, గుజరాత్‌లో 661, ఛత్తీస్‌ఘర్‌లో 389, మధ్యప్రదేశ్‌లో 169, హర్యానాలో 821, బీహార్‌లో 139, తెలంగాణలో 528, పంజాబ్‌లో 276 మందికి కొత్తగా కరోనాసోకినట్లు రాష్ట్రాల వైద్యశాఖలు ప్రకటించాయి. జమ్ముకాశ్మీర్‌లో కూడా ≫2

శ్రీశైలం డ్యాం 6 గేట్ల ద్వారా నీరువిడుదల అవుతున్న దృశ్యం

శ్రీశైలం ప్రాజెక్టుకు పెరిగిన వరద

ఆరు క్రస్ట్‌గేట్ల నుండి నీటివిడుదల

శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు 9,ప్రభాతవార్త: శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద ఉధృతి పెరిగింది. జలాశయం నుండి జాలువారుతున్న నీటితో కనువిందు చేస్తుంది. ఎగువన జలశయాల నుండి వచ్చిచేరుతున్న నీటితో పోటేత్తుతుంది. కృష్ణమ్మ తల్లి గలగలతో వడివడిగా ముందుకు సాగుతుంది. పాల నురుగల జలదారలతో డ్యాం నుండి రివ్వున ఎగసిపడుతు సందర్శకులను పరవశింప జేస్తుంది. ఎగువనుండి తరలివస్తున్న జల ఉధృతితో శ్రీశైలం డ్యాం తోణికిసులాడుతుంది. ఈక్రమంలోనే రిజర్వయర్ వద్ద కృష్ణమ్మ జల్లులతో సందడి చేస్తుండడంతో యాత్రికుల రద్దీ పెరుగుతుంది. ఎగువ ఉన్నా జలశయాల నుండి వచ్చిచేరుతున్న నీటిని జలవనరులశాఖ ≫2

డ్రగ్స్‌మత్తులో బెజవాడ!

పోలీసు కమిషనరేట్ పరిధిలో విచ్చలవిడిగా మాదక ద్రవ్యాల వినియోగం

నందిగామలో గంజాయి మత్తులో 14 యేళ్ళ బాలుని హత్య

ఘంటా విజయకుమార్/ విజయవాడ

విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి: ఆందోళనకలిగించే రీతిలో ఏపీలోని ముఖ్యనగరాల్లో. పట్టణాల్లో విచ్చలవిడిగా మాదక ద్రవ్యాలు విక్రయం సాగుతుంది. పది. పదిహేనుళ్ళుకుడా నిండని పిల్లలు, గంజాయి పోడి, ద్రవ్యరూప గంజాయిని, వైట్ అనే మత్తు పదార్దాలకు అలవాటు పడుతున్నారు. టీ హోటళ్ళలు, బడ్డీల్లో సైతం వీటి విక్రయాలు జరుగుతున్నాయి. విజయవాడ పోలీసు కమీషనరేట్ పరిధిలోని ఎన్టీఆర్ జిల్లా గంజాయి పోడి, ద్రవరూపంలోను. వైట్ మత్తు మందుల విక్రయం వినియోగం అధికంగా ఉన్నాయంటున్నారు. ఈ కమీషనరేట్ పరిధిలోనే నందిగామలో 14 ఏళ్ళ బాలున్ని ఇంచుమించు అదే వయస్సు, ఆపై వయస్సు వారు గంజాయి మత్తులో పొడిచి చంపేసిన ఘటన ఇటీవల చోటు చేసుకుంది. గంజాయి మత్తులోనే ఒక యువకుడు పోలీసు స్టేషన్‌కు ఎదురుగా 20 అడుగుల దూరంలో షెడ్‌ల కింద ఒక యువకుడు ఉరి వేసుకున్న ఘటన నందిగామలోకి వెలుగులోకి వచ్చిందంటున్నారు. ఈ షెడ్ల కింద, ఎన్‌ఎస్‌పీ పాత భవనాలను అడ్డాగా కొందరు గంజాయి విక్రయాలు చేస్తున్నారని, అటు రావాలంటే భయం వేస్తుందని ప్రజలు పలు పర్యాయాలు విజ్ఞప్తి చేసినా పోలీసు స్పందించకపోవడం వలనే ఈ ఘటనలు చోటు చేసుకున్నాయం టు న్నారు. ఈ పట్టణంలోనే ఏసీపీ కార్యాలయంకు అతి సమీపంలో గంజాయివిక్రయాలు, అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నా పోలీసు కన్నెత్తి చూడక పోవడం తీవ్ర విమర్శ లకు దారి తీస్తుంది. 65వ జాతీయ రహదారి, పూర్వ అయిదవ నెంబరు జాతీయ రహదారులు హద్దుగా మాదక ద్రవ్యాల వినియోగం అధికంగా ఉందంటున్నారు. ఎపి రాజధాని ప్రాంతంలోని నగర, పట్టణ గంజాయి ,వైట్ మత్తు పదార్దాల అమ్మకాలు, విని యోగానికి కీలక అడ్డాలుగా వున్నాయంటున్నారు. విజయవాడ, మంగళగిరి, ఉండల్లి, తుళ్లూరు, సీతానగరం, కంకిపాడునందిగామ, గన్నవరం ప్రాంతాల్లో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు జోరుగా సాగుతు న్నాయి. అత్యంత చాకచక్యంగా గంజాయి విక్రయాలు సాగుతున్నాయి. గంజాయి మత్తుకు ఇంజినీరింగ్ కళాశాలు, కార్పోరేట్ కళాశాల, హైస్కూలు విద్యార్థులు ఎక్కువ ఆకర్షితులవుతున్నారు. వీరిలో విద్యార్దినిలు ఉండటం గమనార్హం. నందిగామ పట్టణ శివారుల్లో గంజాయి, మాదక ద్రవ్యాల మత్తులో కారును నడుపుతూ నలుగురు యువకులు దుర్మరణం పాలయ్యారు. పలువురు యువకులు మత్తుకు అలవాటై నేరాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. గంజాయి ఈ ప్రాంతంలో ఎక్కువగా వినియోగంలో ఉందనే వాదనకు మద్దతుగా పలువురు గంజాయి విక్రేతలను విజయవాడ నగరం, నందిగామ పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాలను గంజాయి లోడుతో వస్తున్న లారీలను విజయవాడ, నందిగామల్లోను, ఎన్టీఆర్ జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోను పట్టుకున్నారు. అయితే క్షేత్రస్దాయిలో గంజాయి అమ్మకాలపై పోలీసులు దృష్టి పెట్టకపోవడంతో వీటి వాడకం దారులు పెరుగుతున్నారు. యువత వీటికి బానిసలవు తున్నారు. గుంటూరు. విజయవాడ ప్రాంతాల్లో గంజాయితో పాటు ఇతర మాదక ద్రవ్యాలు అమ్ముతున్న నైజెరియన్స్‌ను, వారికి ≫2



కరోనా సమాచారం

ప్రపంచంలో
మొత్తం బాధితులు 59.04 కోట్లు
మరణాలు-64.39 లక్షలు

దేశంలో
తాజా కేసులు - 12,751
మరణాలు - 42

తెలంగాణలో
తాజా కేసులు- 494
మృతులు -0

గిరిజన జాతులను పరిరక్షించాలి

సిఎం జగన్

విజయవాడ.ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి: గిరిజన జాతులను, వారి సంస్కృతిని పరిరక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంత, మైదాన ప్రాంత గిరిజనులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీలు అభివృద్ది ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందన్నారు. ఆదివాసీలకు భూమి హక్కు పత్రాలను అందజేసినట్లు తెలిపారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కళాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. పాడూరులో వైద్య కళాశాల, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాట్లు చేసామన్నారు. ఆదివాసీల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టి ందన్నారు. సంపూర్ణ పోషణ్ ప్లస్ కార్యక్రమంలో భాగంగా గిరిజన తల్లులకు, పిల్లలకు బల వర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో మంచినీరు. రహదారి సదుపాయం. అన్నింటికి మించి విద్య. వైద్య సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. గిరిజనుల సామాజిక ఆర్థిక, రాజకీయ స్దితిగతుల్లో మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు. ఆదివాసీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. వారి రాజకీయంగాను, పాలనా వ్యవస్థలో ప్రాధాన్యతను కల్పిస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగానే గిరిజన సామాజిక వర్గానికి చెందిన పాముల పుష్పశ్రీవాణికి ప్రభుత్వంలో ఉపముఖ్య మంత్రిగా అవకాశాన్ని కల్పించామన్నారు.

రొట్టెలు మార్చుకుంటున్న భక్తులు

రొట్టెలపండుగకు పోటెత్తిన భక్తులు

బారా షాహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు

మొక్కులు తీర్చుకుంటూ రొట్టెలు మార్చుకున్న ప్రజలు

నెల్లూరుటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో 1200 సంవత్సరాల నుంచి ఆచారంగా వస్తున్న బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగా రానే వచ్చింది. నెల్లూరు స్వర్ణాలచెరువులో మంగళవారం రొట్టెల పండగను వేడుకగా ప్రారంభించారు. తొలిరోజే భక్తులు పోటెత్తారు. హిందూ ముస్లింలు కలిసి నెల్లూరు స్వర్ణాల చెరువు బారా షహీద్ దర్గా వద్ద వివిధ కోర్కెలు కోరుతూ, నెరవేరిన కోర్కెల కోసం మొక్కులు తీర్చుకుంటూ రొట్టెలు ఇస్తూ పుచ్చుకుంటూ జరుపుకునే ఈ పండగను రొట్టెల పండుగ అంటారు. తొలిరోజే రొట్టెల పండుగలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఐదురోజుల పాటు జరిగే రొట్టెల పండుగలో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. ఆర్కాటు నవాబు కోరిక నెరవేరడంతో మరుసటి ఏడాది దర్గాకు వచ్చి కృతజ్ఞత తెలియజేస్తూ, స్వర్ణల చెరువులో రొట్టె విడిచినట్లు ఒక కథనం. 1930లలో ఈరొట్టెల పండుగ మొదలైందని పెద్దలు ≫2

10-8Pg2exHNWMJQE:Layout 1 8/10/22 12:29 AM Page 1

మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ

≫ హనరెడ్డి స్పందిస్తూ ఈ హాస్టళ్ళకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు.ఆ దిశలో జరుగుతున్న కార్యచరణ నివేదికను ఆయన అధికారులనుంచి ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుం టున్నారు. రూ.75కోట్లుతో అయిదు గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలను నిర్మిస్తోన్నట్లు సీఎం జగన్‌కు తెలపగా నిర్మాణ ప్రగతిని సీఎం అధికారులను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నారు. రా ష్ట్రంలో మనం పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక్కటి తక్కువ కాకుండా 33 వరకు నైపుణ్యాభివృద్ధి కళాశాలలను ఏర్పాటు చేస్తున్న విషయంపై వారికి అవగాహన కలిగించాలన్నారు.కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు పనులపై అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు.ప్రాధాన్యతగా తీసుకుని విశ్వవిద్యాలయం నిర్మాణం పనులు జరగాలన్నారు.నాడు,నేడు తరహాలో ఈ పనులు చేపట్టా లన్నారు.ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.షాదీఖానాల నిర్వాహణను మైనార్టీ శాఖకు బదిలీ చేయా లన్నారు.మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారుల నుంచి సీఎం జగన్మోహనరెడ్డి ఈ సమావేశంలో తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు.ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.విజయవాడ,గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సీఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు.ఈ ప్రతిపాదనపై సీఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు.హజ్ కమిటీలు,వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ విషయంలో జాప్యంగా ఉండకూడదన్నారు.కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు.ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి,అర్థాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు.అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు.

బీహార్ సిఎం నితీష్ రాజీనామా

≫ బైటకు వచ్చినట్లు చెప్పారు.బిజెపితో మళ్లీ జతకట్టి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. ఆ తర్వాత 2020లో జరిగిన ఎన్నికల్లో అందరికంటే తక్కువ స్థానాలు వచ్చినా నితీష్‌కే బిజెపి సిఎం పదవి అప్పగించింది. ఇకఅధికార జెడియులో చీలికలు తెచ్చేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో వ్యూహం నడుస్తున్నదని తెలియగానే అలర్ట్ అయిన సిఎం నితీష్ వెంటనే ఎమ్మెల్యేలతో సమావేశాలునిర్వహించి మరో కొత్తకూటమికి శ్రీకారంచుట్టారు. తమపైకి తమ పార్టీ ఎంపిగా ఉన్న ఆర్‌సిపిసింగ్‌నే వినియోగిస్తున్నట్లు తెలియగానే సింగ్ రాజ్యసభ సభ్యత్వాన్ని మళ్లీ పునరుద్ధరించలేదు. దీనితో సింగ్ రాజీనామాచేసారు. అంతే కాకుండా మంత్రిపదవికి రాజీనామాచేసారు. కారణం హోంమంత్రికి అత్యంత విదేయుడిగా ఆర్‌సిఎస్ సింగ్ మారిపోవడమే. ఈ వారంతంలోనే ఆర్‌సిపిసింగ్ అవినీతి అంతేలేకుండా ఉందని నితీష్‌కుమార్ వర్గీయులు విమర్శలు సంధించారు. దీనితో ఆర్‌సిపిసింగ్ జెడియుకు రాజీనామాచేసారు. మొదటిసారి తన పాతమిత్రుడు చిరాగ్‌పాశ్వాన్‌తో చేతులుకలిపి ఓట్లను చీల్చిన బిజెపి ఇపుడు ఆర్‌సిపిసింగ్‌ను వినియోగిస్తోందని చెప్పారు. మహారాష్ట్రమోడల్‌ను బీహార్‌లో అమలుచేసేందుకు కేంద్ర మంత్రి అమిత్‌షా పావులు కదుపుతున్నారని, మహారాష్ట్రలో ఈ చీలికలు తీసుకురావడం వల్లనే ఉద్ధవ్‌థాకరే రాజీనామాచేసారని బీహార్‌లో బిజెపికి ఆ పప్పులు ఉడకవని చెపుతూ తన వ్యూహం హటాత్తుగా మార్చివేసిన నితీష్‌కుమార్ ఐదేళ్లపాటు తనకు ఇక ఎదురేలేదనేవిధంగా కొత్తకూటమితోమళ్లీప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు.

సొంతకారులేని ప్రధాని!

≫ సర్వేనెంబరు 401/ఎలో మరో ముగ్గురితో కలిసిసంయుక్తంగా కొనుగోలుచేసామని, నలుగురికి 25 శాతం చొప్పున స్థలం లభించిందని ఆ మొత్తం స్థలం విరాళంగా ఇచ్చేసినట్లు తెలిపారు. మార్చి నెలాఖరు నాటికి ప్రధానివద్ద కేవలం 35,250 రూపాయలు నగదు మాత్రమే ఉంది. ఆయన జాతీయ పొదుపుపత్రాలు 9,05,105, బీమా పథకాలు 1,89,305 విలువైనవి మాత్రమే ఉన్నట్లు తేలింది. ప్రధానితోపాటు ఆయన కేబినెట్‌సహచరులు కూడా ఆస్తుల వివరాలు వెల్లడించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 2.54 కోట్ల విలువైన చరాస్తులు, 2.97 కోట్లవిలువైన స్థిరాస్తులు ఉన్నట్లు తెలిపారు. మొత్తం 29 మంది కేబినెట్ మంత్రులు గత ఏడాదిలో ఆస్తుల వివరాలను వెల్లడించారు. వీరిలో ధర్మేంద్రప్రధాన్, జ్యోతిరాదిత్య సింధియా, ఆర్‌కెసింగ్, హార్‌దీప్‌సింగ్‌పూరి, పర్షోత్తం రూపాలా, జి.కిషన్‌రెడ్డిలున్నారు. ముక్తార్ అబ్బాస్ న్వ గత ఆర్థికసంవత్సరంలో కేబినెట్‌మంత్రిగాపనిచేసి తర్వాత మంత్రవర్గంనుంచి వైదొలిగారు. ఆయన కూడా తన స్థిరచరాస్తుల వివరాలను వెల్లడించారు.

మంగళవారం దర్గాలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు

రొట్టెలపండుగకు పోటెత్తిన భక్తులు

≫చెబుతుంటారు.ఇళ్లలో తయారు చేసుకొచ్చిన చపాతీలు(రొట్టెలు)చెరువులోని నీళ్లల్లో దిగి తలపై ముసుగువేసుకుని మార్పిడి చేసుకుంటారు.ఆరోగ్యం గురించి మొక్కు కొంటే ఫలితం కనిపిస్తే మరుసటి ఏడాది ఆరోగ్యం రొట్టెకావాల్సిన వారికి పంచి మొక్కు చెల్లిస్తారు.విద్యా రొట్టె,పెళ్లి రొట్టె,సౌభాగ్యరొట్టె,సంతాన రొట్టె,వీసారొట్టె,అభివృద్ధి రొట్టె ఇలా ఎన్నో రకాల రొట్టెలు ఇచ్చి పుచ్చుకోవడం నెల్లూరు బారాషాహీద్ దర్గా ఆవరణలోని చెరువు వద్ద జరుగుతోంది.మత సామరస్యానికి ప్రతీకగా ఈరొట్టెల పండుగలో రొట్టెలు మార్పిడి చేసుకొన్న భక్తులు జిల్లాలోని కసుమూరు,అనుమసముద్రం పేటలోని దర్గాలను సదర్శించి తమ భక్తి భావాన్ని చాటుకుంటారు.దర్గా కమిటీ ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక అలంకరలు చేసి ప్రత్యేక సుగంధాలు,వస్త్రాలు కప్పి దర్శన భాగ్యంతో పాటు,ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మంగళవారంనాడు నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్,రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

స్వర్ణాల చెరువులో జనసందోహం

భారీగా తగ్గిన కరోనాకేసులు

≫ 452కి కేసులు నమోదయ్యాయి. ఉత్తరాఖండ్‌లో 143, హిమాచల్‌ప్రదేశ్‌లో 754,గోవాలో 120, మిజోరమ్‌లో 243 కేసులు నమోదయినట్లు కేంద్రం బులిటెన్ వెలువరించింది. క్రియాశీలకేసులు మొత్తం కేసుల్లో 0.39శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 95.51 శాతంగా ఉంటే మరణాలరేటు 1.19శాతంగా ఉంది. రోజువారి పాజిటివిటీరేటు 3.50శాతం కాగా వారం ప్రాతిపదికన పాజిటివిటీరేటు 4.69 శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 206.88 కోట్ల టీకాడోసులు వేసినట్టు ప్రకటించిన కేంద్రం దేశ వ్యాప్తంగా 87 కోట్లకుపైగా కరోనాపరీక్షలునిర్వహించినట్టు వెల్లడించింది.

ప్రధానితో సీఎం జగన్ విందు

ఆలస్యంగా ఫొటోలు విడుదల చేసిన వైఎస్సార్సీ

విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి: ఢిల్లీలో ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ సమీక్షా సమావేశానికి హాజరైన సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీతో కలిసి లంచ్‌చేసారు.ఆదివారం ఈ ఘటన జరిగినప్పటికి ఎందుకో సీఎంవో ఈ ఫోటోలను మీడియాకు విడుదల చేయలేదు. ఆలస్యంగా నిన్నటి నుంచి సీఎం జగన్ ప్రధాని మోడీతో కలిసి భోజనం చేసిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కెర్లు కొడుతున్నాయి.నేడు అధికార వైకాంగ్రెస్ పార్టీ నేతలు ఈ ఫోటోలను తమ సామాజిక మాధ్యమఖాతాల్లో పోస్టు చేసి వ్యాఖ్యానిస్తున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ కూర్చున్న టేబుల్ నెంబరు1లోనే సీఎం జగన్ కుడా కూర్చుని లంచ్ తీసుకుంటున్న ఫోటోలను ప్రచారం కోసం వినియోగించుకోవడం ఇష్టం లేకనే వాటిని మాధ్యమాల్లో తీసుకుని రాలేదని వైకాంగ్రెస్ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు.

విపక్షనేత చంద్రబాబును ప్రధాని పలుకరిస్తేనే గోరంతలు కొండతలుగా ప్రచారం చేసుకుంటున్నారని ఏద్దేవా చేసారు.ప్రచారాలకు అతీతంగా రాష్ట్రాభ్యున్నతికి సీఎం జగన్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. జగన్ ప్రధానితో మాట్లాడిన సందర్భంలోను రాష్ట్ర అభివృద్ధి అంశాలే మాట్లాడతారన్నారు.

డ్రగ్స్‌మత్తులో బెజవాడ!

≫ అండగా ఉన్న స్థానికులను పోలీసులు గతంలో పట్టుకున్నారు.నాగార్జున విశ్వవిద్యాలయ పరిసరాల నుంచి వడ్డేశ్వరం తదితర ప్రాంతాల్లో మత్తుకు బానిసలున్నట్లు వారు అభిప్రాయ పడ్డారు. అయితే ఆ దిశలో ఆ ప్రాంతంలో పోలీసు,ఎక్సైజ్ నిఘాలోపించింది.దాంతో గంజాయి వ్యాపారులు తమ ఆశ్రిత అడ్డాలను మార్చి,ఎప్పటి మాదిరిగా గంజాయిని,మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్నారు.వీరి గురంతా కార్పోరేట్ కళాశాలలు,ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థుల మీదే ఉంది.ఆయా సంస్థల దగ్గరలోని చిన్నపాటి బడ్డీలు.నిర్ణిత వేళల్లో నిలిపి ఉంచే ఆటోల్లో వీటిని విద్యార్థులకు విక్రయిస్తున్నారు. వీరి గంజాయి.కొన్ని రకాల మత్తు మందులు నందిగామ కేంద్రంగా సరఫరా అవుతున్నట్లు సమాచారం.గుంటూరు జిల్లా అచ్చంపేట నుంచి దమ్ముగూడెం మీదుగా పంటుపై నది దాటించి కొందరు గంజాయిని నందిగామకు తెప్పిస్తు న్నారంటున్నారు.ఇదే రీతిలో ఎర్రుపాలెం(తెలంగాణ)నుంచి గంజాయి వీరులపాడు,తాటిగుమ్మి,గండేపల్లి మీదుగా నందిగామకు చేరుతుందంటున్నారు.మార్గమధ్యంలో కీసరలోను గంజాయిని నిల్వ చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

నందిగామకు వచ్చిన గంజాయి ఆటోల్లోను,చిన్నపాటి గృహావసర వస్తువులను,ఆహారపదార్థాలను విక్రయించే టీవీఎస్ మోపెడ్‌లు,చిన్నకారుల్లోను మధిర అక్కడ నుంచి సత్తుపల్లి మీదుగా ఇతర జిల్లాలకు మళ్లీస్తున్నట్లు చెబుతున్నారు. నందిగామ శివారుల్లో నలుగురు యువకులు వేగంగా కారును నడుపుతూ దుర్మరణం పాలయ్యారు.ఈ ఘటనకు కారాణాలు అన్వేషిస్తున్న క్రమంలో వీరంతా గంజాయి సేవించివున్నట్లు గుర్తించినట్లు సమాచారం.వీరిలో ఒకరు గంజాయిని దిగుమతి చేసుకునే వారంటున్నారు.అతని వద్ద కంచికచర్ల.నందిగామ,విజయవాడ,మధిర,జగ్గయ్యపేట మధిర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు విపరీతంగా గంజాయిని కొనుగోలు చేసేవారంటున్నారు.ప్రమాదం రోజు వారు గన్నవరం విమా నాశ్రయం దగ్గరలో కొందరు నైజీరియన్స్ నుంచి గంజాయి తెచ్చే క్రమంలో వెళ్ళుతూ మార్గమధ్య మంలో ప్రమాదానికి గురై మరణించినట్లు సమాచారం.పోలీసులు ఈ క్రమంలో ఈ నలుగురు యువకుల స్నేహితున్ని అరెస్ట్ చేసి,గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.ఇటీవల కాలంలో నందిగామ,కంచికచర్లల్లో గంజాయి అమ్మకందారుల నుంచి భారీగా మాముళ్ళు వసూలు చేస్తున్నట్లు అభియోగాలున్నాయి.వీరు పోలీసుల దృష్టి వ్యాపారులపై పడకుండా చేస్తామని నమ్మబలుకుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.లభించిన సమాచారాన్ని అనుసరించి చిల్లకల్లు నుంచి విజయవాడ వరకు హైదారాబాద్- విజయవాడ జాతీయ రహదారి.విజయవాడ నుంచి గుంటూరు మీదుగా చైన్నయి వెళ్ళే జాతీయ రహదారి,విజయవాడ నుంచి గన్నవరం మీదుగా వెళ్ళే విశాఖ జాతీయ రహదారిపై విచ్చ లవిడిగా కొన్ని డాబాల పక్క బడ్డీల్లో.విద్యాసంస్థల సమీపంలో గంజాయి అమ్మకాలు సాగుతున్నా యంటున్నారు. గంజాయి,మాదక ద్రవ్యాల వినియోగదారులు,విక్రేతలను గుర్తించే దిశలో పోలీసు నిఘా కొనసాగుతుందని ఏసీపీ నాగేశ్వరరెడ్డి తెలిపారు.ప్రచారం జరుగుతున్నట్లుగా మాదక ద్రవ్యాల వినియోగం లేదని తెలిపారు.

కొత్త వైద్యపథకాలు

≫ సమగ్ర వివరాలు తెలిసే అవకాశం ఉంటుంది. హీల్‌బై ఇండియా పేరుతో మరోపథకం కూడా ప్రధాని ప్రకటించ నున్నారు. ఈపథకం కింద మన దేశవైద్యులను ఏటా కొంతమందిని విదేశాలకు పంపించి వారికి వివిధ చికిత్సలవిధానాలపై శిక్షణ ఇప్పించనున్నారు. హీల్ ఇన్ ఇండియా అన్నది మరోపథకం ఈపతకం కింద భారత్‌లో వైద్యపర్యాటకరంగాన్ని ప్రోత్సహించడం కేంద్రం ముఖ్య లక్ష్యంగా ఎంచుకుంది. ఈ మూడు పథకాలను భారతప్రధాని స్వాతంత్ర్య దినోత్సవంరోజున ప్రకటించనున్నట్లు అదికారవర్గాలు వెల్లడించాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:09/08/22

DAY - SINGAM SERIES Dr No:147	DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 648389	1st Prize Rs.100000/- 251123
2nd Prize Rs.7000/- 75440	2nd Prize Rs.7000/- 33745
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
25815 39706 43384 59364 69249	09911 42420 45359 55382 57118
75581 76083 90316 97246 99292	75488 75581 77663 78977 82261
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0179 0373 0634 1003 1487 2213 5072	0915 2001 2550 2594 2810 2932 3816
8095 8503 9463	4136 4560 7815
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0183 1239 2813 5507 5590 6544 6630	1464 1691 1934 2995 4005 5525 6706
7657 8399 9466	7668 8781 9155
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0036 1130 2668 4028 5425 7563 9168	0047 1664 3403 4589 7012 8170 9381
0070 1167 2683 4106 5672 7888 9172	0122 1803 3572 4965 7037 8204 9415
0111 1300 2690 4158 6084 7973 9190	0131 1900 3576 5102 7114 8247 9540
0218 1362 2705 4241 6185 8120 9252	0207 1918 3622 5205 7235 8329 9573
0263 1485 2743 4695 6348 8475 9360	0549 1968 3666 5446 7423 8431 9672
0388 1579 2814 4725 6681 8525 9407	0598 2239 3682 5508 7541 8623 9688
0420 1747 3115 4830 6737 8631 9577	0817 2429 3717 5540 7620 8670 9850
0516 1865 3205 4903 6743 8670 9578	0819 2648 3848 5586 7629 8674 9899
0637 1888 3371 4909 6750 8766 9703	0861 2705 4058 5720 7630 8917 9921
0756 1889 3421 4942 6757 8815 9842	0875 2739 4060 5727 7647 8932 9950
0782 2142 3801 4983 6759 8864	1049 2813 4064 5997 7653 8955
0821 2314 3815 5001 6990 8971	1167 2909 4316 6133 7696 9054
0830 2471 3827 5096 7024 9080	1242 2925 4351 6208 7830 9159
0941 2594 3879 5266 7100 9097	1280 3042 4493 6693 7898 9248
1014 2656 4013 5420 7167 9129	1356 3349 4568 6697 7914 9355

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:09/08/22

DAY - ROSA SERIES Dr No:147	DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 568648	1st Prize Rs.100000/- 849736
2nd Prize Rs.7000/- 00777	2nd Prize Rs.7000/- 92633
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
04307 17486 29577 34750 37414	09935 12576 31206 33770 59852
57045 69182 70701 92846 95911	87158 87852 88622 95584 98224
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1138 2412 3143 4592 5130 6141 6871	0167 1181 1200 2271 3639 4174 5138
8290 8338 9452	5301 6866 9116
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0390 1695 1845 2379 2708 4480 4549	0675 1893 3225 3550 4030 4212 4229
7274 7465 7837	4604 7035 8580
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0135 1857 3605 5475 6347 7805 9357	0003 1391 2802 4334 5345 7026 8908
0138 1871 3772 5497 6439 7873 9410	0081 1510 3189 4371 5435 7056 9034
0200 2012 4013 5508 6548 8111 9546	0214 1597 3229 4391 5574 7190 9061
0571 2495 4102 5527 6634 8267 9547	0446 1781 3288 4428 5604 7193 9092
0668 2508 4113 5548 6838 8279 9653	0463 1800 3421 4459 5867 7211 9093
0818 2517 4162 5648 6848 8286 9700	0563 1949 3765 4473 5878 7340 9150
0865 2568 4210 5661 6861 8620 9778	0724 1978 3795 4673 5922 7348 9438
0867 2625 4615 5788 6928 8779 9781	0882 2103 3796 4723 6149 7392 9537
0934 2668 4692 5803 6935 8809 9863	1012 2170 3844 4812 6359 7396 9790
1099 2777 4915 5917 7128 8880 9929	1094 2246 3877 4844 6406 7820 9870
1380 2820 5271 5982 7444 8885	1125 2370 3996 4848 6443 7863
1526 3100 5278 6006 7539 9038	1145 2486 4053 4963 6556 7980
1578 3403 5305 6069 7595 9162	1183 2590 4178 5043 6735 8232
1628 3406 5392 6210 7644 9251	1196 2715 4198 5099 6944 8388
1708 3578 5407 6235 7680 9263	1313 2757 4258 5135 6989 8846

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:09/08/22

DAY - THANGAM SERIES Dr No:147	DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 727241	1st Prize Rs.50000/- 178947
2nd Prize Rs.7000/- 97016	2nd Prize Rs.7000/- 04948
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
18562 28120 39915 65001 78896	01464 25493 33533 48125 57669
84480 87074 88384 88699 95349	71395 73877 87599 90966 99074
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1305 1819 2672 3885 4791 7309 7958	0310 1217 1429 2717 5013 6353 6608
8362 8374 8913	7778 8973 9538
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0363 0847 2025 2365 4311 5431 5875	0166 0622 0732 0816 3287 4673 4680
8660 9162 9434	6573 8784 9256
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0032 1419 2848 4696 5955 7173 8593	0200 1793 3214 4173 5992 8315 9366
0183 1420 2898 4771 6231 7236 8931	0519 1964 3374 4228 6274 8334 9495
0404 1425 3191 4774 6292 7302 8960	0628 2010 3482 4257 6509 8385 9576
0450 1456 3288 4789 6329 7313 9225	0713 2046 3561 4300 6596 8393 9584
0573 1547 3332 5390 6352 7381 9240	0769 2067 3606 4371 6598 8475 9664
0662 1570 3615 5455 6465 7460 9313	0780 2357 3652 4566 6669 8672 9723
0676 1727 3805 5545 6485 7496 9422	0875 2400 3715 4613 6899 8724 9868
0744 1976 3826 5557 6498 7728 9553	0884 2546 3862 4769 7088 8918 9870
0808 2219 3981 5566 6645 7838 9573	1069 2552 3935 5119 7243 8998 9882
0825 2371 4106 5584 6864 7910 9605	1097 2612 3938 5177 7368 9038 9974
1117 2443 4331 5793 6970 7984	1247 2805 3997 5206 7579 9146
1164 2454 4368 5845 7014 8008	1312 2832 4014 5251 7665 9157
1178 2455 4418 5870 7019 8380	1497 2965 4091 5458 7679 9209
1181 2666 4481 5886 7065 8416	1547 3026 4129 5536 8057 9222
1212 2668 4591 5939 7164 8428	1703 3092 4165 5582 8272 9344

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:09/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147	DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 913256	1st Prize Rs.50000/- 725657
2nd Prize Rs.7000/- 45786	2nd Prize Rs.7000/- 86368
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
10684 14025 18656 22814 50498	05770 10757 21559 31384 36595
57532 67254 68220 91551 95428	39645 68292 68800 74148 97487
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0211 0910 1567 2687 2972 4492 5671	0611 2375 3372 4102 4259 4896 5290
7362 8211 8340	6258 8366 9638
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1066 1955 2954 3709 4471 4541 4605	1700 1972 2465 2573 2796 3101 4736
6335 7383 9481	6674 8604 9521
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0220 2103 3985 5357 6530 7758 9523	0047 1407 2792 4029 5307 6943 8519
0268 2142 4168 5430 6714 7774 9579	0141 1517 3067 4099 5315 7051 8721
0658 2240 4254 5537 6943 7936 9609	0182 1720 3152 4289 5504 7120 8826
0986 2309 4394 5542 7054 8049 9723	0325 2101 3336 4294 5690 7194 8951
1047 2534 4406 5631 7174 8155 9732	0330 2239 3571 4306 5701 7306 8966
1113 2670 4543 5711 7232 8237 9762	0362 2248 3583 4441 5709 7414 9306
1217 2765 4725 5733 7250 8261 9787	0363 2255 3594 4547 6076 7558 9317
1254 2799 4727 5743 7279 8285 9816	0697 2267 3617 4688 6086 7675 9394
1490 2993 4729 5758 7546 8708 9892	0703 2360 3654 4785 6110 7753 9761
1565 3201 4759 5777 7611 8829 9950	0798 2379 3686 4801 6373 7771 9886
1595 3317 4788 6003 7612 8988	0917 2413 3730 4884 6489 8087
1943 3335 4984 6105 7633 9151	0947 2425 3737 5050 6670 8194
1990 3425 5040 6328 7710 9347	0968 2464 3926 5097 6715 8219
2004 3442 5110 6353 7712 9377	1218 2475 3929 5123 6827 8235
2063 3915 5192 6399 7730 9508	1314 2592 3945 5243 6839 8494

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:09/08/22

DAY - KUMARAN SERIES Dr No:147	DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 364547	1st Prize Rs.50000/- 146227
2nd Prize Rs.7000/- 69274	2nd Prize Rs.7000/- 42332
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
10929 44633 53836 54604 59079	06025 17766 21870 27619 35363
60738 65821 68462 94369 97230	49360 60179 62908 74736 88865
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0394 0535 3873 4234 4303 6525 7535	0275 3712 3764 6380 6465 7327 7472
9275 9363 9644	8454 9867 9999
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
2180 2272 2368 3424 4502 5100 5366	0241 1187 1569 3078 4734 5583 6671
6756 6993 9033	8343 8948 9910
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0494 1818 3522 5107 6674 7517 9114	0166 1776 3611 5179 6279 7093 8607
0599 1987 3617 5180 6753 7732 9208	0171 1777 3723 5303 6359 7097 8769
0605 2026 3643 5371 6883 7843 9255	0334 1868 3737 5338 6368 7146 8915
0687 2052 3720 5541 6919 7894 9261	0409 2008 3738 5433 6382 7167 8966
0908 2127 3750 5571 6961 8011 9403	0462 2330 3818 5444 6452 7268 9057
0949 2173 3772 5622 6970 8123 9466	0575 2388 3821 5509 6461 7312 9116
0961 2290 3870 5661 6989 8431 9476	0698 2633 4389 5660 6712 7562 9180
1141 2760 3892 5842 6991 8434 9791	0762 2858 4414 5702 6722 7645 9234
1173 2764 3975 6122 7082 8485 9931	0879 2937 4432 5781 6781 8029 9412
1205 2879 4038 6148 7200 8699 9949	0917 2944 4486 5885 6848 8035 9430
1316 3157 4269 6177 7377 8857	0934 3268 4499 5902 6855 8162
1510 3207 4729 6326 7396 8898	1030 3300 4584 5956 6901 8261
1532 3296 4753 6404 7462 8909	1044 3545 4728 5972 6926 8345
1606 3357 5010 6598 7467 8953	1271 3562 4868 5989 7031 8359
1618 3520 5043 6647 7490 8988	1681 3598 4966 6212 7035 8581

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:09/08/22

SWARNALAXMI SERIES Dr No:147	DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 379356	1st Prize Rs.50000/- 256205
2nd Prize Rs.7000/- 92608	2nd Prize Rs.7000/- 78449
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
13749 24414 24713 35278 35949	12142 23266 34896 45401 56777
46801 57306 68126 68520 81224	67526 78907 89212 91133 91658
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1721 1891 3633 4340 6051 6531 6565	1312 1364 2943 5320 5383 5640 5743
8191 8319 9487	6532 7906 8575
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0506 2898 4139 4558 4756 5386 5609	0746 1540 1681 1821 3994 4821 6082
6993 7453 9061	6329 8929 9040
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0117 1566 3368 4667 6542 7820 9040	0004 1238 2850 4099 5369 6440 8473
0289 1910 3503 4752 6700 8039 9064	0005 1282 2877 4128 5499 6468 8818
0377 2138 3774 4881 6785 8109 9141	0190 1348 2903 4340 5554 6497 8919
0486 2273 3790 4973 6868 8369 9174	0223 1355 2956 4362 5680 6593 9437
0524 2309 3901 5321 6877 8521 9317	0438 1477 3195 4364 5682 6629 9500
0572 2367 4037 5345 7052 8622 9744	0444 1631 3295 4367 5950 6733 9535
0658 2372 4060 5432 7111 8741 9788	0495 1676 3498 4546 5992 6743 9684
0678 2455 4251 5773 7154 8823 9798	0560 1689 3514 4564 5998 7102 9723
0781 2473 4258 5834 7162 8843 9903	0687 1782 3528 4667 6022 7281 9872
0930 2539 4289 5861 7307 8871 9937	0880 1810 3649 4678 6029 7426 9874
1030 2742 4318 5878 7344 8886	0944 1907 3737 4707 6031 7785
1040 2778 4392 5966 7487 8972	1063 2374 3812 4922 6038 7859
1152 2818 4520 6025 7562 8979	1088 2676 4008 5115 6086 8097
1202 3100 4580 6252 7634 9002	1163 2736 4021 5123 6220 8128
1366 3191 4657 6466 7776 9008	1166 2757 4059 5171 6382 8357

భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి దృశ్యం

శ్రీశైలం ప్రాజెక్టుకు పెరిగిన వరద

≫ అధికారులు అంచనాలు వేస్తు అప్రమత్తంగా ఉన్నారు. జలశయం క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచుతూ గరిష్టస్థాయి నీటినిల్వలను మెయింటినేన్స్ చేస్తున్నారు.కాగా వరద ప్రవహ వేగం పుంజుకోవడంతో 6 రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుంది.ఈ నేపథ్యాంలోనే శ్రీశైలం 6 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకొక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి స్పిల్‌వే గుండా 1,67,898 క్యూసెక్కుల నీరు సాగిపోతుంది.కాగా వరద నీరు అత్యదిక క్యూసెక్కులు చేరడంతో డ్యాం జలకళను సంతరించుకుంది. శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తెరచి స్పిల్ వే ద్వారా 31,248 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 38,164 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 1,01,842 క్యూసెక్కుల నీరు, మొత్తం 1,71,254 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.70 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 213.8824 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,833 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

తెలంగాణలో తాజా కేసులు 494

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు9: రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 494 కేసు లు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,26,778పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గం టలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమో దు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 31,629మందికి కరోనా పరీక్ష లు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,68,43,457 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,17,560మంది కోలుకోగా (98.89శాతం) మంగళవారం 1054 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 5107కు చేరింది.సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 223 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

ఖేలో ఇండియా స్కీం అమల్లో తెలంగాణకు అన్యాయం: కెటిఆర్ రీట్వీట్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9: సోషల్ మీడియాలో చురుకుగా ఉంటే టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరోసారి కేంద్రంపై మండిపడ్డారు. సందర్భాన్ని బట్టి కేంద్రంపై విమర్శలు,వ్యంగ్రాస్త్రాలు కెటిఆర్ సంధిస్తుంటారు. అయితే ఈసారి మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్ చేసిన ట్వీట్‌ను కెటిఆర్ రిట్వీట్ చేశారు. ఖేల్ ఇండియా స్కీమ్ అమలు కోసం కేంద్రం చేసిన కేటాయింపులపై మాజీ ఎమెల్సీ నాగేశ్వర్ ట్వీట్ చేశారు. బిజెపియేతర రాష్ట్రాల పట్ల తీవ్ర అన్యాయం చూపిందన్నారు. తెలంగాణకు రూ.24.11 కోట్లు, ఏపీకి రూ.33.80 కోట్లు విడుదల చేయగా, గుజరాత్‌కు రూ. 608.37 కోట్లు,ఉత్తరప్రదేశ్‌కు రూ.503.02 కోట్లు,కర్ణాటకకు రూ.128.52 కోట్లు విడుదల చేసినట్లు నాగేశ్వర్ పేర్కొన్నారు.

వారం - వర్జ్యం

10-8-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష

త్రయోదశి మ.12-07; పూర్వాషాఢ ఉ.8-24

వర్జ్యం మ.3-50 ల 5-19

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

వార్తాఫలం

మేషం: శ్రమకు తగిన ప్రతిఫలం లభించక పోవచ్చు. సంయమనం పాటించండి.

వృషభం: వృధా సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

మిథునం: వృత్తి రంగాల్లో ఉన్నవారికి ఖర్చులు అధికం. ఆలోచనలు ఫలిస్తాయి.

కర్కాటకం: వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. సాహితీ మిత్రులను కలుస్తారు.

సింహం: శుభ కార్యాలకు హాజరవుతారు. ధర్మ రక్షణకై పాటుపడతారు. గృహ ప్రాప్తి.

కన్య: ఆర్థికంగా బాగుంటుంది. గృహాలంకరణ వస్తువులు కొనుగోలు.

తుల: విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు సానుకూలం.

వృశ్చికం: అకారణంగా మనోవేదనకు లోనవుతారు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

ధనుస్సు: ప్రతికూలతలు ఎదురైనా ముఖ్య నిర్ణయాలు అమలు చేస్తారు.

మకరం: ఆరోగ్యం కుదుట పడుతుంది. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

కుంభం: శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

మీనం: సాహితీ చర్చల్లో పాల్గొంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

10-8Pg3exHMNWJQEFF:Layout 1 8/10/22 12:08 AM Page 1

నిష్పక్ష ప్రజాపాలన జగన్‌కే సాధ్యం : మాజీ మంత్రి ఆళ్ల నాని

ఏలూరులోని 50వ డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని

ఏలూరు పాదయాత్రలో ప్రభుత్వ పాలనపై ఆరా

ప్రభాతవార్త-ఏలూరు: నిస్పక్షపాతంగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో గత మూడేళ్ళుగా సుపరిపాలన అందిస్తున్న సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని మాజీ డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే ఆళ్ళనాని ప్రజలను కోరారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏలూరు నగరంలోని 50వ డివిజన్ పరిధిలో గల బాపూజీకాలనీ, గవరపేట, అరుంధతీపేట ప్రాంతాల్లో ఆళ్ళనాని పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పాలన గురించి ఆరా తీయగా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ 50వ డివిజన్‌లో ప్రజలు నానికి అడుగడుగునా పూలవర్షం కురిపించారు. ఒక ప్రక్క జోరువాన కురుస్తున్నప్పటికీ నాని ఆధ్వర్యంలో మేయర్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు, వివిధ విభాగాల చైర్మన్లు, కార్పొరేటర్లు, అనుచరగణంతో పాదయాత్ర కొనసా గించారు. ఈ సందర్భంగా ఆళ్ళనాని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీ నెరవేర్చే దిశగా వైసిపి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగానే గ్రామస్థాయి పాలన తీసుకువచ్చేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేశారన్నారు.

గతంలో ప్రజలు ప్రభుత్వ సేవలు పొందాలంటే మండల తహశీల్దార్, మున్సిపల్ కార్యాల యాల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగేవారని అయితే జగన్ అందుబాటులోకి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ ద్వారా సుమారు 500 సేవలు ప్రజలకు సచివాలయం నుండే పొందే సదుపాయం కల్పించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాబోయే రెండేళ్ళలో జగన్ మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. ప్రజలు ఎటువంటి సమస్యలు వున్నా నేరుగా ప్రజాప్రతినిధులను కలిసి చెప్పవచ్చన్నారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు, సమస్యల పట్ల అధికారులు సైతం తక్షణం స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. వైసిపి నేతలు, అధికారులు సమన్వయంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులకు అందుతున్నాయా లేదా అనేది పర్యవేక్షించాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త పనిచేయాలని ఆళ్ళనాని సూచించారు. ఈ సందర్భంగా నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు దంప తులు నానికి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం మేయర్ దంపతులు ఆర్ధిక సహాయంతో ఏర్పాటు చేసిన మూడు చక్రాల వాహనాన్ని నాని చేతుల మీదుగా బాపూజీకాలనీకి చెందిన దివ్యాంగురాలికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, ఉడా చైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం, ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ నెర్సు చిరంజీవి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌ఎంఆర్.పెదబాబు, వైసిపి నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, వైసిపి నాయకులు ఎంఆర్‌డి.బలరాం, నగర పాలక సంస్థ కమిషనర్ షేక్ షాహిద్, కార్పొరేటర్లు, వివిధ విభాగాల చైర్మన్లు, కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవారిపాదాలకు శాస్త్రోక్తంగా ఛత్రస్థాపనం

తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి: శేషాచలంకొండల్లోని నారాయణగిరి పర్వతంపై శ్రీమహావిష్ణువు తొలిసారిగా పాదంమోపిన శ్రీవారిపాదాలకు టిటిడి ఛత్ర స్థాపనం చేసింది. మంగళవారం ఈ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నారాయణగిరిశిఖరంపై కలియుగంలో శ్రీనివాసుడు మొదటగా కాలుమోపిన సందర్భాన్ని పురస్కరించుకుని టిటిడి ఆనవాయితీగా ఛత్రస్థాపనం చేస్తోంది. మంగళవారం ఉదయం ఈ కార్యక్రమానికి శ్రీవారి ఆలయం నుంచి పూజాసామాగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగులతో మంగళవాయిద్యాల నడుమ మాఢవీధుల ద్వారా నారాయణగిరికి చేరుకున్నారు. అక్కడ స్వామివారి పాదాలకు అభిషేకం చేశారు. అలంకారం, పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబంధశాత్తు మొర నిర్వహించారు. భక్తులకు ప్రసాదం వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, పార్‌పత్తేదార్ ఉమా మహేశ్వరరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు. పురాణాల ఐతిహ్యం ప్రకారం ఈ మాసంలో ఎక్కువగా గాలులువీస్తాయని, గాలుల నుంచి శ్రీవారిపాదాలకు ఉపశమనం కల్పించడానికి ఛత్రస్థాపన చేస్తారని పేర్కొన్నారు.

రేపు డయల్ యువర్ టిటిడి ఇఓ

తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి: దేశ నలుమూలల నుంచి ఇష్టదైవమ్ వెంకన్న దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులకు సౌకర్యాలు, ఎదురైన ఇబ్బందులు, సదుపాయాల మెరుగుదల తదితర వాటిపై భక్తులు సూచనలు చేయడానికి నిర్వహించే డయల్ యువర్ టిటిడి ఇఓ కార్యక్రమం గురువారం(రేపు)జరగనుంది. గురువారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261 నంబర్‌కు ఫోన్‌చేసి ఇఓ ధర్మారెడ్డితో నేరుగా మాట్లాడవచ్చు. సాధారణంగా ప్రతినెలా మొదటి శుక్రవారం ఈ కార్యక్రమం జరిగేది.

పడుకుని లేచేసరికి ఆర్టీసీ బస్సు మాయం

రాజాం- ప్రభాతవార్త: విజయనగరం జిల్లాలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. వంగర గ్రామంలో ఆర్టీసీ బస్సు మాయం కావడం కలకలం రేపింది. అయితే కొంతసేపటికే దాని ఆచూకీ లభ్యం కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పాలకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును నిన్న రాత్రి వంగర గ్రామంలో సిబ్బంది నిలిపి.. అక్కడే నిద్రపోయారు. తెల్లవారి లేచి చూసేసరికి బస్సు మాయమైపోయింది. బస్సును ఎత్తుకెళ్లారంటూ ఆర్టీసీ డ్రైవర్ వంగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. మీసాలడోలపేట వద్ద ఆర్టీసీ బస్సును పోలీసులు గుర్తించారు. బస్సును గుర్తించామని డిపో మేనేజర్, సీఐ ధ్రువీకరించడంతో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ ఊపిరి పీల్చుకున్నారు. అయితే బస్సు దొంగిలించిన అంగంతకుడు మాత్రం పట్టుబడలేదు. అతను పరారీలో ఉన్నాడని పోలీసులు చెప్పారు. అతని కోసం వెతుకుతున్నామని, అందుకోసం సీసీటీవీ కెమెరాలు పరిశీలిస్తున్నామని పోలీసులు చెప్పారు.

కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ కావాలి

ఢిల్లీలో బీసీ ఎంపీల ధర్నా

పోలవరం నిర్మాణానికి నిధులు రాకుండా టీడీపీ ఎంపీలు అడ్డుతగులుతున్నారు

విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి: కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేకంగా బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని ఏపీకి చెందిన అధికార పార్టీ పార్లమెంటు సభ్యులు ఢిల్లీలో కొద్ది సేపు ధర్నా చేసారు. బీసీ సంక్షేమం వేగవంతంగా జరగాలంటే ప్రత్యేక మంత్రిత్వశాఖ ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్పందించాలని విజ్ఞప్తి చేసారు. విభజన సమస్యలను సైతం పరిష్కరించాలని వారు డిమాండ్ చేసారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎంపీలు మార్గాని భరత్. బీదమస్తాన్‌రావు, చింతా అనురాధలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య మంత్రి జగన్ నేతృత్వంలో నిష్పాక్షికంగా సంక్షే మాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ సభ్యుడు మార్గాని భారత్ స్పష్టం చేసారు. ప్రభుత్వం యొక్క అవి నీతిలేని, పారదర్శక విధానాలకు నిదర్శనం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ మన్నారు. పోలవరంపై చంద్రబాబు నాయుడు విషప్రచారం చేసారని ఆరోపిం చారు. పోలవరంలో ఎటువంటి నిధులు దుర్వినియోగం జరగలేదని స్వయం గా కేంద్ర ప్రభుత్వమే వెల్లడించిందన్నారు. ఇది చంద్రబాబు సిగ్గుతో తల దించుకోవాల్సిన విషయమన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందడం చంద్రబాబుకు ఇష్టం లేదన్నారు. రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టుకు నిధులు రాకుండా చేయాలని తెలుగుదేశం ఎంపీలు ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారు. ఏపీకి అన్యాయం చేసే దిశగా తెలుగుదేశం ఎంపీలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటులో సైతం తాము బిసిల హక్కుల కోసం నిలదీసామన్నారు. ఏపీలో బిసి సంక్షేమానికి సంబంధించిన ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న కృషిని వివరించామన్నారు. సీఎం జగన్ మహిళల పక్షపాతన్నారు. ఎంపీ గోరంట్ల మాదవ్ వీడియో నిజమని తేలితే పార్టీ పరంగా చర్యలు తప్పవన్నారు. ఆయనపై ఎవరు ఫిర్యాదులు కూడా చేయలేదన్నారు. నైతికంగా చర్యలు తీసు కునేందుకు మేము ఇప్పటికే నివేదిక ఇవ్వాలని కోరామన్నారు. ఓటుకునోటు కుంభకోణంలో అడ్డంగాదొరికిన చంద్రబాబు అన్నారు. గోరంట్లది ఒక ఫ్యాబ్రికేటెడ్ వీడియో అన్నారు. అది నిజమా కాదా నిర్ధారణ జరగకుండా ఏం మాట్లాడతామన్నారు. నిత్యావసర వస్తువులు తగ్గించాలని పార్లమెంటులో కొరినట్లు తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న మార్గాని భారత్,ఆర్,కృష్ణయ్య,అనురాధ తదితరులు

అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ!

వృద్ధులు,దివ్యాంగులు తిరుమల యాత్ర వాయిదా వేసుకోండి

తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలకొండపై మళ్ళీ సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. అనూహ్యరీతిలో వేసవిసెలవుల రద్దీ అనంతరం ఇప్పుడు భక్తుల సంఖ్య రెట్టింపవడంతో తిరుమల తిరుపతి దేవస్థానం అప్రమత్తమైంది. తాజాగా గత వారంరోజులుగా తిరుమలలో మోస్తరుగా వున్న భక్తుల రద్దీ మంగళవారం ఉదయానికి ఊహించనరీతిలో చేరింది. ఉదయం 7గంటల సమయానికి వైకుంఠం-2లో 32కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తుల లైన్లు రెండుకిలోమీటర్లు టిబిసి వరకు చేరాయి. సాధారణ సర్వదర్శనానికి 14గంటలు సమయం కేటాయించారు. ఈ రద్దీ మరింతగా పెరగడంతో సాయంత్రానికి భక్తుల లైన్లు లేపాక్షి వరకు చేరింది. దీంతో పెరిగిన భక్తుల రద్దీతో సర్వదర్శనానికి సుమారుగా 15గంటలు పడుతోంది. అనూహ్యంగా వేసవిసెలవులను తలపించేలా రద్దీ పెరగడంతో టిటిడి అధికారులు సామాన్యభక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని వృద్ధులు, దివ్యాంగులు, పలు రకాలుగా వ్యాధిగ్రస్తులు ఏడుకొండల వెంకన్న దర్శనానికి రద్దీ సమయంలో తిరుమలకు రావద్దని, వారివారి యాత్ర తేదీలను మార్చుకోవాలని విజ్ఞప్తి చేసింది. అంతేగాక ఇప్పుడు పెరిగిన సామాన్యభక్తుల సంఖ్యతో ఈ ప్రత్యేక దర్శనాల భక్తులు వచ్చి గంటలుగంటలు తరబడి క్యూలైన్లలో వేచిఉండలేక, సకాలంలో దర్శనం చేసుకోలేక అవస్థలు పడవద్దని సూచించింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 11వతేదీ నుంచి 15వతేదీ వరకు ఈ రద్దీ మరింతపెరిగే అవకాశం వుందని, దీంతో ఆగస్టు 19వరకు వృద్ధులు, దివ్యాంగులు భక్తులు తిరుమలయాత్ర వాయిదా వేసుకోవాలని సూచించింది. అలాగే రానున్న సెప్టెంబర్ 17వతేదీ నుంచి అక్టోబర్ 17వతేదీ వరకు తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం, తిరుమలశనివారాలు ,సాలకట్ల బ్రహ్మోత్సవాలు కారణంగా భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగే సూచనలు ఉన్నాయి. ఈ కారణంగా తిరుమలకు ఆయా రోజుల్లో వృద్ధులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులు వచ్చి ఇబ్బంది పడకుండా తిరుమలయాత్ర వాయిదా వేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

బిసీ,ఎస్సీలను అణగదొక్కేందుకే చంద్రబాబు యత్నం: మంత్రి మేరుగ నాగార్జున

సచివాలయం, ఆగస్టు 9, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బిసీలపై చంద్రబాబు అణగదొక్కే రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. మంగళవారం ఒక సమావేశంలో మాట్లాడుతూ ఎంపి గోరంట్ల మాధవ్‌పై చంద్రబాబు, టిడిపి నాయకులు విషం వెళ్ళగక్కుతున్నారు. మాధవే స్వయంగా ఫోటో మార్ఫింగ్ చేశారని కంప్లైంట్ ఇచ్చారు. విచారణలో నిజాలు వెలుగుచుస్తాయి. మార్ఫింగ్ చేశారా లేదా తేలడానికి గంట సమయం సరిపోతుందని పచ్చదండు చెబుతోంది. మరి నోటుకు ఓటు కేసులో అడ్డంగా దొరికిన చంద్రబాబు వాయిస్ నిర్ధారణ ఇప్పటివరకు ఎందుకు కాలేదు. లోకేష్ అర్ధనగ్నంగా అమ్మాయితో బీచ్‌లో డ్యాన్స్ చేస్తే అది సమ్మతమా..విచారణలో గోరంట్ల మాధవ్ తప్పు చేశాడని తెలితే చర్యలు కఠినంగా ఉంటాయి. అడ్డంగా దొరికి హైదరాబాద్ నుంచి పారిపోయి వచ్చి చంద్రబాబు నీతులు చెబుతున్నారు.

జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులు వేగవంతం

వినియోగదారులకు నిరంతర విద్యుత్, వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు ప్రాధాన్యం :ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు

తిరుపతి,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి: ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలో జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులను వేగవంతం చేయాలని ఆ సంస్థ సిఎండి కె.సంతోషరావు అధికారులకు సూచించారు. తిరుపతిలోని ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో సంస్థ పరిధిలోని సిఇలు, జిఎంలు, ఎస్ఇలు, ఇఇలు, సీనియర్ అకౌంట్స్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోషరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులను పూర్తిచేయాలన్నారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు సంబంధించి రైతులతో అకౌంట్లను ఓపన్‌చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సంస్థ పరిధిలో వ్యవసాయ విద్యుత్ సర్వీసులను త్వరితగతిన మంజూరుచేయాలని సూచించారు. అలాగే జలకళ పథకంలో భాగంగా విద్యుత్ సర్వీసులను మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. విపియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌తోబాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలన్నారు. మరమ్మతుకు గురైన నియంత్రికలను వీలైనంత తక్కువ సమయంలో మార్చేందుకు తగిన స్థాయిలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. సంస్థ పరిధిలో విద్యుత్ పంపిణీ నష్టాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సమ స్యలపై వినియోగదారులు 1912కు కాల్‌చేసి సమస్యలను పరిష్కరిం చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిస్కమ్ సిజిఎంలు కె.నందకుమార్, ఎన్.నరసింహులు, ఎస్‌హెచ్ రషీద్, ఆర్ఎన్ ప్రసాద్‌రెడ్డి, వి,సురేష్‌కుమార్, డిఎస్ వరకుమార్, వై,లక్ష్మీనరసయ్య, ఓఎస్‌డి ఎన్,శ్రీనివాసులు, జిఎంలు జానకిరామ్, అయూబ్‌ఖాన్, బాలకృష్ణారెడ్డి, ఆదిశేషయ్య, చలపతి, గురవయ్య, మురళి, శారద,పద్మ, ఎస్ఇ విజయకుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి ఐదు జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జనకవి జాలాది 91వ జయంతి

విజయవాడ,ఆగస్టు9,ప్రభాతవార్తప్రతినిధి: తెలుగు సాహిత్యంలో జాలాది రచించిన విశ్వమోహిని ఓ సంచలన ప్రయోగమని పలువురు వక్త వ్యాఖ్యానించారు. చలనచిత్రగీత రచయితగా ఆయన రాసిన పాటలు అజరామరమన్నారు. క్రైస్తవ సాహిత్యంలో శాశ్వతంగానిలిచిపోయే అనేకగీతాలను ఆయన రచించారన్నారు. సామాన్య కుటుంబం నుంచి అత్యుత్తమ కవిగా గుర్తింపులోకి వచ్చిన జనకవి జాలాది ఆదర్శ నీయుడన్నారు. నందిగామలో సుప్రసిద్ధ చలనచిత్రకవి డాక్టర్ జాలాది రాజారావు 91వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ సాహిత్య అకా డమీ, నవ్యాంధ్రరచయిత సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. పలు వురు కవులు, రచయితలు, సామాజికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయవాడ కళాక్షేత్రంలో జాలాది విగ్రహానికి పలు రచయితల సంఘాల ప్రతినిధులు పూలమా లలు వేసి నివాళులర్పించారు. జాలాది రచనల్లో వాస్తవికత ఉందని ఆయన జయంతి సందర్భంగా ఏపీ శాసనసభ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ వ్యాఖ్యానించారు.

వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలు

సచివాలయం. ఆగస్టు 9,ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివాసీ కులదేవతల చి త్రపటాలకు పూలమాలలు వేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వి గ్రహాలకు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, గిరిజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. వైఎస్సార్సీపీ గిరిజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మేరాజ్యోత్ హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అభ్యర్థిగా గిరిజన మహిళ ద్రౌపతి ముర్ముకు మద్దతు తెలిపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏక గ్రీవంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాత ఆదివాసీల జీవన శైలిలో అనేక అభివృద్ధికరమైన మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. ఎమ్మెల్సీ డొక్క మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతిని కాపాడుతూనే వారికి మెరుగైన విద్య, వైద్యాన్ని అందుబాటులోకి తీసురావటంతో పాటు ఆరోగ్య భద్రత కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ గిరిపుత్రుల జీవనశైలిని పరిరక్షిస్తూ, వారి సంక్షేమాభివృద్ధికి సీఎం జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.

వలంటీర్లు ఇళ్లకు వస్తున్నారా?

సమస్యలుంటే చెప్పండి: పేటలో గడప గడపకు మన ప్రభుత్వంలో మంత్రి రజనీ

మంగళవారం చిలకలూరిపేట శాంతినగర్‌లో గడప గడపకు మన కార్యక్రమంలో మహిళతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజనీ

చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), ఆగస్టు9,ప్రభాతవార్త: పట్టణంలోని శాంతి నగర్, సంజీవనగర్ ప్రాంతాలలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలోని మహిళలు మంత్రి విడదల రజినికి ఘన స్వాగతం పలికారు. మంత్రి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు.

అదేవిధంగా ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాల జాబితాతో ముద్రించిన కరపత్రాలను ఆ ఇంటి యజమానికి అందచేశారు. వాలంటీర్లు ఇంటికి వస్తున్నారా, పథకాల గురించి చెబుతున్నారా అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఎమైనా సమస్యలు ఉంటే తనకు తెలియచేయాలని ఆమె కోరారు. శాంతి నగర్‌లో ఉన్న బుడగ, జంగం జాతులవాళ్లు తమ సమస్యలను పరిష్కరించాలని తమకు ఇళ్ల నిర్మాణం, రోడు ,, కాలువలు నిర్మించాలని మంత్రికి వినతిపత్రం అందచేశారు. సమస్యను పరిష్కరిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా సంజీవనగర్ ప్రాంతంలోకూడా మంత్రి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మద్దిరాల విశ్వనాథం, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండారు జయకుమార్, కొచ్చెర్ల కిషోర్, తోట బ్రహ్మాస్వాములు, ఇక్కుర్తి పవన్‌కుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోవిందునికి పవిత్రాలు సమర్పణ

అనుబంధ ఆలయాలకు పవిత్రమాలలు

తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి: సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవమ్‌గా ఆవిర్భవించిన తిరుమలకొండపై వైఖానస ఆగమ ఆలయంలో పవిత్రోత్సవాల్లో రెండవరోజు మంగళవారం పవిత్రమాలల సమర్పణ జరిగింది. ఆఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో భక్తులచేతగానీ, ఉద్యోగులచేత తెలిసీతెలియక జరిగిన దోషాల నివృత్తికి చేపట్టే పవిత్రోత్సవాల్లో పవిత్రాల సమర్పణ అత్యంత భక్తితో చేపట్టారు. చారిత్రక ఆధారాల ప్రకారం ఉత్సవమూర్తులకు కావలసిన పవిత్రాలు తయారుచేయడానికి శ్రేష్టమైన జాతిపత్తి మొక్కలను తులసిమొక్కలు పెంచే పెరటిభూమిలో ఈ మొక్కలను పెంచుతారు. ఏడాదికోసారి పవిత్రాలను తయారుచేయడానికి 20 మూరల పట్టు దారం, 200మూరల నూలుదారంగానీ ఉపయోగిస్తారు. ఈ దారాలకు తెలుపుతో బాటు నలుపు, ఎరుపు, ఆకుపచ్చ, పసుపుపచ్చ రంగులు అద్దకం చేశారు. మంగళవారం ఉదయం యాగశాలలో హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టి, 9ఉదయం 9గంటల నుంచి 11వరకు సంపంగిప్రాకారంలో వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. అనంతరం వేదఘోష, మంగళవాయిద్యాల నడుమ శ్రీవేంకటేశ్వరస్వామి మూలవర్లకు, ఉత్సవమూర్తులకు, ఆలయంలోని ఇతర పరివార దేవతలకు, ధ్వజస్తంభానికి, శ్రీభూవరాహస్వామివారికి, బేడి ఆంజనేయస్వామికి పవిత్రమాలలు సమర్పించారు. సాయంత్రం 6గంటల నుంచి 7వరకు పవిత్రమాలలు ధరించిన ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, గృహ స్థభక్తులు పాలొన్నారు.

మాజీ ఎంపీ హార్షకుమార్ తనయుడు శ్రీరాజ్‌పై కేసు

అసభ్యంగా ప్రవర్తించాడని ఓ యువతి ఫిర్యాదు

కోరుకొండ, ఆగస్టు9 ప్రభాతవార్త బ్యూరో: మాజీఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు శ్రీరాజ్‌పై తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. ఈమేరకు సెక్షన్ 35డి, 504 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. రాజమండ్రి మంజీరా హోటల్ నుంచి స్నేహితులతో కలిసి తన కారులో ఫామ్ హౌస్‌కు వెళ్తున్న క్రమంలో తనతో అసభ్యంగా ప్రవర్తించాడని ఫిర్యాదు చేసింది. యువతిని తాకి అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు బలవం తంగా ముద్దుపెట్టుకునేందుకు ప్రయత్నించాడని అభియోగం కాగా ఈ సంఘటనపై ఈ రోజు ఉదయం నుంచి కోరుకొండ పోలీస్ స్టేషన్ వద్ద హైడ్రామా నడిచినట్లు సమాచారం. అయితే ఈ సంఘటనపై పోలీసులను వివరణ కోరేందుకు ప్రయత్నించడగా వారినుంచి సాయంత్రం వరకు ఎటువంటి సమాచారం రాలేదు.. అయితే ఇదిలా ఉంటే మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు శ్రీరాజ్‌పై బాధితురాలు ఫిర్యాదు మేరకు కోరుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేసినట్లు నార్త్ జోన్ డీఎస్పీ కడలి వెంకటేశ్వరరావు వెల్లడించారు. బాధితురాలైన అ అమ్మాయిని తాకి, అసభ్యకరంగా ప్రవర్తించారని ఫిర్యాదు మేరకు సీఐ పవన్‌కుమార్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

రొట్టెలపండగకు 15 కోట్లు విడుదల: మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరుటౌన్, ఆగస్టు9 ప్రభాతవార్త: నెల్లూరుజిల్లా కీర్తి ప్రతిష్టలు పెరిగేలా బారా షాహిద్ దర్గా రొట్టెల పండుగ వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలతో పాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నెల్లూరు నగరంలోని బారాషహీద్ రొట్టెల పండుగ ఏర్పాట్లపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జ్ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ విజయారావుతో కలిసి సమీక్ష జరిపారు. ఈసందర్భంగా మంత్రి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అన్నీ మతాలకు, కులాలకు అతీతంగా జరుగుతున్న రొట్టెల పండుగకు ముందస్తుగానే జనం తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బారా షాహిద్ దర్గా అభివృద్ధికి రూ.15కోట్ల రూపాయాల నిధులను మంజూరు చేసిందన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంత్రి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. బారా షాహిద్ దర్గాగలో మసీదు నిర్మాణానికి రూ.7.5కోట్ల రూపాయాలతో దర్గా ఆవరణలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి, దర్గా అభివృద్ధికి మరో 7.5కోట్ల రూపాయాల మొత్తం 15కోట్ల రూపాయాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

2023న జరిగే రొట్టెల పండుగ నాటికి ఈ నిర్మాణాలు పూర్తి చేసేలా చేయడం జరుగుతుందన్నారు. అలాగే కేంద్ర ప్రభు త్వం ప్రసాదం స్కీమ్ కింద శ్రీవేదగిరి నరసింహాస్వామి వారి దేవాలయాన్ని అభివృద్ధి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున 50కోట్ల రూపాయాలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈపనులు పూర్తయితే పుణ్యక్షేత్రా లుగా రెండు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈసందర్భంగా మంత్రి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గోవర్ధన్‌రెడ్డి వెంట జిల్లా కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబు, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, ఎస్‌పి.విజయరావు, జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్, నగరపాలక సంస్థ కమిషనర్ హారిత, నెల్లూరు ఆర్‌డిఓ మాలోల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి కనకదుర్గా భవాని, స్థానక కార్పొరేటర్ వాసంతి, నిర్వాహక కమిటీ ఛైర్మన్ షాజహాన్, వైస్ చైర్మన్ ఖాధర్‌భాషా, నెల్లూరురూరల్ తహసీల్దార్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

10-8Pg4F :Layout 1 8/10/22 12:03 AM Page 1

వార్త

సాధించాలి అనుకున్న విషయం పట్ల నిర్లక్ష్యమే అతి పెద్ద నేరం.

-పాల్

మళ్లీ కలిసిన పాతమిత్రులు!

బీహార్ సంకీర్ణ రాజకీయాలు ఆకస్మిక మలుపులు తిరుగుతున్నాయి. వ్యూహాలు ప్రతివ్యూహాలతో బీహార్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. బీహార్ ముఖ్యమంత్రి బిజెపికి షాక్ ఇచ్చారు. గడచిన కొన్నాళ్లుగా బిజెపితో అంటకాగిన సిఎం నితీష్‌కుమార్ ఇపుడు మళ్లీ తన భవిష్యత్తు కార్యాచరణను పటిష్టం చేసుకుంటున్నారు. బీహార్‌లో ఇప్పటి వరకూ సీట్ల శాతం తగ్గినప్పటికీ బిజెపి మద్దతుతోనే నితీష్‌కుమార్ ప్రభుత్వం ఏర్పాటు చేసారు. సంకీర్ణ ధర్మాన్ని పాటించామని చెపుతున్న బిజెపి తమను అన్ని రకాలుగా అవమానిస్తోందని, జెడియులో చీలికలకు ఇటీవలి కాలంలోనే ఎమ్మెల్యేలతో బిజెపి హైకమాండ్ సంప్రదింపులు చేస్తోందన్న సమాచారంతో బిజెపితో తెగతెంపులు చేసుకోవాలనే నిర్ణయించారు. ఇందుకోసమే ఆయన హఠాత్తుగా మంగళవారం బిజెపి శాసనసభా పక్షం సమావేశాన్ని నిర్వహించి తన తదుపరి నిర్ణయంపై అందరి నుంచి అభిప్రాయ సేకరణ చేసారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఎన్నికలకు వెళితే ఎన్నికైన సభ్యులు ఎన్నికల వ్యయం భరించలేరని, మరో కూటమి ఏర్పాటుతోనే ప్రభుత్వానికి వెళ్లాలన్న సూచనలు అందడంతో నితీష్ కుమార్ బిజెపితో తెగతెంపులు చేసుకున్నారు. గడచిన రెండునెలలనుంచి ప్రధాని మోడీని కూడా కలవలేదు. అలాగే అత్యంత కీలకమైన నీతిఆయోగ్ సమావేశానికి కూడా డుమ్మాకొట్టారు. బిజెపితో అగాథం పెరగడానికి కారణం తన పార్టీ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకునేందుకు బిజెపి హైకమాండ్ పావులు కదుపుతుందనే సమాచారమేనని తెలుస్తోంది. అంతేకాకుండా మహారాష్ట్రలో శివసేనలో చీలిక తెచ్చినట్లుగా బీహార్ జెడియులో కూడా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చీలికలకు ఆర్‌సిపిసింగ్‌ను పావుగా వాడుకుంటున్నట్లు సమాచారం అందడంతో సింగ్‌కు రాజ్యసభ సభ్యత్వాన్ని పొడిగించకుండా కట్టడిచేసి బిజెపిని కంట కనిపెడుతూ వచ్చారు. మహారాష్ట్ర పరిణామాలతో ఎప్పటికైనా తమ పార్టీకి కూడా బిజెపి నుంచే ముప్పు తప్పదని భావించిన అధికార జెడియు అధినేత పటిష్టమైన వ్యూహంతోనే ప్లేటు ఫిరాయించారు. తన వ్యూహాలకు పదునుపెట్టి అప్పటికప్పుడు గవర్నర్‌ను కలిసి రాజీనామా చేసారు. వెనువెంటనే అత్యధిక స్థానాలు గెలిచిన బీహార్‌లోని లల్లూ ప్రసాద్‌యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్ నేత తేజస్వి యాదవ్, లలూ సతీమణి రబ్రీదేవిలను కలిసి చర్చలు జరిపారు. వెనువెంటనే ఆర్‌జెడి నాయకుడు తేజస్వి యాదవ్‌తో కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని లేఖలను అందచేయడం క్షణాల్లో జరిగిపోయాయి. అంతేకాకుండా ఈ కొత్తకూటమిలోనికి కాంగ్రెస్ ఇతర పార్టీలు కూడా వచ్చే అవకాశం ఉంది. బిజెపికి నమ్మకం ద్రోహం చేసారని, నితీష్‌కుమార్ బీహార్ ప్రజలనుసైతం మోసం చేస్తున్నారన్న బిజెపి విమర్శలను పక్కన పెట్టిన నితీష్ కుమార్ ఎట్టకేలకు మళ్లీ తానే ముఖ్యమంత్రిగా కొనసాగే విధంగా తన ఒప్పందాలతో సర్దుబాట్లు చేసుకున్నారు. కేంద్ర కేబినెట్‌లో తమకు ఒకే ఒక్క మంత్రి పదవి ఇవ్వడం ఇచ్చిన నేతను కూడా అమిత్‌షా తనవైపునకు తిప్పుకుని తన విధేయునిగా మార్చుకుని మహారాష్ట్ర తరహాలో జెడియు ఎమ్మెల్యేల్లో చీలిక తెచ్చేందుకు కుట్రలు చేస్తున్నట్లు ముందస్తుగానే నితీష్ పసిగట్టారు. అమిత్‌షా తమ పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఎంతమాత్రం సహించని నితీష్‌కుమార్ చివరకు బిజెపి తోనే తెగతెంపులు చేసుకున్నారు. ఆర్‌జెడి, వామపక్షాలతో కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వెనువెంటనే నితీష్ కుమార్ మహాఘటబంధన్ నేతగా ఎన్నికయ్యారు. తమకు 160 మంది ఎమ్మెల్యేల మద్దతున్నదని ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని గవర్నర్ ఫఘు చౌహాన్‌ను కలిసి లేఖలు అందచేసారు. 2017లో ఏం జరిగిందనేది మరిచిపోదామని, కలిసి పనిచేద్దామని తేజస్వి యాదవ్‌తో కరచాలనం చేయడం వెనువెంటనే మద్దతు కూడగట్టి గవర్నర్‌ను కలవడం చకచకా జరిగిపోయాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి 125 స్థానాలు దక్కించుకోగా బిజెపికి 74, జెడియుకి కేవలం 43 స్థానాలు మాత్రమే వచ్చాయి. వికాస్‌షీల్ ఇన్‌సాన్ పార్టీ నాలుగు, హిందూస్థాన్ ఆవామ్ పార్టీ సెక్యూరల్ నాలుగుస్థానాలు గెలిచాయి. సభలో ఆర్జెడికి 79 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. మొత్తం శాసనసభ లో 242 స్థానాలకుగాను ఇపుడు బిజెపికి 43మంది ఎమ్మెల్యేల తోపాటు మరో స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్ సింగ్ మద్దతు కూడా ఉంది. మాజీ సిఎం జితన్‌రామ్ మాంఝి హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నలుగురు ఎమ్మెల్యేల మద్దతున్నది. ఆర్‌జెడికి చెందిన 79 మంది ఎమ్మెల్యేలతో కలుపుకుంటే సులువుగా ప్రభుత్వం ఏర్పాటు చేయగల మన్న నిర్ణయానికి వచ్చారు. దీనికితోడు శాసనసభా పక్ష సమావేశంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు మొత్తం నితీష్ కుమార్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మద్దతివ్వడం తో బీహార్‌లో మరో కొత్తకూటమి ఏర్పాటు ద్వారా మళ్లీ ముఖ్యమంత్రిగానే కొనసాగేవిధంగా నితీష్ తన రాజకీయ వ్యూహాలను అమలు చేసారని స్పష్టం అవుతోంది. వాస్తవానికి ఒకప్పుడు చెలిమిచేసిన ఆర్జెడితో తెగతెంపులు చేసుకున్న బీహార్ సిఎం తదనంతరం బిజెపితో చేతులు కలిపారు. అంతకుముందు 2017లో తేజస్వియాదవ్ కూడా తన సోదరునితోకలిసి నితీష్ ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసారు. లాలూ తన యులిద్దరూ అవినీతిపరులని ఆర్జెడితో తెగతెంపులు చేసు కుని మళ్లీ బిజెపి చెంతకు చేరి ముఖ్యమంత్రిగా పదవిలో కొనసాగిన సంగతి తెలిసిందే. అయితే మళ్లీ తేజస్వి డిప్యూటీ సిఎంగా వచ్చేందుకువీలుగానే మహాఘటబంధన్ ఆవిర్భవించినట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే మహారాష్ట్ర పరిణామాలు బీహార్‌లో చోటుచేసుకోకుండా ఉండేందుకే సిఎం నితీష్ కుమార్ ముందస్తు వ్యూహంతోనే బిజెపితో తెగతెంపులు చేసుకుని పాత మిత్రునితో మళ్లీ భుజం కలిపినట్లు తాజా రాజకీయపరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. పూర్తికాలంపాటు ప్రభుత్వం కొనసాగించేందుకువీలుగా పథకరచన చేయడంలో దిట్ట అయిన నితీష్ ఇపుడు కాంగ్రెస్ పార్టీతోనూ చేతులుకలిపే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. మొత్తంగాచూస్తే బిజెపి చీలిక వ్యూహాలు బీహార్‌లో బెడిసి కొట్టాయని చెప్పకతప్పదు.

గతాన్ని గుర్తుపెట్టుకోనివారు, తిరిగి గతాన్ని అనుభవించవలసి వస్తుంది.



గౌతమబుద్ధ

అణుకువ లేకపోతే అందం కూడా వికారంగా, అసహ్యంగా కనిపిస్తుంది.



వి.జాన్సన్

ప్రజావాక్కు

మైనింగ్ మాఫియాకి అడ్డుకట్టవేయాలి

ములుగు జిల్లాలో ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు నిర్విరామంగా జరుగుతూ ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో ఇటీవల ప్రముఖ న్యాయవాది మూలగుండ్ల మల్లారెడ్డిని ప్రత్యర్థులు దారికాచి అత్యంత పాషవికంగా హతమార్చిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ముఖ్యంగా ములుగు జిల్లాలోని మల్లంపల్లి ప్రాంతంలో ఉన్నటువంటి ఎర్రమట్టి క్వారీలలో మైనింగ్ మాఫియా నిరంతరాయంగా తవ్వకాలు జరుపుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. మైనింగ్ రెవెన్యూశాఖ అనుమతి పొందిన కంపెనీలు సుమారు 60వరకు అధికారికంగా ఉన్నట్లు అదేవిధంగా 450 ఎకరాల్లో మైనింగ్ జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇదేకాకుండా అనధికారికంగా వెయ్యికిపైగా ఎకరాల్లో అక్రమంగా మైనింగ్ వ్యాపారం జరుగుతున్నట్లు తెలుస్తుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

క్రీడానెట్‌లను ప్రోత్సహించాలి

మన ప్రభుత్వాలు అభివృద్ధిపేరుతో ప్రైవేట్ టెలికాం సంస్థలకు పలు రాయితీలివ్వడంతోపాటు ఆ సంస్థలమధ్య పెరిగిన ధరల పోటీతో సెల్‌ఫోన్, ఇంటర్నెట్ ఛార్జీలు విపరీతంగా తగ్గుతూ చివరకు నెలకు కేవలం రూ. 150లతో రోజులో ఎంత సేపు అయినా మాట్లాడుకునే ప్లాన్లుకూడా వచ్చాయి. ఈ అపరిమితం కాల్స్ పథకాల ప్రలోభంతో ఎందరో అనవసర విషయాలపై సైతం గంటలకొద్దీ మాట్లాడుతున్నారు. ఇక యువత తీరికవేళల్లో క్రీడామైదానాలు, క్రీడాసౌకర్యాలు లేక మత్తు మందు వలె స్మార్ట్‌ఫోన్లకు బానిసలైపోతున్నారు. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాభివృద్ధిపై దృష్టిసారించి ఖాళీగా నున్న, కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వస్థలాలను గుర్తించి వాటిని క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్ది క్రీడాసౌకర్యాలు కల్పిస్తే మనదేశంకూడా క్రీడారంగంలోఅగ్రరాజ్యాల సరసన అనతికాలంలో చేరుతుంది.

-టి.సి.సాంబశివరావు, గుంటూరుజిల్లా

జనావాసాల్లోకి వన్యప్రాణులు

రాష్ట్రంలో జనావాసాల్లోకి వన్యప్రాణుల సంచారం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. గ్రామాల్లో చిరుత పులులు, ఏనుగులు, ఎలుగుబంట్ల సంచారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాష్ట్ర అటవీ శాఖలో తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో వాటిని అదుపు చేయడం పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వం తగినంత మంది సిబ్బందిని వెంటనే నియమించి వన్యప్రాణులను జనావాసాల్లోకి రాకుండా చూడాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

పెరుగుతున్న అవినీతి

బెంగాల్‌లో బయటపడిన స్కూల్ సర్వీస్ కమిషన్ కుంభకోణం మమత సర్కారు ప్రతిష్టను దారుణంగా దిగజార్చింది. నిన్నటి వరకు జాతీయ ప్రత్యామ్నాయంగా ప్రచారం చేసుకుంటున్న మమతా బెనర్జీ తన ప్రభుత్వం ప్రతిష్టను కాపాడుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు రాజకీయాలలో అవినీతి ఎంతగా పేరుకుపోయిందో ఇట్టే అర్థమవుతోంది. 2013లో టెట్ ఫలితాలలో కేవలం 1.07 శాతం అభ్యర్థులు మాత్రమే అర్హత సాధించినట్టు ప్రకటించారు. 55 లక్షల మంది అభ్యర్థులు రాసినట్టు మొదట వివరాలురాగా తర్వాత హఠాత్తుగా 45లక్షల మంది మాత్రమే రాసినట్టు ప్రకటించారు. తర్వాత 17లక్షల 72వేలకు కుదించారు. 18,792 మంది అర్హత సాధించారని వెల్లడించారు. ఇదంతా పెద్ద బూటకమని, పరీక్షా ఫలితాలను దిద్దడంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని విపక్షాల విజ్ఞప్తులను మమత ప్రభుత్వం పక్కన పెట్టేసింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

సర్దుబాటు ఛార్జీల భారం

ఎపిలో విద్యుత్ వినియోగదారులపై సర్దుబాటుఛార్జీల బాదుడు మొదలైంది. ఈఆగస్టు నుంచి మూడేళ్లపాటు వినియోగదారులు ఈ సర్దుబాటు ఛార్జీలను మోయనున్నారు. 2014-19 మధ్య కాలంలో వినియోగించిన ప్రతియూనిట్‌కు 23 పైసల వంతున సర్దుబాటు ఛార్జీలు వసూలుచేస్తున్నారు. అద్దెగృహాల్లో ఉంటున్న వారు తమకు సంబంధంలేకపోయినా ఇప్పుడు ఈ భారం మోయాల్సి రావడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈవిషయమై గృహ యజమానులతో ఎదురు మాట్లాడలేక సర్దుకుపోతున్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు, కూరగాయలు గ్యాస్ ధరలు పెరిగి సతమతమవుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు ఇప్పుడు ఈ సర్దుబాటు ఛార్జీలు మోయాల్సి రావడం తలకు మించిన భారంగా భావిస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

చరవాణి దూరం చేయాలి!

అత్యధిక నేరాలకు చరవాణిలే కారణమని ఓ అధ్యయనంలో తేలింది. నేరాల సంఖ్య గణనీయంగా పెరగడానికి, ప్రపంచం ఇంత దారుణంగా తయారవ్వటానికి చరవాణులే కారణమవుతున్నాయి. సమాజంలో రుగ్మతలు పారదోలే ఏకైక సాధనం పుస్తకం. చరవాణులను దూరం చేసి, పుస్తకాలకే పిల్లల్ని చేరువ చేయాలి. పుస్తకాలు మాత్రమే మనిషికి జ్ఞానాన్ని ఇస్తాయి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

జీవ ఇంధనాల వాడుకతోనే జీవులకు మనుగడ!

మనదేశంలో, రాష్ట్రంలో లీటరు పెట్రోలు ధర రూ.120 దాటి వాహనదారులకు పగలే చుక్కలు కనపడుతూ, జేబుకు చిల్లుపడి, కళ్లుబైర్లు కమ్ముతున్నమాట యధార్థం. ఈ కరోనానేపథ్యంలో ఉపాధి, ఆదాయం లేక తల్లడిల్లు తున్న ఈతరుణంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి తొట్రిల్లు తున్న మనం అందరం జీవ ఇంధనాలు వాడకంవైపు పరుగులు తీస్తూ, ఆదాయాన్ని ఆదా చేసుకుంటూ, ఆరోగ్యం కాపాడు కుంటూ, భూతాపం నివారణకు, భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం సమకూర్చే దిశగా ఈ ప్రపంచ జీవ ఇంధనాల దినోత్సవం జరుపుకొనుట ఎంతైనా అవశ్యం.

ఐ.ప్రసాదరావు

ఖనిజేతర ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహించడం, జీవ ఇంధనాలపై ప్రజలకు అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఆగస్టు 10వ తేదీన ప్రపంచ జీవ ఇంధనాల దినోత్సవం జరుపుకుంటారు. అంతేకాకుండా 1893లో ఇదే రోజు డీసెల్ ఇంజెన్ సృష్టికర్త 'సర్ రూడాల్ఫ్' జర్మనీలోని 'ఆగ్స్‌బర్గ్'లో వేరుశనగ నూనె ఇంధనంగా ఉపయోగించి 10 అడుగులు (3.05 మీటర్లు) ఐరెన్ సిలెండర్ పనిచేయించి శిలాజేతర ఇంధన వాడకానికి శ్రీకారం చుట్టిన రోజుగా పరిగణిస్తూ, ఆయన స్మృతితో ఈ రోజు జరుపుకుంటారు. మానవుడు అనాదిగా తన ఆహారం, రవాణా, ఉత్పత్తి కోసం అడవుల నుంచి ఆకులు, కర్రలు వాడుతూ వాటి నుంచి వచ్చే శక్తిద్వారా తన అవసరాలు తీర్చుకుంటూ మనుగడ సాగించాడు. అయితే 19 శతాబ్దం నుండి పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, జనాభా పెరుగుదల, అవసరాలు పెరిగి రవాణా సౌకర్యాలు ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రకృతి వనరులైన అడవులు, కొండలు, శిలాజ ఇంధనాలు (పెట్రోల్, డీజిల్, బొగ్గు, గ్యాస్ వంటివి) తరిగిపోతూ ఉండుట అదే సమయంలో కర్బన్‌ఉద్గారాలు పెరిగి తరచూ ప్రకృతి ప్రకోపిస్తూ (ప్రస్తుతం గ్రీస్, టర్కీ అడవుల్లో కారుచిచ్చు, ఇటీవల చైనాలో వర్షాలు వరదలు, కెనడా అమెరికా దేశాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి) ఈ భూగోళం మీద మానవులతో పాటు సకల జీవుల మనుగడ ప్రమాదం అంచున నిలబడి, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. పెద్దపెద్ద హిమానీనదాలు, మంచు పర్వతాలు కరిగిపోతూ ప్రతీ సంవత్సరం సముద్ర నీటి మట్టాలు పెరుగుతూ, అనేక భూభాగాలు మునుగుతూ (మనదేశంలో లక్షదీవులు)మనుగడ పెను సవాలుగా మారుతుంది. ఈ దుష్పరిణామాలు అన్నింటికీ కారణం శిలాజ ఇంధనాలు, థర్మల్ విద్యుత్‌తో పనిచేసే పరిశ్రమలు, మోటార్ వాహనాలు, రవాణా సౌకర్యాలు, రైళ్లు, బస్సులు, ఓడలు, విమానాలు, మినీ యుద్ధాలుగా (ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఆందోళన కలిగిస్తున్న చైనా-తైవాన్ పరిస్థితి, ఇజ్రాయెల్ గాజాపై దాడులు) ప్రపంచవ్యాప్తంగా రోజూ సాగుతున్న హింసాత్మక ఘటనల వల్ల వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తూ సకల జీవుల మనుగడకు ఆరోగ్యానికి విపత్తు కలుగుతుంది. పారిస్ ఒప్పందాన్ని, ఇటీవల గ్లాస్గోలో జరిగిన కాప్ 26వ సమావేశం తీర్మానం గౌరవిస్తూ మనదేశం జీవ, ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో 2015 నుంచి కేంద్ర పెట్రోలియం, సహజ వనరులు శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జీవన ఇంధనాల దినోత్సవం జరుపుతూ కొన్ని లక్ష్యాలు నిర్దేశించుకుని, ఆ లక్ష్యం సాధనకు ముందుకు సాగుతోంది. వీటిలో ముఖ్యంగా 2022 నాటికి పెట్రోల్‌లో 10శాతం ఇథనాల్ వాడాలని, 2030 నాటికి 20 శాతంవాడాలని నిర్ధారించారు. అంతేకాకుండా జీవ ఇంధనాలు- ఇథనాల్, బయోడీజిల్, బయోగ్యాస్ ఉత్పత్తి పెంచి, గ్రామస్థాయినుంచి వినియోగం పెంచాలి అని తెలిపారు. దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు అనేక లక్షల విదేశీ మారక ద్రవ్యం కలిసివస్తుంది. దీనికి అనుగుణంగా 10వేల కోట్లతో 12 నూతన ఆధునిక రిఫైనరీలు ఏర్పాటు చేసి, సుమారు 1.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలి అని ప్రణాళికలు సిద్ధంచేశారు. అయితే కొంచెం సమయం పట్టే అవకాశం ఉంది. ఈలోగా ప్రైవేట్‌రంగంలో నుమాలీ గఢ్ రిఫైనరీ వెదురు వ్యర్థాలతో ఇంధన తయారీకి 950 కోట్ల పెట్టుబడులతో, ప్రజ్ ఇండస్ట్రీస్ మూడువేల కోట్లతో జీవ ఇంధన ప్రాజెక్ట్, ప్రభుత్వరంగ చమురు కంపెనీలు ఐదువేల కోట్ల పెట్టుబడితో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేసి, జీవ ఇంధనాల ఉత్పత్తికి సమయాత్తం అవుతున్నారు. ఈలోగా వాడేసిన వంటనూనెలు, జంతుకొవ్వులు, వంటకు పనికిరాని నూనెలు0.001శాతం పాళ్లలో డీజిల్‌లో కలుపుతున్నారు. ప్రభుత్వాలు ఒకవైపు ఇథనాల్ అభివృద్ధికి పాటుపడుతూ మరోపక్క గృహ అవసరాలకు మిథనాల్‌పై దృష్టి సారించింది. మనదేశంలో 2015-16లో 1.1 కోట్ల లీటర్ల బయోడీసిల్ సమపార్జన చేయగా, 2019-20 నాటికి 10.56 పెరుగ్దల

గమనార్హం. భారత్‌లో 'ఇయామి ఆగ్రోటెక్ లిమిటెడ్' అతిపెద్ద బయోడీసిల్ ఉత్పత్తి చేసే సంస్థ. 2021 డిసెంబర్ నాటికి 25 వేల కోట్ల బయోడీసిల్ ఉత్పత్తి చేసింది. మనదేశంలో ఆరు రకాల వృక్షాలు ప్రతీ సంవత్సరం 650 మిలియన్ల లీటర్ల బయోడీసిల్ ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్నా, కేవలం నేడు 280 మిలియన్ల బయోడీసిల్ ఉత్పత్తి చేయగలుగుతున్నాం. కనీసం 2030 నాటికి 8.60 శాతం వాహనాలు బయోడీసిల్‌తో నడిచేవిధంగా పథకాలు రచిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో 0.7శాతం మాత్రమే అన్ని దేశాల్లో బయోడీసిల్ వాడుతూ ఉండగా, మన దేశంలో కేవలం 0.2శాతం మాత్రమే వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా బయోడీసిల్ వాడకంలో టాప్‌ఫైవ్ దేశాలు ఇండోనేషియా, అమెరికా, బ్రెజిల్, జర్మనీ, అర్జెంటీనా, ఇండోనేషియా 137.86 వేల బ్యారెల్ వాడకంతో ప్రపంచంలోనే మొదటిస్థానంలో ఉంది. పర్యావరణం కాపాడటానికి భూతాపం తగ్గించడానికి, శిలాజఇంధనాలు వాడకం తగ్గించడానికి ఈ బయోడీసిల్ వాడకం పెరగడమేప్రత్యామ్నాయం. ముఖ్యంగా మనదేశం చమురు, వంటగ్యాస్‌లను సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, అబుదాబీ నుండి దిగుమతి చేసుకుంటూ యేటా ఆరులక్షల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఈ సొమ్మును మనం ఆదా చేసుకోవాలి అంటే ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వాడకం అనగా జీవ ఇంధనాల వాడుకతోనే సాధ్యం. 2015 ఆగస్టులో ఒడిశాలోని 'తాల్చేర్'లో మొదటి జీవడీసిల్ పైలట్ పథకం అమలుచేస్తూ, ప్రస్తుతం ఆరు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. చెరకు, మొక్కజొన్న చొప్ప తదితరాల సెల్యు లోజ్‌తో తయారయ్యే ఆల్కహాల్‌ను 'ఇథనాల్' అంటారు. దీనిని పెట్రోల్ డీజిల్‌లో కలుపుటద్వారా చమురు దిగుమతి తగ్గించవచ్చు. ఇప్పటి వరకూ మొక్కజొన్నతో తయారైన 80శాతం ఇథనాల్‌ను మనం అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. మనదేశంలో ఇథనాల్ తయారీకి 'జట్రోఫా' మొక్కలు, సుబాయిల్ వంటివి పెంచి, 2022 నాటికి 50వేల కోట్లు, 2040 నాటికి 1.25 లక్షల కోట్ల రూపాయలు మిగిలే దిశగా ప్రయాణంచేయాలి. ఒక్క 2018లోనే 60 కోట్ల లీటర్ల ఇథనాల్ దిగుమతి చేసుకుని, అనేక కోట్ల రూపాయలు విదేశీయులపరం చేస్తున్నాం. జీవ ఇంధనాలు నాలుగు తరగతులుగా చెప్పవచ్చు. మొదటి తరగతి మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, సోయాగింజలు, పామాయిల్ వంటి ఆహార ధాన్యాల నుండి తయారు చేసే ఇంధనమే బయోడీజిల్, ఇథనాల్. దీనివల్ల భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడుతుంది. రెండవ తరగతి, వ్యవసాయ వ్యర్థాలు, కొయ్యముక్కలు నుంచి తయారు చేసే ఇంధనం బయోమాస్. మూడవ తరగతి రావి, జొన్న, ఆగ్లే ద్వారా జీవ ఇంధనాలు. నాలుగో తరగతి అధికశక్తి ఇచ్చే ప్రత్యేక మొక్కలు. బూడిద ఎక్కువగా ఉండే బొగ్గు, మున్సిపల్ చెత్త నుండి మిథనాల్ గ్యాస్‌ను, వంటగ్యాస్‌గా మార్చుకోవచ్చు. పశ్చిమ బెంగాల్‌లో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. బొగ్గు, బయోమాస్ ద్వారా మిథనాల్ ఉత్పత్తితోపాటు డైమిథైల్ ఈథర్ (డి.యమ్.ఇ) ఇదికూడా ఒక రకమైన ఇంధనం ఉత్పత్తి చేయవచ్చు. అభివృద్ధి చెందుతున్న మనదేశానికి ఇబ్బడిముబ్బడిగా ఇంధనాల అవసరం చాలా అవసరం. కాబట్టి స్వయంసమృద్ధికి బయో ఇంధనాలే శరణ్యం. సాంప్రదాయకంగా ప్రస్తుతం వాడుతున్న శిలాజ ఇంధనాల వాడకం తగ్గించాలి. కాలుష్యనియంత్రణకు కట్టుబడాలి. ఘన, ద్రవ, వాయు జీవ ఇంధనాలు ఉత్పత్తి వాడకం పెద్దఎత్తున ఇకనుండైనా అమలు చేయాలి. పొడిచెత్త, తడి చెత్త ద్వారా, వ్యవసాయ వ్యర్థాలు, అవశేషాలు, జంతుకొవ్వులు, మొక్కల ద్వారా భారీఎత్తున జీవ ఇంధనాలు ఉత్పత్తి చేయాలి. ఆ విధంగా రైతులు, ప్రజలు అందరూ సహకరించాలి. అదే సమయంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి అని గ్రహించాలి. ఎలక్ట్రికల్ వాహనాలు, సైకిళ్ల వాడకం పెంచాలి. ఎకో ఫ్రెండ్లీ వస్తువుల వాడకానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. ముఖ్యంగా ఇటీవల కాలంలో మనదేశంలో, రాష్ట్రంలో లీటరు పెట్రోలు ధర రూ.120 దాటి వాహనదారులకు పగలే చుక్కలు కనపడుతూ, జేబుకు చిల్లుపడి, కళ్లుబైర్లు కమ్ముతున్నమాట యధార్థం. ఈ కరోనానేపథ్యంలో ఉపాధి, ఆదాయం లేక తల్లడిల్లు తున్న ఈతరుణంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి తొట్రిల్లు తున్న మనం అందరం జీవ ఇంధనాలు వాడకంవైపు పరుగులు తీస్తూ, ఆదాయాన్ని ఆదా చేసుకుంటూ, ఆరోగ్యం కాపాడు కుంటూ, భూతాపం నివారణకు, భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం సమకూర్చే దిశగా ఈ ప్రపంచ జీవ ఇంధనాల దినోత్సవం జరుపుకొనుట ఎంతైనా అవశ్యం. ●

విద్యార్థినేత నుండి ఉపరాష్ట్రపతి వరకు..

యాడవరం చంద్రకాంత్ గౌడ్

అసలు సిసలైన ఆంధ్రుల వేషధారణతో, తెల్లటి పంచెకట్టుతో, చూస్తేనే తెలుగు తేజముట్టి పడుతుంది. మోముపై చెరగని చిరునవ్వు, అన్ని భాషలతో పరిచయం ఉన్న మేధావి, ఆయన ప్రసంగం, ఆద్యంతం అంత్యప్రాసలతో, పండిత పామర జనరంజకం. భారతీయ జనతా పార్టీకి పట్టుగొమ్మ. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా, కేంద్రమంత్రిగా, విశేష అనుభవం. ఉపరాష్ట్రపతిగా ఆ పదవికే వన్నె తెచ్చిన జన హృదయనేత. పరాయిభాష కంటే మాతృభాష బాగా గౌరవించే మనిషి. మాతృభాష కళ్లు వంటివి, పరాయి భాష కళ్లద్దాలు అని చెబుతుంటారు. కళ్లు ఉంటేనే కళ్లద్దాలు. అలాగే మాతృభాష వస్తేనే వేరే భాషలు నేర్చుకోవాలంటాడు వెంకయ్యనాయుడు. దేశ ప్రథమ పౌరుడి పదవి తర్వాత రెండవ అతిపెద్ద పదవి అయిన ఉపరాష్ట్రపతి పదవికి వెంకయ్యనాయుడు ఎన్నుకోబడినారు. ముప్పవరపు వెంకయ్యనాయుడు ఈ పేరు తెలియని వ్యక్తులు ఉండరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరుజిల్లాలో సాధారణ మధ్యతరగతి కుటుంబంలో 01జులై1949లో రంగయ్య నాయుడు, రమణమ్మ దంపతులకు జన్మించాడు. నెల్లూరులో డిగ్రీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో పట్టాపొందాడు. విద్యార్థిగా ఉన్నప్పటి నుండే వెంకయ్యనాయుడు ప్రజాసంక్షేమానికి పాటుపడ్డారు. 1973-74లో ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడే అతనిలో రాజకీయ లక్షణాలు కనిపించాయి. మూడు సంవత్సరాలు జనతాపార్టీ యువ విభాగానికి అధ్యక్షుడిగా పని చేశారు. 1978లో తొలిసారి ఉదయగిరి శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1980లో బిజెపి శాసనసభ పక్షనేతగా వ్యవహరించాడు. 1985లో బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడి, 1988లో రాష్ట్రఅధ్యక్షుడుగా నియమించబడ్డారు. మొదటిసారిగా 1998లో రాజ్యసభకు ఎన్నుకోబడ్డారు. దాదాపు 60సంవత్సరాల రాజకీయజీవితంలో రెండు మార్లు శాసనసభ్యుడి గా, జాతీయ రాజకీయాల్లో చేరినతర్వాత సుదీర్ఘకాలం రాజ్యసభ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించాడు. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో తన వాక్ చాతుర్యంతో దేశ వ్యాప్తంగా విశేష ప్రజాభిమానాన్ని కూడ గట్టుకున్న రాజకీయ విజ్ఞుడు వెంకయ్య. నూనుగు మీసాల వయసులోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో చేరి క్రమశిక్షణకు మారుపేరుగా ఎదిగాడు. ఆనాటి జనసంఘ్ నాయకుడైన అటల్‌బిహారీ వాజ్‌పేయ్ ఉపన్యాసానికి ఆకర్షితుడై అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకుడిగా, ప్రజాసేవకై రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, విలక్షణమైన నాయకుడిగా అచిరకాలంలోనే ఎదిగారు. జెపిగా పేరుగాంచిన, జయప్రకాష్ నారాయణ మొదలు పెట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో, విద్యార్థి నాయకుడిగా వెంకయ్యది ముఖ్యభూమిక. జనసంఘ్ నుండి భారతీయ జనతాపార్టీ ఆవిర్భవించిన తర్వాత పార్టీలో చేరి విశేష సేవలు అందించారు. దక్షిణాదిరాష్ట్రాలలో ఆనాటి అగ్రనేతలైన వాజ్‌పేయ్ అద్వానీల ప్రసంగాలను తెలుగులోకి అను వదించారు. బిజెపికి రథయాత్ర ద్వారా దేశవ్యాప్తంగా వైభవం తీసుకొచ్చిన లాల్‌కిషన్ అద్వానీకి అత్యంత సన్నిహితుడు. అగ్రనేతల అభిమానాన్ని

వెంకయ్యనాయుడు గారు

నేడు పదవీ విరమణ చేస్తున్న వెంకయ్యనాయుడు

చూరగొన్న తెలుగుబిడ్డ. 2014సార్వత్రిక ఎన్నికలముందు నరేంద్ర మోడీని బిజెపి ప్రధానమంత్రి అభ్యర్థిగా గట్టిగా సమర్థించారు. కేంద్ర పట్టణాభివృద్ధి, గ్రామీణశాఖ అభివృద్ధి మంత్రిగా పనిచేసి ఆ శాఖలకే వన్నెతెచ్చాడు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా 2002 నుండి 2004వరకు పనిచేశారు. అదేసంవత్సరం లోక్‌సభ ఎన్నికల్లోపార్టీ పరాజయానికి నైతిక బాధ్యతవహించి అధ్యక్ష పదవికి రాజీనామాచేశారు. పార్టీలో ఎక్కడ అంతర్గత సంక్షోభం సంభవించినా పార్టీ దూతగా వెళ్లి సమస్య సమసిపోయేలా చేసేవారు. జాతీయ నేతలతో ఆప్యాయంగా 'వెంకయ్య జీ' అని పిలిపించుకున్న నాయకుడు. వెంకయ్యగారి సేవలుదేశానికి అవసరం ఉందని, ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేయడం, బిజెపి పార్టీలో తనకున్న ప్రత్యేకతను చాటిచెపుతుంది. రాజ్యసభ ఛైర్మన్‌గా సభను నడిపించడంలోఅతనికి అతడేసాటి. కీలక బిల్లులైన 370 ఆర్టికల్ రద్దు, జమ్ముకాశ్మీర్ విభజన లాంటిబిల్లుల విషయంలో, రాజ్యసభలో గట్టెక్కించి ప్రభుత్వానికి ఉపశమనం కలిగించారు. తన నేర్పుతో, ఓపికతో ఎలాంటి సమస్యనైనా వేగంగా పరిష్కరించడంలో ఆయన దిట్ట. పెద్దరికంతో హుందాగా వ్యవహరిస్తూ, కఠిన చర్యలకుకూడా వెనుకాడని నాయకుడు వెంకయ్యనాయుడు. ●

చైనా-తైవాన్ మధ్య యుద్ధమేఘాలు!

ఇస్కా రాజేష్‌బాబు

అమెరికా సెనేట్ స్పీకర్ నాన్సీ పెలోసీ తైవాన్ పర్యటన పెద్ద ప్రకంపనమే సృష్టించింది. ఎట్టకేలకు ఆమె తైవాన్‌లో అడుగుపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న చైనా కస్సుమంటూ జరగబోయే ఏ పరిణామానికైనా అమెరికానే కారణమంటూ తన అక్కసును వెళ్లగక్కింది. ఈ నేపథ్యంలోనే తైవాన్‌పై చైనా కక్షసాధింపు చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా తైవాన్ దిగుమతులపై నిషేధం విధించింది. చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తైవాన్ సహజ సిద్ధ ఇసుకను నిషేధిస్తూ కారణాలను వెల్లడించకుండానే నోటీసులు జారీ చేసింది. ఇలా తైవాన్ ఎగుమతులను చైనా నిషేధించడం తొలిసారికాదు. ఇలా మార్చి 2021లో తైవాన్ ఎగుమతి చేసే పైనాపిల్‌లో అధిక రసాయనాల అవశేషాలు ఉన్నాయంటూ నిషేధించింది. అదీగాక 2016 నుంచి తైవాన్ అధ్యక్షురాలిగా సాయ్ ఇంగ్‌వెన్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి తైవాన్‌పై ఒత్తిడి పెంచింది చైనా. ఆమె తనదేశాన్ని సార్వభౌమ దేశంగానూ, వన్‌చైనాలో భాగంగా కాదు అన్నట్లుగా భావించడంతోనే చైనా ఈ సాధింపు చర్యలకు పాల్పడుతోంది. అయినా దాదాపు 23 మిలియన్ల జనాభా ఉన్న తైవాన్ ప్రజలు ఎప్పటికైనా చైనా దండయాత్ర చేస్తుందన్న దీర్ఘకాలిక భయాలతోనే జీవిస్తున్నారు. ప్రస్తుత చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హయంలో ఆ ముప్పు మరింత తీవ్రతరమైంది. దక్షిణ చైనా సముద్రంలో నాలుగు రోజులపాటు లైవ్ ఫైర్ డ్రిల్స్ పేరిట డ్రాగన్ చేసిన హడావుడి బెడిసికొట్టే ప్రమాదం ఉంది. ఇప్పటికే తైవాన్ ఆర్థిక వ్యవస్థను ఉక్కిరిబిక్కిరి చేసేలా యుద్ధ విన్యాసాలను చేసినట్లు డ్రాగన్ సంబరపడుతోంది. భవిష్యత్తులో తరచూ నిర్వహిస్తామని కూడా చెబుతోంది. ఇప్పటికే చైనా ఆర్థిక వ్యవస్థ రియల్ ఎస్టేట్ సంక్షోభంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. తాజాగా తైవాన్ జలసంధి సంక్షోభం కూడా తోడైతే అది చైనా ఆర్థిక వ్యవస్థపై భస్మాసుర హస్తం వలే పరిణమించే ప్రమాదం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. తైవాన్ వద్ద డ్రాగన్ లైవ్ ఫైర్ డ్రిల్స్ చేపట్టింది. అంటే యుద్ధంలో వాడే నిజమైన ఆయుధాలతో యుద్ధ విన్యాసాలు చేయడమన్నమాట. అంటే ఆ మార్గంలో ప్రయాణించడం నౌకలకు మృత్యువుతో సమానం. ఈ క్రమంలో ఉత్తర ఆసియా నుంచి వచ్చే డజన్లకొద్దీ నౌకలు గత కొన్నిరోజులుగా మార్గం

మార్చుకోవడం గానీ, ప్రయాణాన్ని ఆలస్యం చేయడం కానీ చేస్తున్నాయి. తైవాన్, ఆ ద్వీపం తూర్పు మార్గంలో సాధారణంగా నిత్యం 240 నౌకలు వెళతాయి. ఈ క్రమంలో అవి మార్గం ముందు ప్రమాదం లేదని నిర్ధారించుకొన్న తర్వాతే కదలాల్సిన పరిస్థితి. చైనా శక్తి ప్రదర్శన నిర్వహించి తైవాన్ వాయు, సముద్ర మార్గాలను ఎంత తేలిగ్గా చుట్టుముట్టగలదో ప్రపంచానికి చూపించింది. కానీ, అదే సమయంలో ఆ చర్యలు చైనా ఆర్థిక వ్యవస్థపై అంతే పెనుభారంగా మారతాయనే విషయాన్ని మర్చిపోయింది. వాస్తవానికి చైనా బ్లాకేడ్‌ను తైవాన్ జలసంధిలో అమెరికా నౌకలు సవాలు చేస్తే ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంటుంది. ఆ మార్గంలో వ్యాపారాలు నిర్వహించే సంస్థలు, కంపెనీలకు ఫైనాన్స్ లభించడం నిలిచిపోతుంది. షిప్పింగ్‌కు అవసరమైన బీమా ధరలు పెరగడం కానీ, అసలు లభించకపోవడం కానీ చోటు చేసుకొంటుంది. తైవాన్ తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో నెలకొనే ఉద్రిక్తతలు చైనా ఆర్థిక వ్యవస్థపై దారుణమైన ప్రభావం చూపిస్తాయి. చైనా ప్రధాన నౌకాశ్రయాలైన షాంఘై, డాలియన్, తియాన్‌జిన్‌లు ప్రధానంగా తైవాన్ సమీప జలాల్లో నుంచి జరిగే వ్యాపారంపై ఆధారపడ్డాయి. దక్షిణకొరియా, జపాన్, చైనాలు, తైవాన్ జలసంధిపై ఆధారపడ్డాయి. దక్షిణ చైనా సముద్రం నుంచి అమెరికాకు వెళ్లడానికి ఇది ప్రధాన మార్గం ఉంది. ఆస్ట్రేలియా నుంచి ఉత్తర చైనాలోని ప్రధాన రేవులకు వెళ్లే ముడి ఇనుము తైవాన్ జలాలను దాటాల్సిందే. ఉక్రెయిన్లో యుద్ధం కొనసాగుతున్న సమయంలోనే అమెరికా కాంగ్రెస్ దిగువసభ స్పీకర్ నాన్సీ పెలోసీ తైవాన్ను సందర్శించడం సంచలనం సృష్టిస్తోంది. పెలోసీ యాత్రపై చైనా మండిపడటంతో మరోకొత్త యుద్ధం మొదలవుతుందా అనే ఆందోళన వ్యక్తమవుతోంది. తైవాన్లో ఒక ఉన్నత స్థాయి అమెరికా ప్రతినిధి అధికారికంగా పర్యటించడం 25ఏళ్ల తరువాత ఇదే తొలిసారి. పెలోసీ తైవాన్కు వస్తున్నారని తెలిసినప్పటి నుంచే ఈ ప్రయత్నం మానుకోవాలని చైనా డిమాండ్ చేసింది. తీరా ఆమె రానేవచ్చారు. తైవాన్ తీరం చుట్టూ డ్రాగన్ సేనలు భారీ స్థాయిలో యుద్ధ విన్యాసాలు మొదలుపెట్టాయి. నిజానికి తైవాన్ చైనాలో అంతర్భాగమని మొదట అమెరికాయే ప్రకటించింది. దాన్నే 'ఒకే చైనా' విధానమంటారు. సోవియట్ యూనియన్కు పోటీగా బీజింగ్ను దగ్గర చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు రిచర్డ్‌నిక్సన్ 1972లో ఒకే చైనా విధానాన్ని ముందుకు తెచ్చారు. చైనాలో 1949 అంతర్యుద్ధంలో ఓడిపోయిన కొమింటాంగ్ పార్టీ సమీపంలోని ఫార్మోజా దీవికు పారిపోయి రిపబ్లిక్ ఆఫ్ చైనా పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ●

10-08Pg5:Layout 1 8/10/22 12:11 AM Page 1

అసోం రైఫిల్స్ శిబిరాలపై మిలిటెంట్ల దాడి

డిస్పూర్, ఆగస్టు 9: ఈశాన్య భారత్‌లోని ఇండో–మయన్మార్ సరిహద్దుల్లోని పలు చోట్ల భద్రతా దళాలపై దాడులు జరిగాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని అస్సాం రైఫిల్స్ శిబిరాలపై ఉల్ఫా–ఐ, ఎన్ఎస్‌సిఎన్ మిలిటెంట్లు మంగళవారం తెల్లవారు జామున దాడులు చేశారు. ఆ రాష్ట్రంలోని చంగ్‌లాంగ్ జిల్లాలోని పంచుంగుపాస్ వద్ద అస్సాం రైఫిల్స్ సరికొత్తగా ఏర్పాటు చేసిన క్యాంప్‌పై, అదే రాష్ట్రంలో నకనో అనే ప్రాంతంలో ఈ దాడులు చోటు చేసుకొన్నట్లు సమాచారం. వెంటనే స్పందించిన భద్రతా దళాలు ఎదురుదాడి చేపట్టాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు ఒక జవాను మరణించినట్లు వార్త లొస్తున్నాయి. అధికారికంగా దీనిని ధ్రువీకరించలేదు. మంగళవారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో ఈ ఎన్‌కౌంటర్లు ప్రారంభమయ్యాయి. మరోవైపు నాగాలాండ్ చెరమోతలోని ఆర్మీక్యాంపుపై మరో మిలిటెంట్ బృందం దాడి చేసింది. మీరు మోర్టార్లను ఉపయోగించి దాడి చేసినట్లు తెలిపింది. ఈ దాడిలో ఇప్పటి వరకు ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం రాలేదు. ఈశాన్య భారత్‌లోని పలు రాష్ట్రాల్లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బహిష్కరించాలని ఉల్ఫా–ఐ పిలుపునిచ్చింది. ఇప్పటికే ఈ సంస్థ చీఫ్ పరేష్ బారువా దీనిపై ఓ ప్రకటన విడుదల చేశాడు. ఈ ఘటనపై ఉత్తర అస్సాంలోని తేజ్‌పూర్‌లో ఉన్న రక్షణ శాఖ ప్రతినిధి లెఫ్టినెంట్ కర్నల్ ఎఎస్ వాలియా స్పందించారు. మయన్మార్ సరిహద్దుల వెంట అస్సాం రైఫిల్స్ జవాన్లు గస్తీ నిర్వహిస్తుండగా, మిలిటెంట్లు కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. చంగ్ లాంగ్‌లో జరిగిన కాల్పుల్లో ఒక జూనియర్ కమిషన్డ్ అధికారి గాయపడినట్లు పేర్కొన్నారు.

లోవాలోని గూగుల్ డేటా సెంటర్‌లో అగ్నిప్రమాదం

ప్రపంచవ్యాప్తంగా కొన్ని నిమిషాలు నిలిచిన సేవలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9: గూగుల్‌కు చెందిన అమెరికాలోని ఓ డేటా కేంద్రంలో అగ్నిప్రమాదం కారణంగా సెర్చ్‌ఇంజన్ సేవలకు కొంత సమయం పాటు మంగళవారం ఉదయం అవాంతరం ఏర్పడింది. ఈ విషయాన్ని గూగుల్ అధికార ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. లోవాలోని కౌన్సిల్ బ్లఫ్‌లో ఉన్న గూగుల్ డేటా సెంటర్‌లో అగ్ని ప్రమాదం జరిగినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో ముగ్గురు ఉద్యోగులకు గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఉద్యోగుల భద్రత, ఆరోగ్యం తమకు ప్రథమ ప్రాధాన్యమని గూగుల్ ప్రతినిధి తెలిపారు. వారికి కావాల్సిన సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రమాదం కారణంగా మంగళవారం ఉదయం యూజర్లకు సెర్చ్‌ఇంజర్‌లో సమస్యలు ఎదురయ్యాయి. సెర్చ్‌ఇంజన్ పనిచేయడం లేదంటూ సుమారు 40 వేల మందికిపైగా ఫిర్యాదులు చేశారు.ఽ502 ఎర్రర్' కనిపిస్తూ, 30 సెకన్ల తర్వాత ప్రయత్నించండంటూ వారికి సందేశం కనిపించింది. సర్వర్‌లో ఏర్పడిన ఈ సమస్యను గూగుల్ ఇంజినీర్లు పరిష్కరించారు.

8వ వేతన సంఘం ప్రతిపాదనేదీ లేదు

కరవు భత్యం చెల్లిస్తున్నాం: స్పష్టం చేసిన ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి

న్యూఢిల్లీ, ఆగస్టు 9: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ వేతన సంఘాన్ని త్వరలోనే అమల్లోకి తీసుకొచ్చే అవకాశాలున్నట్లు గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ ఊహాగానాలను కేంద్ర ప్రభుత్వం కొట్టిపారేసింది. 8వ వేతన కమిషన్‌ను తీసుకురావాలన్న ప్రతిపాదననేదీ లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి లోక్‌సభకు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం వేతన కమిషన్‌ను సకాలంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందా, ఒకవేళ అలా అయితే 2026 జనవరి 1 నుంచి కొత్త కమిషన్‌ను అమలు చేసే అవకాశాలున్నాయా? అని విపక్షాలు అడిగిన ప్రశ్నకు పంకజ్ చౌధరి లిఃత పూర్వక సమాధానమిచ్చారు. ప్రస్తుతానికి 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనేదీ కేంద్రం వద్ద పరిశీలనలో లేదు అని ఆయన స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల వాస్తవ విలువ తగ్గితే దానికి పరిహారంగా కరవు భత్యం (డిఎ) చెల్లిస్తున్నామని చౌధరి ఈ సందర్భంగా తెలిపారు. అంతేగాక ద్రవ్యోల్బణ రేటు ఆధారంగా ప్రతి ఆరు నెలలకోసారి డిఎ రేటును సవరిస్తున్నట్లు తెలిపారు. 2014లో కేంద్ర ప్రభుత్వం 7వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసింది. 2016 జనవరి 1 నుంచి ఈ కమిషన్ ప్రతిపాదనలు అమల్లోకి వస్తాయి.

చైనాలో మరో వైరస్ కలకలం

చైనా, ఆగస్టు 9: చైనాలో పుట్టిన కరోనా వైరస్ ఇప్పటికే ప్రపంచ దేశాలను అతలాకుతలం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో చైనాలో మరో వైరస్ కలకలం సృష్టిస్తుంది.' లాంగ్యా హెనిపా' అనే వైరస్ ఇప్పుడు చైనా ప్రజలను కలవరపరుస్తోంది. ఇది వేగంగా వ్యాప్తి చెందుతూ ఇప్పటికే 35 మందికి సోకినట్లు సమాచారం. ఈ క్రమంలో ఓ వ్యక్తి అధికంగా ఫీవర్ ఉండడంతో ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోగా, అతనికి వైరస్ నిర్ధారణ అయింది. అయితే ఈ వైరస్ జంతువుల నుంచి మనుషులకు సోకినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు తీవ్ర జ్వరం, ఒళ్లునొప్పులు, దగ్గు, ఆకలి లేకపోవడం, వికారంగా ఉండడం వంటి లక్షణాలు ఈ వ్యాధిలో ఉంటాయి.

మహారాష్ట్రలో కేబినెట్ విస్తరణ

- షిండే వర్గానికి తొమ్మిది
- ఫడ్నవిస్ బిజెపికి తొమ్మిది
- 18 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారే!

ముంబయి, ఆగస్టు 8: మహారాష్ట్రలో ఏక్‌నాథ్‌షిండే, దేవేంద్రఫడ్నవిస్‌లు ప్రమాణస్వీకారంచేసిన 40 రోజులకు కేబినెట్‌ను విస్తరించారు. బిజెపి శివసేన రెబెల్ వర్గం ప్రభుత్వంలో ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రిగాను, దేవేంద్ర ఫడ్నవిస్ డిప్యూటి ముఖ్యమంత్రిగాను ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. బిజెపి, శివసేనలనుంచి తొమ్మిది మంది చొప్పున మంత్రివర్గంలోకి తీసుకోవడంతోపాటు వారందరిచేత ప్రమాణస్వీకారంచేయించారు. గవర్నర్‌భగత్‌సింగ్ కోష్యారి వీరందరిచేత ప్రమాణంచేయించారు. వీరికి మంత్రివర్గశాఖలు మాత్రం తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. కొత్తకేబినెట్ వాస్తవానికి 40 రోజుల తర్వాత ఏర్పాటయింది. బిజెపినుంచి రాధాకృష్ణ విఖేపాటిల్, చంద్రకాంత్‌పాటిల్, సుధీర్ ముంగంటివార్, గిరిష్ మహాజన్, విజయ్‌కుమార్ గావిట్, మంగళ్‌ప్రభాత్ లోధ్, అతుల్ సావే, రవీంద్రచవాన్, సురేష్ ఖాదేలు మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసారు. శివసేన షింగే వర్గంనుంచి దీపక్ కేసార్కర్, గులాబ్‌రావుపాటిల్, దాదాభూసే, తనాజి సావంత్, ఉదయ్‌సామంత్, అబ్దుల్ సత్తార్, శంభురాజ్‌దేశాయి, సంజయ్‌రాథోడ్, సందీపన్ భుమ్రేలను కేబినెట్‌లోకి తీసుకున్నారు. రాష్ట్రపాలనా యంత్రంగం సోమవారం ముందురోజే నోటీసులు జారీచేసింది. సుదీర్ఘకాలం జాప్యం జరిగిన వర్షాకాల సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం అయి ఆగస్టు 18వ తేదీవరకూ జరుగుతాయనివెల్లడించారు. కేబినెట్ విస్తరణలో నిరసనలు కూడా వ్యక్తం అయ్యాయి. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిత్రావాగ్ సేన నేత సంజయ్‌రాథోడ్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం పట్ల తీవ్ర నిరసన ప్రకటించారు. పూజాచవాన్ మరణానికి కారకుడయిన మాజీ మంత్రి సంజయ్‌రాథోడ్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు.

రాథోడ్‌కు వ్యతిరేకంగా తన పోరాటం జరుగుతుందని, ఆయన మంత్రిగా వచ్చినా తన పోరాటం ఆగదని వాఘ్ తెలిపారు. ఉద్ధవ్‌థాకరే ఆధ్వర్యంలోని మహాకూటమి ప్రభుత్వంలో రాథోడ్‌ను రాష్ట్ర అటవీశాఖ మంత్రిగ ఆరాజీనామాచేయాలని ఆదేశాలు అందడంతో ఆయన రాజీనామా చేయకతప్పలేదు. అప్పటి విపక్షంలో ఉన్న బిజెపి ఒత్తిడితో రాజీనామాకు ఆదేశాలు అందాయి. సంచారజాతులకు చెందిన బంజారా మహిళ 23 ఏళ్ల పూజాచవాన్ మరణానికి రాథోడ్ కారణమని అప్పట్లో తీవ్రనిరసన వ్యక్తం అయింది. విమర్శలపై ముఖ్యమంత్రి షిండే స్పందిస్తూ రాథోడ్‌కు గత ప్రభుత్వంలోనే పోలీసులు క్లీన్‌చిట్ ఇచ్చారని తెలిపారు. ప్రమాణంచేసిన 18 మంది మంత్రుల్లో 17 మంది కొత్తముఖాలేనని తేలింది. ప్రస్తుత జాబితాలో మహిళలకు ఒక్కమంత్రిపదవిని కూడా కేటాయించలేదు.

కొత్తమంత్రులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రకాంత్‌పాటిల్ రెండుపర్యాయాలు ఎమ్మెల్సీగాను, మొదటిసారి పశ్చిమహారాష్ట్రనుంచి ఎమ్మెల్యేగాను ఎన్నికయ్యారు. ఉత్తర మహారాష్ట్రకు చెందిన గిరీస్‌మహాజన్‌కూడా కేబినెట్‌కు కొత్తవారే. ఆయన డిప్యూటీసిఎంకు అత్యంత విధేయునిగా కొనసాగారు. ఆరుసార్లు బిజెపి ఎమ్మెల్యే అయిన విదర్భ ఎమ్మెల్యే సుధీర్ ముంగంటివార్‌కు మొదటిసారి పదవి లభించింద.ఇ రాధాకృష్ణ విఖేపాటిల్ కూడా ఏడుపర్యాయాలు అహ్మద్‌నగర్ జిల్లా నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మూడుసార్లు ఎమ్మెల్యే అయిన థాణెజిలాన లెమ్మెల్యే రవీంద్రచవాన్, ఐదుసార్లు ఎమ్మెల్యే అయిన విజయ్‌కుమార్ గావిట్, రెండోసారి గెలిచిన బిజెపని ఎమ్మెల్యే అతుల్‌సావే, ముంబయినుంచి ఐదుసార్లు గెలిచిన బిజెపి ఎమ్మెల్యే మంగళ్‌ప్రభాత్ లోథా, సంగ్లి జిల్లా ఎమ్మెల్యే సురేష్ ఖాదేలకు మంత్రిపదవులు దక్కాయి. ఇక శివసేన షిండేవర్గంనుంచి వచ్చినవారిలో గులాబ్‌రావ్‌పాటిల్, ఉదయ్‌సామంత్, సందీపన్ భుమ్రే, దాదా భూసే, శంభురాజ్‌దేశాయి, సంజయ్‌రాథోడ్, తనాజి సావంత్, అబ్దుల్‌సత్తార్, దీపక్ కేసార్కర్‌లకు మంత్రిపదవులు మొదటిసారి లభించాయనే చెప్పాలి.

ఒక్కరోజులో కరోనా కేసులు 12,751, మృతులు 42

దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,41,74,650

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు9: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 12,751 కేసులు నమోదయ్యాయి. 42 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,41,74,650కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,16,071మంది కోలుకోగా 1,31,807మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,772కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.51 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,60,737కి చేరగా,79,00,626మంది వరకు కోలుకున్నారు. 1,48,143మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,30,762కి చేరింది.అందులో 66,50,001మంది కోలుకున్నారు.70,582మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,21,106కి చేరింది.అందులో 39,69,691మంది కోలుకున్నారు.40,163మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,53,670కి చేరింది.అందులో 35,06,229మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు.

మహిళను దుర్భాషలాడి పరారీలో బిజెపి నేత

అరెస్టు చేసిన పోలీసులు

లక్నో, ఆగస్టు 9: మహిళపై దాడి, వేధింపుల కేసులో బిజెపి కిసాన్ మోర్చాకు చెందిన నేతగా చెప్పుకుంటోన్న శ్రీకాంత్ త్యాగిని యుపి పోలీసులు సినీ ఫక్కీలో అరెస్టు చేశారు. నాలుగు రోజులుగా తప్పించుకుని తిరుగుతున్న అతడిని మీరట్‌లో అదుపులోకి తీసుకున్నారు. అతడి గురించి సమాచారం అందించిన వ్యక్తికి ముందుగా ప్రకటించిన రూ.25 వేల రివార్డును అందచేస్తామని పోలీసులు తెలిపారు. నోయిడాలోని గ్రాండ్ ఒమాక్సే సొసైటీలో నివాసముండే శ్రీకాంత్ త్యాగి అదే సొసైటీలో ఉండే ఓ మహిళతో గొడవపడ్డాడు. కొన్ని మొక్కలు నాటేందుకు త్యాగి ప్రయత్నించగా, అది నిబంధనలకు విరుద్ధమని ఆ మహిళ వాదించగా కోపోద్రిక్తుడైన అతడు దుర్భాషలాడుతూ, దాడికి పాల్పడ్డాడు. ఆపై త్యాగి మద్దతుదారులు ఆ నివాస ప్రాంగణంలోకి వచ్చి మహిళకు వ్యతిరేకంగా నినాదాలు చేయడమే కాకుండా ఆమె చిరునామా గురించి ఆరా తీశారు. దాడితోపాటు మద్దతుదారులకు సంబంధించిన పలు దృశ్యాలు వైరల్‌గా మారాయి. ఈ గొడవ వైరల్‌గా మారిన నేపథ్యంలో శ్రీకాంత్ తాను బిజెపి కిసాన్ మోర్చా సభ్యుడినని చెప్పుకోవడంతో పాటు బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డాతో సహా సీనియర్ నేతలతో ఉన్న ఫొటోలను పోస్టు చేశారు. కానీ పార్టీ మాత్రం ఆయన ప్రకటనలను తోసిపుచ్చింది. ఈ వివాదాన్ని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. పోలీసులు, అధికారులు సోమవారం త్యాగి ఇంటికి చెందిన అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టారు. ఆయన మద్దతుదారులను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో త్యాగి పరారీలో ఉండగా ఆయన ఆచూకీ తెలిపిన వారికి యుపి పోలీసులు రూ.25 వేలు రివార్డును ప్రకటించారు. గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కాగా త్యాగి మీరట్‌లో బంధువుల ఇంట్లో తలదాచుకున్నట్లు పోలీసులకు తెలిసింది. అక్కడి నుండి కూడా పరారయ్యేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో అతడిని అరెస్టు చేశారు. త్యాగిపై ఇప్పటికే హత్యాయత్నం , దోపిడి లాంటి 9 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతడికి పలు వాహనాలు ఉన్నాయని, అందులో ఓ కారుకు ఎమ్మెల్యేలకు సంబంధించిన అసెంబ్లీ పాస్ కూడా ఉన్నట్లు తేలింది. త్యాగి కుటుంబానికి నొయిడాలో దాదాపు 50 దుకాణాలు ఉన్నాయని, వాటి ద్వారా నెలకు రూ.లక్షల్లో అద్దె వస్తున్నట్లు గుర్తించారు. అయితే వీటిల్లో ఏమైనా అక్రమాలు జరుగుతున్నాయా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రంప్ ఇంట్లో ఎఫ్‌బిఐ తనిఖీలు

ఫ్లోరిడా, ఆగస్టు 9: ఫ్లోరిడాలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు చెందిర మార్–ఎలాగో ఎస్టేట్‌లో ఎఫ్‌బిఐ (ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దేశ రహస్య పత్రాలను ఇక్కడికి తరలించారేమో అనే అనుమానంతో సోదాలు చేశారు. అయితే వీటిని అధికారులు ధ్రువీకరించలేదు కానీ, ట్రంప్ ఆయన కుటుంబసభ్యులు అంగీకరించారు. అమెరికా మాజీ అధ్యక్షుడి ఇల్లు సీక్రెట్ సర్వీస్ సిబ్బంది రక్షణలో ఉంటుంది. తనిఖీలకు కొద్దిసేపటి ముందు ఎఫ్‌బిఐ సిబ్బంది, సీక్రెట్ సర్వీస్ అధికారులకు వారెంట్ విషయం వెల్లడించారు. దీంతో వారు వారెంట్లను పరిశీలించి అనుమతించారు. దీనిపై ట్రంప్ కుమారుడు ఎరిక్ మాట్లాడుతూ ఒక్కసారిగా 30 మంది సిబ్బంది మార్–లాగోకు వచ్చారు. వీరు స్థానిక ఎఫ్‌బిఐ ఆఫీస్ నుంచి రాలేదు. వీరు శ్వేత సౌధం నుంచి వచ్చారు. బైడెన్‌కు ముప్పుగా భావిస్తున్న ట్రంప్‌పై దాడికి వచ్చారు' అని అన్నారు. చాలా రోజుల నుంచి ట్రంప్ ఈ దర్యాప్తునకు సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ఇంటి నుంచి 15 బాక్సుల్లో పత్రాలు దొరికినట్లు వచ్చిన వార్తపై ఎరిక్ స్పందిస్తూ, శ్వేత సౌధం ఖాళీ చేసేందుకు కేవలం ఆరు గంటల సమయం మాత్రమే ఉంటుందన్నారు. ఆ సమయంలో ట్రంప్ వద్ద ఉన్న క్లిప్పింగ్‌లను భద్రపర్చారని, అవే ఆ పెట్టెలని పేర్కొన్నారు. మార్–ఎ–లాగో తనిఖీలపై మాజీ అధ్యక్షుడు ట్రంప్ తనదైన శైలిలో స్పందించారు. మార్–ఎ–లాగో ఎస్టేట్‌ను ఎఫ్‌బిఐ ఏజెంట్లు ఆక్రమించుకొన్నారని పేర్కొన్నారు. ఇది దేశానికి చీకటి సమయం అని ఆయన అభివర్ణించారు. మార్–ఎ–లాగో ఎస్టేట్‌ను ట్రంప్ 1985లో 10 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. 2018 నాటికి దీని విలువ 180 మిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. చాలా యేళ్లుగా ట్రంప్ శీతాకాలంలో ఇక్కడ గడిపేందుకు వస్తుంటారు. ఇక్కడ ఉన్న గోల్ఫ్‌క్లబ్‌లో ఎక్స్‌క్లూజివ్ సభ్యత్వం రెండు లక్షల డాలర్లు, అదే వార్షిక సభ్యత్వం 14వేల డాలర్లు. 20 ఎకరాల్లో విస్తరించిన ఈ ఎస్టేట్‌లో ట్రంప్ కుటుంబం కోసం ప్రైవేటుగా కొన్ని భవనాలను కేటాయించారు.

నీటి లోపల మెట్రో స్టేషన్

కోల్‌కతాలో నిర్మితమవుతున్న ప్రాజెక్టు

కోల్‌కతా, ఆగస్టు 9: ఒకప్పుడు విదేశాలకే పరిమితమైన ఎన్నో నిర్మాణ విశిష్టతలు మనదేశంలోనూ ఒక్కొక్కటిగా సాకారమవుతున్నాయి. నీటి లోపల మెట్రో స్టేషన్ చూడాలంటే, విదేశాలకు వెళితే తప్ప దేశవాసులకు సాధ్యమయ్యేది కాదు. కానీ, త్వరలో మన దేశంలోనూ ఇలాంటి అండర్ వాటర్ మెట్రో సర్వీసు కోల్‌కతాలో అందుబాటులోకి రాబోతోంది.

హుగ్లీ నది లోపల నిర్మిసుతన్న ఈస్ట్–వెస్ట్ కారిడార్ ప్రాజెక్టు 2023 జూన్ నాటికి అందుబాటులోకి వస్తుందని కోల్‌కతా మెట్రో రైలు కార్పొరేషన్ చెబుతోంది. కోల్‌కతా మీదుగా సాల్ట్ లేక్, హురా మధ్య ఈ ప్రాజెక్టు నిర్మితం అవుతోంది. మొత్తం 16.55 కిలోమీటర్ల పొడవునా ఉండే ఈ మార్గంలో 9.30 కిలోమీటర్ల మేర నిర్మాణం పూర్తిచేసుకుంది. మిగిలిన 7.25 కిలోమీటర్ల రైలు మార్గ నిర్మాణ పనులు యేడాదిలోపు పూర్తి కానున్నాయి. దీంతో ప్రయాణ సమయం చాలా వరకు తగ్గనుంది. ఇక నీటిలోపల రైలులో ప్రయాణిస్తూ చూసే అందాలు అద్భుతంగా ఉండనున్నాయి. హుగ్లీనది లోపల 500 మీటర్ల పాటు మెట్రో లైన్ ఉంటుంది.

ఉచితాలపై సుప్రీంకోర్టులో ఆమ్ ఆద్మీ పార్టీ పిటిషన్

న్యూఢిల్లీ, ఆగస్టు 9: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు పూర్తవుతున్న వేళ సంక్షేమ పథకాల్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి, వాటి పట్ల వ్యతిరేక వాతావరణాన్ని దేశంలో సృష్టిస్తున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఉచితాలపై మాజీ బిజెపి నేత పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో ఆమ్ ఆద్మీ పార్టీ పిటిషన్ దాఖలు చేసింది. సంక్షేమ కార్యక్రమాలను ఉచితాలుగా చూడొద్దని, సమాజంలో సమానత్వం కోసమే ఉచితాలని పేర్కొంది. ఉచిత విద్యను, కొన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వాలకు నష్టమని పేర్కొంటూ, వీటికి వ్యతిరేక వాతావరణాన్ని సృషిట్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. తమకు సన్నిహితులైన కొంతమందికి మాత్రం లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇటువంటి ద్రోహులపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశ్యారు. ఎన్నికల్లో లబ్ధి కోసం కొన్ని పార్టీలు ప్రజలకు తాయిలాలు ప్రకటించడం దేశాభివృద్ధికి ప్రమాదకరమంటూ ప్రధాని మోడీ ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. విద్యుత్ చట్టానికి కేంద్రం తలపెట్టిన సవరణలు ప్రమాదకరమైనవని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపించారు. ప్రజలకు ఇబ్బందులు, కొన్ని కంపెనీలకు లాభం చేకూర్చే ఈ సవరణలను విరమించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ సవరణ బిల్లు 2022తో విద్యుత్ సరఫరా, పంపిణీకి సంబంధించి ప్రజల ఇబ్బందులు తీరకపోగా, మరింత పెరుగుతాయని ట్విట్టర్‌లో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

సియోల్‌ను ముంచెత్తిన కుంభవృష్టి

80ఏళ్లలో లేని గరిష్ట వర్షపాతం నమోదు

సియోల్,ఆగస్టు 9: దక్షిణకొరియా రాజధాని సియోల్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. సోమవారం రాత్రి ఇక్కడ కుంభవృష్టి కురియడంతో లోతట్టుప్రాంతాలన్నీ నీటిలోమునిగిపోయాయి. ఈ వరదల్లో ఇప్పటివరకూ ఎనిమిది మంది మృతిచెందగా 14 మంది గాయపడ్డారు. ముందురోజురాత్రినుంచి నగరంలోని వివిధ ప్రాంతాల్లోట్రాఫిక్‌నిలిచిపోయింది. చాలాచోట్ల రోడ్లపై కార్లు నీటిలో మునిగిపోయాయి. కొన్నిప్రాంతాల్లో గడచిన 80 ఏళ్లలో ఎన్నడూ లేనంత వర్షపాతం నమోదయినట్లు స్థానిక వాతావరణశాఖ పేర్కొంది. మరికొన్ని రోజులపాటు వర్షపాతం కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. కొన్ని వీధుల్లో భారీగా నీరుచేరుతుండటంతో సహాయక చర్యలు కూడా చేపట్టలేనిపరిస్థితి నెలకొంది. ఓప్రాంతంలో వరదనీటిలో చిక్కుకున్న ఇంట్లో ఉన్న ముగ్గురిని రక్షించడం సిబ్బందికి సాధ్యం కాలేదు. నేటి ఉదయం ఈ ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని అధ్యక్షుడు యూన్ సందర్శించారు.

ఎన్‌డిఎతో మైత్రికి బీటలు - ఐదే ఐదు కారణాలు చెపుతున్న జెడియు

పాట్నా, ఆగస్టు 9: బుజ్జగింపులకోసం బిజెపి అగ్రనాయకత్వంనుంచి ఎన్నిఫోన్లుచేసిన నితీష్‌కుమార్ అసలు స్పందించలేదు. పైగా సోనియా గాంధీకి ఫోన్‌చేసి పరిస్థితులను పూసగుచ్చినట్లు వివరించారు. వెనువెంటనే బిజెపికి గుడ్‌బై చెప్పడం ప్రభుత్వం ఏర్పాటుపై ఆర్జేడీ కాంగ్రెస్‌లతో చర్చలు జరపడం చకచకా జరిగిపోయాయి. సిఎం పదవికి నితీష్‌కుమార్ రాజ్‌భవన్‌కువెళ్లి రాజీనామా చేయడం క్షణాల్లో జరిగిపోయాయి. అన్నింటికంటే ఆవెనువెంటనే మాజీ సిఎం రబ్రీదేవి నివాసానికి వెళ్లి విపక్షనేత తేజస్వియాదవ్‌ను కలిసి చర్చలుజరపడం తిరిగి 164 మంది సభ్యుల మద్దతు తమకు ఉన్నదని చెప్పి తేజస్వితో కలిసి గవర్నర్ ఫగుచౌహాన్‌ను కలిసి లేఖ ఇవ్వడం కూడా బీహార్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలనే చెప్పవచ్చు. ఇలా నితీష్‌కుమార్ తన ఏళ్లతరబడి ఉన్న ఎన్‌డిఎ మైత్రికి గుడ్‌బై చెప్పడం వెనుక పెద్దకారణాలే ఉన్నాయి. జనతాదళ్‌యునైటెడ్ మాజీ అధ్యక్షుడు కేంద్ర తాజా మాజీ మంత్రి ఆర్సీపిసింగ్ వనివారం రాత్రి పార్టీకి రాజీనామాచేయడం బిజెపి జెడియుబంధంలో బీటలకు బీజం వేసింది. ఆయనను కేంద్ర మంత్రిగా బిజెపి ఏకపక్షంగా ఎంపికచేసింది. ఆయన అమిత్‌షాకు దగ్గరవుతున్నట్లు గుర్తించిన నితీస్ ఈసారి రాజ్యసభ సభ్యత్వాన్ని పునరుద్ధరించలేదు. లోక్‌జనశక్తి మాదిరిగా ఆర్సీపిసింగ్‌ద్వారా జెడియును చీల్చేందుకు బిజెపని కుట్రపన్నుతున్నట్లు నితీష్ అనుమానించారు. జెడియు జాతీయ అధ్యక్షుడు లలన్‌సింగ్‌సైతం ఇదే ధృవీకరించారు. మరోసారి కేంద్రంలో చేరబోమని ప్రకటించేసారు. కేంద్ర కేబినెట్‌లో జెడియుకి సరైన స్థాయి కల్పించాలని నితీష్ ఏనాటినుంచో బిజెపిని డిమాండ్‌చేస్తూ ఇద్దరు మంత్రులను ఇవ్వాలని చెపుతున్నారు. 2019 నుంచి జెడియునుంచి ఒక్కరే కొనసాగుతున్నారు. రాష్ట్రంలో ఇరుపార్టీలకు చెరో 16 మంది ఎంపిలున్నారు. బీహార్‌బిజెపికి ఇచ్చినట్లే తమకూ మంత్రిపదవులు ఇవ్వాలని జెడియుకోరుతూ వచ్చింది. ఈ డిమాండ్‌ను బిజెపి గుర్తించలేదు. ఉన్న 40 స్థానాల్లో బిజెపి జెడియు చెరొక 16 సీట్లు పంచుకున్నాయి. బిజెపి కోటాలో బీహార్ అసెంబ్లీ స్పీకర్‌గా కొనసాగుతున్న విజయ్‌కుమార్‌సిన్హా అంటే నితీష్‌కు నచ్చదు. సభలోపల బయటా వీరిద్దరి మధ్య విభేదాలున్నాయి. అసెంబ్లీ నిబంధనలను ప్రభుత్వ పక్షమే అతిక్రమిస్తోందని స్పీకర్ 2022 మార్చిలో తప్పు పట్టడాన్ని నితీష్ తీవ్రంగా విమర్శించారు. ఇక కొవిడ్ నిబంధనలు అతిక్రమించారని బిజెపి కార్యకర్తలను అరెస్టు చేయడంపై విజయ్‌కుమార్ ఘాటుగా స్పందించారు. నితీష్ సర్కారును బాహాటంగానే విమ ర్శించడం చర్చకు దారి తీసింది. ఇక కేంద్ర రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కేంద్రం ప్రతిపాదనను జెడియు ముందు నుంచి వ్యతిరేకిస్తోంది. వన్‌నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యం కాదని జెడియు వెల్లడించింది. ఇదొక్కటే కాకుండా

అగ్నిపథ్ స్కీంని కూడా జెడియు వ్యతిరేకించింది. ఈ పథకానికి వ్యతిరేకంగా బీహార్‌లోపెద్ద ఎత్తున ఆందోలనలు జరిగినా సిఎం నితీష్ అసలు నోరెత్తలేదు. కామన్ సివిల్‌కోడ్ విషయంలోనూ జెడియు వైఖరి బిజెపికి వ్యతిరేకంగా ఉంది. ఎమ్మడి ప్రభుత్వంలో బిజెపి కోటా మంత్రులపై నితీష్ పట్టు సాధించాలనిచూసారు.

ప్రపంచ దేశాల్లో 59.04 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

64.39 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా, ఆగస్టు 9: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులు వెలుగులోకి వస్తున్నాయి. గడచిన 24 గంటల్లో 4.41 లక్షలకేసులు నమోదయ్యాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 75,750 మందికి కరోనాసోకితే వారిలో 826 మంది చనిపోతున్నారు.ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 59.04 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.39 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 56.22 కోట్లకు పైగా నమోదుకాగా మరో 2.18 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.74 కోట్లకుపైగా నమోదుకాగా 18.84 లక్షలమంది చనిపోయారు. మరో 9156 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 66.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.16 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 15.09 లక్షల మరణాలు సంభవించాయి. రికవరీలు 10.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.18 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 17.44 కోట్లమందికికరోనాసోకి 14.52 లక్షల మంది చనిపోయారు. మరో 13,011 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.

ఘనంగా మన్యం జిల్లా-జైభీమ్ రథయాత్ర

రాష్ట్ర కన్వీనర్ బైపా అరుణ్‌కుమార్

జగదాంబ, ఆగస్టు 9, ప్రభాతవార్త

అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మన్యం జిల్లా-రథాయాత్ర ఘనంగా జరిగింది. ఈ రథాయాత్ర పాలకొండ కోర్టు ప్రాంగణం నుంచి పార్వతీపురం వరకు అన్ని మండలాల్ని కలుపుకుంటూ రథాయాత్రం సాగిందని అ.ఆ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ బైపా అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎపి బార్ కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది,అ.ఆ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ బైపా అరుణ్‌కుమార్ ప్రారంభించారు.బిఎకె చాంబర్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకొండ మీదుగా ముఖ్యమైన మండలాల హెడ్‌క్వార్టర్స్‌లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేస్తు ఘనంగా నివాలులర్పించినట్టు ఆయన తెలిపారు.ఈ సమావేశానికి ఉపాధ్యాయులు, న్యాయవాదులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారని తెలిపారు.చివరగా సాలూరుమండలం హెడ్‌క్వార్టర్‌లో ముగింపు జైభీమ్‌రథయాత్ర కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ న్యాయవాదులు, ఉద్యోగ సంఘాలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ రథాయాత్ర ముఖ్య ఉద్దేశ్యంగా ఎస్సీ,ఎస్టీ న్యాయవాదులు,దళిత మేధావుల ద్వారా సమాజంలో అణగారిన వర్గాల్లో సాఆజిక చైతన్యం, ర్థిక స్వావలంబన ద్వారా అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రచారంచేయాలని, కోర్టుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ రాజ్యాంగపరంగా అమలు చేయాలని ఎస్టీలకు ఇచ్చిన భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని, వారికి వ్యవసాయం సాగుచేయడానికి రుణాలు కల్పించాలని, ప్రభుత్వ వసతిగృహాలకు సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అ.ఆ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పినిపే వెంకటరామకృష్ణ, కన్నీర్ బైపా అరుణ్‌కుమార్,పాలకొండ స్థానికన్యాయవాదులు సుర్లకృష్ణ, వి.చిన్నారావు, కదిరిరాము,పిల్లి శ్యాంబాబు,డాక్టర్ శ్రీదర్,సంతోషికుమారి తదితరులు పాల్గొన్నారు.

యుజెఎఫ్ హ్యాండ్ బుక్ ఆవిష్కరణ

జగదాంబ, ఆగస్టు 9, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ (యుజెఎఫ్) హ్యాండ్‌బుక్‌ను మంగళవారం విశాఖపట్నం జిల్లా సమాచార, పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఉప సంచాలకులు వి.మణిరాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి తమ వంతుగా యుజెఎఫ్‌సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్‌నాయకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. మంగళవారం ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లోను ఈ హ్యాండ్‌బుక్‌ను ఒకేసారి సమాచార శాఖ అధికారులతో ఆవిస్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో యుజెఎఫ్ విశాఖపట్నం అధ్యక్షుడు కె.రాము, ఎపిఆర్ఒ కిషోర్, జర్నలిస్టులు హరనాథ్, కుమార్, అశోక్, శివకుమార్‌రెడ్డి, కిళ్ళి.ప్రకాష్,, జుబేర్, గౌరీ, సెట్విస్ సిఇఒ పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు రద్దుచేయాలని కౌన్సిల్ తీర్మాణం చేయాలి

జగదాంబ, ఆగస్టు 9, ప్రభాతవార్త

చెత్తపన్నులు, ఆస్థి ఆధారిత ఇంటి పన్నులు రద్దుచేస్తూ ఈనెల 10న జరిగే జివిఎంసి కౌన్సిల్ తీర్మాణం చేయాలని, పదోతేదీన జివిఎంసి వద్ద జరిగే ధర్నాలో ప్రజలు పాల్గొనాలని సిపిఎం కోరుతూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్‌చేశారు. సోమారవ పిఠాపురం కాలనీఓ ఉన్న పిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు,జిల్లకార్యదర్శివర్గ సబ్యులు ఆర్కేవిఎస్ కుమార్, జిల్లా కమిటి సభ్ యులు వి.కృష్ణారావుతో కలిసి విలేకరుల సమావేశంలో వివరించారు.ఈ సందర్భంగా జగ్గునాయుడు, గంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రప్రభుత్వం ఎన్నడూ లేనివిధగా ప్రజలపై చెత్తపన్నులు విధించిందని ఇది చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. మేం చెల్లిచనవసరం లేదని ప్రజలు తిరసరించారు. కాని ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలపై బెరింపులకు పాల్పడుతోందని, ప్రభుత్వ పథకాలు నిలిపేస్తామని హెచరించడం సరైంది కాదన్నారు. ఈ చట్టవిరుద్ధ చర్యలను వెంటనే విడనాడాలని సిపిఎం పార్టీ డిమాండ్‌చేసు ఒదన్నారు. యూజర్‌చార్జీలతో ప్రజలపై చెత్తపన్ను, ఆస్తివిలువ ధారంగా ఇంటి పన్నులు రద్దుచేయాలని ఈనెల 10వ తేదీన జివిఎంసి ప్రధానకార్యాలయం ముందు ఉదయం పది గంటల నుంచి ధర్నా నిర్వహిస్తున్నామని, ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎడతెరిపిలేని వర్షాలు.. నిలిచిపోయిన పనిపాట్లు

కొయ్యూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావంతో గత నాలుగైదు రోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వ్యవసాయ పనులు నిలిచిపోయి రైతులు, కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది తుఫాన్ ప్రభావంతో గత నెలరోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా ఖరీఫ్ వరిసాగు పనులు ఆలస్యమయ్యాయి. తుఫాన్ వర్షాలు ఆగడంతో ఇటీవలే మరలా రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. మరలా గతనాలుగైదురోజులుగా తుపాన్ వర్షాలు కురవడంతో వ్యవసాయ పనులు నిలిచిపోయాయి. మండలంలోని పలు గ్రామాల్లోని కాలువలు పొంగిప్రవహించడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని వెలగలపాలెం పంచాయితీ, కిత్తాబుకాలువ ఉధృతంగా ప్రవహించడంతో గ్రామస్థులు బాహ్యప్రపంచానికి చేరుకోవడానికి ఇక్కట్లు ఎదుర్కొన్నారు. వర్షాల కారణంగా మండలకేంద్రం నిర్మానుష్యంగా మారిపోయింది. ఉద్యోగులు విధులకు హాజరవడానికి ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయించుకోవాల్సిన ప్రజలు వర్షాల కారణంగా అంతరాయం ఏర్పడటంతో విచారం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు వర్షాలతో అవస్థలు ఎదుర్కొంటున్నారు. వ్యాపారులు వ్యాపారలావాదేవీలు నిలిచిపోవడంతో నిరాశకు గురవుతున్నారు. ఏదిఏమైనా మొత్తంమీద తుపాన్‌వర్షాల కారణంగా మండలంలో జనజీవనం స్తంభించిపోయింది.

ఆత్మబంధువు మినీ మూవీ ప్రీవ్యూ ప్రదర్శన

జగదాంబ, ఆగస్టు 9, ప్రభాతవార్త

ఆత్మబంధువు మినీ మూవీ ప్రీవ్యూషో మంగళవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్రదర్శకుడు రజనీ కళ్యాణ్, పి.జి.రాజు సబ్బవరంలు పాల్గొని చిత్ర విశేషాలను తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీశివసాయి సంగీత సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు వి.ఎం.గోపాలరావు హాజరై ప్రీవ్యూ షోను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి చిన్న సందేశాత్మక చిత్రాలను ప్రేక్షకులు ఆదరించాలన్నారు. పి.జి.రాజు ఆధ్వర్యంలో రాజు ది పవర్, ఫిలింనగర్, ఆత్మబంధువు వంటి మినీ మూవీలు రూపొంది ప్రేక్షకుల ఆదరణ పొందాయన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యఅతిధి గాజువాక సీనియర్ నాయకులు యుగేంద్ర, పల్లా బాచీ, మనూ, మాతృశ్రీ కేబుల్ టివి నెట్‌వర్క్ సుభశ్రీ మనీ డెవలప్‌మెంట్స్ అధినేత నింగిబోతు శ్రీనివాసరావు, సిహెచ్.సన్యాసిరావులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార ్యక్రమంలో ఆత్మబంధువు హీరోయిన్ రమ్య, రాజు ది పవర్ హీరోయిన్ శ్రావణిదేవి పాల్గొన్నారు. చిత్ర దర్శకుడు రజిని కళ్యాణ్, పిజి.రాజు సబ్బవరం మాట్లాడుతూ ఈ చిత్రం నిడివి అరగంట ఉంటుందని, ఇది మినీ మూవీగా ఎంతో ఆకర్షవంతంగా తీర్చిదిద్దామన్నారమీ చిత్రానికి సహాయకులుగా సిహెచ్ సన్యాసిరావు, డి.శ్యామ్, జి.గోపి,డ్యాన్స్ గీతి సహకరించారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

యలమంచిలి, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండలం ఏటికొప్పాక గ్రామంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహి స్తున్నట్లు ఏబిసి ట్రస్ట్ అధినేత ఆనం వెంకట్రావు తెలిపారు. బుధవారం 10న ఏటికొప్పాక గ్రామంలో ఏబీసీ ట్రస్ట్, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులు పరిరక్షణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ఏటికొప్పాక గ్రామ, పరిసర గ్రామ ప్రజలు నిర్వహించవలసిందిగా కోరారు.

తెరుచుకున్న పెద్దపల్లి రైల్వే గేట్

యలమంచిలి, ఆగస్టు 9 ప్రభాతవార్త

సుమారు ఐదు గ్రామాల ప్రజలు గత పది రోజులు నుండి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. యలమంచిలి పట్టణంలోకి రావాలంటే ప్రధానంగా పెద్దపల్లి గేటు వద్దకు రావాలి కానీ రైల్వే అధికారులు ట్రాక్ మరమ్మతులు నిమిత్తం ఈ గేటును గత పది రోజులు నుండి మూసివేశారు. దీనితో ప్రధానంగా ఐదు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఎట్టకేలకు ఈ రైల్వే గేటును మంగళవారం రైల్వే అధికారులు తెరవడంతో ఆయా గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రధానంగా ఈ రైల్వే గేటు సమస్యను తీర్చాలని రాజకీయ నాయకులను, అధికారులను ఆ ప్రాంత ప్రజలు కోరుకున్నారు.

యలమంచిలి పట్టణంలో పందుల బెడద

యలమంచిలి, ఆగస్టు 9 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో పందుల బెడద ప్రజలను పట్టిపీడిస్తుంది. మునిసిపాలిటీ అధికారులు కొద్ది రోజుల క్రితమే పందులను పట్టించే కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం చేసి కొన్ని రోజులు కూడా కాకుండానే పట్టణంలో పందులు సంచరిస్తున్నాయి. ప్రధానంగా రైల్వే స్టేషన్ రోడ్డు స్కూల్ వద్ద పందులు ఎక్కువగా సంచరిస్తున్నాయి. మంగళవారం సెలవు దినం కావడంతో పందులు స్కూలు పరిసర ప్రాంతాల్లోనే ఎక్కువగా తిరిగాయి. కొద్దిరోజుల క్రితమే మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేకంగా పందులను పట్టే వారిని రప్పించి మున్సిపాలిటీ, పట్టణంలో పందులన్నీ పట్టించామని తెలుపగా మరి కొద్ది రోజులకే పందులు పట్టణంలో ప్రత్యక్షమవ్వడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మరి మున్సిపాలిటీ అధికారులు పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమం చేపట్టారో లేదా అన్నది ప్రశ్నగానే మిగిలిపోయిందని పట్టణ ప్రజల్లో చర్చ మొదలైంది. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ప్రధానంగా స్కూలు పరిసర ప్రాంతాల్లో పందులను సంచరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఎస్‌హెచ్‌జి సంఘాలకు వంటలు పోటీలు

యలమంచిలి, ఆగస్టు 9 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ, మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గుర్రప్ప కళ్యాణ మండపంలో వంటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో స్వయంసేవ మహిళ సంఘాల 16 గ్రూపులు వంటలు పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి ప్రారంభించారు. అనంతరం విజేతలకు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ రోజున బహుమతి ప్రధానం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి నాలుగవ వార్డు, పాత వీధి రెండవ బహు మతి 11వ వార్డు మహిళలు గెలుపొందారు. వైస్ చైర్మన్ నాగేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ కృష్ణవేణి, మహిళలు పాల్గొన్నారు.

నేటి క్రీడా పోటీలు రేపటికి వాయిదా

యలమంచిలి, ఆగస్టు 9 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీలో పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిలకు ఆజాద్ కా అమృత్ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ వాలీబాల్ కోకో పోటీలను రేపటికి వాయిదా వేస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి తెలిపారు.

ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో నిర్వీర్యం అవుతున్న యువత

రాష్ట్రంలో కరువైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు - జగన్ గద్దించండి.

బిజెపికి మద్దతు ఇవ్వండి -యువ సంఘర్షణ యాత్రలో బిజెపి నేతల పిలుపు

మాడుగుల ఆగస్టు 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో యువత నిర్వీమ వుతుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండి పడుతుంది. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అయిన సందర్భంగా యువతను మేల్కొల్పేందుకు గత వారం రోజుల నుంచి యువమోర్చా ఆధ్వర్యంలో యువ సంఘర్షణ యాత్ర బిజెపి నిర్వహిస్తుంది. దానిలో భాగంగా శ్రీకాకుళంలో ప్రారంభించిన యువ సంఘర్షణ యాత్ర మంగళవారం అరకు పాడేరు మీదుగా మాడుగుల చేరుకుంది. మాడుగుల పురవీధుల్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన బస్టాండ్ ఆవరణలో ప్రజలు ఉద్దేశించి జాతీయ యువ మోర్చా కార్యవర్గ సభ్యులు వంశీ యాదవ్, అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ గండి వెంకట సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతుందని ఓపక్క యువత నిస్తేజంలో ఉండగా, మరోపక్క మహిళలు అత్యాచారం గురవుతున్నారని, ఇంకొక రహదారులు అధ్వానంగా తయారై ప్రజలను ఇబ్బందులు గురి చేస్తుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ అమలు చేస్తానని, రెండున్నర లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని ముద్దులు పెట్టి మరీ చెప్పారని, ఇప్పుడు గుద్దులు గుద్దుతున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో యువత మేల్కొని ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ముందుకు రావాలని అదే సందర్భంలో బిజెపికి మద్దతిచ్చి యువత అభ్యున్నతికి ప్రజాసంక్షేమానికి అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం యువ సంఘర్షణ ర్యాలీ ఘాటి రోడ్డు మీదగా వడ్డాది నర్సీపట్నం అనకాపల్లి చేరుకుంది. బిజెపి నాయకులు యువ సంఘర్షణ ఇన్చార్జి పరశురాం యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవ్వారు రాజేష్, దిలీపు, జిల్లా అధ్యక్షులు గేదల స్వరూప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం సంతోష్ సుబ్బలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు పుట్ట గంగయ్య, దంగేటి సూర్యారావు, పుట్ట మల్లికార్జు నరావు, జి.జగన్నాథరావు, ఎస్.ప్రసాద్, పి.నానాజీ, ఎం.వాసు, జి.సత్తిబాబు, కే.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మాడుగుల బస్టాండ్‌లో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి జిల్లా బిజెపి అధ్యక్షుడు గండి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం.సుబ్బలక్ష్మి నివాళులర్పించారు.

ఇసుక త్రవ్వకాలు జరిగితే కఠిన చర్యలు

మాడుగుల ఆగస్టు 9, ప్రభాతవార్త

బ్రిడ్జిలు సమీపంలోనూ ఇరువైపులా వీటి పరివాహక ప్రాంతాల్లోనూ ఇసుకతో జరిగితే తహాశీల్దార్ పి.వి రత్నం హెచ్చరించారు. ఈ మేరకు మాడుగుల మండలంలో గల వివిధ బ్రిడ్జిలు సమీపంలో మంగళవారం అత్యవసరంగా బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులకు అనుగుణంగా ఈ చర్యలు చేపట్టారు. బ్రిడ్జికి ఇరువైపులా 100 మీటర్ల దూరం వరకు ఎటువంటి ఇసుక తవ్వకాలు జరపరాదని హెచ్చరించారు. ఇందువల్ల బ్రిడ్జిలు కూలిపోవడంతో పాటు నదీ పరివాహక ప్రాంతాలు దెబ్బ తింటున్నాయని ప్రజలు రైతాంగం గురవుతున్నారని ఆయన అన్నారు. ఈ విషయంలో వీఆర్వోలు వీఆర్ఏలు ప్రత్యేక శ్రద్ధ చూపి అత్యవసరంగా హెచ్చరిక పోటీలు ఏర్పాటు చేయడంతో పాటు, బ్రిడ్జిలు వద్ద అనగా ఉంచాలని సూచించారు. ఈ విషయంలో వీఆర్వోలు వీఆర్ఏలు నిర్లక్ష్యం వహించిన ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వారిపై కూడా చర్యలు తప్పని హెచ్చరించారు. దీంతో మంగళవారం వివిధ బ్రిడ్జిల వద్ద విఆర్వోలు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు

మాడుగుల ఆగస్టు 9 ప్రభాతవార్త

మాడుగుల మండలంలో పశువులకు సోకుతున్న వివిధ వ్యాధు లపై మంగళవారం పలు గ్రామాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి విశాఖపట్నం విజయవాడ ప్రయోగశాలలకు నమూ నాలు తరలించారు. మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహా య సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు ఆధ్వ ర్యంలో జాలం పల్లి ఎల్వనోలు కే.వల్లపురం గ్రామాల్లో పశువుల కు మాడుగు నియోజకవర్గ పశు వ్యాధులు నిర్ధారణ ప్రయోగశాల సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. పశువులకు పేడ పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహించారు. వాటి నిర్ధారణ కోసం ప్రయోగాలకు తరలించారు. అనారోగ్యంతో ఉన్న పశువులకు పరీక్షలు నిర్వ హించి ముందు అందజేశారు. అలాగే పాడు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కింతలి పశు వైద్యాధికారి డాక్టర్ జయ కిరణ్, ల్యాబ్ టెక్నీషియన్ ఏవివి కుమారి, వసంత శాఖ సహాయకులు జి.శ్రీను గోపాలమిత్ర కన్నయ్య దొర తదితరులు పాల్గొన్నారు. ఈనెల 10న ఊరువాడ కింతలి, కే.వల్లాపురం గ్రామాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగు తుందని సహాయ సంచాలకులు చిట్టినాడు తెలిపారు.

కలిగోట్ల బ్రిడ్జికి మోక్షం లేదా

ప్రారంభోత్సవానికి ఏళ్ల తరబడి ఎదురుచూపు

మాడుగుల, ఆగస్టు 9 ప్రభాతవార్త

మాడుగుల నియోజవర్గాన్ని కలుపుతూ కొత్త వలసకు సుదూర మార్గా న్ని ఏర్పాటుచేసి రహదారులు రవా ణా సౌకర్యాలు మెరుగుపరచాలని ఉద్దేశంతో నిర్మించిన కలిగొట్ల బ్రిడ్జి ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ హయాంలో దేవరపల్లి మండలం కలి గొట్ల వద్ద ఈ బ్రిడ్జి నిర్మాణం చేప ట్టారు. అయితే అప్పట్లో ఈ బ్రిడ్జి నిర్మాణానికి కొందరు రైతుల నుంచి భూసేకరణ జరిపారు. అయి తే బ్రిడ్జి నిర్మాణం జరిగింది కానీ తమ అందించాల్సిన నష్టపరిహారం ప్రభుత్వం అందించకపోవడంతో ఈ బ్రిడ్జి కాస్త వివాదంలో పడింది. అప్పటి నుంచి కూడా బ్రిడ్జి ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. అయితే ఈ బ్రిడ్జికి ఆధార్ సౌకర్యం కూడా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదు. దీంతో ద్విచక్ర వాహనాలు ఈ బ్రిడ్జి పైనుంచి రాకపోకలు సాగించడం లేదు. ఏళ్లు గడు స్తున్నప్పటికీ సమస్త పరిష్కారం కావడం లేదని మాడుగుల-కొత్తవలస రహదారి కలగని మిగిలి పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రజా ప్రతినిధులు ఈ విషయంలో రైతులకు అందాల్సిన పరిహారం అందే విధంగా చూడాలని కోరుతున్నారు.

డిసిసిబి డైరెక్టర్‌గా మూడేట్ల మహాలక్ష్మి

కొనసాగింపు... పలువురు అభినందన

చోడవరం ఆగస్టు 9 ప్రభాతవార్త

విశాఖ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్‌గా చోడవరం మండలం బెండవోలు గ్రామానికి చెందిన మూడేళ్ల మహా లక్ష్మి శంకర్ రావునీ తిరిగే డీసీసీ డైరెక్టర్‌గా కొనసాగేం దుకు ఆరు మాసాలు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో పలువురు మంగళవారం ఆమె ను సత్కరించారు. గత పది సంవత్సరాలుగా ఆమె ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి విశాఖ డిసి సిబి డైరెక్టర్గా కొనసాగుతున్న ఏకైక మహిళ. 2013 లో కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్య మంత్రి ఉన్నప్పుడు ప్రస్తుత ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ డిసిసి అధ్యక్షునిగా ఉన్న సమయంలో ఆమె డిసిసిబి డైరెక్టర్‌గా ఎన్నిక య్యారు. నాటి నుంచి నేటి వరకు కూడా ఒక మహిళ డైరెక్టర్ ఉంటూ ఆమె అందిస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వాలు ఆ పదవిలో కొనసాగిస్తున్నాయి. తాజాగా మురో ఆరు మాసాలు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆమెను తురకలపూడి పిఎసిఎస్ డైరెక్టర్ గొల్లపల్లి సత్య నారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోని టరింగ్ సభ్యులు ఆకుల నాగేశ్వరరావు అనకాపల్లి మండల వైసీపి కార్యదర్శి నక్క రాజు ప్రభాకర్ తదితరులు మహాలక్ష్మి శంకర్రావులను సత్కరించి అభినందించారు.

వాహనాల తనిఖీల్లో 135 కేజీల గంజాయి పట్టివేత

మాడుగుల ఆగస్టు 9 ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎంకోడూరు వద్ద మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పాడేరు ప్రాంతం నుంచి కారులో తరలిపోతున్న 135 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్సై టి.దామోదర్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం జికే వీధి మండలం పూజారి గుట్ట గ్రామానికి చెందిన ప్రతాప్‌సింగ్ అనే యువకుడు కారులో ఈ గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నారు. అలాగే కారుని సీట్ చేయడంతో పాటు ఇదే కేసులో మరో మోటార్ సైకిల్ సెల్ఫోన్ కూడా సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు.

తాళాలు వేసిన ఇల్లులే టార్గెట్

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖ నగరంలో రాత్రి పూట పలు ఇళ్లల్లో నేరాలకు పాల్పడిన దొంగలను నేర విభాగ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు విడుదల చేసిన ప్రకటన మేరకు మంగాపురం కొలనీ, తారా మసీదు ప్రాంతానికి చెందిన షేక్ పర్వీన్ ఈ నెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు తన ఇద్దరు పిల్లలతో కలిసి వరలక్ష్మి వ్రతం పండుగ సందర్భంగా పోతినమల్లయ్య పాలెంలో ఉన్న తన తల్లి ఇంటికి వెళ్లారు. ఈ మేరకు 6న ఉదయం షేక్ పర్వీన్‌కు తన ఇంట్లో అద్దెకు ఉంటున్న రామారావు ఫోన్ చేసి ఇంట్లో దొంగలు పడినట్టు సమాచారం ఇచ్చాడు. దీంతో షేక్ పర్వీన్ ఇంటికి వచ్చి చూసుకోగా బీరువాలో ఉండవలసిన బంగారం వస్తువులు సుమారు 14 తులాలు, వెండి వస్తువులు సుమారు 250 గ్రాములు, లెనోవా, డెల్ కంపీనిలకు చెందిన రెండు లాప్ టాప్స్‌ను దొంగలు తస్కరించినట్టు గుర్తించి ఎంవిపి పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి క్రైమ్ డీసీపీ నాగన్న, సీసీఎస్ ఏడిసిపి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ద్వారక సబ్ డివిజన్ క్రైమ్ సీఐ విజయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి టీమ్‌గా ఏర్పడి అన్నీ కోణాల్లో దర్యాప్తు చేసి విశ్వసనీయ సమాచారంతో ఈ నెల 8న సాయంత్రం 4 గంటల సమయంలో జేఆర్ నగర్ రోడ్ వద్ద నేరస్తుడు మధురవాడ, కొమ్మాది, అమరావతిన్ నగర్‌కు చెందిన మరడ సాయి అలియాస్ సోరపిట్టలు (24)ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబర్చిన ద్వారకా క్రైమ్ సబ్ డివిజన్ అధికారులు, సిబ్బందిని క్రైమ్ డిసిపి రంగన్న అభినందించారు.

దొంగిలించు విధానం

నిందితుడు మరడ సాయి అలియాస్ సోరపిట్టలు మద్యం, గంజాయి మొదలగు చెడు అలవాటులకు బానిసై అప్పులపాలు అయ్యాడు. చెడు అలవాటులను మానుకోలేక, జల్సాలకు అలవాటు పడి డబ్బులు లేకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలానే ఉద్దేశంతో రాత్రి సమయంలో వీధివీధి తిరుగుతూ, ఇంటి తలుపుకి తాలాలు వేసిన ఇంటి తాళాలను ఇనుప రాడ్డుతో విరగగొట్టి లోపలికి ప్రవేశించి, బీరువా తలుపులు విరగగొట్టి అందులో ఉన్న విలువైన బంగారం వస్తువులు, వెండి వస్తువులు, దొంగలిస్తూ వాటిని అమ్ముకుంటున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. 2021లో ఎంవిపి పిఎస్ పరిధిలో మొత్తం 11 నేరాలు చేసినట్లు, సదరు కేసులలో నేరం రుజువు అయ్యి శిక్ష అనుభవించి రెండు నెలలు క్రిందట జైలు నుంచి విడుదల అయినట్లు పోలీసులు దర్యాప్తులో తెలుసుకొన్నారు. మరడ సాయి తన స్నేహితుడు బాదే షణ్ముఖరావుతో కలిసి ఏదైన నేరం చేయలేనే ఉద్దేశంతో మధురవాడ వద్ద ఇద్దరు కలుసుకుని ఈ నెల 5న అర్ధరాత్రి సుమారు ఒంటి గంటలకు మంగాపురం కాలనీ, తార మసీద్ సమీపంలో ఒక ఇంటి తలుపుకి వేసిన తాళం విరగగొట్టి ఇద్దరు ఇంట్లోకి ప్రవేశించి, బీరువాలో ఉన్న బంగారం వస్తువులు సుమారు 14 తులాలు, వెండి వస్తువులు సుమారు 250 గ్రాములును ప్రధాన నిందితుడు దొంగిలించినట్లు, హాల్‌లో ఉన్న రెండు లాప్ టాప్స్, చేతి వాచ్‌లను రెండవ నేరస్తుడు దొంగిలించి ఇద్దరు కలిసి అక్కడ నుంచి వెళ్లిపోయినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు.

డయల్ 100కు ఫోన్..!

(విశాఖ క్రైమ్- ప్రభాత వార్త)

అవసరమైనప్పుడు, కళ్లముందు జరిగే నేరాలను అప్పటికప్పుడు నియంత్రించాలని భావించినప్పుడు పౌరులకు గుర్తొచ్చే సంఖ్య డయల్ 100 ఎవరు, ఎక్కడ, ఎప్పుడు ఎలాంటి ఆపదలో ఉన్నా కాపాడుకునేందుకు జనం ఆశ్రయించేది డయల్ 100నే. విశాఖలో అనేక మంది డయల్ 100 ద్వారా పోలీసుల సాయాన్ని పొందారు. కాల్ చేసిన కొన్ని నిమిషాల్లోపే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, జరిగే నేరాల్ని నియంత్రించారు. బలవన్మరణానికి సిద్ధమైన ఎంతోమంది ప్రాణాల్ని రక్షించారు. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వారిని కాపాడారు. నేరాల నియంత్రణ, ప్రాణరక్షణలో డయల్ 100 కీలక పాత్ర పోషిస్తుంది. తాజాగా టూటౌన్ పరిధిలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటున్నాడనే సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న పోలీసులు ఆ వ్యక్తిని రక్షించారు. వివరాల్లోకి వెళ్తే ఈ నెల 9వ తేదీన దిలీప్ అనే వ్యక్తి విశాఖ సిటీ పోలీస్ కంట్రోల్ రూమ్ డైల్ 100కి కాల్ చేసి పిత్తానిదిబ్బలో ఉంటున్న తన ఫ్రెండ్ ధర్మతోట గోపాల్(27) ఫోన్ స్టేటస్‌లో ఆత్మహత్య చేసుకుంటున్నాననే మెసేజ్ చేశాడని కావున తన ఫ్రెండ్ ని రక్షించాల్సిందిగా దిలీప్ తెలియపరిచాడు. ఈ మేరకు వెంటనే కంట్రోల్ రూమ్ నుండి నైట్ టూటౌన్ పోలీస్ స్టేషన్ మొబైలు ఇన్‌చార్జ్ ఏఎస్సై అల్లిపల్లి అప్పారావుకి తెలియపరిచారు. వెంటనే సదరు వ్యక్తి యొక్క లొకేషన్ తెలుసుకొని వెళ్ళి తన ఇంట్లో చూడగా ఆత్మహత్య చేసుకొనే ప్రయత్నంలో వున్న గోపాల్‌తో మాట్లాడి కౌన్సిలింగ్ చేసి అతన్ని స్నేహితుడు దిలీప్‌కు అప్పగించారు. విషయం తెలుసుకొన్న సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ టూటౌన్ ఏఎస్సై అల్లిపల్లి అప్పారావుని ప్రశంసించారు.

మొబైల్ ఫోన్స్ రికవరీ .. ఫిర్యాదుదారులకు అందజేత

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖ నగర ఫోర్త్ టౌన్ క్రైమ్ పిఎస్ పరిధిలో పోయిన, దొంగిలించబడిన మొబైల్ ఫోన్స్‌ను క్రైమ్ పోలీసులు రికవరీ చేసి ఫిర్యాదు దారులకు అందించారు. మంగళవారం మొత్తం 12 మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి పిర్యాదు దారులకి ఫోర్త్ టౌన్ క్రైమ్ ఎస్సై ఎస్.ఖాగేశ్వరావు అందగజేశారు. ఈ మేరకు సెల్ ఫోన్‌లు పోగొటుకున్న బాధిత ప్రజలు హరం వ్యకం చేశారు.

టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని కలిసిన
గాజువాక ఎమ్మెల్యే, వైసీపీ శ్రేణులు



అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల సమన్వయకర్త, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి విశాఖ వచ్చిన నేపథ్యంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వైసీపీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, విశాఖ విమానాశ్రయంలో మంగళవారం సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, విద్యార్థి విభాగం నేత జీలకర్ర నాగేంద్ర తదితరులు కలిసి సుబ్బారెడ్డికి ఘన స్వాగతం పలికారు.

స్వయం ప్రకాశంలేని
నాయకుడు చంద్రబాబు

పాత మిత్రపక్షం నేతను ప్రధాని పలకరిస్తే వైఎస్సార్‌సీపీకి దిగుల్లేదు, టీడీపీకే 'పండుగ'
-వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త

ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రజల్లో స్వయం ప్రకాశం లేని నాయకుడని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. 1994లో వెన్నుపోటుతో అధికారం లాక్కుని, 1999లో కార్గిల్ యుద్ధం వల్ల, 2014లో మోడీ గాలిలో అధికారంలోకి రావటం తప్పితే సొంతంగా ఒక్కసారి కూడా గెలిచింది లేదని ఆయన వివరించారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై స్పందించారు. నీతీ ఆయోగ్ సమావేశం మిగతా 11లో

నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం
అందించడమే లక్ష్యం

గిరిజన హక్కులు చట్టాలు పరిరక్షణ -పథకాలు అమలులో ఏపీ అగ్రస్థానం -మహిళా సాధికారతకు పెద్దపీట
-ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం -ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర

11లో

నేడు 'గ్రేటర్' కౌన్సిల్

ప్రధాన అజెండాలో ఆరు, సప్లమెంటరీలో మరో ఆరు అంశాలు ఘన వ్యర్థ సేకరణ కింద గృహాల నుంచి యూజర్ ఛార్జీల తగ్గింపు
-ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుల విలీనంతో పాటు పలు అంశాలపై చర్చ

విశాఖపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త

జీవీఎంసీ సర్వసభ్య(కౌన్సిల్) సమావేశం బుధవారం నిర్వహించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. మేయర్ గొలగాని మిగతా 11లో

తాళాలు వేసిన
ఇళ్లులే టార్గెట్

-అర్ధరాత్రి అందరూ నిద్రిస్తుండగా పక్కాగా దొంగతనం
-చెడు వ్యసనాలు, జల్సాలకై నేరాల బాట
-గతంలో ఎంవిపి పిఎస్ పరిధిలో 11 నేరాలు
-తాజాగా మంగాపురం కాలనీలో భారీ దొంగతనం
-ఇద్దరు అరెస్ట్.... చోరీ సొత్తు స్వాధీనం

6లో

డయల్ 100కు ఫోన్.....!

-ఆత్మహత్య చేసుకోబోయే వ్యక్తిని రక్షించిన పోలీసులు
-టూటౌన్ ఏఎస్సై అప్పారావును ప్రశంసించిన సీపీ

6లో

అమ్మో పులి...!

బిక్కుబిక్కుమంటున్న చౌడివాడ ప్రజలు -పులి సంచారానికి ఆవు బలి

(విశాఖపట్నం, ప్రభాతవార్త)

రిజర్వు ఫారెస్ట్ ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలకు, ఫారెస్ట్ అధికారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న పెద్ద పులి మూడు మండలాలకు మధ్యలో ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ నల్లకొండ ప్రాంతంలో తిష్టవేసి మూగజీవాలను చంపి తింటూ ప్రజలకు అధికారులను ముచ్చెమటలు పెట్టిస్తోంది. సబ్బ వరం ప్రాంతంలో ఉందంటూ ప్రచారం సాగడంతో ఊపిరి పీల్చుకున్న కోటపాడు ప్రజలు మంగళవారం రాత్రి రిజర్వు ఫారెస్ట్ ఆనుకొని వున్న నల్లగొండ ప్రాంతంలో ఏదిరి అప్పల నరసమ్మకు చెందిన చూలే ఆవుని చంపి తినేసి దాని కళేబరాన్ని మాత్రమే మిగిల్చింది. భర్త చనిపోయి పాడినే జీవనాధారంగా నమ్ముకొని జీవిస్తున్న అప్పల నరస లబోదిబోమంటూ గ్రామంలోకి వచ్చి సర్పంచ్ దాడి ఎరుకనాయుడుకు, ప్రజలకు, పెద్దలకు తెలియజేసింది. వెంటనే దొరికిన సర్పంచ్ ఫారెస్ట్ అధికారులకు సమాచారం అవ్వడంతో పులి అన్వేషణలో ఉన్న అధికారులు హుటాహుటిన మిగతా 11లో

త్యాగానికి ప్రతీక మొహర్రం

జగదాంబ, ఆగస్టు 9,ప్రభాతవార్త

నగరంలోని ముస్లిం సోదరులు మొహర్రంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మసీదుల వద్ద భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మతపెద్దలు మాట్లాడుతూ మొహర్రం సందర్భంగా హజ్రత్ ఇమామ్‌హుస్సేన్, ఇమామ్‌హసన్ చేసిన త్యాగాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నివేదిక

భీమిలి నియోజకవర్గం 8వ వార్డు -వివేకానందానగర్ సచివాలయం 1086084

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నివేదకను భీమిలి నియోజకవర్గం 8వ వార్డులో వివేకానందానగర్-1 సచివాలయం కోడ్ 1086084గా తెలిపారు. జూలై 17వ తేదీ నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నివేదికను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి, భీమిలి నియోజవకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు తమ మద్దతు తెలుపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పధాకాలను ప్రతీ లబ్ధిదారుడుకి చేరేవిధంగా కృషి చేస్తున్నారని అన్నారు. రెండవ రోజు పర్యటించిన మిగతా 11లో

కార్తికేయ-2 ఓ అద్భుతమైన చిత్రం

ఈనెల 13న చిత్రం విడుదల
-శరత్ థియేటర్‌లో ట్రైలర్ విడుదల : హీరో నిఖిల్

11లో

పైపులైను ఏర్పాటుకు శంకుస్థాపన

గాజువాక, ఆగస్టు 9, ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డులో నూతనంగా పైపులైను ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం మంగళవారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా జరిగింది. 19 లక్షలతో ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చేయాలని పైపులైనులు వేసి వాటి ద్వారా మంచినీరు అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే వాటర్ సప్లై అందలేనప్పుడు బోరవెల్ కూడా అవసరం అని వార్డుకు 6బోర్లు వేశారని అవి కూడా త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, నాయకులు పల్లా పెంటారావు, అచ్చింనాయుడు, నారాయణ, అన్నపూర్ణ, లక్ష్మి, దాలిరాజు, మీరా, కామునాయుడు, జగదీష్, సింహాచలం, నాయుడు, రాజా, వాటర్ సప్లై ఏఈ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర న్యాయశాఖమంత్రిని కలిసిన తూర్పుకాపు సంఘం నాయకులు

గాజువాక, ఆగస్టు 9, ప్రభాతవార్త

రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు నేతృత్వంలో ఢిల్లీలో న్యాయశాఖ మంత్రి డా.వీరేంద్రకుమార్‌ను శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షులు కరణంరెడ్డి నరిసింగరావు, ఉత్తరాంధ్ర తూర్పు కాపు సంఘం అధ్యక్షులు గొర్లె శ్రీనివాసునాయుడు, సరిపిడకల రామారవు, బాలరామకృష్ణమూర్తి, మేరగాని ప్రసాద్, వంజారపు దేవీప్రసాద్, కోటకోటి ప్రసాద్ తదితరులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో వృత్తి రీత్యా నివాసం ఉంటున్న 20 లక్షల మంది తూర్పు కాపులకు ఎటువంటి షరతులు లేకుండా ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉంటున్న తూర్పుకాపులకు ఇస్తున్న బీసీ–డీ ఓబీసీ సర్టిఫికేట్లను రాష్ట్రంలో మిగతా 10 జిల్లాలలో ఉంటున్న వారందరికి ఇవ్వాలని కోరుతూ తూర్పుకాపు మేరకు కేంద్రమంత్రిని కలిసి వినతిపత్రం అందజేసామని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఎంపీ జీవీఎల్ వినతి మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని అన్నారు. అనంతరం రాష్ట్ర తూర్పుకాపు సంఘం తరపున ఎంపీ జీవీఎల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కమలాపురం శాసన సభ్యులు పి.రవీంద్రనాథ్‌రెడ్డిని 87వ వార్డు వైసీపీ నాయకులు జిల్లా కార్యదర్శి బొడ్డ గోవింద్, వార్డు ప్రెసిడెంట్ చిత్రాడ వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. (గాజువాక, ప్రభాతవార్త)

భెల్‌లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

గాజువాక, ఆగస్టు 9, ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా భెల్ హెచ్‌పీవీపీ విశాఖ యూనిట్ నందు అంబేద్కర్ విగ్రహం వద్ద యాజమాన్యం హెచ్‌ఆర్ డిపార్టుమెంటు సుజన, చంద్రశేఖర్, ఎస్టీ లైసెన్ ఆఫీసర్ మహాపాత్ర, మేనేజర్ లకరా సమక్షంలో గిరిజన సోదరులతో ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు చినబాబు, ప్రధానకార్యదర్శి శోభాకర్‌సాహూ, కార్యవర్గం తోట ప్రకాశ్, రత్నందొర, సత్యం, సింహాద్రి, వెంకటరావు, నీలకంఠం, శ్రీనివాస్, బాల, శంకర్, రుక్కు, జగన్నాధం, కెసియ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణకు ప్రజల సహకారం అవసరం

గాజువాక, ఆగస్టు 9, ప్రభాతవార్త

జిల్లాలో డెంగ్యూ, చికెన్‌గనియా తదితర సీజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వ యంత్రాంగం అంతా తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ ప్రజల సహకరించకపోతే వారి శ్రమ వృదా అవుతుందని కాబటి ప్రజలంతా జీవీఎంసీ మలేరియా విభాగం సిబ్బందికి తగిన సహకారం అందించి గెండ్యూ రహిత జిల్లాగా విశాఖను తీర్చిదిద్దాలని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మల్కాపురం ఏరియా డెంగ్యూ మలేరియా యాంటీరాపిడ్ టీం ఆధ్వర్యంలో ఏకేసీ కాలనీలో సీజనల్ వ్యాధుల నివారణకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి 31వ తేదీ వరుకు డెంగ్యూ నివారణ మాసోత్సవాలు జరుగుతన్నాయని దోమల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో మలేరియా ఇన్‌స్పెకట్ డి.రవికుమార్, సైరప్‌వైజర్ దుల్లా శ్రీనివాసరావు, ఎఎన్ఎం వి.విజయ్‌కుమారి, హెల్త్ అసిస్టెంట్ రోమాల వేణుబాబు, ఆశా కార్యకర్త పావని తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి : గుడివాడ అనూష

గాజువాక, ఆగస్టు 9, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధలు పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష పిలుపునిచ్చారు. డెంగ్యూ అనుమానిత జ్వరం వార్డులో రావడం వలన వార్డులో పర్యటించిన ఆమె ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్సీ సింహాచలం, ఏఎంహెచ్ఓ వార్డు స్పెషల్ ఆఫీసర్ ఎస్‌వీ రమణ, మలేరియా ఇన్‌స్పెక్టర్ ఈశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ కె.అప్పలరాజు, ఆర:. విష్ణుకుమార్, సచివాలయం కార్యదర్శులు, వాలంటీర్లు, ఆర్పీలు, గాజువాక యాంటీ మలేరియా సిబ్బంది, స్థానిక నాయకులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న అక్కరమాని విజయనిర్మల

ఆరిలోవ, ఆగస్టు 9, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డులో సంజయ్ గాంధీకాలనీలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారిని మంగళవారం విఎంఆర్డీఏ చైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మలతో పాటు వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్నం స్వాతి దాసు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు పూలదండలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు, వార్డు అధ్యక్షులు మోహన్‌రెడ్డి, సిర వినయ్, సిర ఆనంత్, నక్కని సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

వైవి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి రాజశేఖర్

పెదగంట్యాడ, ఆగస్టు 10,ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, విశాఖ అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జ్ వై.వి.సుబ్బా రెడ్డిని వైసీపీ సీనియర్ నాయకులు మంత్రి రాజశేఖర్, 76వ వార్డు వైసీపీ నాయకుడు మంత్రి శంకర్‌నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మంగళవారం విశాఖ విమానశ్రయంనకు విచ్చేసి వై.వి.సుబ్బారెడ్డిని మంత్రి రాజశేఖర్, శంకర్‌నారాయణలు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో యండ కృష్ణ, పల్లంగోపి, పంతం అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక నిర్మాణాల పరిరక్షణకు దిక్కేలేదా?

ఏపీ పర్యాటక శాఖను ప్రశ్నించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, ఆగస్టు 9 (ప్రభాతవార్త)

చారిత్రక నిర్మాణాలు, భీమిలి చరిత్ర ఆనవాలు శిథిలావస్థకు చేరినా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఎందుకు మౌనం వహిస్తుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజక వర్గం పరిశీలకులు గంటా నూకరాజు ప్రశ్నించారు. భీమిలిలో ఉన్న డచ్ సెమెట్రీ, ఫ్లాగ్ స్టాఫ్ సెమిట్రీని భీమిలి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు సందర్శించి అక్కడ ఉన్న పరిసరాలను పరిశీలించి విస్తుపోయారు. భారతదేశాన్ని 200 సంవత్సరాలకు పైగా ఆంగ్లేయులు పాలించారని, అందుకు సింబాలిక్‌గా ఆ కాలంలో వారు నిర్మించిన కట్టడాలే సాక్ష్యమని అన్నారు. అదే సమయంలో భీమునిపట్నంని కేంద్రంగా చేసుకొని సముద్ర మార్గం ద్వారా దేశ విదేశాల నుంచి ఎగుమతులు దిగుమతులు సాగించేవారని చెప్పారు. ఆ సమయంలో వారు నిర్మించిన గంటస్తంభం, లైట్ హౌస్, గాలిమేడలు, నూటొక్క ద్వారాల భవనం, ఫ్లాగ్ స్టాప్ సెమిట్రీ, డచ్ సెమిట్రీ, సెయింట్ పీటర్స్ చర్చ్‌లే ఆనవాలని అన్నారు. సుమారుగా 260 సంవత్సరాల క్రితం నిర్మించిన చారిత్రక కట్టడాల సంరక్షణ లోపం కారణంగా ఇప్పటికే స్థానిక ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్న గాలిమేడలు లాంటి భవనాలు కనుమరుగయ్యాయని గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు బీచ్‌లో ఉన్న డచ్ సెమిట్రీ పర్యవేక్షణ లోపం కారణంగా లోపల భాగం, గేటు ముందు భాగం పూర్తిగా శిథిలావస్థకు చేరాయని చెప్పారు. పర్యావరణ సరిగ్గా లేకపోవడం వలన కొంతమంది మలవిసర్జనకు వాడటం, టాయిలెట్స్‌గా వాడటం, లోపల భాగం అపరిశుభ్ర వాతావరణం ఉండటం జరుగుతుందని అన్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రత్యేక శ్రద్ధ చూపించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని గంటా నూకరాజు కోరారు.

స్కిల్ ఇండియా కార్యక్రమం కింద సర్టిఫికేట్లు బహుకరించిన శంకర్ ఫౌండేషన్

విశాఖపట్నం, ఆగస్టు 9, (ప్రభాతవార్త)

భారత ప్రభుత్వం స్కిల్ ఇండియా మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తించబడిన శంకర్ ఫౌండేషన్ మంగళవారం విద్యార్థులకు సర్టిఫికేట్లను బహుకరించింది. శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అండ్ సిఇఒ, మణిమాల హాస్పిటల్‌లో శిక్షణ పొందిన మొదటి బ్యాచ్ విద్యార్థులకు సర్టిఫిరేట్లను బహుకరించారు. శ్రీమతి మణిమాల మాట్లాడుతూ కంటి ఆస్పత్రిలో వివిధ విభాగాల్లో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు. శిక్షణ పొందిన విద్యార్థులు ఆస్పత్రి ఉద్యోగాలకు అర్హులని పేర్కొన్నారు. మల్టీఫర్‌పస్ హెల్త్ వర్కర్‌గా వీరు అప్రంటీస్‌షిప్‌లో నైపుణ్యం పొందిన వారికి సర్టిఫికేట్లను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డిజిఎం కె.బంగార్రాజు, హెచ్ మేనేజర్ సుభాషిని, ఫైనాన్స్ ఎజిఎం శ్రీదేవి, నర్సింగ్ ఇన్‌చార్జి శ్రీమణి దేవి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యోగాసనాల పోటీలు

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విశాఖ యోగ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో యోగ ఫెడరేషన్ వారి సౌజన్యంతో కృష్ణమందిరం, నార్త్ ఎక్స్టెన్సన్ సీతమ్మధార విశాఖపట్నం నందు జిల్లా స్థాయి యోగాసనాలు పోటీలు నిర్వహించబడును 8 సంవత్సరముల బాలురు. బాలికల నుంచి 45 సంవత్సరములపై బడిన స్త్రీ పురుషుల వారికి వివిధ వయస్సు గ్రూపుల వారికీ వేరువేరుగా పోటీలు నిర్వహించబడును ఇందులో ప్రతిభను చూపిన మొదటి, రెండవ మూడవ స్థానాలు వారు ఈనెలలో జరుగురాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనుటకు ఎంపిక కాబడుదురు రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చూపిన జాతీయ స్థాయిలో పాల్గొనుటకు ఎంపిక కాబడుదురు. ఆసక్తి గలవారు సిలబస్, ఇతర వివరాలకు యు రామారావు 9110545379, ఎ.రవి శ్రీనివాస్ 9440301277 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

9వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

ఆరిలోవ, ఆగస్టు 9, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం పాధయాత్రలో భాగంగా మంగళవారం స్థానిక 9వ వార్డు సంజయ్‌గాంధీ కాలనీలో వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్నం స్వాతిదాసు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అ సందర్భంగా ఆమెకు ప్రతి గడపకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనునిత్యం ప్రజల సేవ కోసం పనిచేస్తున్నారని, సంక్షేమము అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తున్నారన్నారు. ఖచ్చితంగా రానున్న రోజుల్లో కొండవాల ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మోహన్‌రెడ్డి, నాగేశ్వరరావు, ఈశ్వరరావు, కళ, నక్కని సత్యవతి, కుప్పిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తగరపువలసలో ఆర్టీసి కాంప్లెక్స్ డిపో నిర్మాణం తక్షణం చేపట్టాలి : బిజెపి

భీమునిపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త

తగరపువలసలో ఆర్టీసి కాంప్లెక్స్ డిపో నిర్మాణ ను తక్షణం చేపట్టకపోతే బిజెపి తరపున ఆందోళన చేపడతామని బిజెపి 1,2 వార్డుల అధ్యక్షులు శ్రీరపు రామలక్ష్మి హెచ్చరించారు. 2016 సంవత్సరంలో గోస్తనీ నదీతీరంలో డిపో నిర్మించడానికి ఆరు కోట్లు రూపాయలు నిధులు కేటాయించి శంకుస్థాపన చేసి సకాలంలో పనులు చేపట్టకపోవడంతో ఈ నిధులు మురిగిపోయాయన్నారు. రెండు జిల్లాలకు సరిహద్దుగా ఉన్న తగరపువలసలో ఈ రోజు వరకు ఆర్టీసి కాంప్లెక్స్ డిపో లేకపోవడం వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో డిపో నిర్మించడం వలన ప్రయాణికులకు ఎంతో మేలు కల్గుతుందన్నారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జ్యూట్ మిల్‌క్వార్టర్స్ పక్కన తగరపువలస కూడలిలో కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కొంతకాలం బస్సులు తాత్కాలికంగా అందులో నిలిపి ఉంచేవారన్నారు. ఆ స్థలం జ్యూట్‌మిల్ యాజమాన్యం తమదని చెప్పడంతో ఆర్టీసి అధికారులు ఈ ప్రతిపాదనను కార్యరూపానికి తీసుకురాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల భీమిలి తహశీల్దార్ ఈ స్థలం ప్రైవేట్ కాదని ప్రభుత్వ స్థలం అని ప్రకటించారన్నారు. తక్షణమే ఆర్టీసి కాంప్లెక్‌ను ఇక్కడ నిర్మించాలని డిపోను గతంలో శంకుస్థాపన చేసిన గోస్తని నదీతీరంలో ఏర్పాటు చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. డిపో నిర్మాణంను జాప్యం చేస్తే చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు శ్రీధర్, వార్డు ప్రధానకార్యదర్శి కురెమెళ్ళ కవిత తోనంగి, రాము,రేఖ, కరుణ, రేణుకసాయి విజయగణేష్, నర్సుబాయి నవీన్‌శేషు అక్కడి స్థానికులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర, ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ఘనంగా మంత్రులకు సత్కరించిన ఎమ్మెల్యే, కమిటీ సభ్యులు

పాడేరు,ఆగస్టు 9,ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు పాడేరు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, రాష్ట్ర పరిశ్రమలు,ఐటి శాఖా మాత్యులు, అల్లూరిజిల్లా ఇన్‌చార్జిమంత్రి గుడివాడ అమర్‌నాధ్ మన్య ప్రజల ఇలవేల్పు, పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని ముందుగా దర్శించు కున్నారు. మంత్రులకు ఆలయ కమిటీ చైర్‌పర్సన్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,డాక్టర్ తమర్భ నరసింగరావు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు ఆలయ మర్యాధలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్ర మంత్రులను ఆలయ గర్భగుడిలోకి ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశాస్త్రీ తీసుకువెళ్లి ప్రత్యేక పూజలను మంత్రుల పేరిట చేసారు.అనంతరం తీర్థప్రసాదాలను అందజేసారు. అమ్మవారిని దర్శించుకున్న మంత్రు పీడికరాజన్నదొరగుడివాడ అమర్‌నాధ్‌లకు ఆలయ కమిటీచైర్‌పర్సన్, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసాంగరావు, కొట్టగుళ్లి సింహాచలంనాయుడు,కమిటీ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.అలాగే అరకు ఎమ్మెల్యేచెట్టి పాల్గుణ,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,జిసిసి చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణిలకు అమ్మవారిచిత్రపటాన్ని అందజేసి శాలువాలు కప్పిఘనంగా ఆలయ కమిటీసత్కరించారు.ఈ కార్యక్రమంలో బాకూరు బలరామ్ మజ్జి, బాబురావు, ఉప్పలవెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్, కొట్టగుళ్లి రామారావు,పలాసి బాలన్న, దేముడు, సీదరిమంగ్లన్న దొర తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పాడేరు ఘాట్‌లో ఉన్నఅమ్మవారి పాదాల వద్దకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డా.నరసింగరావు మంత్రులకు ఘనంగా స్వాతగం పలికారు.



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజన్నదొరకు, ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లకు జిల్లా కలెక్టర్, పిఒ, సబ్ కలెక్టర్ ఘన స్వాగతం

పాడేరు,ఆగస్టు 9,ప్రభాతవార్త:

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు పాడేరు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర,రాష్ట్ర పరిశ్రమలు,ఐటి శాఖామాత్యులు,అల్లూరిజిల్లా ఇన్‌చార్జిమంత్రి గుడివాడ అమర్‌నాధ్‌లకు విశాఖ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణరోణంకి,పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్ పూల గుచ్ఛాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అలాగే మంత్రులకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,జిసిసి చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజన్నదొరను ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్, పిఒ, ఎమ్మెల్యేలు

పాడేరు,ఆగస్టు 9,ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు పాడేరు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరకు అల్లూరి సీతారమరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగోపాలకృష్ణ రోణంకి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,జిసిసి చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి.డాక్టర్ తమర్భ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని సర్క్యూట్ హౌస్‌లో ఫ్యామిలి వెల్ఫేర్ అండ్ మెడికల్ ఎడ్యుకేషన్ మరియు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజినికి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ హుషాన్ సాహెబ్ బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. (ప్రభాతవార్త, జగదాంబ)

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు తోట సన్మానం

పాయకరావుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త

గెడ్డం సన్యాసిరావు, నెల్లిమర్ల విజయ రామారావు, తోట చిట్టబ్బాయి ఈ ముగ్గురు స్వాతంత్ర్య సమర యోదులు నియోజకవర్గం పాయకరావుపేట మం డలం గుంటపల్లి గ్రామంలోనే జన్మించారని ఇది ఎంతో గర్వకారణమని బీజేపీ రాష్ట్రనేత తోట నగేష్ అన్నారు. ఏగ్రామంలోకూడా ఒకేగ్రామంలో ముగ్గురు స్వాతంత్ర్య సమరయోదులు ఉన్న దాఖలాలు ఎక్కడా లేవన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా భూసంస్కరణలు అమలు చేసి స్వచ్ఛందంగా సుమారు 60 ఎకరాలు భూములు ఇచ్చిన ఘనత గెడ్డం సన్యాసిరావుగా నగేష్ గుర్తుచేశారు. నరేంద్రమోదీ పిలుపుమేరకు మంగళవారం సాయంత్రం యువసంఘర్షణ యాత్ర ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా స్థానిక గౌతమ్ జంక్షన్ వద్దనుంచి ర్యాలీగా తరలివచ్చి స్వాతంత్ర్య సమరయోదులు గెడ్డం సన్యాసిరావు సతీమణి కృష్ణవేణికి సన్మానం చేశారు. అదేవిధంగా మరొక స్వాతంత్ర్య సమరయోదులు నెల్లిమర్ల విజయరామారావు కుమార్తె రమణమ్మకు కూడా మెమెంటో అందచేసి సత్కరించారు. రాష్ట్రం అభివృద్ధిపరంగా కుంటుపడిందని అనేక హింసాకాండలు జరుగుతున్నాయన్నారు. మహిళలమీద అఘా యిత్యాలు చేస్తున్నారన్నారు. వాతావరణ అనుకూలించకపోవడం వల్ల యాత్ర ఇక్కడ చేపట్టినట్లు తెలిపారు. బుధవారం స్వచ్ఛాభారత్ నిర్వహించనున్నట్లు నగేష్ చెప్పారు. స్వాతంత్రం వచ్చి 75ఏళ్ళ సంధర్భంలో మనప్రాంతంలో ఏకైక నాయకుడు పేట తొలిఎమ్మెల్యే స్వాతంత్రసమరయోదులు గెడ్డంసన్యాశిరావు సతీమణి కృష్ణవేణికి సత్కరించడం జరిగిందన్నారు. అజాద్‌కా అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మోదీ పిలుపు మేరకు ప్రతిఇంటిపైన జాతీయజెండా ఎగురవేయాలన్నారు. బీజేపీ రాష్ట్రనేత తోట నగేష్, బీజేపీ ఉత్తరాంధ్రా జిల్లా ఇంచార్జి పాకలపాటి రవిరాజు, న్యూహోప్‌పౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి కృష్ణవేణి పాదాలకు పూలతో ప్రణమిల్లారు. ఈ కార్యక్రమంలో ఇంజరపు సూరిబాబు, కోసూరి శ్రీను, కువ్వలకుమార్, గాంధీ, ముక్కుడు పల్లినాగరాజు, వేముల వెంకటరమణ. శ్రీరంగం రమేష్, మూర్తి, పెంకేశ్రీను, మంగ, దొంగబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో భక్తులతో సమావేశం

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం శ్రీ అమ్మవారి దేవాలయ అభివృద్ధిపై భక్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భక్తులు సుమారు 50 మంది వరకు హాజరై వారి అభిప్రాయాలను తెలయజేశారు. ముఖ్యంగా శ్రీ అమ్మవారికి గతంలో గల ఆచార సాంప్రదాయ ప్రకారం స్వయం పూజకు అనుమతించమని, 24 గంటలు దర్శనం కల్పించమని, బురుజుపేట వాస్తవ్యులైన స్థానికులకు గుడిని అనుకొని ఉన్న రోడ్డు గుండా పాదాచారులకు మార్గం ఏర్పాటు చేయమని కోరారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధిలో భాగంగా రీడింగ్ రూమ్ నుంచి ప్రైవేట్ ఇళ్లకు కొనుగోలు చేసి రీడింగ్ రూమ్ ఆర్చ్ గేటుకు ఎదురుగా ఆలయ ప్రవేశం ఏర్పాటు చేయమని కోరియున్నారు. వారి సూచనలు సలహాలలో ఆచరణ యోగ్యమైన సలహాలను తప్పక అమలుచేస్తామని కార్యనిర్వహణాధికారిణి కె.శిరీష, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కె సింహాచలం ధర్మకర్తలు బి సత్యరూపవాణి, ఏం ధనలత, బి.వెంకటేరత్నం, బి.అనురాధ, సతీష్, వి.మారుతిప్రసాద్, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం ఎస్ సురేష్ ఎక్స్ ఆఫిసియో మెంబర్, కె శ్రీనివాస్ శర్మ, ప్రత్యేక ఆహ్వానితులు ఏవి రామకృష్ణరావు, జి ప్రకాష్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు సహాయ ఇంజనీరు పాల్గొన్నారు.

అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి మంగళవారం నిర్వహించు అష్టదళ పద్మారాధన మంగళవారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వకు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఉభయదాతలు పాల్గొన్నారు.

11న శ్రీఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మాన్యసూక్తహోమం

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

విశాఖ మెయిన్‌రోడ్డు నందు వేంచేసిన శ్రీఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఈనెల 11వ తేదీన పౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం 9 గంటలకు మాన్యసూక్త హోమం జరుగునని, సదరు హోమం ప్రతినెల పౌర్ణమి తిధినాడు జరుగును రుసుము 516/- హోమ ఫలితం నరఘోష, శత్రు ఘోష, రుణభాద నివారణ, కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సమరయోధులను స్మరించుకుందాం

వారి కుటుంబ సభ్యులను సన్మానించడం

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

నెహ్రూ యువ కేంద్ర, జిల్లా స్పోర్ట్స్ అధారిటీ జిల్లా యువజన సంక్షేమ సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి చికిత్సాలయం మహారాణిపేట ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎన్.సూర్యారావు అధ్యక్షత వహించారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధులు రూపాకుల సుబ్రమణ్యం, రూపాకుల విశాలాక్షి తామ్రపత్ర గ్రహీతల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూర్యారావు ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం సమర యోధులను కానీ వారి బిడ్డలను కానీ సన్మానం చేసి వారితో ఆనాటి సంగతులను పాలుపంచుకోనున్నారు. గౌరవ అతిధి నెహ్రూ యువకేంద్ర యువ అధికారి జి.మహేశ్వరరావు మాట్లాడుతూ దేశం కోసం అసువులు బాసిన సమరయోధుల కుటుంబీకులను కలిసి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటే చాలా గర్వంగా వుందన్నారు. అనంతరం రూపాకుల రవికుమార్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి చికిత్సాలయం నిర్వాహకులు డా.ఎస్ లక్ష్మీనారాయణ, ఎస్.మహేష్, ఎస్ చాతుర్య, ధూతి, ప్రభుత్వ వెయిట్ లిఫ్టర్ కోచ్ పూజారి శైలజ, సిజీహెచ్ఎస్ ప్రతినిధి ఏఎస్‌రామమ్, ఆంజనేయరెడ్డి, గేదెల శ్రీహరి, జాతీయ యువజన అవార్డు గ్రహీత లీలాప్రసాద్, పల్లా చలపతిరావు, చొక్కాకుల రాంబాబు, సిహెచ్ రాజబాబు, మెహన్, నరేష్, సింహాచలం, చిన్న, వినోద్‌కుమార్, మంగా రమణ, కొండమ్మ, బంగారమ్మ, మంగవేణి అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొని సన్మాన గ్రహీతలకు పూలమాలలు వేసి అభినందించారు.

ఘనంగా మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

పాపాహోంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

ప్రముఖ సినీనటుడు మహేష్‌బాబు జన్మదిన వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. సిటీ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ, మహేష్‌బాబుల ఫ్యాన్స్ (సరస్వతి పార్క్) ఆద్వర్యంలో పాపహోమ్‌లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు భోజనం, పండ్లు, చాక్లెట్లు, బిస్కట్లు, తదితర సామాగ్రి పంపిణీ చేశారు. ముఖ్య అతిధులుగా అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు సంపెంగ శ్రీనివాసరావు, గంట్ల శ్రీనుబాబులు పాల్గొని తొలుత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కృష్ణ, మహేష్ బాబుల జీవితాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. వారు తీసిన సినిమాలు ఎన్నో సందేశాత్మకమైనవన్నారు. ప్రజలకు ఉపయోగపడే రీతిలో సినిమాలు తీయడం వారి గొప్పతనానికి నిదర్శనం అన్నారు. తాము సంపాదించిన సంపాదలనలో కొంత భాగం సేవలకు కేటాయించడంతో పాటు అనేక గ్రామలను దత్తత తీసుకున్న ఘనత కృష్ణ మహేష్‌బాబులకే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దొప్ప రమణ, సెక్రటరీ కె సోంబాబు, వైస్ ప్రెసిడెంట్ జె గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్, కె కమల్‌కుమార్, వి బుజ్జి, బొట్ట వెంకటప్పారావు, కేబుల్ శ్రీను, జన చైతన్య శ్రీను, వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

భారత ఆర్థికవవ్యవస్థకు, కమ్యూనిటీలకు రెకిట్స్ మద్దతు

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

రెకిట్ వారి మూడు టాప్ మార్కెట్లలో ఒకటైన రెకిట్ బెంకీజర్ గ్రూప్ పిఎల్సి భారతదేశంలో చూపుతున్న చెప్పుకోదగ్గ ఆర్థిక ప్రభావాన్ని గురించి తాను నిర్వహించిన ఒక స్వతంత్ర విశ్లేషణ ను ఆక్స్ఫర్డ్ వరల్డ్ ఎకనామిక్స్ ప్రచురించింది. ఆరోగ్యం హైజీన్, పోషక ఉత్పత్తుల్లో అంతర్జాతీయంగా అగ్రగామి సంస్థగా రెకిట్ 2021లో భారత స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి) లను తన వంతుగా అందించిందని ఆక్స్ఫర్డ్ ఎకనామిక్స్ సీఇఒ అన్నారు. స్థూల దేశీయ ఉత్పత్తి ఉద్యోగాల కల్పన మరియు ప్రభుత్వ రిసీట్లను కలపటం ద్వారా భారత ఆర్థవ్యస్థ మరియు సమాజం కోసం రెకిట్ చేర్చే విలువను ఈ నివేదిక అంచనా వేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా సామాజికాభివృద్ధిని పెంపొం దించటంలో ఎంత గణనీయమైనదో పరిశోధన సోదాహరణంగా తెలియజేస్తుందన్నారు. ఉత్తమ నాణ్యత కలిగిన హైజీన్, సంక్షేమ పోషణను స్థానిక ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు తద్వారాఆ సౌకర్యాలను సమాజానికి అందుబాటులోకి తీసుకురావటం కోసం కూడా రెకిట్ పెట్టుబడి పెట్టిందని చెప్పారు.

ఉర్రూతలూగించిన స్నేహాంజలి 'లిటిల్‌స్టార్స్ డాన్స్ థమాకా-2022

జగదాంబ, ఆగస్టు 9, ప్రభాతవార్త

స్నేహాంజలి ఆర్ట్స్ అసోసియేసన్ స్నేహాంజలి డాన్స్ జోన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో మంగళవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన 'లిటిల్‌స్టార్స్ డాన్స్ థమాకా-2022 ఆద్యంతం ఉర్రూతలూగించింది. దీనిలో పాల్గొన్న చిన్నారులు ఆడిటోరియంలో వారి ప్రతిభను కనబరుస్తు చేసిన పలు నృత్యాలు ప్రేక్షకులను ఆద్యంతం కట్టిపడేసాయి. దీనిలో భాగంగా చిన్నారులు జానపద, ఆధ్యాత్మిక, లంబాడి, శ్రీకృష్ణుడి పాత్రలో చేసిన నృత్యాలతోను, సినీ గీతాలతోను అలరించారు. వారి చేసిన నృత్యాలు చూసి వారి తల్లితండ్రులు, విచ్చేసిన ప్రేక్షకులు ఆనందపరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, కళాసంస్థల ప్రతినిధులు హాజరై ఈ రోజు జన్మదినం జరుపుకుంటున్న స్నేహాంజలి ఆర్ట్స్ అసోసియేసన్ వ్యవస్థాపకుడు, గాయకుడు వి.ఎన్ మూర్తిని శాలువ, బొకేలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి విచ్చేసిన ప్రేక్షకులకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గత 36 సంవత్సరాలుగా స్నేహాంజలి ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు వి.ఎన్ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తారలు దిగి వచ్చిన వేళ, తదితర విన్నూత్న కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నగరంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే లక్ష్యం

47వ వార్డు కొండవాలు ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం -ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు సంజీవయ్యకొలనీ -1, 2 ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు, 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా సంక్షేమ పథకాలు అమలుచేసి ఆయా పథకాలు నేరుగా లబ్ధిదారులకు అదేవిధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మురికివాడలు కొండవాలు ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంతో పాటుగా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పథకాల అమలు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, ప్రజల సమస్యలు ప్రజా ప్రతినిధులు నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, 47వ వార్డు నాయకులు వసంతల అప్పారావు, సుకుమార్, గార కృపారావు, కె విజయ్, స్వర్ణమని, రాఘవులు, అనిల్, సురేష్, రమేష్, అనిత, శ్రీను, చందు, రెడ్డి గురువాజి, భారత్, గంగాధర్, జయకు మార్, జగజ్జీవన్‌రావు, రాణి సీనియర్ నాయకులు షేఖ్ బాబ్జి, కె చిన్నా, సునీల్, వై. సింధార్థ సచివాలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ విప్స్ వ్యవస్థాపక దినోత్సవం

సిల్వర్ జూబ్లీ వేడుకలు - విశాఖ ఉక్కు కర్మాగార ప్రగతికి మహిళా ఉద్యోగుల సేవలు ప్రశంసలు : సిఎండి అతుల్ భట్

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

అత్యంత వైభవంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ఫోరమ్ ఫర్ ఉమెన్ ఇన్ పబ్లిక్ సెక్టార్ వ్యవస్థపక దినోత్సవం సిల్వర్ జూబ్లీ వేడుకలు విశాఖ ఉక్కు కర్మాగార ప్రగతికి మహిళా ఉద్యోగుల ఘనసీయమైన సేవలను ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్ భట్ ప్రసంశించారు. విప్స్ ఆవిర్భావ దినోత్సవం రజతోత్సవ వేడుకలను మంగళవారం విఎస్‌పిలో ఘనంగా నిర్వహించారు. 1997లో స్థాపించబడిన రినైల్ ఫారమ్ ఫర్ విమెన్ ఇన్ పబ్లిక్ సెక్టార్ 25 సుదీర్ఘమైన మరియు విజయవంతమైన సంవత్సరాలను పూర్తి చేసింది. రినైల్ మహిళా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ రినైల్ సిఎండి అతుల్‌భట్ తన ప్రసంగంలో నష్టాలను చవిచూసిన ఆరేళ్ల తర్వాత సంస్థను లాభాల బాటలో నడిపించడం లో నష్టాలను చవిచూసిన ఆరేళ్ల తర్వాత సంస్థను లాభాల బాటలో నడిపించడంలో రినైల్ మహిళా ఉద్యోగినుల అసాధారణ సహకారాన్ని ప్రసంసించారు. 1997లో స్థాపించబడిన రినైల్ విమెన్ ఇన్ పబ్లిక్ సెక్టార్ 25సుదీర్ఘమైన విజయవంతమైన సంవత్సరం రజతోత్సవానిన జరుపపుకుంటున్నందుకు చాలా సంతోషంగా వుందని అతుల్‌భట్ తెలిపారు. ఈ ప్రత్యేక సందర్భంగా రినైల్ మహిళా ఉదోయగులందరినీ ఆయన అభినందించారు. సమాజంలో మహిళల పాత్రపై అవగాహన పెంపొందించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నందుకు విప్స్ సభ్యులను అభినందించారు. బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ పోటీలో కామన్వెల్త్ గేమ్స్‌లో ప్రతిష్టాత్మకమైన స్వర్ణం సాధించినందుకు అతుల్ భట్‌కుమారి పివి సింధును ప్రత్యేకంగా అభినందించారు.

కుమారి పివి సింధు రినైల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం మొత్తం రినైల్ కుటుంబానికి ఎంతో గర్వకారణమని అతుల్ భట్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ యొక్క అత్యంత సంక్లిష్టమైన సరపరా గొలుసు నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న రినైల్ మెటీరియల్స్ మేనేజ్‌మెంట్ చీఫ్ జనరల్ మేనేజర్ డిపార్ట్‌మెంట్ హెడ్ షీలా ప్రియదర్శిని అతుల్ భట్ అభినందించారు. అధిక సంఖ్యలో మహిళలు రినైల్ లో చేరడం హర్షణీయం ఒకప్పుడు సాయుధ దళాల వంటి పురుషులకు మాత్రమే కేటాయించబడిన డొమైన్‌లలోకి మహిళలు ఎక్కువగా చేరడం యావత్ భారతజాతి గర్వించదగ్గ విషయంఅని అన్నారు. సమాజంలో మహిళల పాత్ర గురించి అవగాహనను మెరుగుపరచడంలో వారి చురుకైన పాత్ర కోసం రినైల్ విప్స్ చేపట్టే వివిధ కార్యక్రమాలను అభినందించారు. ముఖ్య అతిథిగా వక్తగా విచ్చేసినందుకు డా.గీతాంజలి బత్మనాబానే, ప్రొ వైస్ ఛాన్సలర్ గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సె అండ్ రిసెర్చి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె సందేశం వృత్తిపరమైన జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడానికి మహిళలను ఖచ్చితంగా ప్రేరేపిస్తుందని అన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలు తమ జీవితంలో విజయం కోసం సమాజంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎదుర్కొనే ధైర్యసంస్కారాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ఎత్తి చూపారు. భారతదేశం యువ జనాభాకు ప్రసిద్ధి చెందిందని, తరువాత తరం మహిళలు వివిధ రంగాలలో ఆధిపత్య పాత్ర పోషిస్తారని ఆమె అన్నారు. డాక్టర్ గీతాంజలి బత్మనాబానే అతుల్‌భట్ మరియు రినైల్ డైరెక్టర్లు రినైల్ కొంతమంది మహిళా ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. డి కె మొహంతి, రినైల్ డైరెక్టర్ (కమర్షియల్) కె కె ఘోష్, రినైల్ డైరెక్టర్ (పాజెక్ట్స్) ఏకె సక్సేనా డైరెక్టర్ (ఆపరేషన్స్), రినైల్ కె వి నాగిరెడ్డి, చీఫ్ విస్టీల్ మహిళా సమితి అధ్యక్షురాలు సుష్మా, సక్సేనా స్టీల్ ఆధారిటీ ఆప్ ఇండియా, కె శ్రీనివాసరావు, సిజిఎం (హెచ్ఆర్) ప్రెసిడెంట్ విప్స్ రినైల్ ఎస్ చంద్రావతి, విప్స్ రినైల్ కోఆర్డినేటర్ విప్స్ సిజీఎంల ఆఫీస్ చేరర్లు సభ్యులు, శాఖల అధిపతులు, సీనియర్ అధికారులు, వివిధ కార్మిక సంఘాల సభ్యులు, స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ సంఘాల ప్రతినిధులు కూడా వేడుకల్లో పాల్గొన్నారు.

గీతంలో ప్రవేశాలకు అనూహ్య స్పందన

రుషికొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో ఇంజ నీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, సైన్స్, లా మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్, నర్సింగ్ పారామెడికల్ కోర్సులలో 2022-23 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు అనూహ్యస్పందన లభిస్తోంది. జాతీయ స్థాయిలో నిర్వహించిన గీతం ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ర్యాంకుల ఆధారంగా వివిధ కోర్సులలో ప్రవేశాలు కల్పించేందుకు సోమవారం ప్రారంభమైన అవగాహన కార్యక్రమం విద్యార్థుల స్పందనతో మంగళవారం కొనసాగింది. నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్‌ల పరిశీలన వసతి గృహాలలో ప్రవేశాలు మరియు అవగాహన తరగతులను ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులతో విశ్వవిద్యాలయంలో సందడి నెలకొంది. విద్యార్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్‌లతో పాటు బస్ పాస్ సౌకర్యం తదితర సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివాజీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో గీతం కేంపస్ లైఫ్ ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. గీతంలో ప్రవేశం పొందే ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తి గత శ్రద్ధ చూపుతున్నామని కెరీర్ గైడెన్స్ విభాగాన్ని బలోపేతం చేశామని తెలిపారు. గీతం నుంచి ఏటా 3వేల మంది విద్యార్థులు ఉదోయగాలు సాదిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ మరియు ఎన్‌సిసి విభాగాలతో పాటు క్రీడలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉచితంగా ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సులు అభ్యసించేలా కురసెర సంస్థతో ప్రత్యేక ఒప్పందం చేసుకున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా ప్రణాళికాయుతంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు రెండు వారాల పాటు నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వవికాసం, నైతిక విలువలు తదితర అంశాలపై అవగాహన తరగతులను నిర్వహించనున్నారు.

పవిత్రతకు, ప్రతిజ్ఞకు గుర్తుగా రక్షాబంధన్

మేయర్ గొలగాని హరివెంకటకుమారి

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

స్త్రీ పురుషుల మధ్య పవిత్రత, ప్రతిజ్ఞకు గుర్తుగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం, ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఆద్వర్యంలో మంగళవారం ఉదయం డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా రక్షాబంధన్ ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ రక్షాబంధన్ మహోత్సవ వేడుకలు నిర్వహించడం హర్షణీయమని అన్నారు. ఒక మంచి వాతావరణం లో మీడియా ప్రతినిధుల సమక్షంలో ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. ద్రౌపది కూడా శ్రీ కృష్ణుడికి గాయం ఐనప్పుడు తన చీర కొంగు నుంచి ఒక ముక్క తీసి రక్ష కట్టడం జరిగిందన్నారు. బ్రహ్మకుమారిస్ సంస్థ ప్రారంభం నుంచి నేటి వరకు ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందని కొనియాడారు. ఈ నేపధ్యంలో గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది విజేఎఫ్ ప్లెస్ క్లబ్‌లో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. స్వచ్ఛమైన సోదర భావంతో చాలా అద్భుతంగా నిర్వ హించడం సంతోషకరం అని అన్నారు. ఈ ఏడాది జర్నలిస్టుల పిల్లలకు స్కాలర్ షిప్‌లను మీడియా అవార్డును త్వరలో అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమ కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. నృత్యరూపకాలు ప్రదర్శించిన చిన్నారులను అలాగే విజేఎఫ్ ఉపాధ్యక్షుడు కొరియాగ్రాఫర్ ఆర్ నాగరాజు పట్నాయక్ సత్కరించి అభినందించారు. ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమంలో తాను అతిధిగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. బ్రహ్మకుమారీస్ హెచ్‌బి మెడిటేషన్ సెంటర్ ఇంచార్జ్ బికె రమేశ్వరి మాట్లాడుతూ స్త్రీ పురుషుల మధ్య పవిత్ర దృష్టిని కలిగించే ఒక గొప్ప జాతీయ పర్వదినం రక్షాబంధనం అని చెప్పారు. భారతదేశంలో మనం జరుపుకునే ప్రతి పండుగ స్వచ్ఛత శుబ్రత స్వచ్ఛతకు పత్రికలని పేర్కొన్నారు. కెవి ఆర్ ఎస్టేట్ కె ఎస్ రెడ్డి, డిప్లొమా ఎలక్ట్రిక్ ఇంజినీర్ ఏఎస్ఎస్ఎన్ స్టేట్ ప్రెసిడెంట్ వివి మహేశ్వరరెడ్డి, కార్యవర్గ సభ్యులు రవికుమార్, ఎం ఎస్ఆర్ ప్రసాద్, ఈశ్వరరావు, గయాజ్, గిరిబాబు పాల్గొన్నారు. స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆర్ట్స్ విద్యార్థులను అతిధుల చేతులమీదుగా ఘనంగా సత్కరించారు.

గిరిజన బ్రాండ్ తేనె విక్రయాలు పునఃప్రారంభం : ఎండి జి.సురేష్‌కుమార్

జగదాంబ, ఆగస్టు 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంస్థ, గిరిజనుల నుండి సేకరించిన తేనెను 'గిరిజన బ్రాండ్‌తో దేశవ్యాప్తంగా అమ్మకాలు జరుగుతున్నాయని గిరిజన సహకార సంస్థ విశాఖపట్నం ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్ కుమార్ తెలిపారు. సాంకేతిక కారాణాల వలన గత ఆరునెలలుగా గిరిజన్ తేనెను మార్కెట్‌లో సరఫరాచేయడంలో కొంత అంతరాయం ఏర్పడిందని తెలిపారు. సాంకేతికలోపాలను పరిశీలించి, కేంద్రప్రభుత్వం వారు తేనెకు నిర్ధేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజన్ తేనెను మార్కెట్‌లో వినియోగదారులకు అమ్మకాలు మొదలుపెట్టడం జరిగింది. ఈ అవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకుని గిరిజన సహకార సంస్థ అబివృద్ధికి తోడ్పాటు అందించాల్సిందిగా సంస్థ ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్‌కుమార్ తెలిపారు.



ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం

పి.ఎం.పాలెం, ఆగస్టు 9 ప్రభాతవార్త

మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మ వారి ఆలయంలో ప్రాంగణంలో క్షేత్ర పాలకుడిగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా పంచముఖ ఆంజనేయస్వామి వారికి పంచామృత సుగంధ ద్రవ్యాలు సహిత అభిషేకం జరిపించడం జరిగింది. అనంతరం అలంకరణ, సింధూరార్చన నాగవల్లీ ధళార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, పట్నాల హరి ప్రసాద్ శర్మ, హరి స్వామి తదితరులు జరిపించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, సభ్యులు పిళ్లా వెంకట రమణ, గూడేల రాజు, ఎస్.ఆర్.బాబు తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి, ధర్మపోరాటానికి ప్రతీక మొహర్రం

మాధవధార, ఆగస్టు 9 ప్రభాతవార్త

త్యాగానికి, ధర్మపోరాటానికి ప్రతీకగా నిలిచే మొహర్రంను ముస్లిం సోదరులు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జీవీఎంసీ 53వ వార్డు పరిధి మస్జిద్ అల్ ఖాదిర్, మస్జిద్ అల్ అల్ ఫతా మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సాయంత్రం మస్జిద్ ఆవరణలో ప్రత్యేకంగా తయారు చేసిన పానియాన్ని స్థానిక ముస్లిములకు అందజేశారు. అనంతరం మౌలానా మొహర్రం విశిష్టతను తెలిపారు. నాడు ప్రతీ యుగంలోను మహా పురుషులు జన్మించారన్నారు. అరబ్ నేలపై అధర్మాన్ని రూపుమాపడానికి మహ మ్మద్ ప్రవక్త మనుముడైన హజరత్ ఇమామ్ హుసేన్ చేసిన త్యాగానికి గుర్తుగా మొహర్రంను ఆచరి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

గిరిజన ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం

ముంచంగిపుట్టు, ఆగస్టు 9 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలంలో గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివాసీ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగులు ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సీసాకృష్ణారావు ఎస్. మాలయ్య ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా బాధ్యులు ముఖి రామకృష్ణ మాట్లాడుతూ గిరిజన హక్కులు, చట్టాలు గిరిజనులు కోల్పోతున్న చట్టాలు, హక్కుల్లో భాగంగా జీఓ నెం.1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వెలువడిన గిరిజనేతరులకు అనుకూలమైన సెంటున్నర భూమి మెమోను రాజ్యాంగ విరుద్ధమని దాన్ని వెనుకకు తీసుకోవాలని లేని యెడల దశల వారీగా ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. వైసీపీ నాయకులు, పి.మల్లికార్జున్‌రావు, సర్పంచ్ ఎస్.సుభాష్ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు రాంప్రసాద్ పడాల్, జిల్లా కార్యదర్శి బి.బాబూరావు, బాలరాజు, రాజుపడాల్, చంద్రశేఖర్, కొండపడాల్ చినగున్ని పడాల్, కామేష్ శ్యామ్ కేషన్ పాల్గొన్నారు.

గిరిజనుల ఆత్మగౌరవం కాపాడిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

పాడేరు/ ముంచంగిపుట్టు, ఆగస్టు 9 ప్రభాతవార్త

గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడిన ఏకైక ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా అడుగువేస్తున్న ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేస్తున్నాని చెప్పారు. ఎందుకంటే పరిపాలనా సౌలభ్యం కోసమనండి... దానికి మరో పేరు పెట్టండి.. కానీ ఇది ఆదివాసీయులందరూ జీవించే ప్రాంతానికి అంటే అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాలను కలుపుకొని అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేయడం ఎంతో సంతోషమనిపించిందని ఆమె పేర్కొన్నారు. ఇది ఆదివాసీయులకు ఇచ్చిన ఆత్మ గౌరవం అని ఆమె చెప్పారు. ఇప్పటి వరకూ ఏ అవసరమైనా విశాఖపట్నం పోయేవాళ్లమని అక్కడ ఆదివాసీయుల సంఖ్య పరంగా తక్కువ మందని మా కట్టుబాట్లు, వేషధారణ విభిన్నమని అక్కడ మేము ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని ఇలాంటి తరుణంలో ఎవరిమీ అడగకుండానే ప్రత్యేక జిల్లాను ప్రకటించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలని జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. జన జీవనానికి దూరంగా ఎక్కడో అడవుల్లో కొత్త సంప్రదాయాలు, కట్టుబాట్లతో జీవించే ఆదివాసీలు వారి హక్కులను కాపాడుకోవడం వారు జీవించే అటవీ ప్రాంతాల పరిరక్షణే ప్రాథమిక, ప్రధాన లక్ష్యంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జల్లిపల్లి సుభద్ర తెలిపారు. నిజంగానే నేడు శుభదినమని, ప్రపంచ వ్యాప్తంగా గిరిజనుల హక్కులను కాపాడడం కోసం అక్కడ ఆదివాసీలంతా పోరాటాలు చేస్తున్నారని, కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆదివాసీయుల పక్షాన్న నిలబడి ఓ అన్నగా, తమ్ముడిగా, మామయ్యగా, మనవడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హక్కుల రక్షకుడిలా కాపాడుతున్నారని సుభద్ర పేర్కొన్నారు. ఒక్క వైఎస్ రాజశేఖరరెడ్డిముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తప్ప గత ప్రభుత్వాలన్నీ కూడా గిరిజనులకు ద్రోహం చేస్తూనే వచ్చాయని ఎంతసేపూ ఇక్కడ అడవులను ఎవరు తవ్వేస్తారో, అప్పుడు ఎక్కడికిపోవాలో అన్న ఆందోళనే ఇప్పటి వరకూ గిరిజనుల్లో ఉండేదని, ఇక్కడ సంపదను బడా కంపెనీలకు దోచిపెట్ట డానికి గత ప్రభుత్వాలు చూశాయా? లేదా? అని ఆమె ప్రశ్నించారు. వేల, లక్షల కోట్ల సంపద కలిగిన బాక్సైట్‌ను తవ్వుకొని పోవాలని గత ప్రభుత్వాలు ఎన్నో కుతంత్రాలు పన్నాయని, బాక్సైట్ తవ్వకాలు వద్దని గిరిజనులంతా ఎన్ని ఉద్యమాలు చేశారో అందరికీ తెలుసని లిజల్లిపల్లి సుభద్ర అన్నారు. బాక్సైట్ తవ్వి తీరాల్సిందేనని గత ప్రభుత్వాలు అంటూనే ఉన్నా కానీ తొలిసారిగా చింతపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం వస్తే బాక్సైట్‌ను రద్దు చేసి తీరుతామని చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. నాడు ఏదైతే మాటచ్చారో నేడు అంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం స్థాపించిన వెంటనే బాక్సైట్ తవ్వకాల జీవో 97ను రద్దు చేశారని ఇది నిజమైన గిరిజన పక్షాన్న నిలబడం అని ఆమె చెప్పారు. నిజంగానే ఆయన ఏదైనా చెబితే చేస్తారని, చేస్తేనే చెబుతారని, అందుకే నేడు జగన్‌మోహన్ రెడ్డి అందరి గుండెల్లో అభిమాన నేతగా మారి పోయారని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే పిల్లలు దగ్గర నుంచి అవ్వతాతలు వరకూ అందరికీ తెలిసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా? అని అడిగితే కేవలం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరే చెబుతారని జల్లిపల్లి సుభద్ర అన్నారు. ఇక ఆదివాసీయుల విషయంలోనూ, వారి సంక్షేమ పట్ల, వారి హక్కుల పరిరక్షణ పట్ల ముఖ్యమంత్రివర్యులు చాలా నిబద్ధతతో వ్యవహరిస్తున్నారని జల్లిపల్లి సుభద్ర స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ మనం దున్నుకునే భూమి పండితే పండినట్టు.. లేకపోతే లేదు... కానీ దాని మీద ఏదైనా రుణం కావాలంటే ఇచ్చేవారు కాదని, రైతు భరోసా వచ్చేది కాదని ఎందుకంటే ఆ భూమికి ఎటువంటి పత్రాలూ లేవని అటువంటి సాగు పోడుభూమికి నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పట్టాలందించే కార్యక్రమం చేపట్టి గిరిజన పక్షాన్ని నిలిచారని ఆమె పునరుద్ఘాటించారు.

ఆర్డీవోను కలిసిన మున్సిపాలిటీ చైర్మన్లు

నర్సీపట్నం, ఆగస్టు 9 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ చైర్మన్లు స్థానిక నాయకులు మంగళవారం నర్సీపట్నం ఆర్డిఓగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన భవాని శంకర్‌ను మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్‌చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, తమనారా అప్పలనాయుడు నూకంబిక గుడి చైర్మన్ ధనిమ రెడ్డి నాగు, కోఆప్షన్ సభ్యులు స్వామి, స్టేట్ కుమ్మర సంఘం డైరెక్టర్ అర్జున్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నాగేశ్వరరావు (జీఎన్‌ఆర్), కర్రి గోవిందు, బేతిరెడ్డి విజయ్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆదివాసుల అభివృద్ధికి కృషి చేయాలి: మాజీ మంత్రి కిడారి

అనంతగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఆదివాసుల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేయాలని అప్పుడే నిజమైన ఆదివాసీ దినోత్సవమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. కొండిభ పంచాయితీ తోక వలస పివిటిజి గిరిజన గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ ఆదివాసుల జీవన విధానం మార్పు చెందాలంటే ప్రతి ఒక్క గిరిజన నాయకుడు చిత్తశుద్ధితో పార్టీలకు అతీతంగాపని చెయ్యాలన్నారు. ఇప్పటికీ ఎన్నో గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఆదివాసుల హక్కులు చట్టాలు పూర్తిస్థాయిలో అమలు కావాలంటే ఉద్యమలతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు గిరిజన హక్కులు చట్టాల అమలుకై ఉద్యమించాలన్నారు. మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొర్రా నాగరాజు వంతల నాగేశ్వరరావు మాజీ జడ్పీటీసీ అప్పారావు బుజ్జిబాబు ఆనంద్ జోగులు ధోన్ను దయానిధి నిర్మల నరేంద్ర లక్ష్మణరావు సుందర రావు కళావతి ద్రౌపతి తులసిరావు సాగర సుబ్బారావు సర్పంచులు పంచడి పున్నమ్మ బాకురు వెంకట రమణరాజు పాంగి పాండురంగస్వామి సత్యనారాయణ ఆదివాసులు పాల్గొన్నారు.

జీకేవీధిలో ఘనంగా ఆదివాసి దినోత్సవం

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 9ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు డప్పు వాయిధ్యాలతో సంప్రదాయ నృత్యాలతో అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి. జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ జెండా ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నెహ్రూ మడివి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న అనేకరకాల పద్ధతులు మొదట ఆదివాసులుగా మనం మొదలు పెట్టినవే అని, ప్రస్తుతం అనేకరకాల పేర్లతో ఆ పద్ధతులను వాడుతున్నారని అన్నారు. మొదట దుక్కి దున్నీ పంట పండించి ఆహారం తయారు చేసి నేడు ప్రపంచానికే తిండి తయారు చేసుకోవడం నేర్పిన ఘనత ఆదివాసులకే దక్కుతుందని కొనియాడారు. ఆదివాసిల చట్టాలను కాలరాస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరిస్తూ ముగించారు. జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసిలు కల్మషం లేనివారని, గత 15సంవత్సరాల నుండి ఆదివాసీలతో మంచి సంబంధాలు ఉన్నాయని, కష్టపడి జీవించే తత్వం ఆదివాసిలకే ఉంటుందని, నేడు ఆదివాసిల మధ్య ఉంటూ ఇలా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆదివాసి ముఖ్య నేతలు మొట్టడం రాజుబాబు, రామారావు దొర, మండల గిరిజన ఉద్యోగుల సంఘం కార్యదర్శి కొర్ర మల్లేశ్వర రావు, గిరిజన ఉద్యోగులు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

సిఐ సేవలు మరువలేనివి : తుషార్

చింతపల్లి (నర్సీపట్నము)ఆగస్టు 9 ప్రభాతవార్త

ఈ ప్రాంతానికి సిఐ శ్రీనివాస్ అందించిన సేవలు ఈ ప్రాంతీయులు ఎన్నటికీ మరువలేరని స్థానిక సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తుషార్ డూడి అన్నారు. గత రెండేళ్లుగా ఇక్కడ సిఐగా పనిచేసిన శ్రీనివాస్‌కు ఇటీవల అనకాపల్లి బదిలీ చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయనను పలువురు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ఎన్నికల సమయంలో మావోయిస్టు ప్రభావిత మారుమూల గిరిజన గ్రామాల్లో శ్రీనివాస్ సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. గంజాయి రవాణా నియంత్రణ, చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడే వారికి కౌన్సిలింగ్ నిర్వహించడంలో ఆయన సఫలీకృతుడయ్యాడని కొనియాడారు. నలుగురినీ కలుపుకుపోయి, నలుగురిలో కలిసిపోయే మనస్తత్వం కలిగిన ఆయన బదిలీ బాధాకరమైనప్పటికీ విధి నిర్వహణలో ఇవి సర్వసాధారణమన్నారు. ఈ కార్యక్రమంలో జికె వీధి సిఐ అశోక్ కుమార్, స్థానిక ఎస్ఐ మహమ్మద్ షరీఫ్ ఆలీ, సిబ్బంది, వర్తక సంఘం నాయకులు పెడిరెడ్ల భేతాళుడు, ఉప్పల్ బంగారయ్య శెట్టి(రమేష్), తాటిపాకల రమేష్, మళ్ళ నాగు తదితరులు పాల్గొన్నారు.

26న లక్ష పసుపు కొమ్ముల అర్చన

నర్సీపట్నం, ఆగస్టు 9 ప్రభాతవార్త

శ్రావణ మాసం సందర్భంగా శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వేంచేసి ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి నర్సీపట్నం, పరిసర ప్రాంతాలలో ఐదవ శుక్రవారం 26న మొదటి సారిగా నిర్వహిస్తున్న లక్ష పసుపు కొమ్ములు అర్చన నిర్వహించడం జరుగుతుందని ఈ అర్చనలో అందరూ భాగస్వాములు కావాలని కోరుచున్నామని అర్చన అనంతరం పసుపు కొమ్ములను అమ్మవారి ప్రసాదంగా స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొంద వలసినదిగా కోరుచున్నామని ఆయుష్మాన్ వాసవి క్లబ్, నర్సీపట్నం సభ్యులు తెలిపారు.

ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ ర్యాలీలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు

నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు పాల్గొన్నారు. మంగళవారం మండలంలోని జానకయ్యపేట గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఎండివో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొని విద్యార్థులు, గ్రామస్తులతో నడిచారు. ప్రతీ ఒక్కరం 75 సం.లు స్వాతంత్ర్యం వచ్చి పూర్తవుతున్న సందర్భంగా ఆ ఫలాలు గుర్తుకు తెచ్చుకుని ప్రతీ ఒక్క ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించి భారతీయతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో డివి ప్రసాదు, హెచ్ఎం కృష్ణ మోహన్, ఎంపీటీసీ పెంకే వెంకటరమణమ్మ, నాడు నేడు ఎఇ ప్రసాదు, ఆర్ఇ శ్రీపాద్ ప్రసాదు, మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షులు మతా గురునాధరావు, మామిడి బాబ్జీ, కృష్ణ, పంపనబోయిన నూకరాజు, కురందాసు కృష్ణ, ఉపాధ్యాయులు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

నాడు నేడు అదనపు తరగతి గదులు నిర్మాణం కోసం మండలంలోని జానకయ్యపేట హైస్కూల్ ప్రాంగణానికి వచ్చిన శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు చేతుల మీదుగా పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఎంఇవో డివిడి ప్రసాదుల ఆధ్వర్యంలో హెచ్ఎం కృష్ణమోహన్, ఉపాధ్యాయులు, బాబూరావు, ఎన్.సుబ్బారావు, ఎం.రమణబాబు, జి.కుమారస్వామి, ఎం.నిర్మల, చైతన్య, ఆర్.పద్మావతి, శిరీనా తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఉపాధ్యాయులతో పాఠశాల విద్యా బోధనపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎఇ ప్రసాదు ఎంపీటీసీ పెంకే వెంకటరమణమ్మ, ఆర్.ఇ.శ్రీపాద ప్రసాదు, మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షులు మతా గురునాధరావు, మామిడి బాబ్జీ, కృష్ణ, కురందాసు కృష్ణ పంపనబోయిన నూకరాజు, కురందాసు సత్తిబాబు తదితరులు ఉన్నారు.

ఈ క్రాఫ్ట్ నమోదు చేసుకోవాలి : ఏఓ

నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

రైతులు పండించే పంటకు సంబంధించిన ఈ క్రాఫ్ట్ నమోదు కార్యక్రమాన్ని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులు సకాలంలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఉమా ప్రసాదు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. రైతు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, పట్టాదారు పాస్‌బుక్ పట్టుకొని వెళ్లి నమోదు చేసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా పొందే రాయితీలు పొందాలంటే ఈ క్రాఫ్ట్ తప్పని సరియని ఏవో తెలిపారు. రైతులు సకాలంలో నమోదు చేసుకుని వ్యవసాయశాఖ సిబ్బందికి సహకరించగలరని కోరారు.

నాడు-నేడుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గొల్ల

ఎస్.రాయవరం. ఆగస్టు 9 ప్రభాతవార్త

మండలంలోని వమ్మవరం గ్రామంలో నాడు-నేడు పనులకు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శంకుస్థాపన చేశారు. నాడు - నేడు రెండువ విడతలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 63 లక్షల రూపాయలు మంజూరు అయిన సందర్భంగా పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులకు నాణ్యమైన ఆహరం మౌళిక వసతులతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవవరంలో విషాదం .. మాజీ దేవస్థానం చైర్మన్ మృతి

నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట వినాయక ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కోనమధుసూదనరావు (70) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. రైల్వేలో ఉద్యోగం చేస్తూ ఇటీవల రిటైర్ అయిన అనంతరం ఆలయానికి చైర్మన్‌గా పనిచేసిన మధుసూదనరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం గ్రామంలో వ్యాపించడంతో దేవవరం గ్రామం విషాదంలో మునిగిపోయింది. ఒక మంచి వ్యక్తిని కోల్పోయామంటూ పలువురు కన్నీరు పర్యంతమయ్యారు. మధుసూదనరావు మృతదేహాన్ని సందర్శించిన సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నర్సింహమూర్తి ఘనంగా నివాళ్లు అర్పించారు. వీరితో పాటు మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, విశ్రాంతి వీఆర్వో కోన నర్సింహమూర్తి యలమంచిలి సూరిబాబు, సకురు సత్తిబాబు, పకుర్తి బాబ్జీ, గొంప బాబ్జీ, అంగరాజు రామరాజు, మాజీ ఎంపీటీసీ దండు బలరాం రాజులు సంతాపం వ్యక్తం చేశారు.

జానకయ్యపేటను అభివృద్ధి చేస్తాను : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

నాడు నేడు పనులకు శంకుస్థాపన

నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

జానకయ్యపేట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు అన్నారు. నాడు నేడు పనులకు సంబంధించి స్థానిక హైస్కూల్లలో అదనపు తరగతి గదులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ముందుగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్మే బాబూరావు ఆ సమయంలో ఒక చిన్నారిని ఎత్తుకొని, దీవెనలు అందజేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ విద్య, వైద్యం, తాగునీటికే అధికా ప్రాధాన్యత ఇస్తున్నానని, అందు కోసం నా జీవిత ఆశయం ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లను అందుకు రూ.200 కోట్లు మంజూరు చేశానని అన్నారు. మత్స్యకారులున్న ప్రాంతం అందులో అందమైన ఈ హైస్కూళ్లకు మరో అంతస్తుకు సంబంధించి నిధులు మంజూరు చేయించి అందులో జూనియర్ కళాశాల్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయ విభేదాలు కారణంగా గ్రామాల అభివృద్ధి దెబ్బతినకుండా చూడా లని, ఎన్నికల సమయంలోనే తప్ప మిగతా విషయాల్లో ఉండకూడదని అన్నారు. గ్రామంలో అందరూ అన్నదమ్ములు, తల్లిదండ్రులు కలిసి మెలిసి ఉండాలని కోరారు. ప్రధానంగా ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం గా ఉండాలని, గ్రామానికి ఉపయోగపడేవిధంగా ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు మాతా గురునాధరావు, శ్రీపతిరాజు, ఎండీవో దెందుకూరి సీతారామ రాజు ఎంఇవో డివిడి ప్రసాదు, హెచ్ఎం కృష్ణమోహన్, ఎఇ ప్రసాదు, ఎంపీటీసీ పెంకె రమణమ్మ, చైర్మన్ మామిడి కృష్ణ, వైకాపా నాయకులు శిరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు, యలమంచిలి తాతబాబు, మామిడి బాబ్జీ, మామిడి సత్తిబాబు, పంపినబోయిన నూకరాజు, కురందాసు కృష్ణ, ఉపాధ్యాయులు ఎం.బాబూరావు, ఆర్ఇ శ్రీపాద ప్రసాదు తదితరులు ఉన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మంగళవారం పంజాబ్ పర్యటనలో భాగంగా అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని, పార్టిషన్ మ్యూజియం, వాఘా-అట్టారి సరిహద్దు, జలియన్‌వాలాబాగ్ స్మారకాన్ని సందర్శించారు.

విశాఖపట్నం రీజినల్ కోఆర్డినేటర్ టిటిడి చైర్మన్ వై.విసుబ్బారెడ్డిని మర్యాదపూర్వంగా కలిసిన పాయకరావుపేట శాసనసభ్యులుగొల్ల బాబురావు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

పాడేరు, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఆదివాసీలకు నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన, చట్టాలు హక్కులు పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. గిరిజన జీవన విధానం స్థితిగతులపై ఐక్యరాజ్య సమితి అధ్యయనం చేసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గిరిజనుల అభివృద్ధికి సామాజిక న్యాయం, రాజకీయ న్యాయం, ఆర్థిక న్యాయం చేస్తున్నారని స్పష్టం చేశారు. 27 లక్షల 39 గిరిజన మహిళలు ఆర్థిక సాధికారత సాధించడానికి రూ.1 లక్ష 60 వేల కోట్లుకు పైగా నగదు బదిలీ చేశారని అన్నారు. గిరిజన రైతుల సాగులో ఉన్న భూములకు పట్టాలు పంపిణీ చేశామన్నారు. బంజరు భూములు సాగుచేస్తున్న గిరిజన రైతులకు పట్టాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఏజెన్సీ ప్రతీ గ్రామానికి రహదారులు నిర్మించడానికి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. మనబడి నాడు నేడు కింద గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఆధునీకరించి అధునాతన మౌలిక వ ద ు ప ా య ా ల ు కల్పిస్తున్నామన్నారు. గిరిజన హక్కులు చట్టాలు పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ మిన్నగా ఉందన్నారు. భూమికోసం భుక్తి కోసం అనేక పోరాటాలు చేశామని, గిరిజన హక్కుల విషయంలో రాజీ పడేది లేదన్నారు. రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ గిరిజనులను ఆదుకున్నది దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను సంపూర్ణంగా అమలు చేస్తున్నారన్నారు. వైస్సార్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా గిరిజనులను గురించి, గిరిజనుల కోసం ప్రత్యేకంగా మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పాడేరులో రూ.500 కోట్లతో వైద్య కళాశాల, పార్వతీపురంలో ఇంజనీరింగ్ కళాశాలలను నిర్మిస్తున్నారన్నారు.

2014లో పార్టీ అధికారంలోకి రాలేకపోయినా గిరిజనులు జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచారని పేర్కొన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి గిరిజనులు చేసిన సహకారం మరువలేదని అందుకు సీఎం గిరిజనులను అన్ని విధాలా ఆదుకోవాలని నిర్ణయంచుకున్నారన్నారు. ఇందులో భాగంగా ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల రూ.14 వేల కోట్లు గిరిజనాభివృద్ధికి ఖర్చు చేశారన్నారు. 1.50 లక్షల కుటుంబాలకు 2.50 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. రూ.8 కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలను గిరిజనులకు అందించామన్నారు. సభాధ్య క్షురాలు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జై ఆదివాసీ అంటూ ఆమె ప్రసంగాన్ని ప్రారంభించారు. గిరిజనుల ఆచార సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు భిన్నంగా ఉంటాయన్నారు. ప్రపంచంలోని 90 దేశాలలో 37 కోట్ల ఆదివాసీలు ఉన్నారని చెప్పారు. ఆదివాసీ ఆచార సాంప్రదాయాలు కనుమరుగుకాకుండా కాపాడాల్సి న బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందన్నారు. బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు,

కొమరంభీమ్, గాంమల్లుదొ, గాంగంటందొర, మర్రికామయ్య, పండుపడాల్ పోరాట స్ఫూర్తిని మన్యం స్మరించుకోవాలన్నారు. వారి ఆశయ సాధనకోసం నిరంతరం కృషి చేయాలన్నారు. చింతపల్లి మండలం తాజంగిలో రూ.35 కోట్లతో స్వాతంత్ర్యం సమరయోధుల మ్యూజియం నిర్మిస్తున్నామన్నారు. అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ ఏజెన్సీలో 1/70 చట్టం, పీసా చట్టం పరిరక్షణ బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రహదారుల నిర్మాణానికి, ఆంగ్ల విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నా రన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ లబ్ధిదా రులకు రైతు భరోసా అందిస్తు న్నారన్నారు. గడప గడపకు కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు అందుతున్నది లేనిది అడిగి తెలుసు కుంటున్నామని చెప్పారు. సికిల్ సేల్ ఎనిమియా బాధితులకు రూ.10వేలు పింఛను

అందించడం జరుగుతోందన్నారు. జిల్లాపరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ గిరిజన ఆచార వ్యవహారాలు, హక్కులు, చట్టాలు, వ్యవహారశైలి, జీవన విధానం తెలియజేయడానికి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎస్టీ కమిషన్ సభ్యులు కుంబా రవిబాబు మాట్లాడుతూ ప్రపంచంలో 70 దేశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. గిరిజనులకు మెరుగైన వైద్యం ఉన్నత విద్య అందరికి అందించాలన్నారు. గిరిజనుల హక్కుల కోసం భూ పంపిణీ చేయడం జరిగిందన్నారు. గిరిజన నేతలు సాయి

రామచంద్రరావు, బరిడి దేవిడ్, మామిడి చంద్రరావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల దండే, సంచాలకులు ఎం.జాహ్నవి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ సతీష్కుమార్, ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, ట్రైకార్ ఎండి ఐ.రవీంద్రబాబు, జీసీసీ ఎండి సతీష్ కుమార్, టీసీ టిఆర్ఎం ఇ.డి.చినబాబు, జీసీసీ ఛైర్ పర్సన్ శోభా స్వాతిరాణి, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింహారావు, మాజీ ఎంఎల్సి సూర్యనారాయణరాజు, పాడేరు ఎంపీపీ సోనారి రత్నకుమారి, చింతల వీధి సర్పంచ్ వంతల సీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సృష్టికి మూలవాసి.. అభివృద్ధికి నోచని 'ఆదివాసి'

మండలంలో ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

కొయ్యూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

సృష్టికి మూలవాసియైన ఆదివాసీ నేటికీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నారంటూ పలువురు గిరిజన సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సంధర్భంగా మంగళవారం మండల కేంద్రమైన కొయ్యూరు, మండలంలోని నడింపాలెంలలో పలు గిరిజనసంఘాల నేతలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కొయ్యూరులో విద్యార్థులతో కలిసి గిరిజన

సంఘాలనేతలు ధింసానృత్యాలతో కూడిన ర్యాలీ నిర్వహించి అటుపై మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకసభను నిర్వహించారు. ఈ సంధర్భంగా గిరిజన సంఘాలనేతలు మాట్లాడుతూ ఆదివాసీ సమస్యల పరిష్కారానికై ఆదివాసీలంతా పోరుబాట పట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గిరిజన చట్టాలను, హక్కులను తుంగలో తొక్కుతున్న ప్రజాప్రతినిధులను, నేతలను నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడానికి అంతా ఏకతాటిపైకి రావాలని, కదంతొక్కాలని పిలుపునిచ్చారు. వేర్వేరుగా సాగిన ఈ కార్యక్రమాల్లో కొయ్యూరులో ఉద్యోగుల సంఘనేతలు దేవుడు, ఒ.సత్యనారాయణ, నర్సిపాపారావు, విఆర్వో సత్యనారాయణ, ప్రజాసంఘాల నేతలు ఎస్.సూరిబాబు, శ్యామల వరలక్ష్మి, గోకిరిచిన్నారావు, పాడిలోవరాజు,కొర్రు పుల్లయ్య, కాకరచిన్నారావు, అరిమెల బుజ్జిబాబు తదితరులు, నడింపాలెంలో గిరిజన సంఘాలనేతలు మొట్టడం సత్యనారాయణ, గొందికృష్ణమయ్య, లోకులకిరణ్మాస్టారు, ఎం.అప్పలకొండ, ఎస్.వెంకటేశ్వర్లు, కుమార్, జి.చిరంజీవి, ఎస్.హేమంత్మాస్టారు, సిహెచ్.శోభన్బాబు, ఎస్.ఈశ్వర్రావు, ఎటినాయుడు, శరభన్నపాలెం ఆశ్రమపాఠశాల సిబ్బంది, నడింపాలెం మాజీసర్పంచ్, గ్రామస్థులు, గాంటందొర, మల్లుదొర కుటుంబీకులు, స్థానిక గిరిజనయువత పాల్గొని గంటందొర,మల్లుదొర, అల్లూరి విగ్రహాలకు పూలమాలలువేసి, ఆదివాసీ జెండావిష్కరణ చేసి, ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి'అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఇదిలా ఉండగా మండలంలోని అధికారపార్టీ వైసిపికి చెందిన గిరిజన ప్రజాప్రతి నిధులైన ఎంపిపి బడుగురమేష్బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, మండల పార్టీ అధ్యక్షులు జల్లిబాబులు, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు పాడేరు పెద్దఎత్తున తరలివెళ్లి ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్రీడలు, ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన అవసరం

కాకరపాడు కళాశాలలో నెహ్రూ యువకేంద్రం కార్యక్రమం

కొయ్యూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

విద్యార్థులు క్రీడలపట్ల, ఆరోగ్యంపట్ల అవగాహన కలిగియుండాలని నెహ్రూ యువకేంద్ర మండలవాలంటీర్ కె.లింగంమూర్తి అభిప్రాయపడ్డారు. మంగళవారం మండలంలోని కాకరపాడు గిరిజనసంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో విశాఖపట్నం నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేకకార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కల్చరల్, స్వచ్ఛభారత్, స్వచ్ఛపక్వాడ్ తదితర కార్యక్రమాల గుర్చి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. నెహ్రూ యువకేంద్ర కన్వీనర్ కె.నాగేశ్వర్రావు మాట్లాడుతూ విద్యాభ్యాసంవలన పరిజ్ఞానం వృద్ధిచెందుతుందని, కావున విద్యార్థులు విద్యాభ్యాసంపై ప్రత్యేక ఆసక్తి కనబర్చాలన్నారు. యువకేంద్ర కో.కన్వీనర్ రమణ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడే మొక్కలను నాటాలని, సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ 'దుమంతి'కి ఘనసన్మానం

కొయ్యూరు, ఆగస్టు9, ప్రభాతవార్త

గిరిజన ఉద్యోగిగా, అధికారిగా సాటి గిరిజనులకు నిరంతరం చేతనైన సేవచేసే తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ దుమంతి సత్యనారాయణను పలు గిరిజన సంఘాల నేతలు మంగళవారం ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సంధర్భంగా మండలకేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించిన గిరిజన సంఘాల నేతలు ఒ.సత్యనారాయణ, లోచెల ఫణీంద్రుడు, దేవుడు, ఎన్.పాపారావు, కృష్ణ, గోకిరి చిన్నారావు, ఎస్.సూరిబాబు, అశోక్లాల్, బుజ్జిబాబు, లోవరాజు, శ్యామలవరలక్ష్మి పాల్గొని దుశ్శాలువాను కప్పి, సీనియర్ అసిస్టెంట్ దుమంతి సత్యనారాయణను సన్మానించారు. గిరిజనుడైన దుమంతి సత్యనారాయణ సాటి గిరిజనులకు చేస్తున్న సేవలను ఈ సంధర్భంగా కొనియాడారు.

గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

పాడేరు,ఆగస్టు 9,ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు స్థానిక గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో అఖిలభారతగిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి.జిల్లా ప్రధానకార్యదర్శి బోయిపల్లి సింహాచలం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులను మరియు ఎన్నికల కమీషన్ పెద్దలను ఆహ్వానించి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆదివాసీ వ్యతిరేక విధానాలను సమిష్టిగా ఉద్యమించాలనాన్నారు. 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, జిఒ నెం3 స్ఫూర్తిని కొనసాగిస్తూ షెడ్యూల్ ప్రాంతంలోఉద్యోగ నియామకాలు పూర్తిగా స్థానిక గిరిజనులకే ఇవ్వాలని, అలాగేన్యూ ఫారెస్టు రూల్స్ను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన ప్రసంగాన్ని పాడేరు మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు,గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముఖిశేషాద్రి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,జిల్లాప్రధానకార్యదర్శి బోయిపల్లి సింహాచలం ఆధ్వర్యంలో పూర్వ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు,రిటైర్డ్ ఎస్డిసి తమర్భ అప్పారావు తదితరులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలాసి కృష్ణారావు, కె.గంగలన్నపడాల్, సొనాయి గంగరాజు, రొబ్బా నాగభూషణంరాజు,గిడ్డి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మా వీధిలో సమస్యలు పరిష్కరించండి... ఎమ్మెల్యే సార్

గొలుగొండలో హారతులు పట్టి ఆహ్వానించిన మహిళలు

గొలుగొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త

గడప గడపకు తిరుగుతున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్కు గొలుగొండ కాలనీలో మహిళలు మా వీధిలో సమస్యలు పరిష్కరి ంచండి అంటూ హారతులు పట్టి ఆహ్వానించారు. మండల కేంద్రం గొలుగొండలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మందుగా ఎస్సి కాలనీ నుండి ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు, లబ్ధిదారుల వివరాలు తెలుసుకొంటూ ముందుకు సాగారు. అలాగే ప్రభుత్వం ద్వారా ఏంతమేర నగదు పథకాల రూపంలో పొందారో అచ్చువేయించిన పత్రంలో పరిశీలించి అందుకున్న ఇంటి వద్ద లబ్ధిదారులతో మాట్లాడారు. అంబేడ్కర్ విగ్రహం సమీపంలో కానీ మహిళలు మా వీధిలోకి రావాలని అక్కడే తాము హరతులు ఇస్తామని స్థానిక నాయులతో చెప్పారు. తమ వీధి దుస్థితిని అమాత్యులకు చూపిస్తామని ఇక్కడకు ఎమ్మెల్యేను తీసుకురావాలన్నారు. దీంతో మహిళలు ఆహ్వానం మేరకు వీధివెంట ఉన్న మట్టిరోడ్డులో వెళ్ళి అక్కడ రోడ్లు డ్రైన్లు లేవని స్థానిక మహిళలు తెలిపారు. అనంతరం గొలుగొండ ప్రాధాన గ్రామంలో పర్యటించారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షమ పథకాలు అమ్మవడి, రైతు బరోసా, వాహనమిత్ర, ఆసరా, చేయూతతో పాటు నవరత్నాల్లో తొంబై హామీలు అమలు చేస్తున్న మఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఇచ్చిన మాటను నిలుపుకున్నారని అన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం మఖ్యమంత్రి పాటుపడుతున్నారని, ప్రజల వద్దకు పంపించి ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని అంటూ తెలుసుకోని వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. అలాగే ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తునే నాడు-నేడుతో ప్రతీ ప్రభుత్వ పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు. పాలనను ప్రజలకు చేరువ చేసేందుకే సచివాలయాలు,రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసారని అన్నారు. ఇంతటి సుస్థిరమైన పాలనతో అన్నివర్గాల వారని అబివృద్ధి పథంలో నడింపించమే ప్రభుత్వ ధ్యేయంగా చెప్పుకోచ్చారు. సర్పంచ్ కోసిపల్లి అప్పారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గడప గడపకు పర్యటించి ప్రలను కలసిసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు,ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,మండల మహిళా అధ్యక్షురాలు లోచుల సుజాత, మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, వైస్ఎంపిపిలు సుర్ల అందినారాయణ, జక్కు నాగమణి, పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఎంపిటీసి చేపల చినపాప, ఉపసర్పంచ్ సేనాపతి రమేష్, మాజీ ఎంపిటీసి గండెం ఈశ్వరరావు,వైసిపి సర్పంచ్లు, ఎంపిటీసిలు,మాజీ ఎంపిపి కుంత్సం లక్ష్మీనారాయణ,ఎంపిడిఓ ఎస్ డేవిడ్రాజ్,ఇఓపిఆర్డి రఘురాం,కార్యదర్శి టివి రమణ,విఆర్ఓలు,స్థానిక నాయుకులు,సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్లు పాల్గోన్నారు.

నేడు 'గ్రేటర్' కౌన్సిల్

7వ పేజీ తరువాయి

హరి వెంకటకుమారి అధ్యక్షతన జరగనున్న ఈ సర్వసభ(కౌన్సిల్) సమావేశంలో ఆరు అంశాలతో కూడిన ప్రధాన అజెండాతో పాటు మరో ఆరు అంశాలతో సప్లమెంటరీ అజెండాను కూడా పాలకవర్గం చర్చించనుంది. ఈ రెండు అజెండాల్లోనూ ప్రధానంగా గృహముల నుంచి ఘన వ్యర్థ సేకరణకు విధించిన యూజర్ ఛార్జీలను తగ్గించేందుకు అంశాన్ని పొందుపరిచారు. గతంలో ఒక్కొక్క అసెస్మెంట్దారుడి నుంచి రూ.120లను యూజర్ ఛార్జీల రూపంలో వసూలు చేయాలని నిర్ణయించారు. అయితే, కౌన్సిల్ చర్చించిన అనంతరం అందరికీ ఒకే విధంగా కాకుండా మురికివాడల్లో నివసించే అసెస్మెంట్దారుల నుంచి రూ.60 మాత్రమే వసూలు చేయాలని నిర్ణయించి, ఈ నిర్ణయానికి పాలకవర్గం అప్పట్లోల ఆమోదం తెలిపింది. ప్రస్తుతం మరింత తగ్గిస్తూ, పన్నుల వసూలు శ్లాబ్ రేట్లను పరిగణనలోకి తీసుకొని యూజర్ఛార్జీలను నిర్ణయించారు. ఇంటి పన్ను (అర్ధ సంవత్సరం) శ్లాబ్ కింద 1 నుంచి 200 రేటు వుంటే రూ.20లు, 201 నుంచి 1,000 వుంటే రూ.50లు, 1001 నుంచి 2,000 వుంటే రూ.60లు, 2001 నుంచి 4000 వరకు వుంటే రూ.110లు, 4001 పైగా రేటు వుంటే రూ.120లు వసూలు చేయాలనే అంశంపై పాలకవర్గం చర్చించనుంది.

ప్రధాన, సప్లమెంటరీ అజెండాలో...

జీవీఎంసీలో విలీనమైన జోన్-1 పరిధిలోవ ఉన్న ఐదు గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ పారిశుధ్యేతర కార్మికులకు ఆప్కోస్ ద్వారా వేతనాలు చెల్లించ జరగే వరకూ, స్థానిక టీఎల్ఎఫ్ ద్వారా చెల్లించేందుకు ఆమోదం నిమిత్తం చర్చకు పొందుపరిచారు. జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న 12 మంది ఉపాధ్యాయులు సర్వీసు అదే క్యాడర్లో పూర్తిచేసిన నేపథ్యంలో వారికి స్పెషల్ గ్రేడ్ స్కేలు వర్తింపు చేయాలని, ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులను జీవీఎంసీలో విలీనం చేసేందుకు, జీవీఎంసీ, యూసీడీ విభాగంలోని స్ట్రీట్ వెండర్స్కు సంబంధించి టౌన్ వెండింగ్ కమిటీని మూడేళ్ళ పాటు ఎన్నుకొనేందుకు అమోదానికి, 120 మైక్రాన్స్ కంటే తక్కువ మందం కలిగిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించేందుకు, నూతనంగా ఎన్నికైన స్థాయీ సంఘంను కౌన్సిల్ వారి ఎరుక నిమిత్తం కలిగిన అంశాలను ప్రధానంగా రూపొందించిన అజెండాలో పొందుపరిచారు. సప్లమెంటరీ అజెండాలో పొందుపరిచిన కాపులుప్పాడ డంపింగ్యార్డులో ఏర్పాటు చేసిన బయోగ్యాస్ ప్లాంట్ యూనిట్ గుత్త(లీజ్) కాలపరిమితి పెంచేందుకు ప్రతిపాదనలు తీర్మానం చిత్తుప్రతిని ఆమోదానికి, భీమునిపట్నం మండలం కొత్తవలస గ్రామం సర్వే నెం.73లో కొంత భాగంలో ఉన్న 50 ఎకరాలు వీఎంఆర్డిఏకి బదలాయింపునకు సంబంధించిన అంశంపై మేయర్ నుంచి తీసుకున్న ముందస్తు అనుమతిపై జీవీఎంసీ ఆమోదానికి, 41వ వార్డు ఎర్రిగెడ్డ, జ్ఞానాపురం బిఆర్టిఎస్ రోడ్డు నుంచి ఆర్ అండ్ డి యార్డు వరకు తుఫాను నీటి కాలువ ఆపరేషన్, నిర్వహణకు మేయర్ ముందస్తు ఆమోదించిన చర్యలు రాటిఫై చేసేందుకు, మునిసిపల్ పాఠశాల పర్యవేక్షణ, పరిపాలనా నిమిత్తం విద్యాశాఖ వారికి బదిలీ చేసేందుకు ఆమోదానికి, ప్లాస్టిక్ నిషేధంచ చెత్త రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు జోనల్ కమిషనర్ల క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించేందుకు ఎనిమిది మహేంద్రా బొలెరో వాహనాలను కొనుగోలు చేసేందుకు పరిపాలన పరమైన ఆమోదానికి, ఘన వ్యర్థ నిర్వహణా రూల్-2016 ప్రకారం గృహముల నుంచి ఘన వ్యర్థ సేకరణ కొరకు విధించిన యూజర్ చార్జీలను ఇంటి పన్ను శ్లాబ్ రేట్ ప్రకారం తగ్గించి వసూలు చేసేందుకు ప్రతిపాదనలను ఆమోదం నిమిత్తం పాలకవర్గంలో చర్చించనున్నారు.

అమ్మో పులి...!

7వ పేజీ తరువాయి

రిజర్వు ఫారెస్ట్ ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలకు, ఫారెస్ట్ అధికారులకు కంటి మీద కునుకు లేకుండా చేస చౌడివాడ చేరుకొని సంఘటన జరిగిన ప్రాంతానికి చేరుకొని పులి తిరిగిన ప్రదేశంలో ఆనవాళ్లను గుర్తించే పనిలో ఉన్నారు. ఇదిలా వుండగా గ్రామంలో మరెవరికి నష్టం జరగకుండా సర్పంచ్ ఎరుకునాయుడు గ్రామానికి దూరంగా ఉన్న పశువులను ఊరులో సచివాలయం దగ్గరలో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో కట్టుకోవాలని ఇంటింటికి వెళ్లి రైతులకు ఎరుకునాయుడు చెప్పారు. ప్రజలు, ప్రజా సంఘాలు, రైతులు రెండు నెలలుగా పులిని పట్టుకోవడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. చోడవరం, సబ్బవరం, కోటపాడు, రిజర్వు ఫారెస్ట్ నల్లగొండ చుట్టూ తిరుగుతున్న పెద్దపులిని పట్టుకోవాలని, ప్రజలు, రైతులు కోరుతున్నారు.

కార్తికేయ 2 ఓ అద్భుతమైన చిత్రం

అల్లిపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త

శ్రీకృష్ణుని ద్వారకా ఇతి వృత్తంగా కార్తికేయ 2 చిత్రం రూపొందించినట్టు హీరో నిఖిల్ చెప్పారు. ఈ చిత్రం ట్రైలర్ శరత్ థియేటర్లో మంగళవారం చిత్ర యూనిట్ సభ్యులు విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో హీరో నిఖిల్ మాట్లాడుతూ కార్తికేయ 1 చిత్రం సుబ్రహ్మణ్యం స్వామి కథనంపై రూపొందించామని ప్రేక్షకులు ఎంతో ఆదరించారు, కార్తికేయ 2 శ్రీకృష్ణుని ద్వారకానగర్ అంశంతో రూపొందించామని చెప్పారు. సాంకేతిక పరంగా అద్భుతమైన విజువల్స్ ఎమోషన్స్, ప్రేమ, యాక్షన్ ఇందులో ఉన్నాయి అన్నారు. షూటింగ్ అద్యంతం ఎన్నో అద్భుతాలు జరిగాయని అన్నారు. ఈ చిత్రం కోసం ఎన్నో కొత్త లోకేషన్లలో షూట్ చేశామన్నారు. దర్శకుడు చందూమొండేటి అత్యద్భుతమైన తీర్చిదిద్దారు. ఈనెల 13న చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నామని అన్నారు. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ కార్తికేయ 2 చిత్రం తనకు ఎంతో ప్రత్యేకం అన్నారు. ప్రేక్షకులు సినిమా చూసినంత సేపు తర్వాత ఏమి జరుగుతుందో అని ఉద్వేగానికి గురౌతారని అన్నారు. చిత్ర నటులు శ్రీనివాస్రెడ్డి, హర్ష మాట్లాడుతూ ఇంత గొప్ప చిత్రంలో తాము నటించడం ఆనందంగా వుందన్నారు. ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరారు.

స్వయం ప్రకాశం లేని నాయకుడు చంద్రబాబు

7వ పేజీ తరువాయి

విందులో ప్రధాని పాటుగా ముగ్గురు ముఖ్యమంత్రులు, ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు ఆహ్వానిచ్చినట్టు తెలిపారు. ఆ ముగ్గురిలో ఏపీ సీఎం జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి ఒకరని చెప్పారు. గంటకు పైగా ఒకే టేబుల్ దగ్గర విందులో మాట్లాడుకున్నా ప్రచారం కోరుకోని జగన్ స్థాయి ఎక్కడ, నిలబడి ప్రధాని తనతో రెండు నిమిషాలు మాట్లాడినందుకు అయిదు గంటలకు సరిపడక కట్టుకథ అల్లిన బాబు ఆయన పచ్చ మీడియా స్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. ఇలాంటి వారిని పరాన్న జీవీలు అంటారని చెప్పారు. ఢిల్లీలోని అన్ని పార్టీల ఇళ్ళలోనూ తిని.. అందరి ఇళ్ళ వాసాలూ లెక్కపెట్టిన చంద్రబాబు అనే ద్రోహిని ఎవరైనా మళ్ళీ కలుద్దాం, మా ఇంటికి రండి అని ఎందుకు అంటారని ప్రశ్నించారు.

చంద్రబాబును ప్రధాని పలకరిస్తే వైఎస్సార్సీపీకి దిగుల్లేదు, టీడీపీకే 'పండగ'

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు నిండుతున్న సందర్భంగా జరుగుతున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సమావేశానికి తెలుగుదేశం నేత నారా చంద్రబాబునాయుడికి కేంద్ర సర్కారు నుంచి ఆహ్వానం అందిందని వైఎస్సార్సీపీ పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చెప్పారు. ఈ ఆహ్వానం మిగిలిన రాజకీయ ప్రముఖులకు కూడా వచ్చిందని తెలిపారు. ఏపీ మాజీ సీఎంగా, ఒకప్పటి బీజేపీ మిత్రపక్షం తెలుగుదేశం పార్టీ నేతగా ఆయనకు ఎన్నో ఏళ్ళకు దేశ ప్రధాని నుంచి ఢిల్లీ రమ్మని పలుపొచ్చిందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ శనివారం హస్తినలో చంద్రబాబుతో కాస్సేపు ముచ్చటించడం టీడీపీ అనుకూల మీడియాకు పెద్ద వార్త అయ్యి కూర్చుందన్నారు. 'మీతో మాట్లాల్సిన విషయాలు చాలా వున్నాయి', అని ప్రధాని అన్నారని చంద్రబాబు చెప్పిన మాటలు ఆయన అనుకూల పత్రికలు, టీవీ ఛానళ్ళకు గొప్ప సానుకూల పరిణామంగా చెప్పుకున్నాయని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ అన్నారన్న నాలుగు మాటలు చంద్రబాబుకు గాలిమేడలు నిర్మించేందుకు అక్కరకొచ్చాయన్నారు. బాబు విధేయ మీడియా అంతటితో ఆగితే సరిపోయేదని, కాని మోదీ-బాబు భేటీని చూసి ఆంధ్రప్రదేశ్ పాలకపక్షం వైఎస్సార్సీపీ దిగులుపడుతోందన్నట్టు అప్పుడే కథనాలు వండి వార్చుతోందని అన్నారు.

పాత మిత్రపక్షం నేతను ప్రధాని పలకరిస్తే ఎవరికైనా.. ఆందోళన ఎందుకు?

కేంద్రంలో గత ఎనిమిది సంవత్సరాలుగా పాలకపక్షంమైన బీజేపీకి తెలుగుదేశం పాత మిత్రపక్షంగా వుందని వైఎస్సార్సీపీ పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. ఈ రెండు పార్టీలు ఈ ఎనిమిదేళ్లలో నాలుగేళ్ళు కలిసి నడిచాయని తెలిపారు. మోదీ మొదటి సర్కారుకు మాజీ భాగస్వామ్య పార్టీ అనే హోదా కూడా టీడీపీకి ఉందని, ఈ విషయం అందరికీ తెలిసిన సత్యమేనని వివరించారు. 1999 ఏప్రిల్ నెలలో జరిగిన బలపరీక్షలో బీజేపీ తొలి ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలోని బీజేపీ-ఎన్డీఏ సంకీర్ణ సర్కారు ఒక్క ఓటుతో కూలిపోయినప్పటి నుంచి 2014 పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల వరకూ బీజేపీ తెలుగుదేశం మిత్రపక్షంగా వుందని చెప్పారు. మళ్ళీ 2014 లోక్సభ, ఏపీ అసెంబ్లీ ఎన్నికల నుంచి 2018 వరకు కూడా బీజేపీకి చంద్రబాబు పార్టీ మిత్రపక్షంగానే వుందన్నారు. మళ్లీ టీడీపీ బీజేపీతో దోస్తీ కుదిరితే బాగుండు.. అని ఆశపడుతున్నదీ తెలుగు దేశం పార్టీయేనని పేర్కొన్నారు. బీజేపీతో ఎన్నికల పొత్తు పెట్టుకున్న చరిత్ర వైఎస్సార్సీపీకి లేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇద్దరు రాజకీయ నేతలుగా నరేంద్రమోదీ-చంద్రబాబు మధ్య మామూలు సంబంధాలు ఏర్పడితే ఏపీలోని పాలకపక్షానికి ఎలాంటి దిగులు ఉండదన్నారు. ఏ రెండు పార్టీలైనా కలవడం లేదా విడిపోవడం వాటి ఇష్టమని, చంద్రబాబునాయుడు దత్తపుత్రుడుగా ముద్రపడిన నాయకుడి పార్టీకి ప్రస్తుతం మిత్రపక్షంగా ఉన్నది బీజేపీ అని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ అగ్రనేతతో చంద్రబాబు సమావేశమైతే వైఎస్సార్సీపీ ఆందోళన చెందాల్సిన అవసరం ఏ మాత్రం లేదని టీడీపీ విధేయ మీడియా గుర్తిస్తే మంచిదని వైఎస్సార్సీపీ పార్లమెంటరీ నాయకుడు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి హితబోధ చేశారు.

కోమిర ప్రాథమిక పాఠశాల మూసివేత

గొలుగొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త

ప్రభుత్వాలు తీసుకోస్తున్న నూతన విద్యా విదానంలో కోమిర ప్రాథమిక పాఠశాల పూర్తిగా మూత పడింది. తరగతుల విలీనంలో ఇక్కడకు దగ్గరగా ఉనన్న హైస్కూల్లో కోమిర పాఠశాల నుండి 3,4,5 తరగతులు విలీనం కావడంతో మిగిలిన 1,2 తరగతులకు ఇద్దరే పిల్లలు మిగలడంతో వారిని వేరే పాఠశాలకు పంపించి పాఠశాలను శాశ్వతంగా మూసేశారు. దీంతో గ్రామంలో ఏళ్ళ రతబడి ఉన్న ప్రాథమిక విద్య ఇక సామాన్యలకు అందకుండా పోయిందని స్థానికలు అదోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న మద్య తరగతి పిల్లల చదువులు, ప్రాథమిక విద్యకు మరింత దూరం అవుతారని పిల్లల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇక్కడ సమీపంలో పాఠశాలు ఉన్నా పిల్లలు వెళ్ళిరావడం కష్టంగా ఉంటుందన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నివేదిక

7వ పేజీ తరువాయి

గ్రామాలు పేర్లు ఎండాడ లో ఎస్సీ బిసి కాలనీ, వివేకానందనగర్, దుర్గానగర్ సందర్శించిన గృహాలను 1150 గడపలుగా నివేదించారు. నేటిలో అనగా మంగళవారం నాడు పరిష్కరించవలసిన దీర్ఘకాలిక సమస్యలు వున్నాయని ఎస్సీ కాలనీలో 5వ లైన్లో మెట్లు నిర్మాణం చేపట్టాలని, అవంతి సామాజిక భవనం, బిసి సామాజిక భవనం మరమ్మత్తులు చేయించాలని వెల్లడించారు. ఎస్సీ కాలనీలో వాటర్ ట్యాంక్ కావాలని అడిగారు అని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టికి నివేదిక సమర్పించారు. ఇందులో భాగంగా వీధి విద్యుత్ దీపాలను వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గొల్లబాబూరావు జన్మదినోత్సవాన్ని జయప్రదం చేద్దాం : పార్టీ శ్రేణులు

ఎస్.రాయవరం, ఆగస్టు 9 ప్రభాతవార్త

పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జన్మదినోత్సవాన్ని బుధవారం పెద్ద ఎత్తున నిర్వహించేందుకు పలు ఏర్పాట్లు చేశామని మంగళవారం ఆ పార్టీ శ్రేణులు తెలిపారు. అడ్డురోడ్డులో స్థానిక విలేకరులతో వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి గొర్ల బాబూరావు, యలమంచిలి తాతబాబులు మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం నక్కపల్లిలో కేక్ కట్ చేసి, 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పళ్లు, పండ్లు పాలు పంచిపెట్టిన అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ర్యాలీగా చేరుకుంటామని తెలిపారు. ఈ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు గొర్ల నాగఅప్పలరాజు, నల్లల రామకృష్ణ, అల్లు రమణ, సత్తిబాబు, ఎంపిటీసీ దేవుడు, ప్రకాష్‌లు ఉన్నారు.

పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించి విద్యుత్ సబ్ స్టేషన్ కట్టండి : రైతులు

నక్కపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు రెవెన్యూ పరిధిలో ఎపిఇఇసి వారు చెన్నై కారిడార్‌లో భాగంగా పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం దారుణమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, అమలాపురం ఉప సర్పంచ్ గంటా నర్సింగరావు, సూరకాసుల గోవిందు, అప్పారావులు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించకుండా అధికారులు దొడ్డిదారిన పనులు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. అన్ని ప్యాకేజీలు రైతులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అడపా బాబూరావు, అడపా సత్తిబాబు, గోవిందు, గంటా అప్పారావు, అడపా శ్రీను, బాబ్జీలు ఉన్నారు.

ఘనంగా ఆదివాసుల దినోత్సవం

గొలుగొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త

కొమిర పంచాయితీ కోదులపాలెం గిరిజన గ్రామంలో గిరిజనులు ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆకుపచ్చ జెండా ఎగురవేసి హక్కు సాధనకు చేయి చేయి కలిపి పోరాడదాం అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన జీవనానికి దూరంగా ఎక్కడో అడవుల్లో కొత్త సంప్రదాయాలు, కట్టుబాట్లతో జీవించే ఆదివాసీలు వారి హక్కులను కాపాడుకోవడం వారు జీవించే అటవీ ప్రాంతాల పరిరక్షణే ప్రాథమిక, ప్రధాన లక్ష్యంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, గిరిజనుల హక్కులను కాపాడడం కోసం ఆదివాసీలంతా పోరాటాలు చేస్తున్నారని అన్నారు.

ఆదివాసుల హక్కులు కాపాడుకోవాలి

పాడేరు, ఆగస్టు9, ప్రభాతవార్త

మంగళవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆదివాసి ఆటో కార్మికుల సంఘం జెండా ఎగురవేయడం జరిగింది. సంఘం నాయకులు మాట్లాడు తూ ప్రపంచ ఆదివాసుల హక్కులు, సంప్రదాయాలు కాపాడుకోవాలని, సులాభ్ కాంప్లెక్స్ (మరుగుదొడ్లు) పేరుతో ఆటో స్టాండ్ స్థలాన్ని కుదించాలని అధికారులు తనిఖీ చేశారని, వందల మంది కార్మికులు ఈ స్టాండ్ నుంచి ఆటోలు నడుపు కొంటు జీవిస్తున్నారు. గతంలో ఆటో స్టాండ్‌కు ఇచ్చిన స్థలం అలానే కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.సుందరరావు, నర్సయ్య, సంజీవరావు, ప్రసాద్, కొండబాబు, రవి, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆదివాసి వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం

పాడేరు, ఆగస్టు9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఆదివాసి వికాస్ పరిషత్, పాడేరు శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ ప్రజల దినోత్సవం సందర్భంగా ఉదయం 11:50 నుండి సాయంత్రం మూడు గంటల వరకు పాడేరు లక్ష్మీ ప్రసన్న ఒకేషనల్ జూనియర్ కాలేజ్‌లో జిల్లా అధ్యక్షులు బూడిద చిట్టిబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు ఆదివాసి వికాస పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజ నాయుడు, ఉపాధ్యక్షులు అడపా నాగం నాయుడు, జిల్లా కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు కూడా మచ్చయ్య, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు ఎస్.సావిత్రి, అర్.రవణమ్మ, దారలమ్మ, కోశాధికారి రంజి చిన్నయ్య, కార్యవర్గ సభ్యులు కూడా భీమ్‌బాబు, శ్రీరాములు, మండల అధ్యక్షులు అడపా నరసింహమూర్తి నాయుడు, అడపా శ్రీనివాస నాయుడు మొదలగు వారు పాల్గొని ఆదివాసి వికాస పరిషత్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రామ్ దయాల్ ముండా, కార్తీక ఓరాన్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తూ ఆదివాసి దినం యొక్క ప్రాముఖ్యత గురించి, చట్టాల గురించి పార్టీలకు అతీతంగా వ్యవహరించి ఆదివాసులకు సంక్రమించిన హక్కులు, చట్టాలు పరిరక్షించుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు ఆదివాసులకు అవగాహన కల్పించడం జరిగింది. త్వరలోనే మండల కార్యవర్గాలతోపాటు అన్ని పంచాయితీల్లో కార్యవర్గాలు ఏర్పాటు చేసి ఆదివాసి చట్టాలపై హక్కులపై అవగాహనా కార్యక్ర మాలు నిర్వహించి ఆదివాసి వికాస్ పరిషత్ యొక్క ఆశయం, లక్ష్యం నిర్వహిస్తామని కార్యక్రమంలో హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందితో ఘనంగా ఆదివాసి దినోత్సవం నిర్వహించడం జరిగింది.

నాడు-నేడు పనుల్లో భాగంగా మండలంలో జానకయ్య పేట హైస్కూల్‌కి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావును ఉపాధ్యాయులు హెచ్‌ఎం కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించిన దృశ్యం... ముందుగా చిన్నారిని ఎత్తుకుని దీవించిన ఎమ్మెల్యే గొల్లబాబూరావులు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.బాబూరావు, ఎం.నిర్మల, ఎన్.పద్మావతిలు ఉన్నారు. (నక్కపల్లి -ప్రభాతవార్త)

రూ.134 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

పాడేరు, ఆగస్టు 9 ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రూ.134 కోట్ల అభివృద్ధి పనులకు ఉపముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సంయుక్తంగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర 8 ఐటిడిఏ పరిధిలోని రూ.119 కోట్ల వ్యయంతో చేపట్టిన ఐదు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, రూ.15 కోట్లతో చేపట్టిన తొమ్మిది పనులను ప్రారంభించారు. ముందుగా ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రులు తిలకించారు. వెలుగు ఆధ్వర్యంలో విడివిదె ఉత్పత్తులు, గిరిజన సహకార సంస్థ ఉత్పత్తుల ప్రదర్శన, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలు, అభివృద్ధి పనులు, మన బడి నాడు నేడు, నాడు నేడులో ఆసుపత్రుల అభివృద్ధి రూ.500 కోట్ల తో నిర్మిస్తున్న వైద్య కళాశాల, రహదారుల నిర్మాణాలపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను మంత్రులు తిలకించారు. 251 స్వయం సహాయ సంఘాలకు రూ.6 కోట్ల 44 లక్షల బ్యాంకు లింకేజీని మంత్రుల చేతుల మీదుగా చెక్కును మహిళలకు పంపిణీ చేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఆంధ్రప్రదేశ్ అరుణాచల్ ప్రదేశ్, బీహార్, గుజరాత్, కర్నాటక, కేరళ, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, ఒడిశా, సిక్కిం, త్రిపుర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల వస్త్రధార ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఎన్సి శ్రీనివాస్, వెలుగు ఎపిడి మురళి తదితరులు పాల్గొన్నారు.

పాడేరులో విజయవంతమైన బీజేపీ

యువ సంఘర్షణ యాత్ర -200 బైక్‌లతో భారీ ర్యాలీ

పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

వైసీపీ విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో అరకు, పాడేరు నియోజకవర్గంలో మంగళవారం హుకుంపేట మండలం మఠం నుండి గుత్తులపుట్‌పై నుండి యువ సంఘర్షణ యాత్ర చింతలవీధి, మీదుగా పాడేరు పట్టణంలో భారీ సంఖ్యలో యువమోర్చా కార్యకర్తలు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యువ సంఘర్షణ యాత్ర ప్రముఖ వంశీ యాదవ్ ముఖ్య అతిథిగా ర్యాలీలో పాల్గొన్నారు. వైసీపీ పోవాలి.. బీజేపీ రావాలి.. నరేంద్రమోదీ నాయకత్వం వర్ధిల్లాలి.. జేపీ నడ్డా నాయకత్వం వర్ధిల్లాలి.. సోము వీర్రాజు నాయకత్వం వర్ధిల్లాలి.. అనే నినాదంతో పట్టణంలో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పాడేరు అంబేద్కర్ సెంటర్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వంశీ యాదవ్ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాత్ర ప్రముఖ వంశీ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, వైసీపీకి ఒక్క ఛాన్సు ఇస్తే ఆదివాసీల గ్రామ పంచాయతీలో నిధులు కూడా మళ్లిస్తున్నారని, గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేకుండా ఉందన్నారు. గిరిజన యువతకు స్పెషల్ డీఎస్సీ కూడా ప్రకటించలేదన్నారు. జాబ్ మేళా అనే సాకుతో యువత మోసం చేస్తున్నారని, పాఠశాలలు విలీనం చేస్తూ గిరిజన ప్రాంతాల్లో విద్యకు కూడ దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పథకాలను స్టిక్కర్ అంటించి రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న అరాచకం బీజేపీ యువ మోర్చా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని రాబోయే ఎన్నికల్లో యువత బీజేపీ మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ముఖ్యంగా రాష్ట్రంలో 2 లక్షల యువతకు ఉద్యోగ నియమాలను భర్తీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ నిధులును పక్కదారి మళ్లించడం గిరిజనులకు స్పెషల్ డిఎస్సి ఇవ్వలేదని రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి పెనుమత్స్ పరుసరామరాజు, ఆరకు యువ మోర్చా అధ్యక్షుడు లకే భాస్కర్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాంగి రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, జాతీయ గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు కెవివి సత్య నారాయణ రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి భారతి, జిల్లా బీజేపీ కార్యదర్శి స్వప్న కుమారి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి మఠం శాంతకుమారి, జిల్లా ప్రాధాన కార్యదర్సులు సల్లా రామకృష్ణ, డా.రాఘవేంద్రరావు, యువ సంఘర్షణ యాత్రలి మీడియా ఇన్‌ఛార్జి రవికుమార్ పెనుమాక యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మునుముల గోపాల పాత్రుడు కిరణ్ బావిశెట్టి, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి మత్యకొండబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సరభ వేమనబాబు, బీజేపి పాడేరు మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాకర చిన్నయ్య భారత్ అనంతయ్య, మండలాల బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు, యువకులు యాత్రలో పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు

పాడేరు, ఆగస్టు9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివాసీ దినోత్సవం పాడేరు, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపురు గంగులయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఆదివాసి అమరవీరులకు నివాళులు అర్పించి ఆ మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక ఆదివాసీ తమజాతి మనుగడ కాపడవలిసినటువంటి అవసరాన్ని గుర్తించి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలబడాలి నేటి యువతరం రాజకీయాలలో సైతం ప్రధాన భూమిక పోషించి మనకు గల రాజ్యాంగ పరమైన హక్కులు, చట్టాలు, పరిరక్షించ వలిసిందిగా పిలుపు నివ్వడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు ఆకర్షితులై పాడేరు, జి.మాడుగుల చింతపల్లి, మండలాలకు చెందిన అనేకమంది వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ డా.వంపురు గంగులయ్య చేతుల మీదు కండువా కప్పుకుని పార్టీలోకి చేరారు. వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడమైనది. పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళి కృష్ణ, ఉపాధ్యక్షులు సాలేబు అశోక్, నాయుడు, బలిజ కోటేశ్వరరావు (హుకుమాపేట) జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, చింతపల్లి నాయకులు బుజ్జిబాబు, పండు, రవి, మండలాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

బిర్సాముండాకు ఘన నివాళులు

పాడేరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మఠం గ్రామంలో వనవాసి కళ్యాణ్ ఆశ్రమంలో బిర్సా ముందాకు బీజేపీ అరకు జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు, కురుసా ఉమా మహేశ్వరరావు, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రాధాన కార్యదర్శి కుడా కృష్ణారావు, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి మఠం శాంతకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి భారతి, యువ మోర్చా రాష్ట్ర యువ సంఘర్షణ యాత్ర ప్రముక్ వంశీ యాదవ్, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యుడు మునుముల గోపాల పాత్రుడు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు లకే భాస్కర్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు పాంగి మత్యకొండబాబు, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు సరభ వేమనబాబు, పాడేరు బిజెపి మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, తదితరులు హాజరయ్యారు.

పుస్తకావిష్కరణ చేసిన డిప్యూటీ సీఎం

పాడేరు, ఆగస్టు 9 ప్రభాతవార్త

గిరిజన సంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ ఆధ్వర్యంలో రచయిత కరణం సత్యనారాయణ రచించిన యోధుడు అల్లూరి శ్రీరామరాజు మరుగున పడిన గిరిజన యోధులు పితూరి స్వేచ్ఛ కోసం 1922-24 మరుగున పడిన మన్యం జాతీయ పోరాటంపై రచించిన పుస్తకాన్ని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, అతిధులు చేతుల మీదుగా ఆవిష్కరించారు.

గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

పాడేరు, ఆగస్టు9, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు మండలంలో గిరిజన విద్యార్థి సంఘం (జిఎస్‌యు) భవనంలో జిల్లా అధ్యక్షులు బూడిదే సుమన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జేఏసీ ముఖ్య సలహాదారులు సొనాయి, గంగరాజు మాట్లాడుతూ ప్రపంచం ఆదివాసిగా మూలవాసులుగా జరుపుకొనే ఒక గొప్ప పండుగ గిరిజన జాతి, ప్రజలు మనోభావాలను పరిగణనలోకి తీసుకుని కాపాడుకోవాలన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు, పూర్వీకులు ఎంతో గొప్పగా ఆచరిస్తూ ఇతర దేశాలవారికి మన యొక్క సంస్కృతి సాంప్రదాయాల కీర్తి ప్రతిష్టలను చెప్పుకొనే విధంగా ఆచరణలో ఉంచారు. నాటి నుంచి నేటి వరకు ఆదివాసీ ప్రజలు పూర్వీ కులు భూమికోసం, అడివికోసం ఎన్నో ఉద్యమాలు చేసి ప్రాణత్యాగాలు చేసిన వ్యక్తులు ఎందరో వున్నా రన్నారు. ఆదివాసీ ప్రాంతాలలో స్వయం ప్రతిపత్తి పాలన ఆదివాసులకు మాత్రమే ఉందని ఆదివాసీ ప్రాంతాలలో బ్రిటీష్ వారి పాలనలో ఆదివాసులకున్న హక్కులు, చట్టాలను కాలరాసి బానిసలుగా వాడుకొని విలాసవంతంగా ఉండేవారు. భిర్సాముండ, కోమరం భీమ్, గాం మల్లుదొర, గాం గంటం దొర, ఎందరో మన ఆదివాసీ స్వాతంత్ర్య సమర యోధులు ఆనాడు భూమికోసం, అడవికోసం, హక్కు లు కోసం పోరాడి వాళ్ల ప్రాణలు సైతం అర్పించిన మహోన్నత నాయకులు ఆదివాసీ బిడ్డలన్నారు. ఆదివాసులు ప్రధానంగా సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకొలేని పరిస్థితులలో ఆదివాసీ జాతి రాను రాను కనుమరుగవుతూ అగ్రవర్ణాల కబంధ హస్తాల్లో చిక్కుకుపోతుందన్నారు. గిరిజన హక్కు లపై అవగాహన కల్పిస్తూ ప్రజల హక్కులపై చైత్యం తీసుకొచ్చి, కాపాడుకొనే ప్రయత్నం చెయ్యాని అన్నారు. ఆదివాసులకు అత్యంత అవసరమైన చట్టాలు 1/70 భూ బదలాయింపు నిరోధక చట్టం, 5వ షెడ్యూల్డ్ ప్రాంతాలలో పటిష్టంగా అమలు చెయ్యాలని అటవి హక్కుల చట్టం (2005) పీసా చట్టం మొదలయిన చట్టాలు కాపాడుకొనే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని తెలిపారు. మహిళ ఉద్యోగులు, కృష్ణవేణి, ఈశ్వరి, ఆదివాసీ సంస్కృతిక కళ సమితి సర్రే సింహాచలం, లీలాప్రసాద్ (మాజీ జిఎస్‌యు) బి.మాధవరావు (సెక్రెటరీ), ప్రభాకర్, నాని, ప్రశాంత్, వెంకట్, డేవిడ్, అంజిత విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

గిరిజన హక్కులపై గళమెత్తిన పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు

అరకులోయ ఆగస్టు 9 ప్రభాతవార్త

అరకులోయ మండలం పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోకి వచ్చే బొండంగుడ గ్రామంలో మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం, వైఎస్ ఆర్‌సీపీ, సీపీఎం, సిఐటియు ప్రజా సంఘాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ వేడుకల్లో నాయకులు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను ఘనంగా జరిపారు. గిరిజన సంప్రదాయంలో వస్త్రాలు ధరించి, పురాతన కాలం నుంచి ఉపయోగించే ఆయుధాలను చేతబూనారు. నాటి ఆదివాసీ సాంస్కృతిక సంప్రదాయాలకు అనుగుణంగా గొప్పతనాన్ని వేడుకలో నాయకులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మాట్లాడుతూ హరించుకుపోతున్న గిరిజన హక్కులపై గళమెత్తారు. 75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో గిరిజనులు ఇప్పటికీ అణచబడుతున్నారన్నారు. అన్యాయం జరిగిందని నిరసించిన గిరిజనులనే పోలీస్‌లతో కొట్టించి జైళ్లలో పెడుతున్నారని ఇంతకంటే దారణం ఏమైనా ఉంటుందా? అని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో ఎవరైనా తవ్వకాలు తవ్వాలంటే అది గిరిజనుడే చేయాలని, కానీ ఎవరి అనుమతి లేకుండా దొడ్డి దారిని ప్రభుత్వం నేరుగా గిరిజన సంపదను దోచుకోవడానికి పూను కోవడం ఎక్కడా చూడలేదని దాసుబాబు ఆరోపించారు. గిరిజనుల హక్కులు చట్టాలను హరించేలా వ్యవహరించే ప్రభుత్వాన్ని గద్దె దించేలా నాయకులందరూ ఏకతాటిపై నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఒక పక్క గిరిజనేతరులకు గిరిజన ప్రాంతంలో ఎటువంటి హక్కులు ఉండవని చెబుతూనే మరో పక్క వారికి ఇంటి పట్టాలకు ప్రభుత్వమే నేరుగా జీవో ఇవ్వడం వంటి ద్వంద్వ నీతి దేనికోసమని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర, సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు కిల్లో సురేంద్ర, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బాలదేవ్, మండల కార్యదర్శి రామారావు, పద్మాపురం ఉప సర్పంచ్ భగత్ రామ్, సర్పంచ్ సుష్మిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా రమేష్, బుర్జ లక్ష్మి, ఇచ్చావతి, బిబి లక్ష్మి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన హక్కులు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్

అరకులోయ, ఆగస్టు 9 ప్రభాతవార్త

అరకువేలి మండలం పద్మపురం పంచాయతీ బోండంగుడలో ఆదివాసీ యువత లైన పి.లచ్చు, పేసా సెక్రటరీ కె.మహేష్ ఆధ్వర్యంలో పద్మపురం ఉప సర్పంచ్ జె.భగత్ రాం అధ్యక్షతన జరిగిన ఆదివాసీల దినోత్సవం ఆదివాసీల సాంస్కృతిక, సంప్రదాయాలతో కన్నుల పండుగగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ఆదివాసీల సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికార, ప్రతిపక్షాలకు చెందిన ఆదివాసీల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూ గిరిజనుల హక్కులు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న అటవీ, పర్యావరణ పరిరక్షణకు చట్టచవరణ బిల్లుకు వ్యతిరేకంగా గిరిజనులు పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ చట్టం అమలైతే గిరిజనులకు ఆడివిపై హక్కులేకుండా పోతుందని ఆదివాసీల ప్రాంతాల్లో అమలులో ఉన్న గ్రామసభల అధికారం, అటవీహక్కులు చట్టం అధికారలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని తక్షణమే కేంద్రప్రభుత్వం అటవీ, పర్యావరణ పరిరక్షణకు చట్టచవరణ బిల్లు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ఏరియాలో నివసిస్తున్న గిరిజనేతరులకు ఒకటిన్నర చెంట్లు ఇల్లు స్థలానికి హక్కుకల్పించాలని ముఖ్యమంత్రి కార్యాలయం జారిసేసిన సర్క్యాలర్ రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు ఏజెన్సీలో వందశాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న జీవో 3 చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ, గిరిజన, ప్రజ సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఆదివాసి ప్రాంతంలో 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, ముఖ్యమంత్రి కార్యాలయం జారీచేసిన గిరిజనేతరులకు గిరిజన ప్రాంతాల్లో ఇల్లు హక్కు కల్పించాలని జారిసేసిన సర్కులర్ రద్దు చెయ్యాలని, జీవో నంబర్ 3 చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అరకువేలి మార్కెట్ యార్డు చైర్మన్ కె.రావు రమేష్, ఆదివాసీల జె.ఏసీ సలహాదారు ఎస్.దొన్నుదొర, పెదలబుడు చర్పంచ్ పి.దాసుబాబు, మాదల సర్పంచ్ కె.శ్రీను, తెలుగు మహిళ నాయకురాలు బి.బి.లక్ష్మి, గిరిజన సంఘం కార్యదర్శి పి.రామన్న, ఉపాధ్యక్షుడు కె.రామారావు. సీఐటీయూ కార్యదర్శి పి.బాలదేవ్, ఆదివాసీలు పాల్గొన్నారు.

ఆదివాసి దినోత్సవం రోజున అంధకారంలో అరకులోయ

అరకులోయ ఆగస్టు 9 ప్రభాతవార్త

పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయ మంగళవారం అంధకారంలో మగ్గింది. అది కూడా ఆదివాసి దినోత్సవం రోజున అరకులోయ చిమ్మ చీకట్లో దర్శనం ఇచ్చింది. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు అరకులోయలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో స్థానికులు పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా ఆదివాసి దినోత్సవం రోజున అంతర్జాతీయంగా పేరుగాంచిన అరకులోయలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పలు విమర్శలకు తావిచ్చింది. ఆదివాసి దినోత్సవం నాడు అరకులోయ అంధకారంలో మగ్గడంతో మండల వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పూటంత అరకులోయలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో అందాల అరకులోయ కాస్తా వెలవెలబోయింది.

రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

యలమంచిలి, ఆగస్టు 9 ప్రభాతవార్త

నర్సింగపల్లి రైల్వే స్టేషన్ మధ్య మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తుని రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ అబ్దుల్ మారుఫ్ తెలిపారు. చనిపోయిన వ్యక్తి వయసు సుమారు 35 సంవత్సరాలు ఉండగా నీలం రంగు ప్యాంటు కాషాయం రంగు ఫుల్ చేతులు చొక్కా ధరించి ఉన్నాడని కుడి చేతి పై కేఎం అక్షరాల పచ్చబొట్టు ఉందని వివరాలు తెలిపారు. మృతునికి సంబంధించి ఎవరైనా తుని రైల్వే పోలీస్ అధికారులను సంప్రదించాలని కోరారు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు.

శ్రీకాకుళం వార్త 25

బుధవారం 10 ఆగస్టు 2022

అనాథ బాలలకు కంటి పరీక్షలు

కొత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త : మండల కేంద్రం పరిధిలో గల సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ మరియు చిల్డ్రన్ హాస్టల్‌లో మంగళవారం శ్రీకాకుళం పట్టణానికి చెందిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 69 మంది బాలలకు కంటి పరీక్షలు చేపట్టారు. ఈ మేరకు కంటి తనిఖీల్లో సమస్యలున్న బాలలకు రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా విశాఖకు చెందిన ఎల్.వి.ప్రసాద్ ఇన్స్టిట్యూట్‌లో ఆపరేషన్లు ఉచితంగా అందిస్తామని ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.సత్యన్నారాయణ 'ప్రభాతవార్త'కు తెలిపారు. తనిఖీల్లో ఇద్దరు బాలలకు రిఫరల్‌కు పంపించాల్సి ఉందని ఒకరికి కంటి అద్దాలు అవసరమని ఆయన తెలిపారు. మిగిలిన 63 మంది పిల్లలందరూ నార్మల్‌గా ఉందన్నారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ అసిస్టెంట్ వై.పావని, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.సత్యన్నారాయణ మండల కన్వీనర్ పొగిరి రవి, రెడ్‌క్రాస్ వాలంటీర్లు జి.పవన్‌కుమార్, పి.కళ్యాణ్‌లతో పాటు సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ ఇన్‌చార్జ్ సెయింట్ రోసిలిన్ మరియు సిస్టర్లు పాల్గొన్నారు.

మహిళలంతా బాధ్యతపడి జెండా ఎగురవేయాలి

ఎంపీపీ తమ్మినేని శారదమ్మ

ఆమదాలవలస, ఆగస్టు 9 ప్రభాతవార్త : 75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గ్రామాల్లో మహిళలంతా ఐకమత్యంగా, బాధ్యత పడి మన త్రివర్ణ పతాకం అయిన జాతీయ జెండాను ప్రతి ఇంటి మీద ఎగిరేటట్లు చూడాలని ఆమదాలవలస మండల పరిషత్ ప్రథమ పౌరురాలు తమ్మినేని శారదమ్మ కోరారు. మంగళవారం తొరగాం గ్రామ సంఘంలో స్వయంశక్తి సంఘాల మహిళల సమావేశంలో పాల్గొని ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మహిళలతో ర్యాలీగా పాల్గొని హర్‌ఘర్ తిరంగా అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆగస్టు 15 వరకు మహిళలంతా ఈ జాతీయ పండగ సందర్భంగా ఉత్సాహంగా పాల్గొని జాతీయ భావాన్ని పెంపొందింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రరావు, రమణ, గ్రామసంఘం అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి, విఓఎ డి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మయ్యపేటలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సంబరాలు

రాజాం, ఆగస్టు 9 ప్రభాతవార్త : రాజాం నియోజకవర్గం తిమ్మయ్యపేటలో గిరిజన కాలనీ అభివృద్ధికి ప్రభావతి జాగృతి ట్రస్టు వ్యవస్థాపకులు సప్పటి వసంతరావు చేసిన కృషి ప్రశంసనీయమని రాజాం మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణారావు అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రోటరీక్లబ్ శ్రీకాకుళం, ప్రభావతి జాగృతి ట్రస్టు పొందూరు సంయుక్త ఆధ్వర్యంలో జిఎంఆర్ వరలక్ష్మి కేర్ ఆసుపత్రి రాజాం సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన అభివృద్ధికి చేస్తున్న పథకాలు సద్వినియోగపర్చుకుని మరింతగా అభివృద్ధి చెందాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇటీవల పదవ తరగతి, ఇంటర్మీడియెట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభావతి జాగృతి సంస్థ వ్యవస్థాపకులు ఎస్.వసంతరావు ముఖ్యఅతిథి చేతుల మీదుగా సర్టిఫికేట్, బంగారు పతకం మరియు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ శ్రీకాకుళం కార్యదర్శి బి.శ్రీనివాస్, డాక్టర్ సందీప్, కేర్ ఆసుపత్రి మేనేజర్ ఆర్.చక్రపాణి, గ్రామపెద్దలు పాలవలస రాము, అమిటి బలరాం, పి.లక్ష్మి, యువజనులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వెండి కిరిటీం బహూకరించిన బాలక్రిష్ణ దంపతులు

పాతపట్నం, ఆగస్టు 9 ప్రభాతవార్త : శ్రీకాకుళం జిల్లా మందస మండలం జొల్లండ గ్రామానికి చెందిన వడిశ బాలక్రిష్ణ, హేమలత దపంతులు శ్రావణ మంగళవారం సందర్భంగా ఉత్కళాంధ్ర ఇలవేల్పయిన శ్రీ నీలమణి దుర్గ అమ్మ వారికి వెండి కిరిటాన్ని బహూకరించారు. ఈ కిరిటీం 2580 కేజీల వెండితో తయారు చేయబడిందని తెలిపారు. వీరు గతంలో కూడా ఓ వెండి కిరిటీం అమ్మవారికి బహుమతిగా ఇచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి టి.వాసుదేవరావు తెలిపారు. అమ్మవారి దయవలన ఇలా తమకు శుభాలు కలగడం ద్వారా కానుకలు సమర్పిస్తున్నట్టు బాలక్రిష్ణ దంపతులు వెల్లడించారు. కార్యక్రమంలో బాలక్రిష్ణ కుటుంబీకులు ప్రియదర్శిని, సత్యభవాని, మను, పద్మజ, నరేష్, న్యాయవాది సీర నాగ బూషణం, మందస వైస్ ఎంపిపి సీర ప్రసాద్, గొప్పిలి సర్పంచ్ పల్లి భానుచందర్, పాతపట్నం జెడ్పిటిసి లింగాల ఉషారాణి, పలాల ఎడి లింగాల మధుబాబు, ఎంపిటిసి కొండాల యరకయ్య, ఎస్ఎస్ మణుగు సర్పంచ్ కేళం కామేశ్వరరావు, పాతపట్నం సర్పంచ్ ప్రతినిధి శిర్ల జోగారావు, సిహెచ్‌సి డైరెక్టర్ కనకల కన్నెన్న, వార్డు మెంబర్ పోలుబోతు రామారావు, ఎంపిటిసి ప్రతినిధి పోలాకి నరేష్ తదితరులున్నారు.

ఆదివాసీ వేడుకలు జరుపుకున్న టిడిపి క్యాడర్

సీతంపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని సీతంపేట మండలం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. గిరిజన తల్లికి పూలమాలలు వేశారు. అనంతరం పలువురు గిరిజనులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. గిరిజనులు అన్నింటా ముందుండాలని, అన్ని రంగాల్లో రాణించాలని జయక్రిష్ణ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీతంపేట మండల నాయకులతో పాటు పాలకొండ మండల కార్యకర్తలు గిరిజనులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలి

సారవకోట, ఆగస్టు 9 ప్రభాతవార్త : సారవకోటకు పట్టి పీడిస్తున్న మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ కోరుకుండ శంకర్‌బాబు కోరారు. మండల పరిషత్ సమావేశ భవనంలో మండల పరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. సారవకోటకు మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ హామీ ఇచ్చారు. బుడితి సిహెచ్‌సికి జనరేటర్ మంజూరు చేయించాలని వైద్యాధికారిణి సృజనకుమారి కోరారు. అలాగే రహదారికి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి నిర్వహించనున్న సామూహిక నట్టల నివారణ కార్యక్రమం వినియోగించుకోవాలని పశువైద్యాధికారి చల్ల కిషోర్ తెలిపారు. అలాగే ఆవులు, గేదెలు నిర్వహణ కోసం కల్పిస్తున్న రుణాల సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు. చీడిపూడి హోమియో ఆసుపత్రికి వైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉన్నందున ఈ పోస్టును భర్తీ చేయించాలని సర్పంచ్ ప్రతినిధి నిక్కు కృష్ణారావు అన్నారు. సారవకోట మండలానికి ఇళ్లు మంజూరు చేయించాలని పలువురు సర్పంచ్‌లు, పలువురు ఎంపిటిసిలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, ఎంపిపి చిన్నాల కూర్మినాయుడు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిడిఓ విశ్వేశ్వరరావు, తహశీల్దార్ ప్రవల్లిక ప్రియ, ఎడి జయరాజు, ఎంఇఓ ఎం.వి.రమణ, పిఆర్ ఎఇ కోదండరావు, హౌసింగ్ డిఇ అప్పారావు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోతులమయమైన రావివలస రోడ్డు

–చోద్యం చూస్తున్న అధికారులు

సంతబొమ్మాళి, ఆగస్టు 9 ప్రభాతవార్త : సంతబొమ్మాళి మండలం పరిధిలోని వడ్డితాండ్ర-రావివలస రోడ్డు గోతులమయమైంది. నిత్యం ఈ రహదారి వెంబడి డివిజన్ కేంద్రం టెక్కలికి రాకపోకలు జరుగుతున్నాయి. అడుగుకో గుంటతో దర్శనం ఇస్తున్నాయి. ఈ రహదారి వెంబడి బస్సులు, ఆటోలు, మోటారు సైకిళ్లు నడుస్తుంటాయి. దాదాపు 9 గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనకారిగా అడుగుకు ఒక గుంత దర్శనం ఇస్తుంది. ఈ రహదారి కోసం గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైన కార్యరూపం దాల్చలేదు. దీని ఈ రోడ్డు మరింత పాడైంది. దీనికి తోడు ఇటీవల గ్యాస్ ఆథారిటీ ఇండియా వారు ఈ రహదారిపై పైపులు వేసి సక్రమంగా మట్టి కప్పలేదు. దీనితో నడవడానికి కూడా వీలు పడని దుస్థితి నెలకొంది. ఇంత జరిగిన సంబంధిత ఆర్‌అండ్‌బి శాఖ అధికారులకు చలనం లేకపోవడం విమర్శలకు తావిస్తుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రమాదాలు జరగక ముందే ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి మరమ్మతులు చేపట్టాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

గ్రామగ్రామాన హర్‌ఘర్ తిరంగా ర్యాలీలు : ఎపిఎం

ఆమదాలవలస, ఆగస్టు 9 ప్రభాతవార్త : మన భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15వ తేదీన ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని, దాని కోసం అవగాహన కల్పించడానికి గ్రామ గ్రామాన ర్యాలీలు నిర్వహించాలని ఈ వేడుకలో కుటుంబ సభ్యులంతా పాల్గొని దేశభక్తిని చాటాలని వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు పిలుపునిచ్చారు. మంగళవారం తోటాడ గ్రామ పంచాయతీలో ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటిపై త్రివర్ణపతాకం ఎగరాలని కోరుతూ మన జాతీయ జెండా త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటి మీద ప్రభుత్వ, ప్రైవేటు అన్ని రకాల కార్యాలయాలపై జెండా ఎగురవేసి జాతీయ భావాన్ని పెంపొందింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, చంద్రరావుతో పాటు విఓఎ స్వప్న, గ్రామ సంఘం ప్రతినిధులు స్వయంశక్తి సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం

కోటబొమ్మాళి, ఆగస్టు 9 ప్రభాతవార్త : భారతదేశం స్వాతంత్ర్యం పొంది 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశమంతటా ఆజాదీకి అమృత్ మహోత్సవ్ వేడుకలు జరుపుకుంటున్నాం. దాంట్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మన స్వాతంత్ర్య సంగ్రామంలో స్వాంత్ర్య సమరయోధులు పలువురిని ఎంపిడిఓ ఫణేంద్రకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు స్వర్గీయ వైశ్యరాజు నర్సింహరాజు సతీమణి కౌశల్యను చిట్టివలస గ్రామానికి చెందిన కరుకోల అమ్మాయి,కరుకోల లక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప తహశీల్దార్ ఆర్.మధు, కార్యదర్శి చాణక్య, భీమరాజు, ఆర్.శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకు సాధించిన మండల వాసి

మెళియాపుట్టి, ఆగస్టు 9 ప్రభాతవార్త జేఈఈ మెయిన్స్‌లో మెళియాపుట్టి మండల వాసికి స్థానం కలిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని మాకన్నపల్లి గ్రామానికి చెందిన వాండాన మోహనరాజ్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 6885వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. సోమవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్‌లో 6885వ ర్యాంకుతో పాటు ఓబిసి కేటగిరిలో 1416వ ర్యాంకును సాధించాడు. అయితే తండ్రి వండనా జోగారావు హైదరాబాద్‌కి వలస కూలీగా వెళ్లి పనులు చేసుకుంటున్నారు. పదవ తరగతిని విశాఖపట్నంలోని చైతన్యలో, ఇంటర్‌ను విశాఖపట్నంలోని నారాయణలో చదివించినట్లు పేర్కొన్నారు. తమ కుమారుడు మంచి ర్యాంకు సాధించినందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. గ్రామస్తులు మోహన్‌రాజ్‌కు అభినందనలు తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు

కొత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త : మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామాలైన మెట్టూరు బిట్ 1, 2 మరియు బిట్ 3 పంచాయతీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైనట్లు సోమవారం సాయంకాలం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక వైకాపా నేతలు విలేకర్లుకు తెలిపారు. ఈ మేరకు నేతలంతా మాట్లాడుతూ వంశధార గ్రామాల ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇది వరకుస్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి దృష్టికి తీసు కెళ్లినట్లు తెలిపారు. ఈ విషయం పట్ల ఎమ్మెల్యే రెడ్డిశాంతి చూపించిన చొరవ కారణంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైనట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైన సందర్భంగా ఆయా పంచాయతీల ప్రజల వైకాపా నేతలు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాద్‌నాయుడు, కొత్తూరు జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధరావు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, పారాపురం ఎంపిటిసి వి.లక్ష్మినారాయణ, కొత్తూరు 2 ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనందరావు, పిఎసిఎస్ డైరెక్టర్ కె.నూకరాజు, వైకాపా నేతలు తోట కిరణ్‌కుమార్, సారిపల్లి తిరుపతిరావు, ఎల్.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పడుకుని లేచేసరికి ఆర్టీసీ బస్సు మాయం

రాజాం, ఆగస్టు 9 ప్రభాతవార్త : విజయనగరం జిల్లాలో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. వంగర గ్రామంలో ఆర్టీసీ బస్సు మాయం కావడం కలకలం రేపింది. అయితే కొంత సేపటికే దాని ఆచూకీ లభ్యం కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పాలకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును నిన్న రాత్రి వంగర గ్రామంలో సిబ్బంది నిలిపి అక్కడే నిద్రపోయారు. తెల్లవారి లేచి చూసేసరికి బస్సు మాయమైపోయింది. బస్సును ఎత్తుకెళ్లారంటూ ఆర్టీసీ డ్రైవర్ వంగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. మీసాల డోలపేట వద్ద ఆర్టీసీని పోలీసులు గుర్తించారు. బస్సును గుర్తించామని డిపో మేనేజర్, సిఐ ధృవీకరించడంతో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ ఊపిరి పీల్చుకున్నారు. అయితే బస్సును దొంగిలించిన ఆగంతకుడు మాత్రం పట్టుబడలేదు. అతను పరారీలో ఉన్నాడని పోలీసులు చెప్పారు. అతని కోసం వెతుకుతున్నామని, అందుకోసం సిసి టీవీ కెమెరాలు పరిశీలిస్తున్నామని పోలీసులు చెప్పారు.

గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

– జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
– సీతంపేటలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం
– గిరిజన సాంప్రదాయ నృత్యాల్లో పాల్గొన్న ఎంఎల్ఎ, కలెక్టర్లు

సీతంపేట/పాలకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త : గిరిజనులు విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి చెందాలన్నది ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలంలో ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావతి అధ్యక్షతన జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడారు. గిరిజనులకు అభివృద్ధి ఫలాలు అందాలని ముఖ్యమంత్రి ఎంతో తాపత్రయపడుతున్నారన్నారు. గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్‌కు సహకరిస్తామని తెలిపారు. పార్వతీపురం, విజయనగరం, బొబ్బిలిలో భవనాలు నిర్మించి గిరిజన ఉత్పత్తులను అందరికి అందుబాటులోకి వచ్చేలా చూస్తానని హామీనిచ్చారు. గిరిజనాభివృద్ధికోసం ముఖ్యమంత్రి సీతంపేటలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, పార్వతీపురంలో మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని మంజూరు చేసి గిరిజనులకు అత్యాధునిక వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ గిరిజన మహిళలు అభ్యున్నతి సాదించాలన్నారు. మహిళా వికాసానికి ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. గిరిజనులు అన్ని రంగాల్లో ముందడగు వేయాలని, ఆదివాసీ మహిళ అయిన ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి ఎంతో ఆదర్శంగా నిలిచారని, ఆమె బాటలో గిరిజనులు నడవాలని ఆకాంక్షించారు. ఎంఎల్ఎసి పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ సూపర్ 60, టెట్‌కోచింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ ఒక గొప్ప కార్యక్రమమని, గిరిజన కుటుంబాలకు మంచి ప్రయోజనకరమన్నారు. గిరిజన పంటలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. అలాగే పాతపట్నం, రాజాం ఎంఎల్ఎలు రెడ్డి శాంతి, కంబాల జోగులు మాట్లాడుతూ ఆదివాసీ అంటే మంచి మనసు, పవిత్రం, స్నేహం, నమ్మకం, భరోసా అన్నారు. ముఖ్యమంత్రికి ఆదివాసీలంటే ఎంతో అభిమానమని, అటవీ భూమి హక్కులు కల్పించారన్నారు. 1.35 కుటుంబాలకు 2.50 లక్షల ఎకరాలు పంపిణీ చేశారని తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ కొత్త జిల్లాల ఏర్పాటుతో గిరిజన ప్రాంత రూపురేఖలు మారుతున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఐటి, టెలికాం రంగాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 95 టవర్లు రానున్నాయని పేర్కొన్నారు. వైద్యరంగంలో మౌళిక సదుపాయాలు కల్పించడం కోసం 159 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. వైద్యఆరోగ్యశాఖలో ఎప్పుడు వచ్చిన ఉద్యోగ ఖాళీలను అప్పుడే భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వుల జారీచేసిందన్నారు. గిరిజన ప్రాంతంలో 150 కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అలాగే మొదటి విడతలో 486 పాఠశాలల్లో 11 వందల కోట్లుతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలని ఆయన ఆకాంక్షించారు. పిఓ బి.నవ్య మాట్లాడుతూ 20 సబ్ ప్లాన్ మండలాల్లో 35 వేల మందికి కొండపోడు పట్టాలు జారీ చేశామన్నారు. అలాగే గిరిజన ఉత్పత్తులను ప్యాకింగ్, బ్రాండింగ్ చేసేందుకు సంబంధిత సంస్థద్వారా ఒప్పందం పొందడం జరిగిందని, దీనికి 50 లక్షల రూపాయలు వెచ్చించనున్నామని తెలిపారు. అలాగే అనాసపంటకు మార్కెటింగ్ కల్పించేందుకు 5 కోట్లతో కేంద్ర ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. తొలుత వేడుకలకు హాజరైన అతిథులకు గిరిజన సంప్రదాయాల మేరకు ఆహ్వానం పలికారు. పాలకొండ ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావతి, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డాక్టర్ బి.నవ్య సవర నృత్యంలో పాల్గొని ఉత్సాహపరిచారు. ఈ ఆదివాసీ మహోత్సవంలో పర్యాటక, ఉద్యాన, గృహ నిర్మాణశాఖ, ఐకెపి, జిసిసి తదితర శాఖలు పలు ప్రదర్శనలు ఏర్పాటు చేశాయి. పర్యాటక శాఖ గిరిజన సంప్రదాయం ఆచారాలు తెలిపే విధంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ఐటిడిఎ పిఓ నవ్య గిరిజన సాంద్రాయంలో అలంకరణ చేసుకోవడం విశేషం. కార్యక్రమంలో పాలకొండ ఆర్‌డిఓ కె.హేమలత, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి జి.మురళి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి కెఎస్ఎన్.రెడ్డి, పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, గృహనిర్మాణశాఖ ఇఇ రమేష్, గిరిజన సంఘ నేతలు బిడ్డిక తేజేశ్వరరావు, ఆరిక మన్మధరావు, కె.కాంతారావు, జెడ్పిటిసి సవర లక్ష్మి, జెడ్పి కోఆప్షన్ సభ్యులు నవర లక్ష్మి, ఎఎంసి చైర్మన్ హెచ్.మోహనరావు, ఎంపిపి బి.ఆదినారాయణ, మండల ఉపాధ్యక్షులు కె.సరస్వతి తదితరులున్నారు.

చదువు మాత్రమే మన జీవితాన్ని మార్చుతుంది

– మంత్రి అప్పలరాజు

పలాస, ఆగస్టు 9 ప్రభాతవార్త : పలాసలో మంగళవారం జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో మంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొని ముందుగా ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యోధులకు ఘన నివాళులు అర్పించి ఆదివాసీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసీ విద్యార్థులచే ఏర్పాటు చేసిన గిరిజన సాంప్రదాయ నృత్యాలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువు ఒక్కటే మనిషిని ఉన్నతమైన స్థాయిలో ఉంచుతుందని, చదువుకోవడం వలనే నేను మీ ముందు ఒక డాక్టర్‌గా, ఒక ఎమ్మెల్యేగా, ఒక మినిష్టర్‌గా ఉన్నానని అందుకే చదువు మనిషి జీవితానికి ఒక ఉన్నత స్థానాన్ని కల్పిస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ చుదువుకుని ఉన్నతిని పొందాలని మంత్రి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, జెడ్పీటిసి సవర చంద్రమ్మ, జగన్నాయకులు మాస్టారు, ఆదివాసీ వికాస్‌పరిషత్ సభ్యులు, వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, మందస మండలం ఎంపిపి డొక్కరి దానయ్య, గిరిజన పెద్దలు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

డిల్లీరావు కుటుంబానికి అన్నపూర్ణ అమృతహస్తం

కవిటి, ఆగష్టు 9 ప్రభాతవార్త : మండలం బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన జన్ని డిల్లీరావు కొద్దిరోజుల క్రితం కిడ్నీ వ్యాధితో మృదిచెందాడు. డిల్లీరావుకు బార్య బాసంతితోపాటు ఆరేళ్ళలోపు ముగ్గురు చిన్నారులు. దీంతో ఆమె దాతలను ఆశ్రయించింది. ఈమేరకు మంగళవారంనాడు కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తి సేవా సంస్థ స్పందించి ఆ కుటుంబానికి నెలకు సరిపడే నిత్యావసర సరుకులుతోపాటు 7వేల రూపాయిల ఆర్థిక సహకారం అందించింది. ఈ కార్యక్రమములో సురేస్, కూర్మారావు, చలపతి, ఆశిష్, కుమార్, గ్రామయువత, పెద్దలు పాల్గొన్నారు.

షూటింగ్ కంప్లీట్



కింగ్ అక్కినేని నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు క్రేజీ కాంబినేషన్‌లోవస్తున్న హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ది ఘోస్ట్.. మునుపెన్నడూ చూడని పాత్రలో పవర్‌ఫుల్ ఇంటర్‌పోల్ ఆఫీసర్ విక్రమ్‌గా ఈచిత్రంలో నాగార్జున కన్పించబోతున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఈచిత్రం ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది.. తాజాగా ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఒక స్పెషల్ వీడియో ద్వారా ఈచిత్రానికి సంబం ధించిన షూటింగ్ పూర్తయిన్నట్టు యూనిట్ తెలిపింది. ఈ వీడియోలో నాగార్జున గన్‌ఫైరింగ్ చేస్తూ కన్పించటం ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. దీంతోపాటు నాగార్జున, సోనాల్‌చౌహాన్ ఒక పెద్ద జీప్ వద్ద ఇంటర్‌పోల్ అధకారులుగా కన్పిస్తున్న పోస్టర్‌ను కూడ విడుదల చేశారు. యాక్షన్, థ్రిల్లర్ సినిమాలకు సంగీతం అందించటంలో స్పెషలిస్ట్ మార్క్ కె.రాబిన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిపోయేలా ఉంది.. భారీఅంచనాల మధ్య ఈచిత్రం దసరా కానుకంగా అక్టోబర్ 5న థియేటర్లలో విడుదల కానుంది.. నారాయణ్‌దాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై సునీల్ నారంగ్‌తో కలిసి పుస్కూర్ రామ్మోహన్‌రావు, శరత్ మరార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..

నా నమ్మకమే నిజమైంది: నందమూరి కళ్యాణ్‌రామ్

నందమూరి కళ్యాణ్‌రామ్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం బింబిసార.. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై వశిష్ట్ దర్శకత్వంలో హరకృష్ణ ఈచిత్రాన్ని నిర్మించారు ఆగస్టు 5న ఈచిత్రం విడుదలైన బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. ఈసందర్భంగా సోమవారం యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. హీరో నందమూరి కల్యాణ్‌రామ్, దర్శకుడు వశిష్ట్,సినిమాటోగ్రాఫర్ చోటాకె నాయుడు, ఈస్ట్‌గోదావరి డిస్ట్రిబ్యూటర్ శివరామ్, వెస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్ ఎల్‌విఆర్, నెల్లూరు డిస్ట్రిబ్యూటర్ హరి, గుంటూరు డిస్ట్రిబ్యూటర్ ఎఎంఆర్, బేబి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా కళ్యాణ్‌రామ్ మాట్లాడారు..2020 మార్చిలో ఈసినిమాను స్టార్ట్‌చేశామని, కొన్ని రోజులకి పాండమిక్ కారణంగా లాక్‌డౌన్ చేశారన్నారు. అది ఏకంగా మూడున్నర నెలలపాటు కొనసాగిందన్నారు. దీంతో తెలియని టెన్షన్ మొదలైందని, తర్వాత మళ్లీ షూటింగ్ స్టార్ట్‌చేశామన్నారు. మళ్లీ సెకండ్ వేవ్ అన్నారు.. మళ్లీ లాక్‌డౌన్ అయ్యిందనాన్రు. తానైతే నెర్వస్‌గా ఫీలయ్యానని అన్నారు. నాకైతే కొత్త జోనర్ .. విజు వల్స్ మీద దృష్టి పెట్టి చేసి పెద్ద సినిమా చేస్తున్నాం ఏమవు తుందో అనే టెన్షన్‌లో ఉన్నామన్నారు. లక్కీగా అన్నీ ఓపెన్ అయ్యాయని, సినిమాపూర్తయిందన్నారు. ఎంతో నమ్మకంతో సినిమాను పూర్తిచేశామని, కానీ కొంత మంది మాట్లాడే మాటలు వింటే భయ మేసిందన్నారు. అయితే మంచి కంటెంట్ సినిమాను తీసి ప్రేక్షకులముందు పెడితే వాళ్లు బ్రహ్మరథం పడతారని నమ్మాను

అన్నారు.. అదే నిజమైందన్నారు. ట్రైలర్ నుంచి ప్రేక్షకులు మాకు ఇచ్చిన స్పందన చాలా బాగుందన్నారు. మా నందమూరి వీరాభిమానులకు థాంక్స్ అన్నారు. కీరవాణిగారు బ్యాగ్రౌండ్ స్కోర్‌తో సినిమాకు ప్రాణం పోశారన్నారు. సినిమాను చూసి డిస్ట్రిబ్యూట్ చేసిన మా దిల్‌రాజుగారికి, శిరీష్‌గారికి అలాగే మా డిస్ట్రిబ్యూటర్స్‌కు థాంక్స్ అన్నారు.. నేను చేసే ప్రతి సినిమాలో ఏదో ఒక కొత్తదనముంటూనే ప్రేక్షకులందరికీ నచ్చేలా ప్రయత్నిస్తానని అన్నారు. ఆదరించిన ప్రేక్షకులకు చేతులెత్తి సమస్కరిస్తున్నా అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు వశిష్ట్, దిల్‌రాజు, సినిమాటోగ్రాఫర్ చోటా కె.నాయుడు తదితరులు మాట్లాడారు.

'తీన్‌మార్ ఖాన్' ట్రైలర్

ఆది సాయికుమార్ హీరోగా పాయల్ రాజ్‌పుత్ హీరోయిన్‌గా తీన్‌మార్‌ఖాన్ అనేచిత్రం రాబోతోంది.. విజన్ సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 3గా ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ నాగం తిరుపతిరెడ్డి ఈసినిమాను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. నాటకం వంటి విభిన్న కథాంశంతో కూడుకున్న చిత్రాన్ని తెరకెక్కించి ప్రేక్షకులను అలరించిన దర్శకుడు కళ్యాణ్ జి.గోగణ దర్శకత్వంలో ఈమూవీ రూపొందింది. ఈచిత్రం ఆగస్టు 19న విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లు మంచి స్పందనను రాబట్టాయి.. ఈ నేపథ్యంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఈట్రైలర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది.. ఇలాంటి అందమైన అమ్మాయిలు అంత అందంగా డాన్స్ చేస్తుంటే ఎంత ఖర్చు పెడితే వస్తాయి. చెప్పండి ఇలాంటి విజువల్స్.. ఆది సాయికుమార్ చెప్పిన డైలాగ్, హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్‌తో రొమాంటిక్ సీన్స్ ట్రైలర్‌లో హైలెట్‌గా నిలిచాయి.. సాయికార్తీక్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు.. ఈచిత్రంలో స్టూడెంట్, రౌడీ, పోలీస్‌గా మూడు వేరియేషన్స్ ఉన్న పాత్రల్లో ఆది సాయికుమార్ నటించటం విశేషం.. సునీల్, అనూప్ సింగ్ ఠాకూర్,, కబీర్ సింగ్, పూర్ణ తదితరులు నటిస్తున్నారు.

'నచ్చింది గర్ల్ ఫ్రెండూ' లిరికల్ సాంగ్

యువ హీరో ఉదయ్‌శకర్ నటిస్తున్న కొత్తసినిమా 'నచ్చింది గర్ల్‌ఫ్రెండూ' జెన్నీ హీరోయిన్‌గా నటిస్తోంది.. మధునందన్ మరో కీలకపాత్ర పోషిస్తున్నారు.. కమర్షియల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని దర్శకుడు గరు పవన్ తెరకెక్కిస్తున్నారు.. శ్రీరామ్ ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లూరి ఆర్ సౌజన్య సమర్పణలో.. అల్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు.. ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఈచిత్రం నుంచి దోస్త్ అంటే నువ్వేరా.. అనే లిరికల్ సాంగ్‌ను నిజజీవితంలో మంచి మిత్రులు అయిన టాలెంటెడ్ హీరోలు నారా రోహిత్, శ్రీవిష్ణు కలిసి విడుదల శారు.. పాట చాలా బాగుం

దన్నారు. రోహిత్, శ్రీవిష్ణు యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. ఈపాటను గిఫ్టన్ ఎలియాస్ స్వరకల్పనలో మున్నా ఎస్డీ సాహిత్యాన్ని అందించగా, రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు.. ఈపాటలో టాలీవుడ్ రియల్ ఫ్రెండ్స్ ప్రభాస్, గోపీచంద్, పవన్‌కల్యాణ్, త్రివిక్రమ్, ఎన్టీఆర్ రామ్‌చరణ్, మహేష్ బాబు వంశీపైడిపల్లి ఇలాంటి వారిని చూపిస్తూ స్నేహం గొప్పతనం తెలిపారు.. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈసినిమా త్వరలో విడుదల కాబోతోంది.. కార్యక్రమంలో రాహుల్ సిప్లిగంజ్ తదితరులు ప్రసంగించారు.

గొప్ప ఆనందాన్ని ఇచ్చింది

స్టార్‌హీరో దుల్కర్ సల్మాన్, మృణాళ్‌ఠాకూర్, రష్మిక మందన్న నటించిన చిత్రం సీతారామం.. ఈనెల 5న విడుదలై అన్నివర్గాల ప్రేక్షకులను అలరించి హిట్‌టాక్‌ను సొంతం చేసుకుంది.. ఈచిత్రంలో అఫ్రిన్‌గా రష్మిక మందన్న నటించింది.. ఈసందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడింది.. ఈ విశేషాలు..

అఫ్రిన్ పాత్రకు మంచిస్పందన వస్తోంది. ఎలా ఫీలవుతున్నారు?

సీతారామం విజయం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. టీం అంతా దాదాపు రెండేళ్లపాటు చాలా హార్డ్‌వర్క్‌చేసింది.. కష్టానికి తగ్గ ఫలితం , ప్రేక్షకులు క్లాసిక్ బ్లాక్‌బస్టర్ రూపంలో ఇచ్చారు. దర్శకుడు హను గారు అఫ్రిన్ పాత్రగురించి చెప్పినపుడు ఆ పాత్రలో గ్రేట్ ఆర్క్ ఉందని అన్నారు. నేనుకూడ దాన్ని బలంగా నమ్మాను. మా నమ్మకం నిజమైంది..

కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నపుడు ప్రయోగాత్మక చిత్రాలు చేయటంలో రిస్క్ ఉంటుందా?

ప్రయోగాత్మక చిత్రాలు చేయటం కూడ చాలా ముఖ్యం.. కంఫర్ట్‌జోన్‌లో ఉండటం బాగానే ఉంటుంది. అయితే ఒక నటిగా అన్ని డిఫరెంట్ పాత్రలు చేయాలని ఉంది.. ఇపుడు నా కంఫర్ట్ జోన్ దాటి కొన్ని సినిమాలు చేస్తున్నా.

హను రాఘవపూడితోపనిచేయటం ఎలా అన్పించింది?

హనుగారు గ్రేట్ ప్యాషన్ ఉన్న దర్శకుడు.. ఆయనకు మరిన్ని గొప్ప విజయాలు రావాలని కోరుకుంటున్నాను.. సినిమా కోసం చాలా కష్టపడతారాయన.. ఆయన పడ్డ కష్టానికి ఫలితం వచ్చింది.. చాలా ఆనందంగా ఉంది..

డ్రీమ్ రోల్స్ ఏమైనా ఉన్నాయా?

పీరియాడికల్ మూవీచేయాలని ఉంది.. అలాగే స్పోర్ట్స్, యాక్షన్ బయోపిక్, ఇలా డిఫరెంట్ మూవీస్ చేయాలని ఉంటుంది.. ఇపుడే మొదలుపెట్టాం కదా.. ఇంకా చాలా చేయాలి

హిందీలో ఒక్క సినిమా విడుదల కాకముందే మూడు అవకాశాలు వచ్చాయి?

హిందీలోనే కాదు.. తెలుగులోనూ ఇలా జరిగింది. ఛలో షూటింగ్‌లోనే ఉండగా గీతగోవిందం, దేవదాస్ చిత్రాల అవకాశాలు వచ్చాయి.. సరైన కథలు వస్తున్నపుడు అలా జరిగిపోయాయి.. అదృష్టంతోపాటు హార్డ్‌వర్క్‌ను నమ్ముతాను.

ధ్రువ సర్జా 'పుష్పరాజ్' రిలీజ్ డేట్

ధ్రువ సర్జా , రచిత రామ్ హరిప్రియ జంటగా కన్నడలో రూపొందిన 'పుష్పరాజ్ ది సోల్జర్'.. చిత్రాన్ని ఆర్‌ఎస్ ప్రొడక్షన్స్ ఆర్.శ్రీనివాస్ నిర్మాణ సారథ్యంలోగ్రీన్ మెట్రో మూవీస్, వాణి వెంకట్రామా సినిమాస్ పతాకంపై బొడ్డు అశోక్, కె.రవీంద్ర కళ్యాణ్‌లు సంయుక్తంగా

తెలుగులోకి అనువదిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకునన ఈచిత్రం ఆగస్టు 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసంరద్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆడియోను విడుదల చేశారు.. ప్రముఖ నిర్మాత రామ సత్యనారాయణ ప్రొడ్యూసర్ కౌనిసల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. కార్యక్రమలో మూవీ మాక్స్ అధినేత శ్రీనివాస్, దర్శకుడు సూర్యకిరణ్, ఆదిత్య, తిరుపతిరెడ్డి, పుష్పా అంకంబరావు, రేణుక , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత మాట్లాడుతూ, క్రేజీ అంకుల్స్ తర్వాత మేం తీసిన స్ట్రెయిట్ ఫిలిం గోల్డ్ మ్యానన 10 డేస్ షూటింగ్ బ్యాలెన్స్ ఉందన్నారు. మేం విడుదల చేస్తున్న ఈసినిమా విషయానికొస్తే.. ఈ క్రెడిట్ అంతా రవీంద్ర కళ్యాణ్‌కే చెందుతుందన్నారు. ఎందుకంటే తనే అన్నీదగ్గరుండి చూసుకున్నాడు అని అన్నారు. మూవీ మాక్స్ ద్వారా పుష్పరాజ్ సినిమాను విడుదల చేస్తున్నందుకు చాలా సంతోషంత ఉందన్నారు. తను రీసెంట్‌గా విడుదల చేసిన మయోన్‌సినిమా గొప్ప విజయం సాధించిందన్నారు.. తిరుపతిరెడ్డిగారి సినిమా తీన్‌మార్‌ఖాన్ కూడ బిగ్ హిట్ అవ్వాలని అన్నారు.. శ్రీహరినాకు క్లాస్‌మేట్ అని తనతో నేను ట్రావెల్ చేశానని అన్నారు. తను ఎక్కడున్నా మమ్మల్ని ఆశీర్వదిస్తాడని ఆశిస్తున్నాని అన్నారు. కార్యక్రమంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, సూర్యకిరణ్, మరో నిర్మాత రవీంద్ర కళ్యాణ్, ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ, నిర్మాత బొడ్డు ఆదిత్య తదితరులు మాట్లాడారు.

ప్రేక్షకులకు ఫుల్‌మీల్స్

హీరో నితిన మాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్ మాచర్ల నియోజకవర్గం పై భారీ అంచనాలు ఉన్నాయి. శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై సుధాకర్‌రెడ్డి , నికితా రెడ్డి ఈచిత్రాన్ని భారీగా నిర్మించారు. .కృతిశెట్టి, కేథరిన్ థ్రెస్సా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రంలో అంజలి స్పెషల్ నంబర్ రారా రెడ్డి..లో సందడి చేస్తోంది. ఈచిత్రానికి ఎంఎస్ రాజశేఖర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన చార్ట్‌బస్టర్ పాటలు, ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచాయి. ఆగస్టు 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ భారీగా హాజరైన అభిమానుల సమక్షంలో గ్రాండ్‌గా జరిగింది.. దర్శకుడు హను రాఘవపూడి , సురేందర్‌రెడ్డి , మెహర్ రమేషన, వక్కంతం వంశీ, మేర్లపాక గాంధీ అతిథులుగా పాల్గొన్నారు.. హీరో నితిన్ మాట్లాడుతూ, ఈ వేడుకకు విచ్చేసిన అతిథులకు, అభిమానులకు కృతజ్ఞతలు అని తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చి

20 ఏళ్లు అవుతుందని, ఈ ప్రయాణంలో ప్రేక్షకులు, ఫ్యాన్స్ సపోర్ట్‌లేకపోతే మీ ముందు బాలి ఉండేవాడిని కాదన్నారు. మీ ప్రేమకు కృతజ్ఞతలు అని అన్నారు.. మీ ప్రేమ ఎపుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.. ఈచిత్రం నా మనసుకు చాలా దగ్గరగా ఉన్న సినిమా అన్నారు. ఇందులో నటించిన సముద్రఖని, రాజేంద్రప్రసాద్, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్, అందరికీ కృతజ్ఞతలు అని అన్నారు. టోటల్‌గా అభిమానులు, ప్రేక్షకులకు ఫుల్‌మీల్స్ ఇంటి సినిమా అన్నారు. కేథరిన్‌తో పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. కృతిశెట్టి చూడటానికి అమాయకంగా సాఫ్ట్‌గా ఉంటుందని, కానీ కృతిలో చాలా పరిణితి ఉందన్నారు. ఆమె చాలా దూరం ప్రయాణిం చాలని కోరుకుంటున్నానని అన్నారు.. దర్శకుడు శేఖర్ తనకు ఎప్పటి నుంచో ఫ్రెండ్ అని ఈసినిమా కోసం చాలా కష్టపడ్డాడని అన్నారు.. అనుభవం ఉన్న దర్శకుడిగా ఈచిత్రాన్ని తీర్చిదిద్దా రని అన్నారు.. ఈసినిమా విజయంపై చాలా నమ్మకంతో ఉన్నామని, ఆగస్టు 12న గట్టిగా కొట్టబోతున్నామని అన్నారు. ఆగస్టు 12న థియేటర్‌లో కలుద్దా అని అన్నారు.కార్యక్రమంలో కృతిశెట్టి, చిత్ర దర్శకుడు ఎంఎస్ రాజశేఖర్‌రెడ్డి, దర్శకుడు హను రాఘవపూడి, దర్శకుడు సురేం దర్‌రెడ్డి, దర్శకుడు మోహర్ రమేష్, దర్శకుడు వక్కంతం వంశీ, దర్శకుడు మేర్లపాక గాంధీ, సమద్రఖని, బ్రహ్మాజీ, కృష్ణకాంత్, కాసర్ల శ్యామ్, కృష్ణచైతన్య, సాహి సురేష్, విజయ్ మాస్టర్ పాల్గొన్నారు.

సన్‌షైన్ ఓటిటి ఫ్లాట్‌ఫామ్ లోగో లాంచ్

మలేసియాలో ఎస్టాబ్లిష్‌డ్ అయిన సన్‌షైన్ ఓటిటి సంస్థను త్వరలో ఇండియాలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్సుతో టయ్యాప్ అవుతూ, ప్రారంభించబోతున్నారు. సన్ షైన్ సిఎండి బొల్లు నాగ శివప్రసాద్ చౌదరి ఈసందర్భంగా సోమవారం ఎఫ్‌ఎన్‌సిసిలో మీడియాతో మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో టిఎఫ్‌సిసి చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడారు.. ఇప్పటికే మలేసియాలో ఎస్టాబ్లిష్ అయిన సన్‌షైన్ ఓటిటి సంస్థను ఇండియాలో మా టిఎఫ్‌సిసితో కలిసి ప్రసాద్ గారు త్వరలో ప్రారంభించబోతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ఇండియాలో ఓటిటిల హవా నడుస్తోందన్నారు.. ఈ ఓటిటి ద్వారా తెలుగుతోపాటు అన్ని భాషల చిత్రాలు

రిలీజ్ చేయనున్నామని అన్నారు. అలాగే షార్ట్‌ఫిలింస్ , వెబ్‌సిరీస్ ప్రారంభించ బోతున్నం దుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీ అంతా స్తబ్దతతో ఉన్న విషయం తెలిసిందే..తాను గతంలో తెలుగు ఫిలిం చాంబర్‌లో ప్రొడ్యూసర్ సెక్టార్ ప్రెసిడెంట్‌గా , వైస్ ప్రెసిడెంట్‌గా , సెక్రటరీగా, తెలుగుఫిలిం ఛాంబర్ ఈసి మెంబర్‌గా అనేకసార్లు పనిచేసిన అనుభవంతో నిర్మాతల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తిగా ప్రస్తుతం ఇపుడు జరుగుతున్న వాటితో ఏమాత్రం ఏకీభవించను అన్నారు. సినిమా నిర్మాత అనేవాడు తన సినిమాను ఎపుడు అమ్మాలో అనేది తనే నిర్ణయించకోవాలి తప్ప.. ఏ అసోసియేషనో, మరో సంస్థో చెప్పటం కరెక్ట్ కాదన్నారు. నిర్మాత డబ్బు ఎక్కడ వస్తే అక్కడే ఇచ్చుకునే అవకాశం ఉండాలన్నారు.. థియేటర్స్ ఇవ్వరు, ఓటిటిలో అమ్ముకునే అవకాశం ఇవ్వటమంటే ఎలా అన్నారు.. నిర్మాతకు తన సినిమాను తనే అమ్ముకునే స్వేచ్ఛ ఉండాలన్నారు. నిర్మాతలపై అసోసియేషన్ కండీషన్ పెట్టొద్దు అన్నారు. ఒకవేళ పెడితే రిలీజ్‌కు థియేటర్స్‌కూడ పర్సంటేజ్ విధానంలో ఇవ్వాలన్నారు. ఇదే మా టిఎఫ్‌సిసి డిమాండ్ అన్నారు. మా ఛాంబర్ ఎపుడూ నిర్మాతలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిఎఫ్‌సిసి వైస్ చైర్మన్ గురురాజ్, సన్‌షైన్ సిఎండి బొల్లు నాగశివప్రసాద్ మాట్లాడుతూ త్వరలో మా సంస్థను గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నామని అన్నారు.నిర్మాత తరుణి రెడ్డి తదితరులు మాట్లాడారు.

ఇతర భాషల్లోకూడ 'మానవతా పరిమళం' రిలీజ్‌కు సన్నాహాలు

ఈ సృష్టిలో మానవులందరూ ఒక్కటే , కులమత భేదాలకు అతీతమైన మన భారత దేశంలో ఐకమత్యం ప్రకాశిస్తున్న ఈ తరుణంలో తెలంగాణ సిఎం కెసిఆర్ ఆశలకు, ఆశయాలకు సీనియర్‌జర్నలిస్టు రాష్ట్రపతి జాతీయ అవార్డు గ్రహీత వాశిరాజుప్రకాశం స్వయంగా నిర్మించిన చిత్రం 'మానవతా పరిమళం' ఇటీవలనే నగరంలో విడుదలైన వెంటనే తెలుగు ప్రజలందరినీ ఆకర్షించి, ఈచిత్రాల అవసరాన్ని మళ్లీమళ్లీ తెలియజేశారు. బ్రాహ్మణులైనా, మహమ్మదీయులైనా, దళితులైనా అందరూ అన్నదమ్ముల్లా మెలగాలని, ఆత్మీయబంధాలు పెంపొందించుకోవాలని చక్కని నీతిబోధన చేసింది ఈ మానవతా పరిమళం.. ఈచిత్రం ఒక బ్రాహ్మణ, దళితకులాల ఐకమత్యానికి శ్రీకారం చుట్టింది.. ఒక బ్రాహ్మణ కుటుంబంలో చినన వయసు నుంచి పెరిగిన దళిత బాలుడు



అత్యంతప్రతిభావంతుడయి కాలక్రమేణా జిల్లా కలెక్టర్ స్థాయికి ఎదగటం ఈచిత్రం కథాంశం.. ఆ తదనంతరం రెండు కుటుంబాల వారు ఒకే నీడన కలిసిపోవటం, అందరి హృదయాలను ఆకట్టుకుంటోంది.. ఈసందర్భంగా వాశిరాజు ప్రకాశం మాట్లాడారు. ప్రేక్షకాదరణ పొందుతున్న మావవతా పరిమళం నిర్మాణంలో తనను ప్రోత్సహించి, ఆశీర్వదించిన తెలంగాణ సిఎం కేసిఆర్‌కు, మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమూద్ ఆలీ తదితరులకు కృతజ్ఞతలు అని తెలిపారు.. ఈచిత్రానికి లభిస్తున్న ఆదరణతో ఇతర భారతీయ భాషల్లోకి అనువదిస్తున్నట్టు ఆయన తెలిపారు.

విజయనగరం వార్త
బుధవారం, 10 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

పార్వతీపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి గిరిజనుడికి అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా వేడుకలను పార్వతీపురంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి, సంయుక్త కలెక్టర ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం ఏడువేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. లక్ష యాభై వేల ఎకరాలకు పోడు పట్టాలు అందజేశారన్నారు. రెండు వేల ఎకరాలలో జీడితోటలు పెంచుకుని ఆదాయం పొందుతున్నారన్నారు. అంతేకాకుండా పోడు పట్టాలు అందించిన రైతులకు రైతుభరోసా అందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇందుకు అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. అరుకులో మెడికల కాలేజి, సాలూరులో గిరిజన కళాశాల, పార్వతీపురంలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, 150 కోట్లతో గిరిజన ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాట్లు తెలిపారు. గిరిజనునికి ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. మాతృత్వ, శిశుమరణాలు లేకుండా చేసేందుకు గిరిజనులలో రక్తహీనత నిరోధానికి, ఆసుపత్రులలో ప్రసవాలు చేయించడం పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాలు ప్రభుతం చేస్తుందన్నారు. పది ఎకరాలవరకు పోడుభూమి హక్కులు, రైతులకు రైతుభరోసా, చేయూత, పెన్షన్లు తదితర సంక్షేమ పంపిణీ కార్యక్రమాలు ఎటువంటి అవినీతికి తావులేకుండా నేరుగా బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో విద్య,వైద్య, వ్యవసాయ రంగాల ద్వారా సేవలు అందించుటకు కావాల్సిన సదుపాయాలు కల్పించుటకు నాడు-నేడు పథకం ద్వారా భవనాలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు అమ్మఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు ద్వారా మంచి విద్యావకాశాలు కల్పించినట్లు తెలిపారు. రోడ్లు, మంచినీరు వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఐటిడిఎలో గిరిజనులకు స్పందన కార్యక్రమం గతంలో మాదిరిగానే అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. జాయింట్ కలెక్టర్, ప్రాజెక్టు అధికారి ఒ ఆనంద్ మాట్లాడుతూ ఏడు వేల భాషలు, అయిదు వేల సంస్కృతులు గల ఆదివాసీలు దేశ జనాభాలో అయిదు శాతం ఉన్నప్పటికీ పేదరికంలో మాత్రం పదిహేనుశాతం ఉన్నారన్నారు. వారి అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని, విద్య, ఆరోగ్యసేవలు అందించుటకు ప్రత్యేక దృషి తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్వతీపురం ప్రాజెక్టు పరిధిలో 65 ప్రాథమిక పాఠశాలలు, 23 గురుకుల పాఠశాలలు, 13 పోస్టు మెట్రిక్ హాస్టలు ఉన్నాయని గత సంవత్సరం పదోతరగతి విద్యార్థులు 88 శాతం ఉత్తీర్ణత సాదించినట్లు తెలిపారు. భద్రగిరి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో మంచి ర్యాంకులు సాదించిన జోగింపేట కళాశాలకు చెందిన విద్యార్థులకు, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించి జోగింపేట కళాశాలకు చెందిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. నూరుశాతం ఫలితాలు సాదించిన పాఠశాలల ఉపాధ్యాయులు టిక్కాబ పాఠశాల ప్రదానోపాధ్యాయులు బి.శ్రీనివాస రావు, లంకజోడు ప్రదానోపాధ్యాయులు బి.గిరిజారాణిలను అబినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా దుర్గాదేవి ఆలయం నుంచి ఐటిడిఎ కార్యాలయం వరకు సాంప్రదాయ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి, గిరిదేవత విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. గిరిజన సంఘాల నాయకులు మంచాల పారమ్మ, పల్ల సురేష్, చుక్క సీతారాం, పాలక రంజిత్, పాలవలస భగవాన్ గిరిజన సమస్యలను వివరించి వాటిని పరిరక్షించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన బోను గౌరీశవరి, గిరిజన సంఘ నాయకులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధింసా నృత్యం చేసిన సంధ్యారాణి

సాలూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి పొలిట్‌బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి గిరిజన మహిళలతో కలిసి ధింసా నృత్యం చేశారు. మంగళవారం ఉదయం సంధ్యారాణి ఆధ్వర్యంలో ఆమె నివాసం వద్ద ఆదివాసీ దినోత్సవం పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి నియోజకవర్గ గిరిజనులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అందులో భాగంగా గిరిజన మహిళతో ఆమె నృత్యం చేసి వారితో తన ఆనందానిన పంచుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి నాయకులు భంజ్‌దేవ్, హర్ష, సతీష్, రమణ, వేణు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారానికి కృషి

వేపాడ, ఆగస్టు 9 ప్రభాతవార్త : విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన వారి కుటుంబానికి ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించి ఆదుకుంటామని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు హామీ ఇచ్చారు. మండలంలోని నల్లబిల్లి రెవెన్యూ పరిధి వావిలపాడు జంక్షన్ సమీపంలో విద్యుత్ షాక్‌తో సోమవారం కరక సత్యనారాయణ, కరక సింహాచలం మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ మేరకు బాధిత కుటుంబాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసరావు, పలువురు వైసిపి నాయకులు పరామర్శించి ఓదార్చారు. మృతుడి భార్య వీరలక్ష్మి, కుమార్తె పావని, మిగిలిన కుటుంబ సభ్యులను కలిసి ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ నుంచి రావివలస నష్టపరిహారాన్ని వీలైనంత త్వరగా అందేలా కృషి చేస్తానని, ఏ కష్టమొచ్చినా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అద్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, బి.సి సెల్ జిల్లా అద్యక్షులు మెరపల సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ దంపతులు బీల రాజేశ్వరి, సతీష్, వైసిపి నాయకులు గోగాడ జగన్నాథనాయుడు, ఈర్లె సన్యాసి నాయుడు, పిఎసిఎస్ మాజీ అద్యక్షులు గండి శ్రీరామ్మూర్తి, రావాడ వెంకటరావు, రుద్ర వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

టీచర్లకు పిఎఫ్ రుణాలను వెంటనే చెల్లించాలి

కురుపాం, ఆగస్టు 9 ప్రభాతవార్త : విద్యాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రావిడెంట్‌ఫండ్ రుణాలను వెంటనే చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎస్.సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అద్యక్షుడు సామల సింహాచలం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ జీతం నుంచి ప్రతి నెల కొంత మొత్తాన్ని పొదుపు చేసుకుంటారని, అలా దాచుకున్న సొమ్మును తమ అవసరాల నిమిత్తం రుణాలు, పార్ట్‌ఫైనల్ పేమెంట్ కోసం వినియోగించుకోవడం జరుగుతుం దన్నారు. అయితే ఇటీవల కాలంలో ప్రావిడెంట్ ఫండ్ రుణాల కోసం ఆప్లయి చేసిన టీచర్లకు పిఎఫ్ సొమ్ము చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. పి.ఎఫ్ రుణాలు, పార్ట్ ఫైనల్‌గా డబ్బులు తీసుకునేందుకు దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నా మంజూరు కాక పోవడంతో తమ పిల్లల చదువులకు, వివాహ శుభకార్యాలకు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని సామల ఆవేదన వ్యక్తం చేశారు. పి.ఎఫ్ అకౌంట్‌లో ఉండే సొమ్ముకు భద్రత ఉంటుందని బావించే ఉద్యోగ ఉపాధ్యాయులకు రుణాలు మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో ఆందోళన చెందుతున్నారన్నారు. కాబట్టి రాష్ర ప్రభుత్వం ఈ సమస్యపై సత్వరం స్పందించి జిపిఎఫ్ రుణాలను త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం పక్షాన సామల కోరారు.

గొర్రెల మందపై పంజా విసిరిన పులి!

మెంటాడ, ఆగస్టు 9 ప్రభాతవార్త : మండలంలోని జయతి పంచాయతీ పరిధిలో గల బిరసాడవలస గ్రామ సమీపంలో సోమవారం అర్ధరాత్రి గొర్రెల మందపై పులి దాడి జరిపింది. ఈ ఘటనలో ఒక గొర్రె మృతి చెందినట్లు మూడు గొర్రెలకు గాయాలైనట్లు ఒక గొర్రె కనిపించకుండా పోవడంపై పులి దాడిలో బాగమేనని అక్కడ గొర్రెల కాపర్లు వాపోతున్నారు. విషయం తెలుసుకున్న ఆంద్ర అటవీరేంజ్ పరిధిలో అటవీశాఖ అధికారులు సిబ్బంది అక్కడికి చేరుకుని మంగళశారం విచారణ చేపట్టారు అటవీశాఖ అధికారులు సిబ్బంది బిరసాడవలస గ్రామస్తులు గ్రామ సమీపంలో జరుగుతున్న గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి సమీపంలో పులి కాలి ముద్రలను గుర్తించారు. ఈ సందర్భంగా ఫారెస్టు అదికారులు గొర్రెల మృతదేహాన్ని గొర్రెల గాయాలను పరిశీలించి ఇది పులి దాడేనని ధృవీకరించారు. పులి గొర్రెల మందపై దాడి చేయడం ప్రజలలో ఆందోళన కలిగించడంతో భయం గుప్పెట్లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ సందర్భంగా బిరసాడ వలస జయతి గ్రామాలతో పాలు పరిసర గ్రామ ప్రజలు ఒంటరిగా బయటకు వెళ్ళవద్దని గుంపులుగా మాత్రమే అవసరమైతే బయటికి వెళ్ళాలని మండల అధికారులు ఫారెస్టు అధికారులు తెలియజేశారు. గ్రామ పెద్దలకు ప్రజలకు తెలిసే విధంగా దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని మండల స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు.

కృత్రిమ అవయవాలు పంపిణీ

కొత్తవలస, ఆగస్టు 9 ప్రభాతవార్త : శ్రీగురుదేవాచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమాలు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జుసాగర్ మాజీ విసి, హస్యబ్రహ్మ శంకర్‌నారాయణ, శశిధరలు విచ్చేశారు. ముందుగా ట్రస్టును, హాస్పటల్ భవనాన్ని సందర్శించారు. ట్రస్టు, హాస్పిటల్ కోసం చైర్మన్ చేస్తున్న ఉచిత సేవలను కొనియాడారు. బాలమోహన్ మాట్లాడుతూ ప్రజల కోసం చేస్తున్న కృషిని సేవలకు చైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్‌ని అబినందించారు. ఇలాంటి సేవలు మరెన్నో కొనసాగించాలని ఎటువంటి సహాయం కావాలన్న తమవంతు సహాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పది మంది దివ్యాంగులకు కృత్రికాళ్లు, చేతులు, చెవిటి మిషన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌కుమార్, ట్రస్టు వైస్ చైర్మన్ డాక్టర్ పణీంద్ర, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

పాలక వర్గ ప్రయోజనాల కోసమే విద్యా రంగంలో మార్పులు

బొబ్బిలి ఆగస్టు9 ప్రభాతవార్త : పాలకవర్గ ప్రయోజనాల కోసమే విద్యారంగంలో మార్పులు తీసుకొస్తున్నారని యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో మంగళవారం 75 ఏళ్ళ స్వాతంత్ర్య చరిత్రలో లౌకికి విద్యారంగం సవాళ్లు ఆంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని అందించేది విద్య అని, తారతమ్యం లేకుండా అందరికి సమాన విద్యనందంచాలన్నారు. కులమతాలకు అతీతంగా విద్యనందించాలని కోరారు. విద్యారంగానికి నిధులు కేటాయింలేదని విమర్శించారు. 1986 నుంచి నూతన విద్యవిధానాన్ని అమలు చేసి విద్యారంగాన్ని నాశనం చేసారన్నారు. కాంగ్రెస్‌పార్టీ హయాంలో నూత విధ్యావిధానం అమలు చేస్తే, బీజేపీ హయాంలో జాతీయ విద్యావిధానం అమలు చేస్తున్నారన్నారు. విద్యను వ్యాపార మైయంగా మార్చేస్తూన్నారన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని ధ్వంశం చేసే పనిలో బీజేపి కుట్ర పన్నుతుందని ఆరోపించారు. కరోనా కాలంలో ప్రజలను కాపాడకుండా విద్యుత్ చట్ట సంస్కరణలు తీసుకువచ్చారని ఆరోపించారు. విద్యారంగ పరిరక్షణకు పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె.విజయ గౌరి, కార్యదర్శి మురళీమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

నల్లం అప్పారావుకు టిడిపి నేత రవిశేఖర్ పరామర్శ

నెల్లిమర్ల,ఆగస్టు 9 ప్రభాతవార్త : మండలంలోని మదుపాడ గ్రామ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు నల్లం అప్పారావును, ఆయన కుమారుడు, తెలుగుయువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావును పార్టీ నాయకులు పరామర్శ చేశారు. అప్పారావు అల్లుడు సింహాచలం ఇటీవల మరణించిన దరిమిలా పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, యువ నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), నెల్లిమర్ల నగర పంచాయితీ కార్యదర్శి అవనాపు సత్యనారాయణ తదితరులు మదుపాడ వెళ్లి అప్పారావు, శ్రీనివాసరావులతో మాట్లాడారు. సింహాచలం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మనో ధైర్యంతో ఉండాలని సూచించారు.

గిరిజనుల అభ్యున్నతికి పాటుపడాలి

విజయనగరం కలెక్టరేట్, ఆగస్టు 9 ప్రభాతవార్త : గిరిజనుల ఆచార సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, వస్త్రధారణ,వారి సమస్యలపై చర్చలు జరిపి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారి అభ్యున్నతికి బాటలు పడతాయని ఆచార్య ప్రసన్నశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారీశక్తి పురస్కార గ్రహీత,ఆచార్య ప్రసన్నశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి,అనేక దేశాల ప్రభుత్వ సంస్థలు,గిరిజన సంస్థలు ఈ రోజున సామూహిక వేడుకలను నిర్వహిస్తాయని తద్వారా గిరిజనుల సాంప్రదాయాలు, వారి జీవన స్థితిగతులను అవగాహన చేసుకునే అవకాశం ఏర్పడుతేందన్నారు. గిరిజన యూనివర్శిటీ విసి.ఆచార్య కట్టమణి మాట్లాడుతూ 90కి పైగా దేశాలలో 37కోట్ల వరకు గిరిజన జనాభా నివశిస్తోందని దాదాపు 5000వరకు విభిన్న గిరిజన తెగలు ఉన్నాయన్నారు. గిరిజన ప్రజల ఉనికిని,సంస్కృతిని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు చేసే సేవలు చిరస్మరణీయం..!

విజయనగరం కలెక్టరేట్, ఆగస్టు 9 ప్రభాతవార్త : పేద ప్రజలకు చేసే సేవలు చిర స్థాయిగా నిలుస్తాయని ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. దివంగత మాజీ కౌన్సిలర్ పిల్లా వేణు జ్ఞాపకార్ధం మంగళవారం మిమ్స్ వైద్య కళాశాల సహకారంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ పార్టీకి వేణు ఆదర్శనీయమైన సేవలందించారన్నారు. ఆయన వారసులు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మేలు చేకూరుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటరు పిల్లా రాధాభవాని,డివిజన్ అధ్యక్షుడు పిల్లా పాండురంగారావు తదితరులుపాల్గొన్నారు.

అదిగో పులి... ఇదిగో పులి..!

– అధికారులకు చెలగాటం.. ప్రజలకు ప్రాణసంకటం..!

విజయనగరం (ప్రభాత వార్త) : జిల్లాలో పులి సంచారం అధికారులకు చెలగాటం.. ప్రజలకు ప్రాణ సంకటంగా తయారైంది. అదిగో పులి.. ఇదిగో పులి అంటూ రోజుకి ఒక ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లుగా ప్రచారం అయితే విస్తృతంగా జరుగుతోంది. కానీ ఇంతవరకు పులి జాడని అధికారులు కనిపెట్టలేకపోయారు. పులి ప్రజల జీవితాల్లో ప్రస్తుతం ఒక భాగమైపోయింది. పులి ఉందో లేదో తెలియదు కానీ సంచరిస్తోందన్న ప్రచారంతో ప్రజలు కంటినిండ నిద్రలేక సతమతమవుతున్నారు. అధికారులు సైతం స్పష్టమైన సమాచారం ఇవ్వలేకపోతున్నారు. వారాల వ్యవధిలో ఆయా గ్రామాల పరిసరాల్లో పులి పాద ముద్రలు లభించాయని అటవీశాఖాధికారులు చెప్పడం విశేషం. పులి సంచరిస్తున్నట్లుయితే దానిని అధికారులు ఎందుకు అదుపులోకి తీసుకోలేకపోతున్నారన్నది అర్థంకాని ప్రశ్నగా మారింది. పులి జాడ ఉన్నట్లయితే దానిని వలపన్ని పట్టేందుకు ఎందుకు అధికారులు తాత్సారం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏ గ్రామ సమీపంలో పులి పాదముద్రలు లభించాయో ఆ గ్రామ ప్రజలను, పరిసర గ్రామ ప్రజలను ఇళ్ల దాటి బయటకు రావద్దని మాత్రం చాటింపు వేస్తున్నారు. ఇలా ఎంతకాలమో అధికారులు కూడా చెప్పలేకపోవడం గమనార్హం.

ఏనుగులను వదిలేశారు!

నిన్న మొన్నటి వరకు జిల్లాలో ఏనుగుల సంచారం కలకలం రేపింది. ఉమ్మడి జిల్లాలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉండేది. ఈ సమస్య ఏళ్ల తరబడి కొనసాగింది. ఏనుగులు గుంపులు గుంపులుగా పంట పొలాలపై పడడం, గ్రామస్థులను భయభ్రాంతులకు గురి చేయడం ఆనవాయితీగా మారింది. పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. దరిమిల అటవీశాఖాధికారులు రంగప్రవేశం చేశారు. ఏనుగుల గుంపులను అడవిలోకి పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నామంటూ, అదని, ఇదని చెబుతూ వచ్చారు. చివరికి ఏదీ జరగలేదు. ప్రజలే ఏనుగులకు అలవాటు పడిపోయారు. ఏనుగులు కూడా ప్రజలకు అలవాటు పడిపోయాయి. ఏనుగులు వస్తూనే ఉన్నాయి.. ప్రజలు తమ పని తాము చేసుకుంటూనే ఉన్నారు. అటవీశాఖాధికారులు చేసింది ఏమీ లేదు. బహుశ ఇదే తంతు పులి విషయంలో కూడా జరుగుతుందేమోనని ప్రజలు ఒకింత వ్యంగ్యంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

నాయనా పులివచ్చే..!

ఈ సామెత అందరికీ తెలిసిందే. దీని అర్థం కూడా అందరికీ తెలిసిందే. జిల్లాలో పులి సంచారం తీరు ఇలాగే ఉంది. పులిని ప్రత్యక్షంగా చూసినవారు లేరు. పులి సంచరిస్తోందన్న సమాచారమే. ఇదిగో తోక అంటే అదిగో పులి అన్న తంతుగా మారింది. నిజంగా పులి సంచారం ఉన్నట్లయితే ఇంతవరకు అధికారుల దృష్టికి రాలేదా? లేదంటే అధికారుల ప్రయత్నం అంతంత మాత్రమే అనుకోవాలా? మానవ రక్తానికి అలవాటుపడిన పులిని నియంత్రించడం కష్టం. పులి సంచారంపై సమాచారం అందిన వెంటనే అటవీశాఖాధికారులు స్పందించిన తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. పులిజాడ కోసం వెతుకులాటే తప్ప పులి ఉన్నట్లయితే దాని స్వభావ రీత్యా, జిల్లాలోని భౌగోళిక స్వరూపం రీత్యా దాని కదలికలను ఎందుకు కనిపెట్టలేకపోతున్నారో అంతుపట్టడం లేదు. పులిని అదుపులోకి తీసుకుంటేనే ప్రజలకి రక్షణ ఉంటుంది. ఆయా గ్రామాల ప్రజలు కంటినిండ నిద్రపోతారు. పులి సంచారం ప్రచారంతో ప్రస్తుతం చీకటిపడితే చాలు గ్రామాలు దాటి ప్రయాణించడానికి భయపడుతున్నారు. పులి సంచారంపై నిగ్గుతేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ బాధ్యత అధికారులది. తాత్సారం చేయడం తగదు. పులి సంచారంపై స్పష్టమైన ప్రకటన చేయాల్సిన అవసరం ఉంది. పులి సంచారం నిజమైతే పట్టుకోవాల్సిన గురుతర బాధ్యత అధికారులదే. కానిపక్షంలో ప్రజల దైనందిన జీవితంపై ఈ ప్రభావం ఎక్కువ ఉంటుంది. అంతేకాదు.. జంతు, మానవ ప్రాణ నష్టం సంభవిస్తుంది. ఇందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. పులి సంచారంపై అత్యవసర కార్యక్రమంగా భావించి స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జెండా ఎగరాలి.. జాతి గౌరవాన్ని నిలపాలి

గరివిడి, ఆగస్టు 9 ప్రభాతవార్త : స్వాతంత్ర్య అమృతోత్సవాల్లో భాగంగా మండలంలో వెదుళ్ళవలస గ్రామంలో మహిళాలోకం జాతీయ పతాకాన్ని చేత బూని రెపరెపలాడింది. జాతీయ పతకాన్ని చేతబట్టి ఊరంతా ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులకు 75 ఏళ్ళు స్వాతంత్ర భారతావని ఔన్నత్యాన్ని వివరించారు. బ్రిటీష్ వాళ్ల బానిస సంకెళ్ళ నుంచి భతరమాతకు లబించిన విముక్తిని వివరిస్తూ స్వయం సహాయక సంఘాల మహిళలు ఉవెత్తున ఎగిసిన కెరటంలా జెండాను ఊపుతూ గ్రామస్తుల్ని ఉత్తేజపరిచారు. మహిళలు హర్‌ఘర్‌కా తరంగా కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి పల్లె వాసులకు అవగాహన కల్పించారు. మహిళలతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించి స్వాతంత్ర్య వజ్రోత్సవాల ప్రాధాన్యతను వివరించారు. ఆజాద్‌కా అమృత్ మహోత్సవ ర్యాలీలో వైకెపి ఎపిఎం లోపింటి పద్మ, గరివిడి మండల ఉపాధ్యక్షులు గుడివాడ వెంకట శ్రీరాములునాయుడు సిసి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఇంటిపై జెండా ఎగరాలి, జాతి గౌరవాన్ని నిలపాలి అంటూ గ్రామస్తుల్ని వైకెపి ప్రతినిదులు చైతన్య చికితుల్ని చేశారు.

రానున్న ఎన్నికల్లో
కాంగ్రెస్ పార్టీదే అధికారం

శృంగవరపుకోట, ఆగస్టు 9 ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని పిసిసి అద్యక్షులు డాక్టర్ శైలజనాథ్ తెలిపారు. ఆజాదీకా గౌరవ్ యాత్ర కార్యక్రమంలో భాగంగా విశాఖపార్లమెంటు నియోజకవర్గ డిసిసి అద్యక్షులు, ఎస్.కోట నియోజకవర్గ కన్వీనర్ బోగి రమణ చేపడుతున్న మహాపాదయాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పిసిసి అద్యక్షులు శైలజానాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రభుత్వానికి స్వస్తి పలికే సమయం అసన్నమైందన్నారు. బిజెపి ప్రభుత్వంలో అబివృద్ధి కుంటుపడిందని అన్ని రంగాలు నాశనమయ్యాయన్నారు. నిత్యావసర సరుకులు పెరుగుదల, పెట్రో, డీజిల్ గ్యాస్ పరిశ్రమలు ప్రైవేటీకరణ, నిరుద్యోగం, అన్ని విధాలుగా ప్రజలు నష్ట పోయారన్నారు. అందవలన దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం జరగాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాద్యమని రానున్న ఎన్నికల్లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ పాదయాత్రర ఎస్.కోట నుంచి వేపాడ, కొత్తవలస వరకు రెండు రోజుల పాటు జరుగుతుందని బోగి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజవర్గం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

10-08Pg10exH:Layout 1 8/10/22 12:02 AM Page 1

టాప్‌టెన్‌లో భారత్ మహిళా క్రికెటర్లు

ఐసిసి ర్యాంకుల్లో టీమిండియా జోరు

న్యూఢిల్లీ: కామన్‌వెల్త్‌గేమ్స్‌లో అంచనాలకు మించి రాణించిన భారత మహిళల క్రికెట్‌జట్టు ఫైనల్‌లో బోల్తాకొట్టింది. అయినా కూడా ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు ముందంజలో ఉన్నారు. కామన్వెల్త్‌గేమ్స్‌లో భారత్ జట్టుకు సిల్వర్ మెడల్ లభించింది. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలయింది. ప్లేయర్ల ఐసిసి ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లుముందంజలో ఉన్నారు. స్మృతి మంధాన, షెఫాలీవర్మ మాత్రమే డ్రాప్ అయ్యారు. టాప్‌టెన్ ర్యాంకుల్లోకి భారత ప్లేయర్లు దూసుకుపోయారు. బార్బడోస్‌తో జరిగిన గ్రూప్‌దవ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసిన ఫాస్ట్‌బౌలర్ రేణుకసింగ్ కేవలం పది పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లు తీసింది. ఓవరాల్‌గా కామన్వెల్త్‌గేమ్స్‌లో ఆమె 11 వికెట్లు తీసింది. దాంతో ర్యాంకింగ్స్‌లోనూ ఓ పది స్థానాలు ఎగబాకి టాప్20లో తొలిసారి ఛాన్స్ సాధించింది. ఇక జెమీమా రోడ్రిగ్స్ కామన్వెల్త్‌గేమ్స్‌లో మొత్తం 146 పరుగులుచేసి టాప్‌టెన్‌లోకి వచ్చింది. 2021 అక్టోబరు తర్వాత జెమీమా టాప్‌టెన్‌లో నిలవడం ఇదే తొలిసారి.

కామన్‌వెల్త్‌లో అంచనాలు అందుకోలేకపోయిన ఓపెనర్ స్మృతి మంధాన రెండుస్థానాలు దిగజారి నాలుగోర్యాంక్‌లోనిలిచింది. షెఫాలివర్మకూడా ఆరోస్థానానికి పడిపోగా దీప్తిశర్మ మాత్రం రెండు స్థానాలు పైకి ఎగబాకి 36వ ర్యాంక్‌ని సాధించింది ఎడమచేతివాటం స్పిన్నర్ రాధాయాదవ్ 14 వస్థానానికి చేరింది.

లార్డ్స్ స్టేడియంలో బిజినెస్ దిగ్గజాలతో రవిశాస్త్రి

ముంబై: రిలయన్స్ ఛైర్మన్ ముంబయి ఇండియన్స్ ఫ్రాంఛైజీఓనర్ ముకేష్ అంబాని, గూగుల్‌సిఇఒ సుందర్‌పిచాయ్‌తోకలిసి టీమిండియా మాజీ ప్రధానకోచ్ రవిశాస్త్రి లార్డ్స్ క్రికెట్‌గ్రౌండ్‌లో మ్యాచ్‌చూస్తూ కనిపించారు. దిమెన్స్ హండ్రెడ్2022లోభాగంగా ఆతిథ్య లండన్‌స్పిరిట్, మాంచెస్టర్ ఒరిజినల్స్‌మధ్య జరిగినమ్యాచ్‌ని చూడటానికి అంబాని, పిచాయ్ లార్డ్స్ క్రికెట్ స్టేడియంకు వచ్చారు. ఇక వీరితోపాటు రవిశాస్త్రి కూడా కలిసి మ్యాచ్ ఆస్వాదించారు. ఈమేరకు ఒక ఫోటోను రవిశాస్త్రి తన ట్విట్టర్‌లోపోస్టుచేసారు. ఈఫోటోకు క్యాప్షన్‌గా హోంఆఫ్‌క్రికెట్‌గా పిలిచే లార్డ్స్ స్టేడియంలో ముఖేస్ అంబాని,సుందర్‌పిచాయ్‌తోకలిసి ది హండ్రెడ్ లీగ్‌మ్యాచ్‌ను స్కైక్రికెట్‌బ్రాడ్‌కస్టర్ తరపున ఆస్వాదిస్తున్నా అని ట్యాగ్‌చేసాడు. ప్రస్తుతం రవిశాస్త్రి కామెంట్రీకోసం యుకెలో ఉన్నారు. ఆతడు స్కైస్పోర్ట్స్ బ్రాడ్‌కాస్టర్‌గా పనిచేస్తున్నారు. ముకేష్ అంబాని సుందర్‌పిచాయ్‌లు వ్యక్తిగత కారణాలో, వ్యాపారం కోసమే యుకె వచ్చినట్టున్నారు. అంబాని పొలార్డ్ 600వ మ్యాచ్‌కోసం వచ్చినట్లు టాక్. ముంబయి ఇండియన్స్ తరపున కీలక ప్లేయర్‌గా పొలార్డ్ ఉన్నాడు. ఇక గూగుల్‌సిఇఒ సుందర్‌పిచాయ్ క్రికెట్‌కు వీరాభిమాని. 2019లో జూన్30న ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లండ్ వర్సెస్‌భారత్ మధ్య జరిగినప్రపంచకప్ లీగ్‌మ్యాచ్‌కు స్టాండ్స్‌లో మాస్టర్‌బ్లాస్టర్ సచిన్‌టెండూల్కర్‌తోకలిసి హాజరయ్యాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే లండన్‌స్పిరిట్ దిహండ్రెడ్ 2022లో రెండో విజయం నమోదుచేసింది. లండన్ జట్టు నిర్ణీత 100 బంతుల్లో ఆరువికెట్లునష్టానికి 160 పరుగులు స్కోరుచేసింది. ఓపెనర్ జాక్‌క్రాలే 34 బంతుల్లో 41పరుగులు పవర్ హిట్టర్ కీరన్ పొలార్డ్ 11 బంతుల్లో అజేయంగా 34 పరుగులు కెప్టెన్ ఇయాన్‌మోర్గాన్ 26 బంతుల్లో 37 పరుగులుచేసారు. ఇక ఛేదనకు దిగిన మాంచెస్టర్ 108 పరుగులుమాత్రమేచేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ 34 బంతుల్లో 36 పరుగులుచేసాడు. స్కిప్పర్‌జోస్‌బట్లర్‌కేవలం ఆరుపరుగులేచేసాడు. త్వారా లండన్‌స్పిరిట్‌జట్టు 52 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుతం లండన్ నాలుగపాయింట్లతో పట్టికలో ఒకటోస్థానంలో నిలిచింది.

అంపైరింగ్ దిగ్గజం రూడీ కోర్జెన్ కన్నుమూత

జోహాన్స్‌బర్గ్: క్రికెట్‌లో దిగ్గజ అంపైర్ అస్తమించాడు. దక్షిణాఫ్రికాకు చెందిన మాజీఅంపైర్, ఐసిసి ఎలైట్ ప్యానల్ మాజీ అంపైర్ రూడీ కోర్జెన్(73) రోడ్డుప్రమాదంలో మరణించాడు. రివర్‌డేల్‌లోని గోల్ఫ్‌కోర్స్‌నుంచి ఆతడు ఇంటికి బయలుదేరగా విధి వక్రీకరించింది. మార్గమధ్యంలోనే ఆయన కారు ఘోరప్రమాదానికి గురయి అక్కడికక్కడే రూడీ మరణించారు. ఆయన సన్నిహితులు మరో ఇద్దరు కూడా చనిపోయారు. 1981లో రూడీ కోర్జెన్ తన అంపైరింగ్ కెరీర్‌ను ప్రారంభించారు. ఐసిసి 1992 కోర్జెన్‌ను ఫుల్‌టైమ్ అంపైర్‌గా నియమించగా అప్పటినుంచి అంతర్జాతీయ క్రికెట్‌లో అంపైరింగ్‌లో రాణించాడు. 1992లో తొలిసారి దక్షిణాఫ్రియా భారత్‌లమధ్య జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌కు అంపైర్‌గా వ్యవహరించాడు. ఆమ్యాచ్‌లోనే రనౌట్ విషయంలో తొలిసారి రీప్లే ప్రవేశపెట్టారు. సుమారు 108 టెస్టులు, 2న09 వన్డేలు, 14 టి20లకు ఆతడు అంపైరింగ్ బాధ్యతలునిర్వహించాడు. 2003, 2007 ప్రపంచకప్ టోర్నీల్లో కోర్జెన్ థర్డ్ అంపైర్‌గా వ్యవహరించాడు. ఇక రూడీ కోర్జెన్‌మృతిపట్ల ఐసిసి అధికారులతోసహా క్రికెట్ దిగ్గజాలు నివాళులర్పించారు. దక్షిణాఫ్రికా బోర్డు అధికారులు క్రికెటర్లు ఆయన మృతికి సంతాపం ప్రకటించారు.

టి20 ఎంపిక చేయకపోవడంపై

గబ్బర్ అసహనం

న్యూఢిల్లీ: భారత సెలక్టర్ల తీరుపై శిఖర్‌ధావన్ పెదవి విరిచాడు. టి20 జట్టులో తనపై వేటు ఎందుకువేసారో తెలియదని చెప్పాడు. ఏడాద ఇకాలంగా టి20 స్క్వాడ్‌లో శిఖర్‌ధావన్ కనిపించడంలేదు. కానీ వన్డేల్లో మాత్రం ఆతనికి కెప్టెన్‌గా ఛాన్స్‌వస్తోంది. అలాగని టి20 జట్టులో స్థిరమైన ఓపెనర్లు ఉన్నారా అంటే లేనేలేరు. ఇటీవల వెస్టిండీస్‌తో ముగిసిన ఐదు టి20ల సిరీస్‌లోరోహిత్‌శర్మకి జోడీగా సూర్యకుమార్ యాదవ్ ఓపెనర్‌గా వచ్చాడు.

వాస్తవానికి సూర్యకుమార్‌ప్రొఫెషనల్ ఓపెనర్‌కాదు. మిడిలార్డర్ బ్యాటర్ కానీ వేరే ఛాన్స్‌లేకనే ఆతనితో ప్రయోగంచేసారు.

ఆసియాకప్‌కోసం ఈనెల 27నుంచి సెప్టెంబరు 11వరకూ జరిగే టోర్నీలో భారత జట్టుని ఎంపికచేసిన సెలక్టర్లు ఓపెనర్లుగా రోహిత్‌వర్మ, కెఎల్‌రాహుల్‌ని ఎంపికచేసారు. రాహుల్ ఐపిఎల్ 2022 తర్వాత మ్యాచ్‌లు ఆడిందిలేదు. శిఖర్‌ధావన్ మాత్రం టి20లకు దూరం అయినా వన్డేల్లో రెగ్యులర్గఆ ఉన్నాడు. విండీస్‌పై ఇటీవల కెప్టెన్‌గా గెలిపించేప్రదర్శన కూడా చూపించాడు. ఆసియాకప్‌టీమ్ ఎంపికసమయంలో ఆతనిపేరు పరిగణనలోనికి తీసుకోలేదు. ఎంపిక కాకపోవడానికి తనకు కారణం తెలియదని, భారత్ టి20 జట్టుకి ఆడి చాలారోజులౌఐంది. రీఎంట్రీకోసం ప్రతి ఛాన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పాడు. ఐపిఎల్, దేశవాళీ క్రికెట్‌తోపాటు వన్డేల్లోకూడా మంచి ప్రదర్శన ఇచ్చానని శిఖర్‌ధావన్ చెప్పాడు. గబ్బర్‌చివరిసారిగా 2021జులై 29న అంతర్జాతీయ టి20మ్యాచ్ ఆడాడు.

హెడ్‌కోచ్‌పదవికి లీసా కీట్లీ గుడ్‌బై

లండన్: ఇంగ్లండ్‌మహిళల జట్టు ప్రధానకోచ్ లీసా కీట్లీ సంచలన నిర్ణయం ప్రకటించింది. కామన్వెల్త్‌క్రీడల్లో ఇంగ్లండ్ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ తన హెడ్‌కోచ్‌పదవికి కీట్లీ రాజీనామాచేయాలని నిర్ణయించుకుంది. లీగ్‌మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ అద్భుతంగా ఆడినా సెమిఫైనల్‌లో భారత్‌చేతిలో అనూహ్యంగా ఓటమి పాలయింది. అలాగే న్యూజిలాండ్‌తోజరిగిన కాంస్యపతకపోరులోనూ ఇంగ్లండ్ ఓటమిమూటగట్టుకుంది. దీనితో స్వదేశంలో కామన్వెల్త్‌గేమ్స్ జరిగినప్పటికీ క్రికెట్ విభాగంలో పతకం సాధించకుండానే ఇంగ్లండ్ తమ ప్రయాణాన్ని ముగించింది. కాగా కీట్లీ రెండున్నరేళ్లపాటు ఇంగ్లండ్‌జట్టుకు కోచ్‌గా పనిచేసింది. ఆమెనేతృత్వంలో ఇంగ్లండ్‌జట్టు ఎన్నో అద్భుతమైన విజయాలుసాధించింది. ముఖ్యంగా మహిళల ప్రపంచకప్ 2022లో ఇంగ్లండ్‌ఫైనల్‌కు చేరడంలో ఆమె కీలకపాత్రపోషించింది. ఇక కీట్లీకు కోచ్‌గా సెప్టెంబరులో జరగనున్న ఇంగ్లండ్‌భారత్ సిరీస్ చివరిది కానున్నది. ఈ సిరీస్‌తర్వాత ఆమె తన బాధ్యతలనుంచి తప్పుకోవాలనినిర్ణయించుకుంది.

కామన్వెల్త్ విజేతలకు కోహ్లీ ప్రశంసలు

న్యూఢిల్లీ: కామన్వెల్త్‌క్రీడల్లో పతకాలు సాధించిన భారత అథ్లెట్లపై టీమిండియామాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ ప్రశంసలు కురిపించాడు. మంచి ప్రదర్శనతో దేశానికి గొప్ప పురస్కారాలు అందించారని, యావత్‌దేశం గర్విస్తున్నదని ట్వీట్‌చేసాడు. జులై 29నుంచి ఆగస్టు 8వరకూ జరిగిన కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌కు 22 స్వర్ణపతకాలు, 16 రజతపతకాలు, 23 కాంస్యపతకాలు లభించాయి. మొత్తం 61 పతకాలతో పట్టికలో నాలుగోస్థానంలోనిలిచింది. ఈనేపథ్యంలోనే భారత క్రీడా బృందానికి సోషల్‌మీడియాలో అభినందనలు వెల్లువెత్తాయి. విరాట్‌కోహ్లీ ట్విట్టర్‌వేదికగా తన అభినందనలు తెలిపాడు. కామన్వెల్త్‌క్రీడల్లో పాల్గొన్న అందరికీ శుభాకాంక్షలు. మిమ్మల్నిచూసి మేం గర్విస్తున్నాం జైహింద్ అంటూ కోహ్లీ పతకధారుల ఫోటోను షేర్‌చేసాడు. ఇదిలా ఉంటేఆసియా కప్ 2022 టోర్నీకి కోహ్లీ తిరిగి భారత జట్టులో ఎంట్రీ ఇస్తున్నాడు. ఇన్నాళ్లు విశ్రాంతిపేరిట జట్టుకు దూరంగా ఉన్న ఈ స్టార్‌బ్యాటర్ ఈనెల 27నుంచి ప్రారంభం అవుతున్న మెగా ఈవెంట్‌కు ఎంపికైన జట్టులోసభ్యుడిగా ఉన్నాడు. చాలాకాలంగా సెంచరీచేయలేకపోయిన కోహ్లీ ఈటోర్నీలో విజృంభించాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

ఖాళీ పాలప్యాకెట్ ఇస్తే, పెట్రోల్‌పై డిస్కౌంట్..

జైపూర్, ఆగస్టు 9: మీ ఇంట్లో ఖాళీ పాల ప్యాకెట్ కవర్ ఉందా? నిజం ఏమిటంటే ఇంత గొప్ప ప్రకటన ఒక్క రాష్ట్రంలోనే అందుబాటులో ఉంది. రాజస్థాన్‌లోని భిల్వారాలో అశోకుమార్ ముంద్రా అనే వ్యక్తి పెట్రోల్ బంకును నడుపుతున్నాడు. ప్లాస్టిక్ ఉత్పత్తులపై అవగాహనా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అందుకే ఇంత ఘాటైన ప్రకటన ఇచ్చినట్లు సమాచారం. దీని కోసం డెయిరీ కంపెనీ, భిల్వారా జిల్లా పరిపాలన, కాలుష్య నియంత్రణ మండలి సహాయంతో ఈ ఆఫర్‌ను ప్రకటించారు. దీని ప్రకారం ఖాళీ పాల ప్యాకెట్లు ఇస్తే పెట్రోల్, డీజిల్ ధరపై రాయితీ ఇస్తామని వాహనదారులకు అందిస్తున్నారు. ఖాళీ పాల ప్యాకెట్ అందిస్తే రూ.1, డీజిల్‌పై రూ.50 తగ్గింపు ప్రకటించారు. ఈ ప్రకటన జులై 15న విడుదలైంది. ముంద్రాకు ఇప్పటి వరకు 700 ఖాళీ ప్యాకెట్లు అందాయి. అందులో ఖాళీ వాటర్ బాటిళ్లు కూడా ఉన్నాయి. ఇలా లభించిన ఖాళీ సీసాలు, ఖాళీ పాల ప్యాకెట్లను సరస్ డెయిరీకి ఇస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగావన కల్పిస్తున్నారు. ప్లాస్టిక్ మనుషులకే కాదు జంతువులకు కూడా హానికరం. ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఫ్లెక్సిబిలిటీ లేని నగరాన్ని సృష్టించాలన్నది నా కల. ప్రస్తుతం తిరిగి వచ్చిన ప్యాకెట్ల సంఖ్య తక్కువగా ఉంది. కాబట్టి నోటిఫికేషన్‌ను 6 నెలల వరకు పొడిగించాలని ప్లాన్ చేస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. నగరంలోని బూత్‌ల వద్ద ఖాళీ పాల ప్యాకెట్లను సేకరించడం ప్రారంభించాలని సరస్ డెయిరీని కోరతామని, దాని వల్ల ఈ ఆఫర్‌ను మరో ఆరు నెలలు పొడిగించనున్నారు. ఇంధన పంపుల వద్ద రిడీమ్ చేసుకోగల కూపన్‌లను ప్రజలకు అందచేస్తామని ముంద్రా చెప్పారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అశోకుమార్ తెలిపారు.

సాఫ్ట్ బ్యాంకుకు అనుకోని షాక్

టోక్యో, ఆగస్టు 9: అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లపై ఆందోళనల కారణంగా పెట్టుబడుల విలువ కరిగి పోవడంతో జపాన్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంకు గ్రూప్ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 23.4 బిలియన్ డాలర్ల భారీ నష్టం నమోదు చేసింది. గతేడాది ఇదే వ్యవధిలో 5.6 బిలియన్ డాలర్ల లాభాన్ని సాధించింది. సమీక్షా కాలంలో అమ్మకాలు 6శాతం పెరిగి 11.6 బిలియన్ డాలర్లకు చేరాయి. కంపెనీ ఏర్పాటైన తర్వాత నుంచి ఒక త్రైమాసికంలో ఇంత భారీ నష్టాలు ఎన్నడూ చూడలేదని సంస్థ సిఇఒ మసయోషి సోన్ తెలిపారు. గత ఆరు నెలలుగా నమోదైన నష్టాలు 37 బిలియన్ డాలర్లకు పెరిగాయని వివరించారు. చైనా ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబాలో వాటాల విలువ భారీగా పడిపోవడం, ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో నష్టాలకు ప్రధాన కారణాల్లో ఒకటిగా నిలిచింది. అలాగే యెన్ విలువ పడిపోవడం కూడా మరో కారణం. అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొనడం, ద్రవ్యోల్బణం వంటి అంశాల కారణంగా ఈ సవాళ్లు నెలలు లేదా సంవత్సరాల తరబడి కూడా కొనసాగవచ్చని సోన్ పేర్కొన్నారు.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	103
డ్రెస్డ్	(Dressed)	125
విత్ స్కిన్	(with skin)	181
స్కిన్‌లెస్	(Skinless)	206

ఇన్వెస్టర్లకు రాడికో ఖైతాన్ భారీ రిటర్నులు

ముంబై, ఆగస్టు 9: రాడికో ఖైతాన్ లిమిటెడ్ దేశంలోనే అతిపెద్ద, పురాతన ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ తయారీదారు. కంపెనీ 1943లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. స్పిరిట్స్ తయారీలో కంపెనీకి 75 యేళ్ల అనుభవం ఉంది. 8పిఎం విస్కీ, మ్యాజిక్ మూమెంట్స్ వోడ్కా, కాంటెస్సా ఎక్స్‌ఎక్స్‌ఎక్స్ రమ్, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీతో సహా 15 బ్రాండ్లను కలిగి ఉంది. కంపెనీ 19 యేళ్ల క్రితం ఈ స్టాక్ ధర రూ.7.60 వద్ద ట్రేడవుతూ పెన్నీ స్టాక్‌గా ఉంది. కానీ ప్రస్తుతం ఈ స్టాక్ మార్కెట్లో రూ.916.30 వద్ద ట్రేడవుతోంది. ఈ కాలంలో ఇన్వెస్టర్ల డబ్బును 20 రెట్లు పెంచేసింది. గత యేడాదిలో ఈ స్టాక్ ధర రూ.855 నుంచి రూ.919కి పెరిగింది. ఈ కాలంలో దాదాపు 8శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ కాలంలో 560 శాతం పెరిగింది. అదేవిధంగా గత 19 యేళ్లలో స్టాక్ దాదాపు రూ.7.60 నుంచి రూ.919కిపెరిగింది. దీర్ఘకాలంలోపెట్టుబడిదారులకు దాదాపు 11,990 శాతం రాబడిని అందించి మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది. ఒక ఇన్వెస్టర్ ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో యేడాది క్రితం రూ.లక్ష పెట్టుబడిగా పెట్టినట్లయితే దాని విలువ ప్రస్తుతం దాదాపు 1.08 లక్షలకు చేరుకునేది. అదే ఐదు సంవత్సరాల క్రితం లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి ప్రస్తుతం రూ.6.60 లక్షల రాబడి వచ్చేది. అదే స్టాక్ విలువ రూ.7.60 వద్ద పెట్టుబడి పెట్టి వేచి ఉన్న దీర్ఘకాల పెట్టుబడిదారులు నేడు రూ.1.20 లక్షల రిటర్న్ అందుకునేవారు. ఈ స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.1,294వద్ద ఉండగా, కనిష్ట ధర రూ.537.10 వద్ద ఉంది. రానున్నకాలంలో మరింతగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.

ఇకపై వారానికి నాలుగు రోజులే పని

న్యూఢిల్లీ, ఆగస్టు 9: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన 4 కార్మిక చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది, కానీ ఇంత వరకు అమలు జరగలేదు. ఒకవేళ అమలైతే ఉద్యోగుల వేతనం, పిఎఫ్ వాటా, పని సమయం, వీక్లీ ఆఫ్‌లు వంటి అంశాల్లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టాలను పార్లమెంటు ద్వారా ఆమోదించినప్పటికీ, అనేక రాష్ట్రాలు ఇంకా కొత్త కోడ్‌లను ఆమోదించలేదు. రాజ్యాంగం పరిధిలో కార్మిక అంశం ఉన్నందున అమల్లో జాప్యం జరిగింది. రాష్ట్రాలు వాటిని ఆమోదించిన తర్వాతే ఈ కొత్త కార్మిక చట్టాలు అమల్లోకి రానున్నట్లు సమాచారం. కేంద్ర కార్మిక శాఖ సమాచారం ప్రకారం, ఇప్పటి వరకు 31 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వేతనాల కోడ్ 2019 కింద ముసాయిదా నిబంధనల్ని ప్రచురించాయి. త్వరలో అమల్లోకి రానున్న కొత్త లేబర్ కోడ్ ఉద్యోగుల పని గంటలు, టేక్ హోం శాలరీ, సెలవులపై ప్రభావం చూపనుంది. ఉద్యోగి చివరి వర్కింగ్ డేస్ వరకు చెల్లించాల్సిన వేతనాలు రెండు రోజుల లోపే పూర్తి చేయాలని వేతన కోడ్ నిర్దేశిస్తుంది. అదే విధంగా సంస్థలు ఉద్యోగుల పని గంటల్ని పెంచుకోవచ్చు. అలాంటి సందర్భాలలో ఉద్యోగులకు అదనపు సెలవులు ఇవ్వాల్సి ఉంటుంది. కొత్త కార్మిక చట్టంలో సంస్థలు ఉద్యోగుల పని గంటల్ని 9 గంటల నుంచి 12 గంటలకు పెంచేందుకు అనుమతిస్తుంది. పనిగంటలు పెరిగితే కొత్త లేబర్ చట్టాల ప్రకారం, ఉద్యోగులు ప్రస్తుతం వారానికి 5 రోజులు మాత్రమే పనిచేస్తుండగా, కొత్త పనివేళలతో వారంలో నాలుగు రోజులు మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఉద్యోగులకు వారానికి మూడు రోజులు హాలీడేస్ కావాలి అనుకుంటే ప్రతి వారం 48 గంటల పాటు పనిచేయాల్సి ఉంటుంది. వారంలో 48 పని గంటలు దాటితే సదరు ఉద్యోగికి సంస్థలు అదనంగా ఓవర్ టైం చెల్లించాల్సి ఉంటుంది.



వాణిజ్యం

ప్రయాణ దూరానికే టోల్ చెల్లింపు..

న్యూఢిల్లీ, ఆగస్టు 9: టోల్ టిక్కెట్ కొనుక్కోవడం, ఫాస్టాగ్ వినియోగించి టోల్ చెల్లింపులకు కాలం చెల్లుతోంది. ఇకపై కేవలం ప్రయాణించిన దూరానికి మాత్రమే టోల్ చెల్లించాలి. జిపిఎస్ ఆధారిత టోల్ వసూలు త్వరలో దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తోంది. ఈ విధానం ప్రకారం మీ కారు హైవేపై ఎన్ని కిలోమీటర్లు ప్రయాణిస్తే అంతకు మాత్రమే టోల్ చెల్లించవలసి ఉంటుంది. దీని వల్ల అనవసర చెల్లింపుల నుంచి వాహణదారులకు ఊరట లభించనుంది. ఫాస్ట్‌ట్యాగ్ త్వరలో గతానికి సంబంధించిన అంశంగా మారనుంది. ప్రభుత్వం టోల్ కలెక్షన్ కోసం దేశవ్యాప్తంగా కొత్త సాంకేతికతను పరిచయం చేయడానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం ఏకంగా జిపిఎస్ శాటిలైట్ టెక్నాలజీని వినియోగించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్ ప్రాతిపదికన దీనిని దేశంలో అమలు చేస్తున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా 1.37 లక్షల ఆటోమొబైల్స్‌పై కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. రష్యా, దక్షిణ కొరియా నిపుణులు దీనిపై నివేదికను తయారు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సాంకేతికతను కొన్ని అభివృద్ధి చెందిన యూరోపియన్ దేశాల్లో అమల్లో ఉంది. అక్కడ ఇది విజయవంతం కావడంతో భారత్‌లోనూ దీనిని అనుసరించేందుకు చర్యలు ప్రారంభించారు. ఇదే వ్యవస్థ జర్మనీలోని 99 శాతం కార్లలో ఇదే సాంకేతికత అమర్చినందున అక్కడ కూడా ఈ సాంకేతికత అమర్చినందున అక్కడ కూడా ఈ సాంకేతికత అందుబాటులో ఉంది. ఈ నూతన విధానం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరుగుతుందని తెలుస్తోంది. టోల్ చెల్లింపుల నుంచి తప్పించుకోకుండా ఇది నివారిస్తుందని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడుతుందని నిపుణులు చెబుతున్నారు.

గృహ రుణాలపై హెచ్‌డిఎఫ్‌సి వడ్డీరేట్లు పెంపు

ముంబై, ఆగస్టు 9: తనఖా రుణ సంస్థ హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్‌ఫైనాన్స్ కార్పొరేషన్ (హెచ్‌డిఎఫ్‌సి) గృహ రుణాలపై ప్రాథమిక రుణ రేటు ఆర్‌పిఎల్‌ఆర్‌పై మంగళవారం నుంచి 25 బేసిస్ పాయింట్లు పెంపును ప్రకటించింది. హెచ్‌డిఎఫ్‌సి ఈ యేడాది మే నుంచి గృహ రుణాల కోసం కీలకమైన రుణ రేట్లను 6 సార్లు పెంచింది. చివరిసారిగా ఆగస్టు 1 పెంపును ప్రకటించింది. అంటే 10 రోజుల వ్యవధి లోనే మరోసారి రేట్లను సవరించింది. ఆర్‌పిఎల్‌ఆర్ పెరుగుదల ఫలితంగా గృహ రుణ గ్రహీతలు అధిక ఇఎంఐలు చెల్లించాల్సి ఉంటుంది. హెచ్‌డిఎఫ్‌సి అంతకు ముందు రోజు అన్ని రుణాలకు వివిధ కాలవ్యవధులలో మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్ట్ లెండింగ్ రేటు (ఎంసిఎల్‌ఆర్)ను 5-10 బిపిఎస్‌ల వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇది ఆగస్టు 8 నుంచి అమల్లోకివచ్చింది. ద్రవ్యోల్బణం అధికస్థాయిలో ఉండడంతో ఆగస్టు 5న ఆర్‌బిఐ కీలక పాలసీ రేటులో 50 బిపిఎస్ పెంపును ప్రకటించింది. గత 3 నెలల్లో ఆర్‌బిఐ నిర్ణయం వల్ల రెపోరేటు 5.4శాతానికి పెరిగింది. ఆగస్టు 2019 తర్వాత ఇదే అత్యధికం. రిజర్వ్ బ్యాంకు మే నుంచి రెపో రేటును పెంచుతున్నందున అన్ని ఆర్థిక సంస్థలు తమ రుణ రేట్లను పెంచుతున్నాయి. మరికొన్ని పెంచేందుకు సమాయత్తమవుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.